ఈనాడు

హైదరాబాద్ 5-10-2024 శనివారం సిటీ సంపుటి 51. సంచిక 56


THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 22+16 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru






Results that matter,
Care that counts
ALLEN
now also in
HYDERABAD
ALLEN
Path to Success
25 ALL INDIA RANK#1
(in JEE & PRE-MEDICAL)*
*in the last 15 years, from classroom courses.
ALLEN Kota's 36-year legacy of trust is here to nurture Hyderabad's brightest minds.
With unmatched faculty, infrastructure, and personalised care, our students don't just learn-they conquer.
Better faculty
Trained under ALLEN's proven teaching methodology
Highly qualified faculty, including IITians and doctors
Better student care
One-on-one mentoring with seasoned experts
Dedicated counsellors to maintain your study-life balance
Better outcomes
1 in 5 IITians in 2024 is from ALLEN classroom
57 Gold, 40 Silver, 16 Bronze Medals won by ALLENites in last 5 years at International Olympiads
Come, experience results with a difference!
Scan to register
ADMISSION ANNOUNCEMENT FOR SESSION 2025-26 AT ALLEN HYDERABAD
JEE (MAIN+ADV.) | JEE (MAIN) | NEET (UG) | OLYMPIADS
CLASSES 6th TO 12th & 12th PASS
Appear in TALLENTEX | For students in class 5th - 10th | 20th Oct'24
99029 01234
allen.ac.in/hyderabad
ALLEN Hyderabad : ALLEN Career Institute Pvt. Ltd, 3rd Floor, 1-62, Kavuri Hills, Beside Indwell House, Madhapur, Hyderabad, Telangana

ఈనాడు

హైదరాబాద్ 5-10-2024 శనివారం సిటీ సంపుటి 51. సంచిక 56

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 22+16 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru





ఈనాడు



హైదరాబాద్ 5-10-2024 శనివారం సిటీ సంపుటి 51. సంచిక 56
THE LARGEST CIRCULATED TELUGU DAILY
రూ. 6-50 పేజీలు 22+16 www.eenadu.net
Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



ఈనాడు– హైదరాబాద్, చర్ల– న్యూస్‌టుడే: దండకారణ్యం తుపాకీ మోతలతో దద్దరిల్లింది. ఛత్తీస్‌గఢ్ మరోమారు నెత్తురోడింది. నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లా సరిహద్దులో శుక్రవారం మధ్యాహ్నం నుంచి జరిగిన భారీ ఎదురుకాల్పుల్లో 36 మంది మావోయిస్టులు మృతి చెందారు. తొలుత ఏడుగురు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించగా.. అనధికారిక సమాచారం మేరకు.. క్రమేణా మృతుల సంఖ్య 14, 24, 30, 36.. ఇలా పెరుగుతూ వచ్చింది. ఎంతమంది చనిపోయారనే విషయాన్ని పోలీసులు ధ్రువీకరించకపోయినా.. మావోయిస్టు పార్టీ కాయ్-6కు చెందిన శ్రేణులే మృతి చెందినట్లు భావిస్తున్నారు. వీరిలో మావోయిస్టు పార్టీ దండకారణ్యం రాష్ట్రకమిటీ సభ్యుడు, విజయవాడకు చెందిన జోరిగె నాగరాజు అలియాస్ రామకృష్ణ అలియాస్ కమలేశ్ అలియాస్ విష్ణు (52) ఉన్నట్లు నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాల నుంచి గురువారం డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టీఎఫ్)కు చెందిన

...మిగతా 2లో

బస్తర్ అడవుల్లో శరాఘాతం

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో చోటుచేసుకున్న భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టమేనని భావిస్తున్నారు. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ సహా కీలక కమిటీల సభ్యులంతా అబూజ్‌మడ్‌లోనే మకాం వేసి కార్యకలాపాలు సాగిస్తున్న తరుణంలో ఈ ఎన్‌కౌంటర్ కలకలం రేపింది. ఇంతవరకు అధికార యంత్రాంగం అడుగుపెట్టని అబూజ్‌మడ్ దండకారణ్యాన్నే మావోయిస్టులు ప్రస్తుతం తమకు కేంద్రస్థానంగా మార్చుకున్నారు. బ్రిటిష్‌కాలం నుంచీ సర్వే చేయని ప్రాంతాలు అక్కడి అడవుల్లో ఉండటంతో వాటినే అనువైన స్థావరంగా మలచుకున్నారు. అలా ఇన్నాళ్లూ వారికి పెట్టని కోటగా ఈ కీకారణ్యం క్రమంగా భద్రతా బలగాల అధీనంలోకి వెళ్తోంది.

...మిగతా 2లో

ప్రతి కుటుంబానికి ఓ క్యూఆర్ కోడ్


అందరికీ కలిపి ఒక సంఖ్య.. విడివిడిగా మరొకటి..

- తుది దశలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన
- తొలుత రేషన్, మహాలక్ష్మి.. తర్వాత ఇతర పథకాల అనుసంధానం



ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి అందించే ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పన కసరత్తు తుది దశకు చేరుకుంది. నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం చేసిన అధికారులు అక్కడ అనుసరిస్తున్న విధానాలను సీఎంకు వివరించారు. వీటిలో మెరుగైన అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ రూపొందిస్తున్న డిజిటల్ కార్డు దాదాపు ఓ కొలిక్కి వచ్చినట్లు సమాచారం. కార్డులో ఏయే అంశాలు ఉండాలి.. ముందుగా ఏ పథకాలను ఇందులో చేర్చాలన్న విషయాలపై ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రత్యేకంగా ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. అదేవిధంగా కుటుంబం మొత్తానికి ఆధార్ తరహాలో ఓ ప్రత్యేక సంఖ్య ఉంటుంది. ఆ కుటుంబంలోని సభ్యులకు ఒక్కొక్కరికి విడివిడిగా ప్రత్యేక సంఖ్య ఇస్తారు. కార్డుపై కుటుంబ యజమాని ఫొటో కూడా ఉంటుంది. కుటుంబ యజమానిగా మహిళనే గుర్తించాలని ప్రభుత్వం

...మిగతా 2లో





వచ్చే ఎన్నికల్లో 90-100 సీట్లు గెలిచేలా పని చేస్తా: మహేశ్‌కుమార్ గౌడ్

2లో

- సొంత జిల్లా నిజామాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడికి ఘన సన్మానం

వేదికపై నుంచి అభివాదం చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, దీపా దాస్‌మున్షీ, ఏనుగు రవీందర్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అజారుద్దీన్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పి.సుదర్శన్‌రెడ్డి, విశ్వనాథ్, షబ్బీర్ అలీ, మధుయాష్కీ, వీహెచ్, వేం నరేందర్‌రెడ్డి, పోచారం, అనిల్‌కుమార్ యాదవ్, పొన్నం ప్రభాకర్

తిరుమలలో నెయ్యి కల్తీపై దర్యాప్తునకు స్వతంత్ర సిట్

- ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేయండి
- సీబీఐ, ఏపీ ప్రభుత్వం నుంచి ఇద్దరేసి పోలీసు అధికారులు
- ఎఫ్‌ఎస్‌ఎస్ఏఐ నుంచి ఓ సీనియర్ అధికారి
- సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించాలి: సుప్రీంకోర్టు

14లో

పాత బండిని తుక్కు చేస్తే కొత్త వాహనానికి రాయితీ

- నేడో, రేపో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు
- ద్విచక్ర వాహనాలకు రూ. వెయ్యి నుంచి 7 వేలు, కార్లకు రూ.15 వేల నుంచి 50 వేలు?
- గ్రీన్ ట్యాక్స్, జరిమానాల నుంచీ మినహాయింపు

14లో

ముందెన్నడూ లేని

భారీ తగ్గింపు అమ్మకం !

ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్ వద్ద చారిత్రాత్మక అమ్మకం - ఫ్యాక్టరీ నుండి నేరుగా బ్రాండెడ్ దుస్తులు మరియు షూస్

దుస్తుల పరిశ్రమలో భారీ మాంద్యం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా నున్న మా ఫ్యాక్టరీ ఔట్‌లెట్లన్ని మూతపడినవి.
ఇపుడు 2023 యొక్క తాజా బాక్స్ ప్యాక్ కలెక్షన్ కేవలం 4 రోజుల్లో **80% వరకు తగ్గింపుతో** విక్రయించబడచున్నవి.

ప్రపంచ వ్యాప్తంగా మా అమ్మకాలు భారీ విజయం పొందిన తర్వాత
ఇప్పుడు ఇండియాలోని హైదరాబాద్ నగరంలో మొదటి సారిగా





అత్యుత్తమ బ్రాండ్ల దుస్తులు మరియు షూష్ భారీ తగ్గింపుతో ఈ క్రింది విధంగా విక్రయించబడును

పురుషుల బ్రాండెడ్ షర్ట్‌లు రూ.2000-9000 విలువైనవి .... కేవలం **రూ.1200/-**

మహిళల కుర్తీ రూ.2000-4000 విలువైనవి .... కేవలం **రూ.600/-**

పిల్లల దుస్తులు రూ.1500-2000 విలువైనవి .... కేవలం **రూ.300-600/-**

మహిళల మిక్స్ గార్మెంట్స్ విలువ రూ.2000-6000 విలువైనవి .... కేవలం **రూ.300-600/-**

పురుషుల బ్రాండెడ్ టి-షర్ట్‌ల రూ.2000-6000 విలువైనవి .... కేవలం **రూ.600-800/-**

పురుషుల బ్రాండెడ్ జీన్స్ రూ.3900-9800 విలువైనవి .... కేవలం **రూ.1500/-**

మహిళల బ్రాండెడ్ జీన్స్ రూ.2000-4000 విలువైనవి .... కేవలం **రూ.600/-**

45 పైగా కౌంటర్లలో 30000+ పైగా దుస్తులు ప్రదర్శించబడుచున్నవి

ప్రత్యేక కౌంటర్ : పురుషుల బూట్లు మిక్స్ బ్రాండ్లు కూడ అనేక రకాలు
ఒరిజినల్ ధర రూ.1,000/- నుండి రూ.12,000/- గలవి
ఇప్పుడు కేవలం రూ.500/- నుండి రూ.1,800/- వరకు లభిస్తాయి.

అమ్మకం కేవలం 4 రోజులు మాత్రమే - (శనివారం నుండి మంగళవారం) 05th to 08th అక్టోబర్ 2024

ప్రదేశం

ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్

రాహెజ ఐటి పార్క్, హైటెక్ సిటీ, మాధాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081

Free Entry & Parking | Time : 10 am to 10 pm | Credit Cards/Digital Payments Accepted
| Counter will be closed after its stock gets sold

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

హైదరాబాద్ 5-10-2024 శనివారం సిటీ సంపుటి 51. సంచిక 56

రూ. 6-50 పేజీలు 22+16 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

ఒలింపిక్ పతకాలే లక్ష్యం

- అందుకనుగుణంగా నూతన స్పోర్ట్స్ పాలసీ ఉండాలి
- ఉన్నతాధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- ముసాయిదా పరిశీలన



సమీక్షలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, పక్కన జితేందర్‌రెడ్డి, కె.కేశవరావు, శివసేనారెడ్డి

ఈనాడు, హైదరాబాద్: అద్భుతమైన క్రీడాకారులను తీర్చిదిద్దడంతోపాటు.. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు గుర్తింపు తేవడమే లక్ష్యంగా నూతన క్రీడా విధానాన్ని(స్పోర్ట్స్ పాలసీని) రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. 2036 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని కొత్త పాలసీలో లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. అధికారులు తయారుచేసిన ముసాయిదాపై ఆయన శుక్రవారం సచివాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. "వివిధ ఆటల్లో ప్రతిభ ఉన్న యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనేది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం. దీన్ని నెరవేర్చేందుకు అనుసరించాల్సిన అత్యుత్తమ విధానాలను క్రీడా పాలసీలో పొందుపరచాలి. రాష్ట్రవ్యాప్తంగా వివిధ క్రీడల్లో ప్రతిభావంతులను గుర్తించటం నుంచి వారి చదువులకు ఆటంకం లేకుండా.. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు అవసరమైన శిక్షణ ఇప్పించే క్రమంలో ఎదురయ్యే ఆటుపోట్లన్నీ పరిష్కరించేలా కొత్త పాలసీ ఉండాలి. మన భౌగోళిక పరిస్థితులతోపాటు మన ప్రాంత యువతకు ఆసక్తి ఉన్న క్రీడలకే ప్రాధాన్యమివ్వడం ముఖ్యం. దేశ, విదేశాల్లో ఉన్న కోచ్‌లను రప్పించండి. అక్కడున్న యూనివర్సిటీల సహకారం తీసుకునేలా ఎంవోయూలు చేసుకోండి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు స్పష్టమైన విధానాన్ని ఖరారు చేయండి" అని అధికారులను సీఎం ఆదేశించారు.

స్కిల్ యూనివర్సిటీ తరహాలో...

కొత్తగా నెలకొల్పనున్న క్రీడా విశ్వవిద్యాలయాన్ని... యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని సీఎం అధికారులను ఆదేశించారు. "గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో త్వరలో క్రీడా విశ్వవిద్యాలయం ప్రారంభమవుతుంది. ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణంలో.. ఇప్పటికే వివిధ క్రీడలకు సదుపాయాలున్నాయి. వాటిని అధునాతనంగా తీర్చిదిద్దండి. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే క్రీడా విశ్వవిద్యాలయాన్నీ పీపీపీ తరహాలో నిర్వహించాలి. ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్‌ను నియమించాలి. స్వయం ప్రతిపత్తి ఉండేలా బాధ్యతలు అప్పగించాలి. యూనివర్సిటీలో తొలుత 13 కోర్సులు నిర్వహించాలి.

హైదరాబాద్‌లో స్పోర్ట్స్ హబ్

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం, హకీంపేట స్పోర్ట్స్ స్కూల్, కోట్లవిజయ భాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్‌ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సైక్లింగ్ వెలోడ్రమ్ వంటి వాటితో 'స్పోర్ట్స్ హబ్' ఏర్పాటు చేయండి. క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, ఆక్వాటిక్స్ క్రీడలను స్పోర్ట్స్ హబ్‌లో పొందుపర్చాలి" అని సీఎం రేవంత్ స్పష్టంచేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, జితేందర్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, ప్రభుత్వప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, క్రీడలు, యువజనాభ్యున్నతి శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి షానవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష వాయిదా వేసి మరిచారా?

ఏడాదిగా నిలిచిన 1,931 ఎంపీహెచ్ఏ(ఎఫ్) పోస్టుల భర్తీ ప్రక్రియ

ఈనాడు, హైదరాబాద్: వైద్యారోగ్య శాఖలో 1,931 పోస్టుల భర్తీకి ప్రకటన రాగానే సంతోషించిన వేల మంది నిరుద్యోగులకు నిరాశే మిగులుతోంది. దరఖాస్తు చేసి ఏడాది కావస్తున్నా వారికి పరీక్ష రాసే భాగ్యం కలగడం లేదు. 2023 అక్టోబరులో వాయిదా వేసిన పరీక్షను ఇప్పటికీ నిర్వహించకపోవడమే ఇందుకు కారణం. వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంహెచ్ఎస్ఆర్బీ) వైద్య, ఆరోగ్యశాఖలో మల్టీపర్పస్ హెల్త్ వర్కర్-ఫిమేల్(ఎంపీహెచ్ఏ-ఎఫ్) ఉద్యోగాల కోసం గత ఏడాది జులైలో నోటిఫికేషన్ ఇవ్వగా.. అదే ఏడాది నవంబరు 10న పరీక్ష జరగాల్సి ఉంది. కానీ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు అక్టోబరు 21న ప్రకటించారు. ఏడాది కావస్తున్నా తిరిగి పరీక్ష నిర్వహించే తేదీ వెల్లడించడం లేదు. మొదట ఈ పోస్టులు 1,536 ఉండగా.. తర్వాత 1,931కి పెరిగాయి. ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్ పరిధిలో 1,666, తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లో 265 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. సుదీర్ఘకాలం అనంతరం వచ్చిన నోటిఫికేషన్ కావడంతో అప్పటికే ఆ శాఖలో సేవలు అందిస్తున్న వారితోపాటు కొత్త వారూ భారీ సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. అర్హత పరీక్షలో సాధించిన మార్కులకు 70 పాయింట్లు, రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య సంస్థలు, కార్యక్రమాల్లో విధులు నిర్వహించే వారికి గరిష్ఠంగా 30 పాయింట్లు కేటాయించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. గరిష్ఠ వయోపరిమితిని 49 ఏళ్లుగా నిర్ణయించారు. దివ్యాంగులకు వయోపరిమితిలో పదేళ్ల మినహాయింపు ఇచ్చి 59 ఏళ్ల వారికీ అవకాశం కల్పించారు. ప్రస్తుతం వారికి పదవీ విరమణ వయసు(61 ఏళ్లు) వస్తున్నా పరీక్ష జాడ మాత్రం లేదు. ఇప్పటికైనా నిర్వహించి ఉద్యోగాలను భర్తీ చేయాలని యువతులు కోరుతున్నారు.



హైటెక్‌సిటీ సమీపంలో అన్యాక్రాంతమైన స్థలం ఇదే...

కాసుక్కూర్చున్నారు...
క్రమబద్ధీకరించుకున్నారు!

- ఖాజాగూడలో రూ.60 కోట్ల ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం
- ఎన్నికల సమయంలో 59 జీవో కింద క్రమబద్ధీకరణ

ఈనాడు-సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి, రాయదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్ర యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణలో ఉండగా... రాజధానిలో కొందరు అధికారులు మాత్రం చేతివాటం ప్రదర్శించారు. హైదరాబాద్ హైటెక్‌సిటీ సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని అడ్డగోలుగా రాసిచ్చేశారు. మార్కెట్‌లో ఆ స్థలం విలువ ఏకంగా రూ.60 కోట్లు ఉండటం గమనార్హం. ఈ బాగోతంపై 'ఈనాడు' ఆరా తీయగా అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ఇవీ వివరాలు...

జీవ వైవిధ్యానికి ఎసరు

హైటెక్ సిటీ ప్రాంతంలోని ఖాజాగూడలో సర్వే నంబరు 40లో ప్రభుత్వానికి మూడు వేల గజాల స్థలముంది. దివ్యశ్రీ ఐటీ పార్కుకు సమీపంలోని ఉన్న ఈ స్థలం... వేప, రాగి, తుమ్మ చెట్లతో చిట్టడవిలా అలరారుతోంది. కుందేళ్లు, ముంగిసలు, నెమళ్లు, పావురాలకు ఆవాసం కల్పిస్తూ కాంక్రీట్ జంగిల్‌లోనూ జీవవైవిధ్యాన్ని కాపాడుతోంది. చాలా సంవత్సరాలుగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు లేకపోవడంతో దీనిపై కొందరు స్థానిక పెద్దల కన్నుపడింది. జీవో నంబరు 59 కింద క్రమబద్ధీకరించుకోవాలని పన్నాగం పన్నారు. వెంటనే స్థానిక రెవెన్యూ అధికారులతో మాట్లాడుకుని, అవకాశం కోసం వేచి చూశారు.

రూ.9.4 కోట్లకు కట్టబెట్టేశారు

ప్రభుత్వ స్థలంలో ఆక్రమణదారులు ఎవరైనా కొన్నేళ్లుగా ఇల్లు నిర్మించుకుని ఉంటే... ఆ స్థలాన్ని 59 జీవో ప్రకారం మార్కెట్ రేటుకు క్రమబద్ధీకరించుకోవచ్చు. ఖాజాగూడలోని ఈ స్థలం ఏళ్లుగా ఖాళీగానే ఉంది. శాసనసభ ఎన్నికలను అవకాశంగా తీసుకుని... అక్రమార్కులు నవంబరులో దరఖాస్తు చేసుకున్నారు. మరో ఆలోచనలేకుండా అప్పటి అధికారులు... 490 గజాల చొప్పున ఐదు ప్లాట్లకు, 470 గజాలున్న మరో ప్లాట్‌కు కన్వేయన్స్ డీడ్ చేసేశారు. అక్కడ గజం స్థలం బహిరంగ మార్కెట్‌లో రూ.2 లక్షలపైగా పలుకుతోంది. అధికారులేమో రూ.60కోట్ల విలువ చేసే మొత్తాన్ని స్థలాన్ని... రూ.9.4 కోట్లకు కట్టబెట్టేశారు. ఇలా లబ్ధి పొందిన కొందరు ముందస్తు వ్యూహంలో భాగంగా కొంతమంది ప్రముఖులకు తక్షణమే సేల్‌డీడ్ చేశారు. ప్రతి డాక్యుమెంట్‌లోనూ ప్లాట్ పక్కన రోడ్లు, ఇతర ప్లాట్ల సరిహద్దులు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పుడక్కడ ఇళ్ల నిర్మాణ అనుమతులు పొందేందుకు యత్నిస్తున్నారు. ఉన్నతాధికారులు ఈ క్రమబద్ధీకరణను రద్దు చేసి, స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

మహమ్మారులపై యుద్ధంలో సన్నద్ధతే ఆయుధం

- నీతి ఆయోగ్ నిపుణుల కమిటీ నివేదిక

8 లో

ఇక 'పది' సైన్స్ పరీక్ష రెండు రోజులు

- తొమ్మిదో తరగతికీ వర్తింపు
- విద్యాశాఖ నిర్ణయం.. గత జీవోకు సవరణ

8 లో

ప్రతి కుటుంబానికి ఓ క్యూఆర్ కోడ్

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించిన నేపథ్యంలో కార్డుపై వారి ఫొటోనే ఉండనున్నట్లు తెలుస్తోంది.

రేషన్, ఆరోగ్యం, పింఛన్.. అన్నింటికీ ఒకటే



రాజస్థాన్‌లో లబ్ధిదారులకు ఇచ్చిన కార్డు

ప్రస్తుతం రాష్ట్రంలో రేషన్‌కు ఒకటి.. ఆరోగ్యానికి మరోటి.. ఇతర పథకాలకు ఇంకోటి.. ఇలా వేర్వేరుగా కార్డులు ఉన్నాయి. ఇక నుంచి ఒకే కార్డులో లబ్ధిదారులు అర్హత కలిగిన అన్ని సంక్షేమ పథకాల వివరాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకువస్తోంది. ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు(వన్ స్టేట్. వన్ డిజిటల్ కార్డ్) విధానంతో ముందుకు వెళుతోంది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ కన్వీనర్‌గా సీనియర్ అధికారులతో ప్రత్యేక కమిటీ వేసింది. అధికారుల బృందం సెప్టెంబరు 25 నుంచి 27 వరకు రాజస్థాన్, కర్ణాటక, హరియాణా, మహారాష్ట్రల్లో అధ్యయనం చేసి వచ్చి సీఎంకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. గత పది రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్డుల రూపకల్పనపై ఉన్నతాధికారులతో ఐదారు సమావేశాలు నిర్వహించారు. అక్కడి వాటిలో మేలైన అంశాలను తీసుకుంటూ కార్డు రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చినా కొంతమేర మార్పుచేర్పులు జరిగే అవకాశాలున్నాయి. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఈనెల 3న సీఎం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్డులో తొలుత రేషన్, మహాలక్ష్మి పథకాల లబ్ధిదారులను అనుసంధానం చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే 89 లక్షలకుపైగా రేషన్ కార్డులున్నాయి. తొలుత ఈ కార్డులు, అందులో లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డుల్లో చేరుస్తారు. కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వివరాల్ని ఆ తర్వాత చేర్చనున్నట్లు సమాచారం. అదేవిధంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలవుతోంది. వీరి వివరాల్ని కూడా డిజిటల్ కార్డులో తొలి దశలోనే అనుసంధానించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, పింఛన్ల పథకాలు, లబ్ధిదారుల్ని డిజిటల్ కార్డులో చేర్చే అవకాశాలున్నాయి.

కార్డు ఎలా పనిచేస్తుందంటే..

రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ ఫ్యామిలీ డిజిటల్ కార్డులోని క్యూఆర్ కార్డును స్కాన్ చేస్తే.. ఆ కుటుంబానికి రేషన్ కార్డు ఉందా? లేదా? ఉంటే కార్డు రకాన్ని బట్టి అందులో ఎంతమంది పేర్లు ఉన్నాయి.. వారికి ఎన్ని కిలోల బియ్యం, గోధుమలు, చక్కెర ఇవ్వాలి.. ఈ వివరాలన్నీ తెలిసిపోతాయి. ఇదే కార్డుతో ఆసుపత్రికి వెళ్తే రాజీవ్ ఆర్యోగశ్రీకి అర్హులా లేదా.. తెలుస్తుంది. ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణానికీ ఈ కార్డు ఉపకరిస్తుంది. ఉదాహరణకు ఒక కుటుంబంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉంటే.. ముగ్గురు మూడు ఆధార్ కార్డులు పట్టుకుని ప్రయాణించాలి. అదే ఈ కార్డులోని క్యూర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ కుటుంబంలో ఉచిత ప్రయాణానికి అర్హులైన వారి వివరాలన్నీ వస్తాయి. అదేవిధంగా భవిష్యత్‌లో ఏదైనా పథకం కోసం దరఖాస్తు చేయాల్సి వస్తే పదేపదే ఆధార్ సమర్పించడం వంటి వ్యయప్రయాసలు ఉండవని ఓ అధికారి తెలిపారు. డిజిటల్ కార్డులోని ఆ కుటుంబసభ్యుడి, సభ్యురాలి యూనిక్ సంఖ్యను నమోదు చేస్తే సరిపోతుందన్నారు.

బస్తర్ అడవుల్లో శరాఘాతం

(మొదటి పేజీ తరువాయి)

2026కల్లా మావోయిస్టులను పూర్తిగా అంతం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పదేపదే చెబుతున్న క్రమంలో ఇది అంతిమయుద్ధంగా భావిస్తున్నారు. 'ఆపరేషన్ కగార్' పేరిట వేల సంఖ్యలో కేంద్ర భద్రతా బలగాలు అబూజ్‌మడ్ అడవుల్లోకి చొచ్చుకెళుతుండటమే ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు.

దండకారణ్యంలో ఇదే భారీ ఎన్‌కౌంటర్

అబూజ్‌మడ్ దండకారణ్యంలో ఇంత పెద్దఎత్తున మావోయిస్టులు మరణించడం ఇదే తొలిసారి. మావోయిస్టు చరిత్రలోనే ఇది రెండో అతి పెద్ద ఘటన. ఈ ఏడాది ఏప్రిల్ 16న బస్తర్ అడవుల్లోనే చోటుచేసుకున్న ఎన్‌కౌంటర్‌లో 29 మంది మావోయిస్టులు మరణించారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా బామ్రాగఢ్ తాలూకా కసన్‌సూర్ బోరియా అటవీప్రాంతంలో.. 2018 ఏప్రిల్ 22, 23 తేదీల్లో వరుసగా రెండు రోజులపాటు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏకంగా 42 మంది మావోయిస్టులు చనిపోయారు. అనంతరం అంత భారీ సంఖ్యలో మావోయిస్టులు హతమైన ఘటన తుల్‌తులిదే. 2021 నవంబరు 13న గడ్చిరోలిలోని గ్యారపట్టి-కోట్గుల్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు దీపక్ తేల్‌తుమ్డే సహా 26 మంది మృతిచెందారు. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది సెప్టెంబరు నాటికే 88 ఘటనల్లో 37 మంది పౌరులతోపాటు 18 మంది భద్రతా సిబ్బంది మృతిచెందగా.. ఏకంగా 164 మంది మావోయిస్టులు మరణించారు. శుక్రవారం నాటి ఎన్‌కౌంటర్‌తో మృతుల సంఖ్య 200కి చేరింది. తుల్‌తులి మృతుల్లో తెలుగు రాష్ట్రాల వారున్నారా అని తెలంగాణ నిఘావర్గాలు ఆరా తీస్తున్నాయి. విజయవాడకు చెందిన జోరిగె నాగరాజు అలియాస్ రామకృష్ణ ఉన్నట్లు తెలుస్తోంది. విజయవాడ సమీపంలోని పెనమలూరు మండలం పోరంకి గ్రామానికి చెందిన నాగరాజు ఐటీఐ చదివి ఉద్యమంలోకి వెళ్లారు. మరో మృతురాలిని ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా ఎర్మగూడకు చెందిన నీతి అలియాస్ ఊర్మిళ అలియాస్ కొప్పే (41)గా అనుమానిస్తున్నారు.

నెత్తురోడిన దండకారణ్యం

(మొదటి పేజీ తరువాయి)

సంయుక్త బలగాలు ఓర్చా, బర్సూర్, గోవెల్, నెందూర్, తుల్‌తులి అటవీ ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్‌కు బయలుదేరి వెళ్లాయి. నెందూర్-తుల్‌తులి అడవుల్లో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. చీకటి పడేవరకు ఇవి కొనసాగాయి. సాయంత్రానికి 14 మంది మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలం వద్ద ఏకే-47, ఎస్ఎల్ఆర్ తుపాకులు తదితర 36 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఎదురుకాల్పుల ఘటనను నారాయణ్‌పూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ ధ్రువీకరించారు. దీనిపై బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ఇరు జిల్లాల ఎస్పీల నుంచి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.



నేర్చుకోవడం ఎప్పటికీ ఆపొద్దు

ఉద్యోగంలో చేరగానే చాలా మంది తమ జీవితాశయం నెరవేరినట్లు భావిస్తూ ఇక నేర్చుకోవడాన్ని ఆపేస్తుంటారు. వారు గుర్తించాల్సింది ఏంటంటే ప్రస్తుత పోటీ ప్రపంచంలో నేర్చుకోవడమన్నది నిరంతర ప్రక్రియగా ఉండాలి. సాధ్యమైనన్ని ఎక్కువ నైపుణ్యాలు సొంతం చేసుకోండి. వయసు, హోదా తారతమ్యాలు లేకుండా ప్రతి ఒక్కరి నుంచి ఏదో ఒక విషయం నేర్చుకుంటూనే ఉండండి. సృజనాత్మక జిజ్ఞాసను, నేర్చుకోవాలన్న కుతూహలాన్ని చంపు కోకండి. మీరు సముపార్జించిన జ్ఞానానికి మీరే గర్వపడే రోజు ఒకటి వస్తుంది.

– సౌందర్యా రాజేశ్, వర్క్ కల్చర్ స్ట్రాటజిస్ట్





శ్రీవారికి పట్టువస్త్రాలను సమర్పించడానికి వస్తూ ఆలయ ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు. చిత్రంలో తితిదే ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి తదితరులు ★ పెద్దశేష వాహనంపై మలయప్ప స్వామి

వైభవంగా తిరుమల బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఈనాడు–తిరుపతి, తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు శుక్రవారం సాయంత్రం 5.45 నుంచి 6 గంటల మధ్య మీనలగ్న శుభముహూర్తంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గరుడ పటాన్ని ఊరేగించి బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి సమక్షంలో ధ్వజపటాన్ని ఎగరవేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీసమేతంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. రాత్రి 7.45 గంటలకు భార్య భువనేశ్వరితో కలిసి బేడి ఆంజనేయ స్వామివారి ఆలయం వద్దకు చేరుకున్న సీఎంకు ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ముఖ్యమంత్రి తలకు పరివట్టం చుట్టి పట్టువస్త్రాలు అందజేశారు. చంద్రబాబు దంపతులు ధ్వజస్తంభానికి నమస్కరించి, శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్చారణతో పండితులు ఆశీర్వచనం అందించి చంద్రబాబుకు శేషవస్త్రాన్ని కప్పారు. తితిదే ఈవో తీర్థప్రసాదాలు అందజేశారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఓఎస్డీగా వెంకట్‌సత్య



ఈనాడు, హైదరాబాద్: కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డికి ఓఎస్డీ(ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ)గా వెంకట్‌సత్య కనేష్‌గొలి నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వెంకట్‌సత్య.. డిప్యూటీ సెక్రటరీ హోదాలో కేంద్ర మంత్రికి నాలుగేళ్ల పాటు ఓఎస్డీగా కొనసాగుతారు. ఈ మేరకు కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సీఎంకు ఫిర్యాదు

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలు వల్ల బీసీలకు నష్టం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తెలిపారు. శుక్రవారం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను అమలుచేసిందని విమర్శించారు. జనాభాలో 5 శాతం కూడా లేని ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్‌ను ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.

వచ్చే ఎన్నికల్లో 90-100 సీట్లు గెలిచేలా పనిచేస్తా!

● పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



ఈనాడు, నిజామాబాద్: "తెలంగాణలో మత, కుల రాజకీయాలను సహించబోం. అధిష్ఠానం నాపై పెట్టిన బాధ్యత మేరకు వచ్చే శాసనసభ ఎన్నికల్లో 90-100 సీట్లు గెలిచేలా సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి పనిచేస్తా. రాష్ట్రం నుంచి 15 మంది ఎంపీలను పార్టీకి అందిస్తాం" అని పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టంచేశారు. పీసీసీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టాక తొలిసారి తన సొంత జిల్లా నిజామాబాద్‌కు వచ్చిన సందర్భంగా శుక్రవారం స్వాగత-సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు. నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ ప్రసంగిస్తూ... "కష్టపడి పనిచేసిన వారికి కాంగ్రెస్‌లో గుర్తింపు దక్కుతుందనడానికి నేనే నిదర్శనం. ఎన్నో ఒడిదొడుకులు, ఓటములు, అవమానాలు ఎదురైనా పార్టీని వీడలేదు. దేవుడు వడ్డీతో కలిపి పీసీసీ అధ్యక్షుడి పదవి ఇచ్చారు. పీసీసీ కార్యవర్గంలో కనీసం 60 శాతానికి తగ్గకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యమిస్తాం. మోదీ పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదు. దేవుళ్ల పేర్లతో భాజపా ఓట్ల బిచ్చమెత్తుతోంది. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేశారు. అసెంబ్లీకి వెళ్లకుండా ముఖం చాటేశారు. కేటీఆర్, హరీశ్‌రావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు డ్రామాలాడుతున్నారు. వారికి రాహుల్‌గాంధీని విమర్శించే హక్కులేదు" అని స్పష్టంచేశారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ... "సామాజిక న్యాయం కాంగ్రెస్‌లోనే సాధ్యం. బలహీనవర్గాలకు చెందిన మహేశ్‌గౌడ్‌కు పీసీసీ పదవి దక్కడమే ఇందుకు నిదర్శనం. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి" అని పిలుపునిచ్చారు.

ప్రతిపక్షాల డ్రామాలను తిప్పికొట్టాలి: మంత్రులు

ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా... ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేందుకు ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని మంత్రులు మండిపడ్డారు. సన్మాన సభలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ప్రభుత్వం ఏపనిచేసినా కొందరు ప్రతిపక్ష నేతలు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కార్యకర్తలు ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే 22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని, రానున్న రోజుల్లో మిగతా వారికి మాఫీ చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తవ్వగానే.. రైతు భరోసాను, జనవరి నుంచి సన్న బియ్యం హామీలను అమలు చేస్తామన్నారు. కొత్త పింఛన్లనూ ఇస్తామన్నారు. ఏఐసీసీ కార్యదర్శులు విశ్వనాథ్, గిడుగు రుద్రరాజు, ఎంపీలు సురేశ్ శెట్కార్, అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి, లక్ష్మీకాంతరావు, కేఆర్ నాగరాజు, లక్ష్మణ్‌కుమార్, నేతలు మధుయాస్కీ గౌడ్, షబ్బీర్‌అలీ, మండవ వెంకటేశ్వరావు, వి.హన్మంతరావు, అజారుద్దీన్, వేంనరేందర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

దసరా కానుకగా రెండు పడక గదుల ఇళ్లు

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను దసరా కానుకగా పేదలకు పంపిణీ చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. నిజామాబాద్ కలెక్టరేట్‌లో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖలతో కలిసి ఆయన వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... "అసంపూర్తిగా ఉన్న ఇళ్లను రెండు, మూడు నెలల్లో పూర్తి చేయిస్తాం. వీటి పంపిణీపై త్వరలోనే మార్గదర్శకాలను విడుదల చేస్తాం. ఈ నెలలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కూడా అమలు చేస్తాం. నియోజకవర్గానికి 3500-4000 వరకు మంజూరు చేస్తాం. ఈ నెలాఖరులో కొత్త ఆర్వోఆర్ చట్టం అమల్లోకి వస్తుంది" అని వెల్లడించారు.

సౌరవిద్యుత్ ప్లాంట్లపై ఆర్థికభారం

● వీలింగ్ ఛార్జీలను 10 రెట్లు పెంచాలని డిస్కంల ప్రతిపాదన ● తాము మోయలేమని ప్లాంట్ల యాజమాన్యాల ఆందోళన

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని సౌర విద్యుత్ ప్లాంట్లపై వీలింగ్ ఛార్జీల భారం అనూహ్యంగా పెరగనుంది. వాటిపై ప్రస్తుతమున్న వీలింగ్ ఛార్జీలను ఏకంగా 10 రెట్లు అధికంగా పెంచడానికి అనుమతివ్వాలని రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)లు రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఈఆర్సీ)కి ప్రతిపాదించడమే ఇందుకు కారణం. ఈ చర్యతో సౌరవిద్యుత్ ప్లాంట్ల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఇతర రాష్ట్రాల మాదిరిగా తగ్గించాలని ఈఆర్సీకి విన్నవిస్తున్నాయి.

ఏమిటీ వీలింగ్ ఛార్జీ...

ఒక వినియోగదారుడు తన ఇల్లు, పరిశ్రమలకు సాధారణ కనెక్షన్ నుంచి విద్యుత్‌ను వాడుకుంటారు. ఒకవేళ ఆయన వాటికి దూరంగా ఉన్న తన సొంత భూమిలో సౌరవిద్యుత్ ప్లాంటును స్థాపిస్తే... అక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను డిస్కంకు చెందిన గ్రిడ్‌కు పంపిస్తారు. ఈ ప్రక్రియలో వినియోగదారుడి సౌర ప్లాంటులో ఉత్పత్తి అయిన విద్యుత్‌ని... ఆయన సొంతిల్లు, పరిశ్రమలకు సరఫరా చేయడానికి వసూలు చేసే రుసుమునే 'వీలింగ్ ఛార్జీ' అని డిస్కంలు పిలుస్తున్నాయి.

ఇదేం పెంపు బాబోయ్...

దక్షిణ డిస్కం... తన పరిధిలోని 33 కేవీ ఓల్టేజీ సామర్థ్యమున్న సౌరవిద్యుత్ ప్లాంటులో ఉత్పత్తి అయ్యే ప్రతి కిలోవాట్‌కు రూ.38.82 చొప్పున వీలింగ్ ఛార్జీని వసూలు చేస్తోంది. దీన్ని ఈ ఏడాది నుంచి రూ.397కి పెంచేందుకు అనుమతించాలని ఈఆర్సీని కోరింది. ఉత్తర డిస్కం సైతం... ప్రస్తుత తీసుకుంటున్న రూ.72.29ని ఇకపై రూ.732కి పెంచుతామని ప్రతిపాదించింది. ఇలా ఈ ఏడాది నుంచి రాబోయే ఐదేళ్ల వరకు (2024-29) వీలింగ్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలను ఇచ్చాయి. ఉదాహరణకు ఈ ఏడాది ఉత్తర డిస్కం రూ.732 ప్రతిపాదించగా ఏటా కొంత చొప్పున పెంచుతూ... ఐదో ఏడాది(2028-29)లో రూ.1,126 వసూలు చేస్తామంది. దక్షిణ డిస్కంలో ఈ పెంపు రూ.397 నుంచి ఐదేళ్లకు రూ.602కి చేరుతుందని ఈఆర్సీకి తెలిపింది.

ఓల్టేజీ మార్పులో వడ్డన

డిస్కంలు ఇంతకాలం వీలింగ్ ఛార్జీలను 33కేవీ, 11 కేవీ, లోటెన్షన్(ఎల్‌టీ) అనే మూడు కేటగిరీల్లో వసూలు చేస్తున్నాయి. ఈ ఏడాది నుంచి ఈ మూడింటిని ఒకే కేటగిరీకి మార్చేస్తామని, ఒకే ఛార్జీని వసూలు చేస్తామని ప్రతిపాదించాయి. ఇలా చేస్తే ఎల్‌టీ వర్గాలకు తగ్గి, 33 కేవీ వినియోగదారులపై భారీగా ఆర్థికభారం పడనుంది. సౌరవిద్యుత్‌ను సొంతంగా(క్యాప్టివ్) వాడుకునే... ఓపెన్ యాక్సెస్, థర్డ్‌పార్టీకి అమ్ముకునే ప్లాంట్లలో అత్యధిక శాతం 33కేవీ స్థాయివే ఉన్నాయి. అంటే పరిశ్రమలపై ఆర్థికభారం ఎక్కువగా ఉండనుంది.

నష్టాలొస్తాయని పెంచుతున్నాం

ఇళ్లు, భవనాల పైకప్పులపై(రూఫ్‌టాప్), వ్యవసాయ బోర్లకు సౌర పలకలను పెడితే సౌర విద్యుదుత్పత్తి పెరుగుతుందని, దాని పంపిణీలో భారీగా నష్టాలు వస్తాయని, వాటిని పూడ్చుకోవడానికే వీలింగ్ ఛార్జీల పెంపును ప్రతిపాదించినట్లు డిస్కంలు తెలిపాయి. ఉదాహరణకు విద్యుత్తు పంపిణీకి ప్రస్తుత ఏడాది(2024-25)లో దక్షిణ డిస్కంకు రూ.5100 కోట్లు, ఉత్తర డిస్కంకు రూ.3329 కోట్ల వ్యయం అవుతుంది. ఈ సొమ్మును రాబట్టుకోవాలంటే వీలింగ్ ఛార్జీలు పెంచకతప్పదని మండలికి వివరించాయి.

◆ వీలింగ్ ఛార్జీలను పెంచితే తమ ప్లాంట్లను మూసివేయడం తప్ప, తమకు మరో మార్గం లేదని సౌరవిద్యుత్ ప్లాంట్ల యాజమాన్యాల సంఘం శుక్రవారం ఈఆర్సీ ఛైర్మన్ శ్రీరంగారావుకు ఇచ్చిన వినతిపత్రంలో తెలిపాయి. వీటితోపాటు కొత్తగా గ్రిడ్ సపోర్టు, స్టాండ్‌బై ఛార్జీలను విడిగా వసూలు చేస్తామని డిస్కంలు ప్రతిపాదించాయని తెలిపింది. దీనిపై శ్రీరంగారావును 'ఈనాడు' వివరణ అడగ్గా... డిస్కంల ప్రతిపాదనలపై బహిరంగ విచారణ జరిపిన తర్వాతే ఒక నిర్ణయానికి వస్తామని చెప్పారు.

పోలీసుశాఖకు బిల్లుల పరేషాన్

● టీఏ, డీఏల చెల్లింపుల్లో ఆలస్యం



ఈనాడు, హైదరాబాద్: పోలీసుశాఖలో అత్యున్నత అధికారుల్లో ఒకరు, విధి నిర్వహణలో భాగంగా పర్యటనకు వెళ్లి వచ్చారు. దీనికి సంబంధించి టీఏ బిల్లు రూ.10వేలు చెల్లించమని దరఖాస్తు పెట్టుకున్నారు. ఎంతకీ మంజూరు కాకపోవడంతో స్వయంగా ఆయనే రంగంలోకి దిగారు. రెండు నెలలు కష్టపడి, అనేకమార్లు మాట్లాడిన తర్వాతగానీ బిల్లులు మంజూరుకాలేదు... విసిగిపోయిన ఆయన అసలీ గొడవంతా ఎందుకని పర్యటనలే తగ్గించుకున్నారు. పోలీసుశాఖలో పేరుకుపోతున్న బిల్లుల ప్రభావం శాంతిభద్రతలపై పడే ప్రమాదం కనిపిస్తోంది. బిల్లులు రావడంలేదని అధికారులు పర్యటనలు మానుకుంటే కిందిస్థాయి సిబ్బందిపై పర్యవేక్షణ లోపించే అవకాశం ఉంది.

ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రభుత్వం చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉంటున్న సంగతి తెలిసిందే. పదవీ విరమణ తర్వాత ఉద్యోగులకు చెల్లించాల్సిన పీఎఫ్, గ్రాట్యుటీ వంటివి కూడా ఆగిపోతున్నాయి. మిగతా బిల్లులన్నీ ఒక ఎత్తయితే పోలీసుశాఖది మరో ఎత్తు. పోలీసుల పనితీరు మందగిస్తే దాని ప్రభావం సమాజంపై వెంటనే కనిపిస్తుంది. క్షేత్రస్థాయిలో కానిస్టేబుల్ నుంచి డీజీపీ వరకు గొలుసుకట్టులా కలిసికట్టుగా పనిచేయాల్సి ఉంటుంది. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు గస్తీ నిర్వహించాల్సి ఉంటుంది. నేరగాళ్లను పట్టుకునేందుకు వివిధ ప్రాంతాల్లో పర్యటించాల్సి వస్తుంది. ఇవన్నీ ఖర్చుతో కూడుకున్న విషయాలే. కానీ ఆర్థిక సమస్యల కారణంగా కొంతకాలంగా పోలీసుశాఖకు రావాల్సిన బకాయిలు పెండింగ్‌లో ఉంటున్నాయి. పోలీసుశాఖకు వెన్నెముకలాంటి ఒక విభాగానికి దాదాపు రూ30 కోట్ల బిల్లులు చెల్లించలేదు. దీంతో ఆ విభాగం నిర్వహణ బాధ్యతలలో పాలుపంచుకునే సంస్థలు సేవలు అందించేందుకు వెనకాడుతున్నాయి. అధికారులు సొంతశాఖలోని ఇతర విభాగాల నుంచి కొంత అప్పు తీసుకొని సర్దుబాటు చేయాల్సి వస్తోంది. గస్తీ వాహనాలకు పెట్రోల్, డీజిల్‌తోపాటు విడిభాగాల బిల్లులు కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. దీంతో వాహనాలను బయటకు తీయడం సవాలుగా మారింది. ముఖ్యంగా సిబ్బందికి టీఏ, డీఏలు కూడా సకాలంలో చెల్లించలేకపోతున్నారు. కేసుల దర్యాప్తులో భాగంగా నేరగాళ్లను పట్టుకునేందుకు ఆగమేఘాల మీద వెళ్లాల్సి ఉంటుంది. ఇటువంటప్పుడు ఎక్కడికక్కడ యూనిట్ అధికారులు సీక్రెట్ రివార్డు నిధుల వంటివాటి నుంచి సర్దుబాటు చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్ ఖర్చుల కోసం ప్రతి నెలా చెల్లించాల్సిన నిర్వహణ నిధులు కూడా సకాలంలో అందడం లేదు. స్టేషన్ ఖర్చుల కోసం బాధితులపై ఆధారపడకుండా ఉండేదుకే ఈ నిధులు ఇవ్వడం మొదలుపెట్టారు. ఇవి ఆగిపోతే పోలీసులు మళ్లీ బాధితులవైపు చూసే ప్రమాదం ఉంది. పోలీసుశాఖకు ఉన్న ప్రత్యేకత దృష్టిలో పెట్టుకొని బిల్లుల చెల్లింపులో ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు.

ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

శంషాబాద్, న్యూస్‌టుడే: అమెరికా, జపాన్ దేశాల్లో పర్యటించి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అధికార బృందానికి కాంగ్రెస్ శ్రేణులు శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. సెప్టెంబరు 24న అధికారులతో కలిసి విదేశాలకు వెళ్లిన భట్టి విదేశీ పర్యటన ముగించుకుని శుక్రవారం నగరానికి వచ్చారు. రాత్రి 10.45 గంటలకు శంషాబాద్‌కు చేరుకున్న భట్టికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మేళాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కార్పొరేషన్ల ఛైర్మన్లు చల్లా నరసింహారెడ్డి, నాయుడు సత్యం, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాయల నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు, ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అడవుల్లో గిరిజనులను ఇబ్బంది పెట్టొద్దు

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్

ఈనాడు, హైదరాబాద్: అటవీ శాఖ అధికారులు కేవలం అడవుల సంరక్షణకే పరిమితం కాకుండా గిరిజనుల రక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో ఆయన అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గిరిజనులకు ప్రభుత్వాలు చోట్ల పట్టాలిచ్చారని, వాటిలో రైతులు వ్యవసాయం చేయాలనుకుంటే అటవీ అధికారులు బోర్లు వేయకుండా, కరెంట్ సరఫరా కాకుండా అడ్డుపడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి గిరిజనులను ఇబ్బందులకు గురిచేయొద్దని సూచించారు. గిరిజనులు ఎక్కువగా ఉన్నచోట ప్రకృతి పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తే వారికి ఉపాధి లభిస్తుందన్నారు. అటవీ భూమి ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ వేయాలన్నారు.

గ్రహం అనుగ్రహం

5–10–2024 శనివారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం; దక్షిణాయణం; శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం

తదియ: తె. 4-32 తదుపరి చవితి

స్వాతి: రా. 7-53 తదుపరి విశాఖ

వర్జ్యం: రా. 1-58 నుంచి 3-42 వరకు

అమృత ఘడియలు: ఉ. 10-13 నుంచి 11-58 వరకు

దుర్ముహూర్తం: ఉ. 5-54 నుంచి 7-28 వరకు

రాహుకాలం: ఉ. 9-00 నుంచి 10-30 వరకు

సూర్యోదయం: ఉ. 5.54; సూర్యాస్తమయం: సా.5.45

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	42.0	26.5
విశాఖపట్నం	37.8	26.8
నెల్లూరు	37.5	25.8
గుంటూరు	37.0	26.0
విజయవాడ	36.4	25.4
ఖమ్మం	35.8	24.4
తిరుపతి	35.2	25.7
నిజామాబాద్	35.1	23.9
విజయనగరం	35.0	27.0
సూర్యాపేట	35.0	27.0
ఆదిలాబాద్	34.8	24.2
అనంతపురం	34.8	24.0
రామగుండం	34.6	24.5
హనుమకొండ	34.6	24.5
కర్నూలు	34.4	26.0
తాడేపల్లిగూడెం	34.2	26.7
మెదక్	34.2	21.0
కడప	34.0	25.0
కరీంనగర్	33.0	23.0
హైదరాబాద్	32.8	23.3
నల్గొండ	31.0	23.8
మహబూబ్‌నగర్	30.3	23.2

ఇదీ సంగతి!



కులవివక్షపై పోరాడుతుంటేనూ వేరే కేసు పెట్టి లోపలేయించా. అక్కడెలా ఎదుర్కొంటాడో చూస్తా!!


ఈనాడు

మాదక రక్కసిపై సమష్టి పోరు

మాదకద్రవ్యాలు మెదడును మొద్దుబార్చి, యుక్తాయుక్త విచక్షణను చంపేస్తాయి. అతిజుగుప్సాకరమైన అఘాయిత్యాలకు పాల్పడేలా మనిషిని అవి ఉసిగొల్పుతాయి. సామాజిక సంక్షోభానికి దారితీసే గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటివి దేశీయంగా తరచూ భారీగా పట్టుబడుతున్నాయి. తాజాగా దిల్లీలో రూ.5600 కోట్ల విలువైన డ్రగ్స్ పోలీసుల చేతికి చిక్కాయి. అంతకు ఎన్నోరెట్ల సరకు క్షేమంగా గమ్యస్థానాలకు చేరిపోతోంది. యువతతో పాటు బడిపిల్లలూ మాదకద్రవ్యాలకు అలవాటు పడుతుండటంతో దేశ భవితే పెనుప్రమాదంలో పడుతోంది. జగన్ జమానాలో దేశానికి గంజాయి రాజధానిగా ఏపీ పరువుమాసింది. ఎక్కడపడితే అక్కడ పప్పుబెల్లాల్లా దొరుకుతుండటంతో ఎంతోమంది మత్తుమందులకు బానిసలయ్యారు. వాటిని అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, ప్రతిజిల్లాకూ ఒక నార్కొటిక్స్ కంట్రోల్ సెల్‌ను కొలువుతీర్చాలని ఏపీ మంత్రివర్గ ఉపసంఘం నిశ్చయించింది. మాదకద్రవ్యాల విషకౌగిలి నుంచి రాష్ట్రానికి విముక్తి లభించాలంటే- సర్కారీ సంకల్పం సత్వరం వాస్తవరూపం దాల్చాలి. ఆయా విభాగాలకు సరైన వనరులు, అధికారాలను కల్పించి మాదక ముఠాలపై ఉక్కుపాదం మోపాలి.

అధికారిక గణాంకాల ప్రకారం- పది కోట్ల మందికి పైగా భారతీయులు ప్రాణాంతక డ్రగ్స్ ఊబిలో కూరుకుపోయారు. ఏపీలో అలాంటివారు 20.19 లక్షల మంది వరకు ఉన్నారు. అందులో దాదాపు పదహారు శాతం 10-17 ఏళ్ల లోపువారే. సర్కారీ నివేదికల మేరకు తెలంగాణలో 12 లక్షల మంది మాదక మహమ్మారి గుప్పిట్లో చిక్కుకున్నారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో డ్రగ్స్ సరఫరా, వినియోగం పెచ్చుమీరుతున్నాయి. వాటిని కట్టడి చేసేందుకు నాలుగు నార్కొటిక్స్ ఠాణాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మాదకద్రవ్యాలపై పోరులో భాగంగా కేంద్రం సైతం నశాముక్త్ భారత్ అభియాన్‌ను భుజాలకెత్తుకుంది. అయినా, దేశీయంగా మత్తురక్కసి స్వైరవిహారం ఆగడం లేదు. దక్షిణాసియాలో మత్తుపదార్థాలకు అతిపెద్ద మార్కెట్ ఇండియాయేనని అంతర్జాతీయ నివేదిక ఒకటి ఇటీవల తేల్చిచెప్పింది. ఆ ప్రాంతంలో 2017-21 మధ్య పట్టుబడిన హెరాయిన్‌లో మూడింట రెండొంతులకు ఇండియాతో సంబంధముంది. డార్క్ వెబ్, క్రిప్టో మార్గాల్లోనూ డ్రగ్స్ వెల్లువెత్తుతున్నాయి. కొరియర్ల ద్వారా నేరుగా నట్టింటికి వచ్చేస్తూ, ఎన్నో కుటుంబాలను అవి సర్వనాశనం చేస్తున్నాయి!

డ్రగ్స్ దందాలకు పాల్పడితే కఠిన దండన తప్పదన్న భయం ఉంటేనే ఆ నేరాలు అదుపులోకి వస్తాయి. కానీ, సంబంధిత విభాగాల సిబ్బందికి సరైన శిక్షణ అందకపోవడం, నమూనాల సేకరణలో లోపాలు, పరీక్షలకు తగిన సదుపాయాలు కొరవడటం వంటివి మాదక ముఠాలకు అయాచిత వరాలవుతున్నాయి. సర్కారీ ఏజెన్సీల నడుమ సమన్వయ లోపాలు, ఎంతకీ తెమలని కేసులతో పరిస్థితులు మరీ విషమిస్తున్నాయి. ఈ మేరకు అంతర్జాతీయ మత్తుపదార్థాల నిరోధక వ్యూహ నివేదిక చేదు వాస్తవాలను వెల్లడించింది. మాదకద్రవ్యాలను గుర్తించడం, వాటి రవాణా వ్యవస్థను విచ్ఛిన్నం చేయడం, దోషులను కటకటాల్లోకి నెట్టడం, వ్యసనపరులను ఆ చెరలోంచి బయటపడేయడం... డ్రగ్స్‌పై పోరాటంలో కీలకాంశాలివి. దేశీయంగా అవేమీ సక్రమంగా సాగడం లేదు. మాదక దందాసురుల పీచమణచడం- ఏ ఒక్క రాష్ట్రం వల్లో అయ్యేపని కాదు. ఛోటామోటా సరఫరాదారులకు కాకుండా కింగ్‌పిన్‌లకు సంకెళ్లు వేసేవిధంగా కేంద్రమూ రాష్ట్రాలూ సమష్టిగా కృషిచేయాలి. అప్పుడే డ్రగ్స్ ముప్పు తప్పుతుంది!



ఎవరి సమయం వారిదే. మరొకరి నుంచి దాన్ని అద్దెకు తెచ్చుకోలేం. ఎవరేమనుకుంటారో అని ఆలోచిస్తూ సమయాన్ని వృథా చేయకుండా మీరేం చేయాలనుకుంటున్నారో నిర్ణయించుకోండి. ధైర్యంగా మీ అంతరాత్మ చెప్పినట్లు నడుచుకోండి.

– స్టీవ్ జాబ్స్

భగవాన్!

భగవాన్ అనే పదం ఎంతో పవిత్రంగా దైవాన్ని సంబోధిస్తూ ప్రార్థించేది. భగవాన్ అనే మాటకు తగిన లక్షణాలు, అలా పిలిచేందుకు అవతలి వ్యక్తికి ఉండాల్సిన సుగుణాలు ఏంటి? ఓ భగవాన్... అని ఎలుగెత్తి పిలవడం భక్తుల ఆర్తిని తెలుపుతుంది. అది అత్యంత సంతోషం లేదా దుఃఖం కలిగినప్పుడు వచ్చే భావోద్వేగం. భగవాన్ అనే పదం విశిష్టతను పరాశర మహర్షి విష్ణుపురాణంలో వివరించారు. సమగ్రత్వం అనే ఐశ్వర్యం, ధర్మం, యశస్సు, శ్రియం, జ్ఞానం, వైరాగ్యం... ఈ ఆరు గుణాలు కలిగినవారిని భగవాన్ అని కీర్తించవచ్చని పేర్కొన్నారు.

ఆస్తులు, అంతస్తులు, హోదాలు, భూములు, బంగారం... ఇవి భౌతికమైన సంపదలు. ఇవేవీ శాశ్వతం కావు. మొదటి లక్షణమైన ఐశ్వర్యం ఏంటో రుగ్వేదం సైతం వివరించింది. అగ్ని, వాయువు, సూర్య తేజస్సు, జలం నిజమైన ఐశ్వర్యాలు. వీటి



సంరక్షణకు, పోషణకు ఏర్పాటు చేసి తరగని సంపదను అన్ని ప్రాణులకు ఇవ్వగల గుణం ఐశ్వర్యవంతమైన లక్షణం. ఎక్కడ ఏం జరిగినా గ్రహించగల శక్తి సమగ్రత్వం. సర్వ సృష్టి భగవంతుడి దేహంలోని వివిధ భాగాలు అని శ్రీకృష్ణుడు భగవద్గీతలో చెప్పాడు. దేహంమీద పూర్తి అవగాహన మనకు ఉన్నట్లే దైవానికి విశ్వంపై సర్వజ్ఞత్వం ఉండాలి. సమగ్రమైన ఐశ్వర్యం విశాలత్వాన్ని సూచిస్తుంది.

అంతర్యామి

అప్పగించిన పనిని సక్రమంగా బాధ్యతగా నిర్వహించడం ధర్మం. వీరత్వంతో కూడిన ధర్మం అందరినీ రక్షించే సాధనం. యుగాలు గడిచినా చేసిన పనులు, సాధించిన విజయాలను ప్రజలు గుర్తుంచుకుని ఆదర్శాలుగా ఆచరించడం యశస్సు. స్వార్థం లేకుండా పరోపకారం చేయడం శ్రియం. అన్నీ తెలుసుకుని వాటికి తమ వంతు సహకారం, సహాయం అందించాలంటే అందుకు తగిన జ్ఞానం సంపాదించాలి. సద్గురువు మాత్రమే జ్ఞాన ప్రదాత. జగద్గురువు భగవంతుడు. అతడి నుంచే సమస్త వేదాలు, ఉపనిషత్తులు వచ్చాయి. ఆ జ్ఞాన సంపద భగవంతుడి మరో లక్షణం. అన్నీ తనవే అయినా వేటినీ తనకోసం తాను ఉపయోగించడు. నాది అనే స్వార్థం ఉండదు. అన్ని ప్రాణులకోసం ప్రకృతిని సృష్టించాడు. పూర్తి వైరాగ్యంతో నిర్వహిస్తాడు. తామరాకు మీద నీటి బొట్టు మాదిరిగా లోక నిర్వహణ జరుగుతుంది. ఇవీ భగవానుడి ఆరు గుణ సంపదలు.

భాగవతం శ్రీకృష్ణుడు స్వయం భగవానుడని పేర్కొంది. శ్రీకృష్ణుడి జీవితం పూర్తిగా పైన చెప్పిన షడ్గుణ సంపత్తితో సాగింది. అన్నీ తెలిసినా ఏమీ తెలియనట్లు ప్రవర్తిస్తూ తన అవతార ప్రయోజనం కొనసాగించాడు. నెమలి పింఛం ధరించి లోక శృంగారం తనకు వర్తించదని సంకేతాన్నిచ్చాడు. జ్ఞాన ప్రబోధాన్ని భగవద్గీత రూపంలో తరగని సంపదగా అందించాడు. ఓ భగవాన్... అని భక్తితో పిలిచిన ఏనుగు, పాము, సాలీడు మోక్షప్రాప్తి సాధించాయి. భక్తి తప్ప మరొకటి తెలియని తిన్నడు సైతం ఆ దైవకృపకు నోచుకున్నాడు. అలాంటి భక్తితో ప్రార్థిస్తేనే భగవానుడు పలుకుతాడు.

– రావులపాటి వెంకట రామారావు

కల్లోలిత పశ్చిమాసియా

పశ్చిమాసియా సంక్షోభం ముదిరింది. ఇజ్రాయెల్ దాడిలో హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా మరణించడం, లెబనాన్‌పై యూదు సేనల దాడి ఈ సంక్షోభాన్ని కొత్తమలుపు తిప్పాయి. 'నేను లేస్తే మనిషిని కాను' అన్న తీరుగా ఇప్పటివరకు బెదిరింపులకు, నామమాత్ర చర్యలకు పరిమితమైన ఇరాన్‌కు గట్టి సైనిక చర్య తీసుకోవాల్సిన పరిస్థితిని తాజా పరిణామాలు కల్పించాయి. దాంతో తదుపరి ఏం జరగబోతోందన్నది ఉత్కంఠ రేపుతోంది.

హెజ్‌బొల్లా అగ్రనేత హసన్ నస్రల్లాను వేటాడి చంపేందుకు ఇజ్రాయెల్ అత్యాధునిక కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించింది. భూగర్భంలో 60 అడుగుల లోతులోని రహస్య స్థావరంలో దాగివున్న నస్రల్లాను ఏఐ జియోలొకేషన్ సాయంతో పసిగట్టి తుదముట్టించిన తీరు ప్రపంచాన్ని నివ్వెరపరచింది. ఇందుకోసం సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అత్యంత శక్తిమంతమైన బంకర్ బస్టర్ బాంబుల్ని వినియోగించడం ద్వారా ఇజ్రాయెల్ పశ్చిమాసియాలో తనకు తిరుగులేదని చాటుకునే ప్రయత్నం చేసింది. ఇరాన్ వంటి దేశాలను దెబ్బతీసి తనకు అనుకూలమైన రీతిలో పశ్చిమాసియా రాజకీయపటం రూపురేఖల్ని మార్చుకోగల సత్తా తనకుందని చెప్పేందుకు ప్రయత్నించింది. ఇజ్రాయెల్ అంతటితో ఆగలేదు. షియా మతగురువుల పాలనను అంతమొందించండని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇరాన్ ప్రజలకు బహిరంగంగా పిలుపిచ్చారు. ఆ క్రమంలో తమ దేశానికి ఆప్తమిత్రుడైన హసన్ నస్రల్లా హత్యకు ప్రతీకారంగా ఎలాంటి చర్యలూ తీసుకోని ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్కడ పెద్దయెత్తున ప్రదర్శనలు జరిగాయి. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియన్ మెతక వైఖరి పట్ల స్థానిక ప్రజానీకం నుంచి తీవ్ర వ్యతిరేకతా వ్యక్తమైంది.





గట్టిగా బదులిచ్చిన ఇరాన్...

అతిపురాతన దేశమైన ఇరాన్‌ది వేల సంవత్సరాల చరిత్ర. తొందరపాటు చర్యలకు పాల్పడటం ఇరానీల పద్ధతి కానేకాదు. అవమానాన్ని మరచిపోవడమూ వారి తత్వం కాదు. తాపీగానే అయినా శత్రువుపై పగతీర్చుకోవడానికి ఇరానీలు వెనకాడిన సందర్భాలు అరుదు. ఇజ్రాయెల్, అమెరికాల నుంచి తలెత్తగల హాని కూడా నస్రల్లా హత్యపై సత్వర చర్య తీసుకోకుండా ఇరాన్‌ను అడ్డుకొని ఉండవచ్చు. అయితే ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడివల్ల తమ ప్రభుత్వానికి ముప్పు వాటిల్లవచ్చన్న భయం ఇరాన్ పాలకులను ఇజ్రాయెల్‌పై దాడికి పురిగొల్పింది. పర్యవసానంగా శబ్దతరంగాలకు మించిన వేగంతో పయనించే 180 హైపర్ సానిక్ బాలిస్టిక్ క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది ఇరాన్. ఈ క్షిపణుల్లో చాలావరకు తమ లక్ష్యాలను ఛేదించాయి. ఇవి సృష్టించిన విధ్వంసం గురించి ఇదమిత్థంగా తెలియరాలేదు. అయితే, ఇరాన్ క్షిపణి దాడిలో ఒక పాలస్తీనీయుడు, ఒక ఇజ్రాయెల్ పౌరుడు మరణించినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ చెబుతున్నాయి. ఇరాన్ దాడిలో ఇజ్రాయెల్‌కు చెందిన వైమానిక స్థావరం ధ్వంసమైందన్నది అనధికారిక వార్తా కథనాల సారాంశం. ఈ దాడికి పాల్పడటం ద్వారా ఇరాన్ 'మీ ఇష్టారాజ్యం ఇక సాగబోద'ని అమెరికా, ఇజ్రాయెల్‌లకు గట్టిగా హెచ్చరించినట్టయింది. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ సైనిక శక్తికి, యుక్తికి తిరుగులేదన్న అభిప్రాయాన్ని ఈ దాడి పటాపంచలు చేసింది. నస్రల్లాను హతమార్చి ఇక తనకు తిరుగులేదన్న భావన కలిగించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు, ఇరాన్ ప్రతీకార చర్యతో కోపోద్రిక్తులయ్యారు. వందలాదిగా ఇరానీ మిసైళ్లు తమ దేశ రక్షణ వ్యవస్థలను ఛేదించుకొని రావడం ఆయనను విస్మయానికి గురిచేసిందనడంలో సందేహం లేదు.

ఇరాన్ గత మంగళవారం జరిపిన ప్రతీకార దాడికి లక్ష్యాలనూ జాగ్రత్తగానే ఎంచుకుంది. ఇజ్రాయెల్‌లోని వైమానిక, గూఢచార స్థావరాలపై దాడి చేసిందే కానీ మానవ ఆవాసాల జోలికి పోలేదు. ఇజ్రాయెల్ తన చమురు సహజవాయు శుద్ధి కేంద్రాలపై దాడికి పూనుకున్న పక్షంలో, తన పొరుగున అమెరికా, ఇజ్రాయెల్‌ల ప్రాబల్యం కింద ఉన్న బహ్రెయిన్, ఇరాక్, కువైట్ దేశాల్లోని చమురు శుద్ధి కర్మాగారాలకు మూడినట్టేనని ఇరాన్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇరాన్ చమురు కేంద్రాలపై దాడికి తెగబడటం ద్వారా అమెరికా ఇజ్రాయెల్‌లు తమ సొంత ప్రయోజనాలనే బలిపెట్టే సాహసం చేస్తాయా అన్నది ప్రశ్న. యుద్ధం చేసిన ప్రతిసారీ ఎంతో కొంత పొరుగుదేశ భూభాగాన్ని కబళించడం ఇజ్రాయెల్‌కు ఆనవాయితీ. గాజా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ ప్రారంభించిన యుద్ధం వెనక ఆంతర్యమూ అదే అంటున్నారు. అయితే ఇరాన్ ప్రతీకార దాడి ఇజ్రాయెల్ అంచనాలను తారుమారు చేసింది. తన చమురు, అణు కేంద్రాలపై దాడి జరిపితే తక్షణమే ప్రతీకార చర్యలుంటాయని ఇరాన్ హెచ్చరిస్తోంది. అమెరికా అందించిన ఎఫ్-35 స్టెల్త్ బాంబర్లతో శత్రుదేశాలపై దాడికి ఇజ్రాయెల్ ఉత్సాహం చూపుతున్నా- దాని మిత్రదేశాలైన యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్‌లు అందుకు సమ్మతించడంలేదు. ఆయా దేశాలు ఇరాన్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ప్రత్యక్ష చర్యకూ పూనుకోవద్దని ఇజ్రాయెల్‌ను వారిస్తున్నాయి. అమెరికాలో కొత్త అధ్యక్షుడు కొలువుతీరే దాకా పశ్చిమాసియాను యుద్ధమేఘాలు ఆవరించి ఉండే సూచనలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి.

శాంతి పునరుద్ధరణ క్రమంలో...

అమెరికా, ఇజ్రాయెల్‌లను రెచ్చగొట్టే ఎలాంటి చర్యకూ ఇరాన్ సిద్ధపడబోదని పాశ్చాత్య దేశాలు భరోసా ఇచ్చాకే టెల్ అవీవ్ నస్రల్లాను హతమార్చిందని విశ్లేషకులంటున్నారు. నస్రల్లా కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నారనీ, ఇరాన్ కూడా అందుకు ఆమోదం తెలిపిందనే వార్తలు వస్తున్న సమయంలో ఈ హత్య జరిగింది. శాంతి పునరుద్ధరణ జరుగుతుందనుకున్న తరుణంలో జరిగిన ఈ హింసాత్మక ఘటన వెనక పశ్చిమాసియాలో సాధారణ పరిస్థితులు తిరిగి రాకూడదని కోరుకుంటున్న శక్తుల హస్తముందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి! మధ్యప్రాచ్యంలో తాము మాత్రమే ఇలా చేయగలిగే దమ్మున్నవాళ్లమని బహిరంగంగా చాటి చెప్పేందుకే అమెరికా, ఇజ్రాయెల్‌లు నస్రల్లాను అంతమొందించాయని తదనంతర పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

– సంజయ్ కపూర్



పిల్లలూ పెద్దలూ

పిల్లలకు ప్రేమను పంచివ్వండి. మీ ఆలోచనలను కాదు. వాళ్ల ఆలోచనలు వాళ్లకుంటాయి. వాటిని వికసించనివ్వండి. పిల్లలకు భద్రమైన నీడనివ్వండి. వాళ్ల ఆత్మలు రేపటి ఇంట్లో ఉంటాయి. అక్కడికి మీరు కలలో కూడా వెళ్లలేరు. కానీ మీరు పిల్లల్లా ఉండటానికి ప్రయత్నించవచ్చు. జీవితం వెనక్కి నడవదని, నిన్నటితో నిలిచిపోదని గుర్తించండి. మీరు ఒక విల్లు అయితే దాన్నుంచి దూసుకుపోయే బాణాలు మీ పిల్లలు' అంటారు 'ద ప్రాఫెట్' అనే పుస్తకంలో ఖలీల్ జిబ్రాన్.

మొక్కలకు సూర్యరశ్మి ఎంత అవసరమో సారవంతమైన మట్టీ నీరూ కూడా అంతే అవసరం. అలాగే పిల్లలకు ప్రేమతో పాటు బాధ్యతాయుతమైన పెంపకం కూడా అవసరం. ఆ రెండూ అందించాల్సింది తల్లిదండ్రులే. ఇంట్లో దొరికే ప్రేమ, పోషణను బట్టే పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల ఆధారపడి ఉంటుంది.

ఎదుగుతున్న పిల్లలు ఎప్పుడూ మన ఆంక్షల్లో ఉండాలనుకోకూడదు. మనం ఊహించుకుంటున్న మూసలో వారు ఇమడాలని బలవంతపెట్టకూడదు. వారి కలలను వారినే కననివ్వాలి. వాటిని సాకారం చేసుకునే దారిని పెద్దవారు చూపిస్తే చాలు. పిల్లల్లో లోపాలను, వారు చేసే తప్పులను పదే పదే ఎత్తిచూపకూడదు. అది వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుంది. పిల్లల్లో స్వతహాగా ఉన్న కుతూహలాన్నీ జిజ్ఞాసనీ ప్రోత్సహిస్తూ వాళ్లంతట వాళ్లే నేర్చుకుని ఎదిగే వాతావరణం కల్పించాలి.

తల్లిదండ్రులు తరచూ తమను తాము... పిల్లల వైఖరి అలా ఉండడంలో ఇంటి వాతావరణం పాత్ర ఎంత? అమ్మానాన్నలుగా మన బాధ్యత ఎంత... అని ప్రశ్నించుకోవాలి. ముఖ్యంగా టీనేజ్ పిల్లలు రకరకాల భావోద్వేగాలతో సతమతమవుతుంటారు. గబుక్కున ఒక నిర్ణయం తీసుకోలేక ఇబ్బందిపడుతుంటారు. ఇంత పెద్దవాడివయ్యావు, ఆమాత్రం తెలియదా అని కసురుకోకూడదు. మొదటినుంచి వారికి ఆ అవకాశం ఇస్తూ, తీసుకున్న నిర్ణయాలకు బాధ్యత వహించేలా ప్రోత్సహించాల్సింది పెద్దలే. పిల్లలకు రకరకాల ఆసక్తులు ఉంటాయి. మీకిష్టమైనదే వారికి ఇష్టమవ్వాలని లేదు. మీరు సైన్సు స్టూడెంట్ అయితే వారికి ఆర్ట్స్ నచ్చవచ్చు. మీరు క్రీడాకారులైతే వాళ్లు పుస్తకాలే లోకంగా బతకవచ్చు. తప్పేమీ లేదు. ఆసక్తికీ ప్రతిభకీ సానపట్టగల వాతావరణం కల్పించడమే తల్లిదండ్రుల కర్తవ్యం. బాధ్యతలు పంచుకోనివ్వాలి. అనుబంధాల విలువ తెలపాలి. ఏ అంశమైనా అమ్మానాన్నలతో చర్చించే స్వేచ్ఛనివ్వాలి.

పొట్లకాయలు కొన్ని మెలికలు తిరుగుతాయి. వాటిని పిందెలుగా ఉన్నప్పుడే గుర్తించి కొసన రాయి కడతారు. పైనుంచి కిందిదాకా నాలుగు పక్కలా కర్రలతో బంధించరు. ఆంక్షల మధ్య పెరిగే పిల్లలు జీవితంలో వితండవాదులుగా కోపిష్టులుగా తయారవుతారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాల మధ్య పెరిగే పిల్లలు ఆత్మవిశ్వాసంతో స్నేహశీలురుగా ఎదుగుతారు.

– ఎమ్వీఆర్



ఆయుధాలు అమెరికావే!

గాజాలో నరమేధానికి పాల్పడుతున్న ఇజ్రాయెల్‌కు ఆది నుంచి అండగా ఉంటోంది అమెరికాయే. ఇజ్రాయెల్ మారణాయుధాల్లో అత్యధికం అగ్రరాజ్యం నుంచి దిగుమతి అయినవే. ఏయే దేశాల ఆయుధ దిగుమతుల్లో అమెరికన్ ఆర్మ్స్ వాటా ఎంత ఉందంటే...

ఇజ్రాయెల్	78%
కువైట్	70%
సౌదీ అరేబియా	62%
యూఏఈ	57%
ఇరాక్	52%
ఖతార్	50%
ఈజిప్ట్	34%

(ఆధారం: స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ నివేదిక)

ఎన్నికల బహిష్కరణకు బై... బై...!



జమ్మూకశ్మీర్ శాసనసభకు ఎన్నికలు ముగిశాయి. మొత్తం 90 స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించారు. ఈ నెల ఒకటో తేదీన జరిగిన చివరి దశలో ఏకంగా 65శాతం పోలింగ్ నమోదైంది. అయితే, ఎన్నికలకు అనుకూలంగా సోపోర్ నియోజకవర్గ ఓటర్ల తీరులో వచ్చిన మార్పు పరిశీలకులను ఆశ్చర్యానికి గురిచేసింది. అధికారిక గణాంకాల ప్రకారం, 2008 ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కేవలం 18శాతమే పోలింగ్ నమోదైంది. 2014 నాటికి అది 30శాతానికి పెరిగింది. ఇప్పుడు 45శాతానికి చేరుకొంది. 370వ రాజ్యాంగ అధికరణ రద్దయ్యి, జమ్మూకశ్మీర్ రాష్ట్రం కేంద్ర పాలిత ప్రాంతమైన తరవాత జరిగిన తొలి ఎన్నికలివి. ఎన్నికలకు ముందు చేపట్టిన నియోజకవర్గాల పునర్‌వ్యవస్థీకరణతో జమ్మూ ప్రాంతంలోని శాసనసభ స్థానాల సంఖ్య 37 నుంచి 43కి పెరిగింది. కశ్మీర్ ప్రాంత నియోజకవర్గాల సంఖ్య ఒకటి మాత్రమే పెరిగి 47కు చేరింది.

కశ్మీరంలో ఆకురాలు కాలం ఆరంభానికి సూచనగా దట్టమైన పచ్చని చినార్ వృక్షాలు ఎరుపు రంగులోకి మారుతున్నాయి. జమ్మూకశ్మీర్ రాజకీయ పరిస్థితుల్లోనూ ఇప్పుడు అటువంటి మార్పే ప్రస్ఫుటమవుతోంది. వేర్పాటువాదానికి పెట్టింది పేరైన హురియత్ కాన్ఫరెన్స్ నాయకుడు, మూడేళ్ల క్రితం మృతి చెందిన సయ్యద్ అలీ జిలానీ సొంత పట్టణమైన సోపోర్‌లో ప్రజలు ఈసారి ఎన్నికల బహిష్కరణపై పెద్దగా ఆసక్తి చూపలేదు. అక్కడ 45శాతం ఓటింగ్ నమోదైంది. గడచిన మూడు దశాబ్దాల్లో నమోదైన అత్యధిక పోలింగ్ శాతమిదే!

ఉరకలెత్తిన ఉత్సాహం

పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా కొత్త ప్రాంతాలు వచ్చి చేరిన సోపోర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. అభ్యర్థుల ఇంటింటి ప్రచారం అర్ధరాత్రి దాటాక కూడా కొనసాగింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సెప్టెంబరు 25న ఇక్కడి దంగేర్‌పురలో ప్రచారంలో పాల్గొనడం కొత్త ఊపునిచ్చింది. తమ పార్టీ అధికారంలోకి వస్తే సోపోర్‌లో ఉత్పత్తి అయ్యే యాపిల్ పళ్లను విదేశాలకు ఎగుమతిచేసే సదుపాయం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పన, ప్రజాధికార హననం వంటి అంశాలు తొలిసారి ఓటేసిన వారిని ప్రభావితం చేశాయి. సోపోర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ శాసనసభ్యుడు అబ్దుల్ రషీద్ దర్ ఈసారి నేషనల్ కాన్ఫరెన్స్ అభ్యర్థి ఇర్షాద్ కర్‌తో 'స్నేహపూర్వక' పోటీకి దిగారు. అయిదు నియోజకవర్గాల్లో సీట్ల సర్దుబాటు కుదరకపోవడంతో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌లు అక్కడ స్నేహపూర్వకంగా తలపడ్డాయి. అబ్దుల్ రషీద్ 2002లో సోపోర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలిచారు. నాటి ఎన్నికలను 90శాతం ఓటర్లు బహిష్కరించగా, ఆయన 2,062 ఓట్లు సాధించి తన సమీప ప్రత్యర్థిపై 540 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. జమాతే ఇస్లామీ (జమ్మూకశ్మీర్) సంస్థ పరోక్షంగా ఎన్నికల్లో పాల్గొనడంవల్లే ఈసారి పోలింగ్ శాతం పెరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తీవ్రవాదానికి నిధులు సమకూరుస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ సంస్థ 2019లో నిషేధానికి గురైంది. అయితే, ఇది మునుపటిలా ఎన్నికల బహిష్కరణకు పిలుపివ్వలేదు సరికదా, తనకు పట్టున్న సోపోర్ సహా 10 నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థుల్ని పోటీకి నిలిపింది. సోపోర్‌లో మంజూర్ అహమద్ కాలూ అనే అభ్యర్థికి మద్దతిచ్చింది. నియోజకవర్గంలో ఎప్పుడూ ఎన్నికల బహిష్కరణకే మొగ్గుచూపుతూ వచ్చిన దూరు అనే గ్రామంలో ఈసారి 697 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ ఇటువంటి మార్పే కనిపించింది.

పెరిగిన విశ్వాసం

దక్షిణ కశ్మీర్‌లోని కుల్గామ్ ఒకప్పుడు తీవ్రవాదానికి పేరుమోసింది. ఈసారి అక్కడి ఓటర్లు తండోపతండాలుగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ జిల్లాలో ఏకంగా 61.57శాతం పోలింగ్ నమోదుకావడం, చిన్నపాటి హింసాత్మక సంఘటన కూడా లేకుండా ఎన్నికలు పూర్తికావడం విశేషం! ఇక్కడ గతంలో మూడుసార్లు గెలిచిన కమ్యూనిస్టు నాయకుడు ఎమ్.వై. తరిగామికి, జమాతే ఇస్లామీ మద్దతిచ్చిన సాయర్ రేషీకీ మధ్య గట్టి పోటీ నెలకొంది. పుల్వామాలో గతంతో పోలిస్తే 12.97శాతం పోలింగ్ పెరిగింది. షోపియాన్‌లోని జైనాపురా ఏసీలో 9.52 శాతం, శ్రీనగర్‌లోని ఈద్గాలో 9.16శాతం పోలింగ్ పెరగడం ప్రజాస్వామ్యంపై కశ్మీరీలకు పెరుగుతున్న విశ్వాసాన్ని సూచిస్తోంది. "తమకు తుపాకులు, రాళ్లలో విశ్వాసం లేదని ఈ ఎన్నికల్లో ప్రజలు నిరూపించారు. తమ డిమాండ్ల సాధనకు ఓటు హక్కే సరైన సాధనమని వారు గుర్తించారు" అన్న జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వ్యాఖ్యలు గమనార్హమైనవి!

– మొవజమ్ మహమ్మద్

చిన్నారి పొన్నారి కారును!

హాయ్ నేస్తాలూ.. బాగున్నారా! ఏంటి అలా ఆశ్చర్యపోతున్నారు. 'గొంతైతే వినిపిస్తోంది కానీ.. ఎవరూ కనిపించడం లేదేంటి' అనుకుంటున్నారా? కాస్త సరిగా చూడండి కనిపిస్తాను. నేనో బుజ్జి సోలార్ కారును. అంటే.. ఎంచక్కా మీరెక్కి రయ్.. రయ్.. అంటూ చక్కర్లు కొడతానంటే కుదరదనుకోండి. ఎందుకంటే నేను బొమ్మ కారును. నాతో ఎంచక్కా మీరు ఆడుకోవచ్చన్నమాట. నాకు బ్యాటరీలతో పనిలేదు. రిమోట్‌తో అంతకన్నా అవసరం లేదు. ఎండలో పెడితే చాలు నేను పరుగులు పెడుతూనే ఉంటాను.



మరో విషయం ఏంటంటే.. ఇప్పటి వరకైతే ప్రపంచంలో నేనే అతి చిన్న బొమ్మ సోలార్ కారును! 32 మిల్లీమీటర్ల పొడవు. 22 మిల్లీ మీటర్ల వెడల్పు ఉంటాను. ఇక ఎత్తేమో దాదాపు 14 మిల్లీమీటర్లు. అంటే మీ వేలుకంటే కూడా నేను చిన్నదాన్నే అన్నమాట! అవును మీకు నా బరువు సంగతి చెప్పడం మరిచిపోయా కదూ! కేవలం ఆరుగ్రాములు.

నాకు నాలుగుచక్రాలు, పైన చిన్న సౌరఫలకం, లోపల చిన్ని మోటర్ ఉంటుంది. సోలార్ ప్యానెల్ సూర్యుడి నుంచి కాంతిని స్వీకరించి దాన్ని విద్యుత్తుగా మార్చి మోటర్‌కు అందిస్తుంది. మోటర్ తిరగడంతో చక్రాలు ముందుకు కదులుతాయి. ఇలా నేను పరుగులు పెడతాను అన్నమాట. ప్చ్.. నేను రాత్రిపూట నడవలేను. ఎందుకంటే అప్పుడు సూర్యకాంతి ఉండదుగా. 'అరె.. భలే ఉంది ఈ కారు. ప్చ్.. కానీ మనం ఆడుకోలేం' అని మీరు నిరుత్సాహపడాల్సిన పనిలేదు. ఎందుకంటే నన్ను మీరు ఎంచక్కా ఆన్‌లైన్‌లో కొనుక్కోవచ్చు తెలుసా. మీ స్కూలులో జరిగే సైన్స్ ప్రాజెక్టుల్లోనూ నన్ను ఉపయోగించుకోవచ్చు. నా ధర కూడా రూ.వందల్లోనే ఉంటుంది. సరే ఇక ఉంటామరి బై.. బై...!

హాయ్! బుజ్జీ!!



అక్షరాల చెట్టు

ఈ అక్షరాలను సరైన క్రమంలో రాస్తే అర్థవంతమైన పదం వస్తుంది. ప్రయత్నించండి.

జవాబు: SATISFACTION

కల్లుగీత సహకార సంస్థకు రూ.34 కోట్లు విడుదల

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం రూ.34 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంస్థకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.68 కోట్ల నిధులు కేటాయించగా రూ.34 కోట్లు విడుదల చేసింది.



ప్రేక్షకుడిగా మిగిలిపోకండి

మైదానంలో ఆడే ఆటగాడికి, గ్యాలరీలో కూర్చొని చూసే ప్రేక్షకుడికి తేడా ఏంటి? ఆటగాడు సరిగా ఆడకపోతే ఓడిపోవచ్చు కానీ ప్రేక్షకుడికి ఓటమి భయం ఉండదు. అలాగే ఆటగాడికి గెలిచే అవకాశమూ ఉంటుంది కానీ ప్రేక్షకుడికి అదీ ఉండదు. అంటే బరిలో దిగినవాడు ఏదో రోజు విజేతగా నిలుస్తాడేమో కానీ ప్రేక్షకుడికి ఆ అవకాశం లేదు. మరి మీరు ఆట మొదలెడతారా? లేక ప్రేక్షకుడిగానే మిగిలిపోతారా?

– క్రిస్ డోన్లీ, రచయిత

గురుకులాల్లో మరిన్ని బ్యాక్‌లాగ్‌లు..?

- డీఎస్సీకి ఎన్‌వోసీలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఏ ఇతర శాఖలో పోస్టుల భర్తీ చేపట్టినా.. సంక్షేమ గురుకుల సొసైటీల్లోని ఉపాధ్యాయ ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్‌లు పెరుగుతున్నాయి. ఇప్పటికే నియామకాల్లో అవరోహణ క్రమం పాటించకపోవడంతో దాదాపు 1800కి పైగా ఖాళీలు వచ్చినట్లు సమాచారం. తాజాగా పాఠశాల విద్యాశాఖ డీఎస్సీ కింద 11,062 పోస్టుల భర్తీకి 1:3 నిష్పత్తిలో ధ్రువపత్రాల పరిశీలన చేస్తోంది. ఇది శనివారంతో ముగియనుంది. ఆ పరీక్ష మెరిట్ జాబితాలో చోటు సంపాదించిన గురుకుల టీచర్లు సంబంధిత గురుకుల సొసైటీల నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) తీసుకుంటున్నారు. రెండు రోజుల్లోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సాధారణ గురుకుల సొసైటీల్లో పనిచేస్తున్న వెయ్యి మంది ఉపాధ్యాయులు తీసుకున్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కోసం పోటీపడుతున్నారు. జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో ఉన్న వారు కూడా స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ఎన్‌వోసీలు తీసుకుంటున్నారు. కొందరు టీజీటీ, పీజీటీలు ఎస్జీటీ ఉద్యోగాలకు పోటీపడుతున్నారు. ఎన్‌వోసీలు తీసుకున్న వారిలో కనీసం సగం మంది ఆయా పోస్టులకు అర్హత సాధించే అవకాశాలున్నాయి.

జేఎల్ ఫలితాలు వెల్లడైతే..

గురుకుల నియామక బోర్డు 9,210 పోస్టులను ఈ ఏడాది ఫిబ్రవరిలో భర్తీ చేసింది. ఒకే నెలలో ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసి, టీజీటీ నుంచి డీఎల్ వరకు ఒకేసారి ఫలితాలు వెల్లడించింది. దీంతో 1,600 మంది అభ్యర్థులు ఒకటికన్నా ఎక్కువ పోస్టులకు అర్హత సాధించారు. మరికొందరు ఎంపికైనా ఉద్యోగాల్లో చేరలేదు. దీంతో అన్ని సొసైటీల్లో కలిపి దాదాపు 1,800 వరకు బ్యాక్‌లాగ్‌లు ఏర్పడినట్లు సమాచారం. మరోవైపు ప్రభుత్వ కళాశాలల్లో 1,392 జూనియర్ లెక్చరర్ పోస్టులకు ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తయింది.

జాతీయ రహదారిపై వాహనాల బీభత్సం

తప్పిన పెనుప్రమాదం

మునగాల గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి-65పై నాలుగు ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు, డీసీఎం ఢీకొన్న ఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం ఆకుపాముల వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. ఎస్సై బి.ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న రెండు బస్సులు ఆకుపాముల శివారులోని పెట్రోల్ బంక్ వద్ద ఒకదాన్ని ఒకటి దాటే క్రమంలో స్వల్పంగా ఢీకొని రహదారిపైనే నిలిచాయి. వాటి వెనుకే వస్తున్న మరో బస్సును, దాని వెనుక డీసీఎంను వరుసగా నిలిపారు. వెనుక నుంచి వేగంగా వచ్చిన ఇంకో బస్సు డీసీఎంను ఢీకొట్టింది. దీంతో ముందున్న బస్సును డీసీఎం బలంగా తాకింది. డీసీఎం డ్రైవర్ శ్రీనివాసరెడ్డి క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో కాలుకు గాయాలు కాగా, బస్సులో ఉన్న చిన్నారికి స్వల్ప గాయాలయ్యాయి. మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై ప్రవీణ్‌కుమార్‌లు ఘటన స్థలానికి చేరుకొని నిలిచిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. బస్సుల్లో సుమారు 80 మంది ప్రయాణికులు ఉన్నారని, ఎవరికీ గాయాలు కాలేదని.. వారిని ఇతర వాహనాల్లో విజయవాడకు తరలించామని తెలిపారు.



ప్రమాద స్థలంలో బస్సులు, డీసీఎం

మూసీ ప్రక్షాళనకు కట్టుబడి ఉన్నాం

మంత్రి ఉత్తమ్



మఠంపల్లి, న్యూస్‌టుడే: మూసీ నదిని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి పునరుజ్జీవం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లా మట్టపల్లి క్షేత్రంలోని కృష్ణానదిలో తన తండ్రి పురుషోత్తంరెడ్డి అస్థికలను శుక్రవారం నిమజ్జనం చేసేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్, రంగారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలకు జీవనాధారంగా ఉన్న మూసీ దశాబ్దాలుగా ప్రక్షాళనకు నోచుకోక కాలుష్య కాసారంగా మారిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో లక్ష ఎకరాలకు సాగు నీరు, వేల మందికి తాగు నీరు అందిస్తున్న నిజాం కాలం నాటి ఈ నది ప్రక్షాళన అనివార్యమని, దీనికి ఈ ప్రాంత ప్రజల మద్దతు ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రక్షాళన తరువాత మల్లన్న సాగర్ నుంచి 2 టీఎంసీల నీటిని గండిపేటకు, అక్కడి నుంచి మూసీకి తీసుకువస్తామన్నారు. ఇందుకోసం గత ప్రభుత్వం మూసీ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేసినా ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు.

ఎంబీఏ, ఎంసీఏలలో 88% సీట్ల భర్తీ

ఈనాడు, హైదరాబాద్: ఐసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్ సీట్లను శుక్రవారం కేటాయించారు. ఎంబీఏ, ఎంసీఏలో కలిపి కన్వీనర్ కోటాలో మొత్తం 35,589 సీట్లుండగా... 31,568 (88.70%) భర్తీ అయ్యాయి. మొత్తం 287 కళాశాలలుండగా.. 100 కళాశాలల్లో అన్నీ సీట్లు నిండాయి. ఎంబీఏలో 2,933, ఎంసీఏలో 1,088 సీట్లు మిగిలిపోయాయి. ప్రత్యేక విడతలో సీట్లు పొందిన వారు ఈ నెల 5లోపు ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని, 7లోపు స్వయంగా కళాశాలల్లో రిపోర్ట్ చేయాలని ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు.

తప్పుచేసే అధికారులను విడిచిపెట్టం!

భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హెచ్చరిక



ఈనాడు, హైదరాబాద్: అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించొద్దని, మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని, తప్పు చేసే అధికారులను విడిచిపెట్టబోమని భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "భారాస నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఆయన బెదిరింపులకు భయపడేవారు ఎవ్వరూ భారాసలో లేరు. పేదల ఇళ్లను కూల్చుతున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోనూ పేదల ఇళ్లకు రెడ్‌మార్క్ వేస్తున్నారు. నా నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూల్చినా అగ్నిగుండం అవుతుంది' ' అని కౌశిక్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక్కడే మరో సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ..పోలీసుల సమక్షంలోనే భారాస నేతలపై దాడులు జరిగాయని ఆరోపించారు. సీఎం రేవంత్ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌ను ఆర్థిక నేరాల నుంచి రక్షించే ప్రయత్నం చేస్తున్నారని, ఈడీ కేసులో వివేక్ జైలుకెళ్లడం ఖాయమని అన్నారు.

INFORMATION WANTED



This is the photograph of **MD Imran**, Son of **MD Ansar** of 3A/7, Brick Field Lane, PS-Tiljala, Kolkata-700039, who has been missing since 27.08.2024 at about 14:00 hrs. from Hyderabad. Description of this missing person is :**Age**-29 Years Approx, **Complexion**-Shyamla, **Height**-5 Ft. 08 Inch, **Built**-Thin, **Wearing**-Not Known, **Face**-Oval, **Language**-Hindi. If the missing subject is traced or any information is received please contact with O/C MPS/ D.D. Lalbazar (033-2250-5153) and O.C. Tiljala P.S. - 6292258408

ICA-D1786(1)/2024



వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చెక్కులను అందజేస్తున్న బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ★ విన్స్ బయో ప్రొడక్ట్స్ ప్రై.లి. సంస్థ ఎండీ ఎస్.ఎన్.డాగ, సీఈవో సిద్ధార్థ డాగ ★ బొండాడ గ్రూప్ సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు, గ్రూప్ ప్రతినిధులు ★ భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఎండీ కె.రామ్మోహన్‌రావు, సంస్థ ప్రతినిధులు

బిల్డర్స్ అసోసియేషన్ రూ.కోటి విరాళం

ఈనాడు, హైదరాబాద్: వరద బాధితుల సహాయార్థం బిల్డర్స్ అసోసియేషన్.. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,01,75,000ను విరాళంగా ప్రకటించింది. ఈ మేరకు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు వి.సురేందర్, ఎస్.ఎన్.రెడ్డి తదితరులు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి సంబంధిత చెక్కును అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు రూ. కోటి విరాళం ఇచ్చిన బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులను ముఖ్యమంత్రి రేవంత్ అభినందించారు.

విన్స్ బయో ప్రొడక్ట్స్ రూ.51 లక్షలు

వరద బాధితుల కోసం విన్స్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎం సహాయనిధికి రూ.51 లక్షలను ప్రకటించింది. సంస్థ ఎండీ ఎస్.ఎన్.డాగ, సీఈవో సిద్ధార్థ డాగ శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి చెక్కును అందించారు.

✦ వరద బాధితులను ఆదుకునేందుకు బొండాడ గ్రూప్ ప్రకటించిన రూ.25 లక్షలకు సంబంధించిన చెక్కును ఆ సంస్థ సీఎండీ బొండాడ రాఘవేంద్రరావు సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ఎండీ కె.రామ్మోహన్‌రావు ఆ సంస్థ తరఫున రూ.25 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్‌కు అందించారు. సిటిజన్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఎండీ కె.వి సుబ్బయ్య, డైరెక్టర్ సోమలింగంగౌడ్ తదితరులు రూ.10 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు.

సీఎంతో జీ మీడియా ఛైర్మన్ భేటీ

సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో శుక్రవారం జీ మీడియా గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ సుభాష్ చంద్ర మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు.


DMart®
Daily Discounts Daily Savings
పండుగ సంతోషాలు
అన్ని ఇప్పుడు బడ్జెట్‌లో
DMart ready
ఫుడ్ మరియు గ్రోసరీ
₹40 మాత్రమే
₹34 మాత్రమే
₹56 మాత్రమే
₹78 మాత్రమే
₹129 మాత్రమే
₹131 మాత్రమే
₹69 మాత్రమే
₹52 మాత్రమే
₹42 మాత్రమే
₹39 మాత్రమే
₹115 మాత్రమే
₹37 మాత్రమే
₹158 మాత్రమే
₹97 మాత్రమే
₹64 మాత్రమే
₹90 మాత్రమే
₹69 మాత్రమే
₹23 మాత్రమే
₹125 మాత్రమే
₹30/71 మాత్రమే
₹399 మాత్రమే
₹469 మాత్రమే
₹359 మాత్రమే
₹109 మాత్రమే
₹239 మాత్రమే
₹489 మాత్రమే
₹345 మాత్రమే
₹217 మాత్రమే
పండుగ స్పెషల్
₹99/₹159 మాత్రమే
30/50 పీస్‌లు
₹149 నుంచి
₹55 మాత్రమే
₹59 నుంచి
గిఫ్ట్ వస్తువులు
₹399 మాత్రమే
4x20 మి.లీ
కొనండి 1 పొందండి 1 ఉచితంగా
₹900
₹1,300
₹949 మాత్రమే
₹679 మాత్రమే
₹429 మాత్రమే
₹80 మాత్రమే
₹99 మాత్రమే
పండుగ ఫ్యాషన్
₹199 నుంచి
₹399 నుంచి
₹79 నుంచి
₹299 నుంచి
₹599 నుంచి
₹99 నుంచి
₹149 నుంచి
₹349 నుంచి
విద్యుత్తు ఉపకరణాలు
₹129 నుంచి
₹125 మాత్రమే
₹399 నుంచి
₹199 నుంచి
₹45 నుంచి
₹499 నుంచి
₹1,699 నుంచి
ECOLINK Crompton BAJAJ USHA
కిచెన్‌వేర్
₹229 మాత్రమే
₹99 నుంచి
₹199 మాత్రమే
₹1,199
₹1,699 మాత్రమే
₹399 మాత్రమే
₹1,799 మాత్రమే
₹449 నుంచి
బెడ్ మరియు బాత్
₹999 మాత్రమే
₹249 మాత్రమే
₹149
₹199
₹399 మాత్రమే
నిత్యావసర సరుకులు
₹370 మాత్రమే
₹395 మాత్రమే
₹499 మాత్రమే
₹92 మాత్రమే
₹310 మాత్రమే
₹220
₹330
₹699
₹549
₹249 మాత్రమే
₹550/₹509
₹420
₹220 మాత్రమే
₹199 మాత్రమే
₹79 మాత్రమే
₹99 నుంచి
లగేజ్
₹749 మాత్రమే
₹1,799 మాత్రమే
₹699 మాత్రమే
₹1,899 మాత్రమే
ఎంఆర్‌పిపై కనీసం 50% తగ్గింపు
ఎంఆర్‌పిపై కనీసం 25% తగ్గింపు
పాదరక్షలు
ఎంఆర్‌పిపై కనీసం 7% తగ్గింపు
Paragon walkmate Bata VKC RELAXO
కనీసం 6% డిస్కౌంట్
Impulse/10/24

మహమ్మారులపై యుద్ధంలో సన్నద్ధతే ఆయుధం

- మొదటి వంద రోజులు అత్యంత కీలకం
- పటిష్ఠ చట్టం... ప్రత్యేక నిధి... డేటా అనుసంధానం అవసరం
- కొవిడ్ నేర్పిన గుణపాఠం మనకు హెచ్చరిక
- నీతి ఆయోగ్ నిపుణుల కమిటీ నివేదిక



కొవిడ్... అప్పటివరకు మన తరం ఎదుర్కొనని మహమ్మారి. ప్రపంచాన్ని గడగడలాడించింది. తన ప్రతాపాన్ని చూపడంలో దేశాల సరిహద్దులను చెరిపేసింది. ఆర్థిక వ్యవస్థలను కుప్పకూల్చింది. అన్ని తలుపులనూ మూసేసింది. అందరికీ ప్రాణభయాన్ని కలిగించింది. లక్షల మందిని బలిగొంది. చివరికి శాస్త్రవేత్తల అవిశ్రాంత పోరాటంతో ఎలాగోలా దాన్నుంచి బయటపడ్డాం. ఇలాంటి మహమ్మారి నిస్సందేహంగా మొదటిదికాదు... చివరిది అసలే కాదు. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో రానున్న సాంక్రమిక వ్యాధులను సమర్థంగా ఎదుర్కోవడానికి ఒక కార్యాచరణను సిద్ధం చేసేందుకు నీతి ఆయోగ్ నిపుణుల కమిటీని నియమించింది. ఈ కమిటీ కొవిడ్ సమయంలో మన వ్యవస్థలు స్పందించిన విధానం, అనుసంధానత, నిధుల లభ్యత, మానవ వనరులు, అప్పట్లో ప్రపంచవ్యాప్తంగా ఏం జరిగింది, ఔషధాలు, టీకాల అందుబాటు, బలహీనతలపై అధ్యయనం చేసింది. అనంతరం "భవిష్యత్ మహమ్మారులకు సంసిద్ధత, అత్యవసర స్పందన" పేరిట ఇటీవల సమగ్ర నివేదికను విడుదల చేసింది. మన దేశంలో అంటువ్యాధుల నియంత్రణకు ఆరోగ్య వ్యవస్థ ఉన్నా... ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే వ్యవస్థలు పటిష్ఠంగా లేవని, ఈ దిశగా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని సూచించింది. ఇలాంటి యుద్ధాల్లో సన్నద్ధతే బలమైన ఆయుధమని స్పష్టంచేసింది. ఇవీ నివేదికలోని ప్రధాన అంశాలు...

నాడు ఇలా ఎదుర్కొనగలిగాం

పటిష్ఠమైన ప్రభుత్వ విధానాలు, సాధికార వర్గాలతో కలసి పనిచేయడం ద్వారా కొవిడ్‌ను సమర్థంగా ఎదుర్కొనగలిగాం. కేంద్ర కేబినెట్ సెక్రటరీ నేతృత్వంలో... సాధికారత కలిగిన కార్యదర్శుల బృందం ఉండటం, అత్యంత వేగంగా స్పందించడం, సంసిద్ధంగా ఉన్న యంత్రాంగాన్ని రంగంలోకి దించడం, నిరంతర సమీక్షలు, చర్చలు, పర్యవేక్షణ, మానవ వనరులు-మౌలిక సదుపాయాల అనుసంధానం, కొత్త ఆవిష్కరణలతో తక్కువ ప్రాణ, ఆర్థిక నష్టాలతో బయటపడగలిగాం. నాడు కొవిడ్ నేర్పిన పాఠాలే భావి మహమ్మారులను ఎదుర్కోవడంలో దారి చూపుతాయి.

పటిష్ఠ విధానాలు అత్యవసరం

మహమ్మారి ప్రబలినప్పుడు మొదటి 100 రోజులు అత్యంత ప్రధానం. ఈ సమయంలో సమర్థ నిర్వహణ కీలకం. భారత్ కూడా ఇలాంటి మహమ్మారి వచ్చిన మొదటి వంద రోజుల్లో పటిష్ఠంగా వ్యవహరించి సమర్థ విధానాలను అమలు చేసే సానుకూల వ్యవస్థను సిద్ధం చేసుకోవాల్సి ఉంది. ఆరోగ్య సమాచారం, వ్యాధుల నివారణ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని మహమ్మారులను ఎదుర్కొనేందుకు బలమైన పునాదులతో విధానాలను అభివృద్ధి చేయాలి. పరిశోధనలకు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలి. నూతన సాంకేతిక ఆవిష్కరణలు చేయాలి.

బయో టెర్రరిజాన్నీ ఎదుర్కోగలగాలి

ప్రజారోగ్యానికి ఆపద వచ్చినప్పుడు ఎదుర్కొనేలా ప్రజారోగ్య అత్యవసర నిర్వహణ చట్టం (పీహెచ్ఈఎంఏ) తీసుకురావాలి. అది మహమ్మారులతోపాటు అంటువ్యాధులు కాని వాటి నియంత్రణ, విపత్తులు, బయో టెర్రరిజం వంటి సవాళ్లను ఎదుర్కొనేలా ఉండాలి. జాతీయ, రాష్ట్ర స్థాయుల్లో నైపుణ్యమున్న ప్రజా ఆరోగ్య సిబ్బందిని సిద్ధం చేయాలి.

డేటా అనుసంధానం... ప్రత్యేక నిధి కీలకం

ఎపిడెమియోలాజికల్ డేటాను జీనోమిక్‌తో అనుసంధానించాల్సిన అవసరముంది. ఆసుపత్రులు, ప్రయోగశాలల డేటాల సమన్వయం పెంచి వైద్య చికిత్సలను మెరుగుపరచాలి. సంబంధిత మిగిలిన రంగాల డేటానూ అందుబాటులో ఉంచాలి. అన్నింటికీ ఏకీకృత డేటా పోర్టల్ తేవాలి. ప్రపంచవ్యాప్తంగా గుర్తించిన డేటాను స్వీకరించడానికి, ఆమోదించడానికి ఒక రెగ్యులేటరీ వ్యవస్థ అవసరం. ప్రభావవంత, సమయానుకూల చర్యలు తీసుకోవడానికి... 'మహమ్మారులపై సంసిద్ధత, అత్యవసర ప్రతిస్పందన నిధి'ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలి. కొవిడ్ సమయంలో 'మిషన్ కొవిడ్ సురక్ష' పేరిట కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక ప్యాకేజీ నిధి... స్వదేశీ టీకాలను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని మనదేశానికి అందించింది. ఫలితంగా ప్రపంచంలోనే అత్యధిక టీకాలు అందుబాటులోకి వచ్చాయి.

– ఈనాడు, హైదరాబాద్

ఇవీ 4 కీలక మూలస్తంభాలు

- పరిపాలన, చట్టాలు, ఆర్థిక నిర్వహణ.
- సమగ్ర డేటా నిర్వహణ, పటిష్ఠ నిఘా, ముందస్తుగా గుర్తించి హెచ్చరించే వ్యవస్థ.
- పరిశోధనలు, ఆవిష్కరణలు, తయారీ, మౌలిక సదుపాయాలు, సామర్థ్య నిర్వహణ, నైపుణ్యాల పెంపు.
- ప్రభుత్వ, ప్రైవేటు రంగ భాగస్వామ్యాలు, అంతర్జాతీయ సహకారం.



బ్రహ్మకుమారీల సదస్సులో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

నేటి సంక్షోభిత ప్రపంచంలో శాంతి స్థాపన ఎంతో అవసరం

- బ్రహ్మకుమారీల సదస్సులో రాష్ట్రపతి ముర్ము

జైపుర్: నిత్యం సంఘర్షణలతో, హింసాత్మక ఘటనలతో ప్రపంచంలోని పలు ప్రాంతాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ శాంతి, ఐక్యతలను సాధించాల్సిన ఆవశ్యకత నేడెంతో ఏర్పడిందని తెలిపారు. మౌంట్ అబూలోని బ్రహ్మకుమారీల అంతర్జాతీయ ప్రధాన కార్యాలయంలో 'పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజానికి ఆధ్యాత్మికత'పై శుక్రవారం నిర్వహించిన సదస్సులో ఆమె ప్రసంగించారు. తీవ్ర అశాంతి నెలకొన్న ప్రపంచంలో మానవీయ విలువలూ మృగ్యమవుతున్నాయని ముర్ము పేర్కొన్నారు. మనసు అంతరాళంలో శాంతి కొలువుదీరి ఉంటుంది కనుక ప్రతి ఒక్కరూ తమ హృదయాన్ని, వచనాలను, క్రియలను పరిశుద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. కాలుష్యం, భూతాపం వంటి సవాళ్లను అధిగమించడానికి ప్రజలందరూ ఏకమవ్వాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. 'భూమికి యజమానులు ఎవరూ కాలేరు. మనందరం ధర్మకర్తలం మాత్రమే. విచక్షణతో ధరణిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనదే'నని ముర్ము స్పష్టం చేశారు. ప్రతిఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటాలని విజ్ఞప్తి చేశారు.

నిమజ్జనానికి వెళ్లి నీట మునిగి

ముగ్గురు బాలుర మృత్యువాత

- చేపల గాలానికి మృతదేహాలు
- మేడ్చల్ జిల్లా కొల్తూరులో ఘటన



మణికంఠ, మనోజ్, హర్షవర్ధన్‌యాదవ్

శామీర్‌పేట, న్యూస్‌టుడే: పాఠశాలలకు సెలవులు కావడంతో సరదాగా మట్టితో గణపతిని తయారు చేసి నిమజ్జనం చేసేందుకు చెరువుకు వెళ్లిన ముగ్గురు బాలురు నీట మునిగి మృత్యువాత పడిన హృదయ విదారక ఘటన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్తూరు గ్రామానికి చెందిన వీరబోయినస్వామి ఒక్కగానొక్క కుమారుడు 4వ తరగతి చదువుతున్న మనోజ్(9), కటికెల హుస్సేన్ కుమారుడు 7వ తరగతి చదువుతున్న మణికంఠ(13), సలేంద్రి కనకరాజుయాదవ్ కుమారుడు 7వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్‌యాదవ్(11) ఒకే బస్తీలో ఉంటారు. ముగ్గురు మంచి మిత్రులు. దసరా సెలవులు కావటంతో శుక్రవారం ముగ్గురు మట్టితో వినాయకుడిని తయారు చేసి పూజలు చేశారు. తల్లిదండ్రులు కూలి పనులకు వెళ్లడంతో సరదాగా నిమజ్జనం చేసేందుకు స్థానిక పెద్ద చెరువుకు వెళ్లారు. పాటలు పాడుకుంటూ ఆనందంతో గణపతిని నిమజ్జనం చేసేందుకు నీటిలోకి దిగారు. ఒకరికి లోతు తెలియక నీట మునిగిపోవడంతో మిగిలిన ఇద్దరూ కాపాడేందుకు ప్రయత్నిస్తూ నీట మునిగి గల్లంతయ్యారు. ఇది తెలియని తల్లిదండ్రులు తమ పిల్లలు గ్రామంలోనే ఆడుకుంటున్నారని అనుకున్నారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెరువులో చేపల వేటకు ఉదయం గాలాలను వేశారు. ఆ వ్యక్తి సాయంత్రం వచ్చి చేపలు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు గాలాన్ని బయటకు లాగటంతో ఇద్దరు బాలుర మృతదేహాలు తగిలాయి. భయాందోళనకు గురై గ్రామస్థులకు తెలిపాడు. తుర్కపల్లి జీనోమ్‌వ్యాలీ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఇన్‌స్పెక్టర్ యాదయ్యగౌడ్ సిబ్బందితో కొల్తూరు చెరువు వద్దకు వచ్చి విచారణ చేపట్టి ముగ్గురి మృతదేహాలు వెలికి తీశారు. కుటుంబ సభ్యులు చెరువువద్దకు పరుగు తీసి తమ పిల్లల మృతదేహాలు చూసి భోరున విలపించారు.



చేదు జ్ఞాపకాలకు బందీలు కాకండి

ప్రేమలో వైఫల్యం, నమ్మినవారి చేతిలో మోసపోవడం.. ఇలా గతంలోని చేదు జ్ఞాపకాలను తలచుకుంటూ కుమిలిపోయేవారిని చూస్తే స్తంభానికి కట్టేసిన గేదె గుర్తుకు వస్తుంది. దానికి స్వేచ్ఛగా తిరిగి గడ్డి తినే అవకాశం ఉండదు. దానివల్ల పాలు ఇవ్వలేదు. అలాగే గతం తాలూకా జ్ఞాపకాలకు బందీలైనవారు భవిష్యత్తులోకి వెళ్లలేక అక్కడే ఉండిపోతారు. వారితో ఎలాంటి ఉపయోగం ఉండదు కాబట్టి ఈ ప్రపంచం కూడా వారిని మరిచిపోతుంది. ఎవ్వరూ ఆ పరిస్థితిని తెచ్చుకోవద్దు.

– కమలేశ్ పటేల్, ఆధ్యాత్మికవేత్త

అందరి చూపూ.. క్వాలిటీ కంట్రోల్ వైపు!

- క్యూసీలో పనిభారం తక్కువన్న పలువురు ఇంజినీర్లు
- వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ విషయంపై ఈఎన్సీలు సీఈల మధ్య చర్చ

ఈనాడు, హైదరాబాద్: కొత్తగా ఉద్యోగంలోకి వచ్చే వారైనా.. బదిలీ కోరుకుంటున్న ఇంజినీర్లైనా క్వాలిటీ కంట్రోల్ విభాగంలో పోస్టింగ్ కోరుకుంటున్నారంటూ నీటిపారుదల శాఖలో చర్చ జరుగుతోంది. ఇటీవల నీటిపారుదల శాఖలో 687 మంది ఏఈఈలు చేరగా.. ఎక్కువ మంది క్యూసీ కావాలనే అడిగారని సమాచారం. ఏఈ, ఏఈఈల బదిలీల సమయంలోనూ చాలా మంది ఆ విభాగం వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం నీటిపారుదల ఇంజినీర్ ఇన్ చీఫ్ (జనరల్-అడ్మిన్) అనిల్‌కుమార్ శాఖకు చెందిన పలు అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈఎన్సీలు, సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, డీఈఈలతోపాటు క్షేత్రస్థాయి సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

పనిభారం తక్కువని..!

సమావేశంలో క్యూసీలో పోస్టింగ్‌లు, కారణాలపై ఒక స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. అందులో పనిచేస్తున్న వారిపై పనిభారం లేదని, క్షేత్రస్థాయితో పోల్చితే తేలికైన విధులు ఉన్నాయని, ఈ విభాగం ఇంజినీర్లు సామర్థ్యం మేరకు పనిచేయడం లేదంటూ పలువురు ఈఎన్సీలు, సీఈలు అభిప్రాయాలు వ్యక్తంచేశారు. దీనిపై క్వాలిటీ కంట్రోల్ సీఈ వెంకటకృష్ణ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. పని చేయనిదే తాము రిపోర్టులు ఎలా ఇస్తున్నామని ప్రశ్నించారు. 178 పోస్టులు ఉంటే 105 మందే ఉన్నారని పేర్కొన్నట్లు సమాచారం. ఆ పోస్టులన్నీ భర్తీ చేసి ఈ విభాగాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దాలని ఈఎన్సీ అనిల్‌కుమార్‌ను పలువురు కోరినట్లు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కోర్టు సమస్యలు, ఇతర అంశాలతో పాటు కొత్తగా చేరిన ఏఈఈల శిక్షణ తదితర అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి. క్యూసీ విభాగానికి 'మాన్యువల్' రూపకల్పనకు నిర్ణయించినట్లు తెలిసింది.



'ధనలక్ష్మి'గా వాసవీ మాత

నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల పట్టణం వాసవీమాత ఆలయంలో అమ్మవారిని రూ. 3.51 కోట్ల కరెన్సీ నోట్లతో ధనలక్ష్మిగా ఇలా అలంకరించారు.

–న్యూస్‌టుడే, గద్వాల పట్టణం

నేడు గోవా రైలును ప్రారంభించనున్న కిషన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: సికింద్రాబాద్-వాస్కోడగామా నూతన ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో శనివారం జరిగే కార్యక్రమంలో ఈ రైలుకు కేంద్ర మంత్రి జెండా ఊపుతారని ద..మ.రైల్వే తెలిపింది. సికింద్రాబాద్ నుంచి కర్ణాటక, గోవాకు వెళ్లే వారికి ఈ రైలు ఉపయోగపడుతుంది. అత్యాధునిక ఎల్‌హెచ్ బోగీలతో దీన్ని ప్రవేశపెడుతున్నారు. ఈ రైల్లో.. ఒకటి- ఫస్ట్ ఏసీ, రెండు- సెకండ్ ఏసీ, ఐదు- థర్డ్ ఏసీ, ఏడు- స్లీపర్ తరగతులు ఉంటాయి. అనేక దూర ప్రాంత రైళ్లలో కేవలం రెండు మాత్రమే జనరల్ బోగీలు ఉన్నాయి. ఈ రైల్లో మాత్రం నాలుగు జనరల్ బోగీలు ఉన్నాయి. పేద ప్రయాణికులకు ఉపశమనం కలిగేలా ఎక్కువ జనరల్ బోగీలు పెట్టారు. సికింద్రాబాద్ నుంచి బుధ, శుక్రవారాల్లో.. తిరుగు ప్రయాణం వాస్కోడగామా స్టేషన్ నుంచి గురు, శనివారాల్లో బయల్దేరుతుంది.

ట్రేడింగ్‌లో నష్టపోయి కుమారుడి బలవన్మరణం

- తట్టుకోలేక తల్లి ఆత్మహత్యాయత్నం



అఖిల్, లూర్దమ్మ

హయత్‌నగర్ న్యూస్‌టుడే: ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో లక్షల రూపాయలు నష్టపోయిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడగా..ఒక్కగానొక్క కొడుకు మరణాన్ని తట్టుకోలేక కన్నతల్లి ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, బంధువుల కథనం ప్రకారం...హయత్‌నగర్ సూర్యనగర్ కాలనీ రోడ్డునంబరు-2లో తాటికొండ లూర్దమ్మ, శ్రీనివాస్‌రెడ్డి దంపతులు కుమారుడు అఖిల్‌రెడ్డి(24)తో కలిసి ఉంటున్నారు. శ్రీనివాస్‌రెడ్డి సివిల్ కాంట్రాక్టర్. లూర్దమ్మ సంగారెడ్డి జిల్లా సదాశివపేట్‌లోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో పారామెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అఖిల్ రెండేళ్ల క్రితం బీటెక్ పూర్తిచేసి ఆన్‌లైన్ ట్రేడింగ్ చేస్తున్నారు. కొన్నాళ్లుగా సుమారు రూ. 20 లక్షల మేర నష్టపోయారు. దీంతో మనోవేదన తట్టుకోలేక గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నారు. మధ్యాహ్న సమయంలో తల్లి ఫోన్‌చేసినా స్పందించకపోవడంతో ఇంట్లో అద్దెకుంటున్న వారితో మాట్లాడగా.. వారు వెళ్లి చూసేసరికి అఖిల్ ఉరికి వేలాడుతూ విగతజీవిగా కనిపించారు. కుమారుడి బలవన్మరణాన్ని తట్టుకోలేక తల్లి లూర్దమ్మ గురువారం అర్ధరాత్రి బాత్‌రూమ్ శుభ్రం చేసే రసాయనాన్ని తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

లైంగిక వేధింపుల కేసులో డీఎంహెచ్‌వోకు మూడేళ్ల జైలు

భువనగిరి గంజ్, న్యూస్‌టుడే: యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్‌వో)గా పనిచేస్తున్న సమయంలో ఇద్దరు మహిళా వైద్యులను లైంగికంగా వేధించిన డాక్టర్ దురిశెట్టి కాళిదాసాచారి(57)ని నల్గొండ ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కోర్టు దోషిగా తేల్చింది. ఆయనకు మూడేళ్ల జైలుశిక్ష, రూ.3 వేల జరిమానా విధిస్తూ ఆ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా ఆవిర్భావం తర్వాత 2017లో డీఎంహెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన కాళిదాసాచారి తన కార్యాలయంలో పనిచేసే ఇద్దరు మహిళా వైద్యులను లైంగికంగా వేధించారు. వేధింపులు తాళలేక వారు భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కాళిదాసాచారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. విచారణలో నేరం రుజువుకావడంతో న్యాయస్థానం తాజాగా తీర్పును వెలువరించింది.



ప్రజాభవన్ వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కిడ్నీ వ్యాధి బాధితులు

కిడ్నీ వ్యాధి బాధితులకు పెన్షన్ ఇవ్వండి

సోమాజిగూడ, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలువురు ప్రజాభవన్‌కు చేరుకుని తమ సమస్యను వివరిస్తూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ఏపీలో అక్కడి ప్రభుత్వం 'కిడ్నీ' బాధితులకు నెలకు రూ.10 వేల పెన్షన్ ఇస్తోందని, తెలంగాణలోనూ ఈ విధానం అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. ఇంట్లో ఒక్కరికి ఈ వ్యాధి వచ్చినా కుటుంబమంతా ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ పనులు చేసుకోలేక, ఉన్న ఆస్తులు అమ్మి, అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. ఈ సందర్భంగా తమ విన్నపాన్ని వివరిస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు.

ప్రజావాణికి 338 వినతులు

సోమాజిగూడ, న్యూస్‌టుడే: ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన ప్రజావాణికి 338 వినతులు అందాయి. వాటిలో అత్యధికంగా గృహ నిర్మాణ శాఖవి 79, రెవెన్యూ శాఖవి 52 ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఇక 'పది' సైన్స్ పరీక్ష రెండు రోజులు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం(2024-25) నుంచి తొమ్మిది, పదో తరగతి సైన్స్‌లో భౌతిక, జీవశాస్త్రాల పరీక్షలు వేర్వేరు రోజులు జరగనున్నాయి. ఇప్పటివరకు రెండింటికి వేర్వేరు ప్రశ్నపత్రాలు ఇస్తున్నా.. ఒకే రోజు రెండు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి నుంచి భౌతికశాస్త్రం పరీక్ష ఒక రోజు.. జీవశాస్త్రం పరీక్ష మరోరోజు జరుగుతుంది. ఈ మేరకు విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంటూ శుక్రవారం జీవో జారీ చేసింది. పరీక్షల్లో సంస్కరణలు చేయాలని భావించి 2022 డిసెంబరులో పరీక్ష ప్రశ్నపత్రంలో ఛాయిస్‌ను మార్చిన సంగతి తెలిసింది. ఇది 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు మాత్రమే వర్తిస్తుందని ఆనాడు జీవోలో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఈసారి ప్రశ్నపత్రాల స్వరూపంపై అయోమయం నెలకొందని, విద్యాశాఖ ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదని కొద్ది రోజుల క్రితం 'ఈనాడు' కథనం ప్రచురించిన నేపథ్యంలో గత జీవోకు సవరణ చేస్తూ తాజా జీవో 23ను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు.

పరీక్ష సమయం గంటన్నర...

గత పరీక్షల వరకు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పరీక్షలు ఒకదాని తర్వాత మరొకటి ఒకే రోజు జరిపిన విషయం తెలిసిందే. ఒకో పరీక్షకు గంటర్నర సమయం. కాకపోతే రాసిన జవాబు పత్రాలను తీసుకోవడం, మళ్లీ మరో పరీక్ష ప్రశ్నపత్రం ఇవ్వడానికి 20 నిమిషాల అదనపు సమయం ఇచ్చారు. తాజాగా వేర్వేరు రోజుల్లో పరీక్షలు జరపాలని నిర్ణయించిన నేపథ్యంలో ఒక్కో పరీక్షకు గంటన్నర సమయం మాత్రమే ఉంటుంది. మిగిలిన సబ్జెక్టులకు ఒకటే పేపర్ అయినందున 3 గంటల సమయం ఇస్తారు. ఇక ఛాయిస్ కూడా గతంలో మాదిరిగా ఉంటుంది. ఇవన్నీ తొమ్మిదో తరగతి పరీక్షలకు కూడా వర్తిస్తుంది.

జేఎల్ తుది ఫలితాలు కోరుతూ ఆందోళన

సోమాజిగూడ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో జూనియర్ లెక్చరర్ల పరీక్ష తుది ఫలితాలు విడుదల చేసి నియామక పత్రాలు అందజేయాలని జేఎల్ అభ్యర్థులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజాభవన్‌కు చేరుకున్న వారు తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు పట్టుకుని బైఠాయించారు. టీజీపీఎస్సీతో మాట్లాడి 1,392 జేఎల్ పోస్టుల తుది ఫలితాలు ఇవ్వాలని, డీఎస్సీతో పాటు జేఎల్ నియామక పత్రాలు ఇవ్వాలని కోరుతూ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డికి వినతిపత్రం అందజేశారు. తర్వాత ఎమ్మెల్సీ కోదండరాంను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు.

అక్రమ నిర్మాణమని తేలితే నేనే పడగొడతా

మండలిలో చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలోని తన ఫామ్‌హౌస్ నిబంధనల ప్రకారమే ఉందని, ఒకవేళ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించి ఉంటే తానే కూల్చివేస్తానని శాసనమండలిలో చీఫ్ విప్, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన శుక్రవారం సచివాలయం మీడియా సెంటర్‌లో మాట్లాడారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డిలు నా ఫామ్‌హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని పదేపదే ఆరోపిస్తున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటికే ఐదుసార్లు అక్కడ పరిశీలించి వెళ్లారని తెలిపారు. అక్రమంగా ఉంటే ఈపాటికే కూల్చేసేవారన్నారు. ఆరోపణలు చేస్తున్నవారు వస్తే వారి ముందే మరోసారి పరిశీలిద్దామన్నారు. 20 ఏళ్ల క్రితం గ్రామ పంచాయతీ అనుమతితో ఫామ్‌హౌస్ కట్టానని, 111 జీఓ పరిధిలో ఉన్నప్పటికీ నిబంధనల మేరకే ఉందని చెప్పారు. ఈ జీఓ రాష్ట్ర పరిధిలోకి రాదని, సుప్రీం తీర్పు ప్రకారం ప్రభుత్వం ముందుకెళ్లాలని పేర్కొన్నారు.



ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సబితారెడ్డి


మా మూడు ఫాంహౌస్‌లు ఎక్కడున్నాయో సీఎం చెప్పాలి

మాజీ మంత్రి సబితారెడ్డి

చేవెళ్ల, న్యూస్‌టుడే: మా కుటుంబానికి మూడు ఫాంహౌస్‌లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నారని, అవి ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. ఆమె భర్త పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి సందర్భంగా కౌకుంట్ల గ్రామంలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. అంతకు ముందు చేవెళ్ల, ఇంద్రారెడ్డినగర్, చిట్టంపల్లి చౌరస్తాల్లోని ఇంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేశారు. సబిత మాట్లాడుతూ.. పేదలకు అండగా నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని సీఎం తమపై కక్షగట్టి నిందలు వేస్తున్నారని ఆరోపించారు. మొయినాబాద్ పరిధిలో తాము ఇల్లు కట్టుకుంటే ఫాంహౌస్ ఏర్పాటు చేశామని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ ఛైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, సబిత కుమారులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, కల్యాణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలో ఉంటే 48 గంటల్లో కూల్చేస్తా


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేవీపీ లేఖ



ఈనాడు, హైదరాబాద్: నగర శివారు అజీజ్‌నగర్‌లో తన కుటుంబ సభ్యుల ఫాంహౌస్‌లో ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లుగా ఏ కట్టడమైనా ఎఫ్‌టీఎల్ లేదా బఫర్‌జోన్ పరిధిలో ఉంటే 48 గంటల్లో కూల్చేస్తానని మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులను వెంటనే పంపి హద్దులు నిర్ణయించాలని శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని లేఖ ద్వారా కోరారు. హద్దుల మార్కింగ్ చేసే తేదీ, సమయం ముందే ప్రకటిస్తే ప్రతిపక్ష నాయకులు వచ్చి వీక్షించే అవకాశం కలుగుతుందని సూచించారు. ప్రతిపక్ష నాయకులు పదేపదే తనపై ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వై.ఎస్.రాజశేఖరరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2005 ఆగస్టు 24న సేవ్ మూసీ పేరుతో రూ.908 కోట్ల అంచనాలతో ఒక పథకం ప్రారంభించిందన్నారు. అయితే బాధితుల పునరావాసానికి అధిక నిధులు అవసరమని గ్రహించి ఆ పథకాన్ని కొనసాగించలేకపోయామని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మూసీ సుందరీకరణకు తాను మద్దతిస్తున్నట్లు ప్రకటించారు.


FASHION FACTORY
BRANDS FOR LESS
Scan for store location
Reliance
Growth is Life
NOW OPEN
IN
ABIDS
NEAR TAJ MAHAL HOTEL
BEST BRANDS
UPTO 70% OFF
DISCOUNTS 365 DAYS
అక్టోబర్ 13 వరకు
BUY 2 GET 3 FREE
దాదాపు అన్నింటిపై
ప్రత్యేక్ ఆఫర్
LARAH
12 పీసుల డిన్నర్ సెట్
విలువ ₹1445
@ ₹499 మాత్రమే
₹3000 మరియు ఆ పైన షాపింగ్‌పై
5% INSTANT DISCOUNT*
SBI card
#Min. Trxn.: ₹4,000; Max. Discount: ₹500 per Trxn.
Validity: 01 Oct - 03 Nov 2024. T&C Apply.
*T&C : LIMITED GIFTS AVAILABLE.
APPLICABLE ON FIRST COME FIRST SERVE BASIS ONLY.
LEVI'S
Pepe Jeans LONDON
Lee
Raymond
Wrangler
TIGC THE INDIAN GARAGE CO
Being human
KILLER
PARK AVENUE
Lee Cooper
Allen Solly
avaasa
spykar
HIGHLANDER
NETPLAY
SADDLE & MALLET
JOHN PLAYERS
PASSPORT JEANS
హైదరాబాద్‌లో ని స్టోర్స్ : అత్తాపూర్ | జూబ్లీ హిల్స్ | కొత్తపేట | కుకట్‌పల్లి
లింగంపల్లి | టోలిచౌక్ | అబిడ్స్
స్టోర్ మేనేజర్ :
9392947442 / 7671956159

ఈనాడు స్థిరాస్తి


రంగురంగుల కాగితాలతో ..




కూరగాయలు, పండ్ల డిజైన్లు


ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్లు

మాదాపూర్, న్యూస్‌టుడే

ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండాలనేది ఒక కల... ఇక ఆ ఇంటిని తమకు నచ్చేలా అందంగా తీర్చిదిద్దుకోవాలనే ఆసక్తి అందరికీ ఉంటుంది. ఇంటి బయట, లోపల చూడముచ్చటైన ఇంటీరియర్స్ చేయించుకునేందుకు లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నా వెనకాడట్లేదు. ఇందుకోసం పేరొందిన ఇంటీరియర్ డిజైనర్లను సంప్రదిస్తున్నారు. విపణిలో కొత్త ట్రెండ్ల గురించి తెలుసుకొని వాటిని తమ ఇంట్లో చేయించుకుంటున్నారు. ఎవరికి వారు తమస్థాయికి తగిన విధంగా ఇంటీరియర్ డిజైనింగ్ చేయిస్తున్నారు. మారుతున్న కాలానుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త ట్రెండ్స్ వస్తున్నాయి. యువ డిజైనర్లు సరికొత్త ఆలోచనలతో వైవిధ్యమైన డిజైన్లను తయారు చేసి తమ సృజనను చాటుతున్నారు. కాదేది డిజైనింగ్‌కు అనర్హమంటూ చిత్తు కాగితాలు, వెదురు పుల్లల నుంచి ఖరీదైన మార్బుల్ స్టోన్స్ వరకు డిజైనింగ్‌లో వినియోగిస్తూ ఆకట్టుకునే విధంగా రూపొందిస్తున్నారు. సంప్రదాయ, ఆధునిక శైలి మిళితంగా సరికొత్త కళాకృతులను రూపొందించి ఇంటిని మరింత అందంగా తయారు చేసేందుకు ఎవరికివారు పోటీపడుతున్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా శుక్రవారం ఏర్పాటైన డిజైన్ డెమోక్రసీ 2024 ప్రదర్శన ఇంటీరియర్ ప్రపంచాన్ని ఒక చోట ఆవిష్కరించింది. యువ డిజైనర్లు ఎంతో మంది వినూత్న ఆలోచనలతో ఆకట్టుకునే డిజైన్లను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు.


ఆకృతులను తిలకిస్తున్న సందర్శకులు

వైవిధ్యమైన డిజైన్లతో సృజన చాటుతున్న యువ డిజైనర్లు


దశావతార శిల్పంతో డిజైనర్ స్వర్ణారెడ్డి





దేవతామూర్తుల చిత్రాలు..

దిల్లీకి చెందిన కళాకారులు తయారు చేసిన ఎత్తైన దేవతామూర్తుల చిత్రాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. వారణాసి రా సిల్క్‌పై గోల్డ్ మెటాలిక్ థ్రెడ్‌తో రూపొందించిన ఈ చిత్రాలకు మీనావర్క్, కుందన్ స్టోన్స్ రెట్టింపు శోభ నిచ్చాయి. 8x8 వేంకటేశ్వర స్వామి చిత్రపటం రూ.14.5 లక్షలు, భగీరథుడి తపస్సు చేసి శివుడిని ప్రసన్నం చేసుకునే ఇతివృత్తంగా రూపొందించిన చిత్రపటం ధర రూ.27 లక్షలు, శ్రీకృష్ణుడి చిత్రపటం ఖరీదు రూ.7.5 లక్షలు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ చిత్రపటాలు చాలామంది ఇళ్లల్లో కార్యాలయాల్లో పెట్టుకునేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. ఓలీమాటీ అనే సంస్థ సిరామిక్‌తో తయారు చేసిన బొమ్మలు.. ప్రదర్శనలో కనువిందు చేస్తున్నాయి.

కాగితంతో మరింత అందం..

ఒరిగామి అనేది జపాన్ కాగితపు కళ... రంగురంగుల కాగితాలతో అందమైన బొమ్మలను, కళాకృతులను తయారు చేయడం ఈ కళ ప్రత్యేకత. ఇలాంటి కళనే ఇప్పుడు జైపూర్‌కు చెందిన యువ డిజైనర్లు ఇంటీరియర్ డిజైనింగ్‌లో వినియోగిస్తున్నారు. ఆడిగమి పేరుతో విభిన్న రంగుల కాగితాలతో చూడముచ్చటైన డిజైన్లు రూపొందిస్తున్నారు. ఇళ్లల్లో పార్టిషన్ గోడల తయారీ మొదలు.. డెకరేషన్ దీపాల తయారీ వరకు విభిన్న ఆకృతులతో రూపొందిస్తున్నారు. సాధారణ కాగితం మొదలు పాలీప్రొపైలిన్, గేట్‌వే, 180 జీఎస్ఎం పేపర్, ఐటీసీ పేపర్ ఇలా వివిధ రకాల కాగితాలతో వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా డిజైన్లను తయారు చేస్తున్నారు.

ఇంజినీరింగ్ కాంక్రీట్‌తో ఫర్నిచర్, కళాకృతులు

దిల్లీకి చెందిన యువ డిజైనర్లు లీడెన్షాఫ్ట్ పేరిట తయారు చేసిన కళాకృతులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ఇంజినీరింగ్ కాంక్రీట్(సిమెంట్ తరహా) మెటీరియల్‌తో బొమ్మలు, ఫర్నిచర్‌ను తయారు చేస్తున్నారు. చక్కటి ఫినిషింగ్‌తో చూడగానే ఆకట్టుకునే విధంగా రూపొందించిన ఉత్పత్తులు అనేకం ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు. రూ.60 వేల నుంచి రూ.3లక్షలు విలువ చేసే ఇంటీరియర్ డిజైనింగ్‌కు సంబంధించిన ఫర్నిచర్, కళాఖండాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

దశావతార శిల్పాలు..

విష్ణుమూర్తి దశావతారాలను ప్రతిబింబిస్తూ నగరానికి చెందిన డిజైనర్ స్వర్ణారెడ్డి రూపొందించిన కళాకృతులు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వుడ్, స్టీల్, బిద్రీ వర్క్, బ్రాస్ వర్క్ మిళితంగా రూపొందించిన దశావతార శిల్పాలు వైవిధ్యంగా ఉన్నాయి. మత్స్య, కూర్మ, నర్సింహ.. ఇలా విభిన్న అవతారాలకు అద్దంపడుతూ దశావతార సిరీస్ పేరిట రూపొందించిన శిల్పాలు మన సంస్కృతి, సంప్రదాయ విశిష్టతను చాటుతున్నాయి. ఈ శిల్పాల ఖరీదు రూ.4 లక్షల నుంచి రూ.15 లక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఇళ్లు, కార్యాలయాలకు మరింత శోభనిచ్చే విధంగా ఈ శిల్పాలను మలిచారు.

కూరగాయలు, పండ్లు..

ఇంటీరియర్ డిజైనింగ్‌లో కూరగాయలు, పండ్లు కూడా భాగమే అంటున్నారు డిజైనర్లు. ఒరిశాకు చెందిన చిత్రకారుడు మాయాధర్ సాహు సహజత్వం ఉట్టిపడే విధంగా తయారు చేసిన కూరగాయలు, పండ్ల బొమ్మలను ప్రదర్శనకు ఉంచారు. విలేజ్ టేల్స్ పేరిట 10 ఏళ్లు శ్రమించి వీటిని తయారు చేశారు. మార్బుల్, వుడ్, మేకులను ఉపయోగించి తయారు చేసిన వీటికి సహజసిద్ధమైన కలర్స్ అద్దడంతో చేతితో పట్టుకుంటేకానీ అవి బొమ్మలని గుర్తించలేం.



మార్బుల్‌తో ఫర్నిచర్..

మార్బుల్‌తో తయారు చేసిన ఫర్నిచర్‌ను చండీగఢ్‌కు చెందిన డిజైనర్లు ప్రదర్శనకు ఉంచారు. స్పైడర్ గ్రీన్ మార్బుల్‌తో తయారు చేసిన కుర్చీ, ఇటాలియన్ మార్బుల్ డైనింగ్ టేబుల్, వైట్‌మార్బుల్‌తో తయారు చేసిన కాఫీ టేబుల్ చూడముచ్చటగా ఉన్నాయి. వీటి ఖరీదు రూ.4 లక్షల నుంచి రూ.8.5 లక్షల వరకు ఉన్నాయి.



మైసూర్ రోజ్‌వుడ్ బొమ్మలు...

గోడలపై కాన్వాస్ పెయింటింగ్స్‌ను పెట్టుకోవడం చాలా ఇళ్లల్లో చూస్తుంటాం. కానీ గోడలపై అందంగా తీర్చిదిద్దిన చెక్క బొమ్మలు మరింత అందాన్నిస్తాయి అంటున్నారు మైసూర్‌కు చెందిన భానుప్రకాష్ అనే కళాకారుడు. మైసూర్ రోజ్‌వుడ్ ఇన్లే అనేది సంప్రదాయ కళ.. ఎన్నో ఏళ్లుగా వస్తున్న ఈ కళకు ఆధునికతను జోడించి సరికొత్త బొమ్మలను తయారు చేస్తున్నారు. ఇంటీరియర్ డిజైనింగ్‌లో ఈ బొమ్మల వాడకం చాలా పెరిగింది. టేక్, రోజ్‌వుడ్, వేప.. ఇలా వివిధరకాల చెక్కలతో అందమైన బొమ్మలను చెక్కడం ఈ కళ విశిష్టత. కళాకారులు ఎంతో శ్రమించి తయారు చేస్తున్న ఈ చెక్క బొమ్మలను ఇళ్లల్లో, హోటల్స్, కార్యాలయాల్లో పెట్టుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. తమ వద్ద నాలుగు వేల నుంచి 30 లక్షలు విలువ చేసే బొమ్మలు ఉన్నాయి తెలిపారు. హంపీ రథం, వన్యప్రాణుల బొమ్మలు, ప్రకృతి అందాలు, వేంకటేశ్వరస్వామి, గౌతమ్ బుద్ధ ఇలా విభిన్న చిత్రాలతో కూడిన చెక్క బొమ్మలు కళాప్రియులను కట్టిపడేస్తున్నాయి.


సిరామిక్ బొమ్మలు

ఇల్లు, స్థలం ఏదైనా మూలలు, దిక్కులుండాల్సిందే

ఈనాడు, హైదరాబాద్



సొంతిల్లు ఇప్పటికీ ఎంతోమందికి జీవితకాల స్వప్నం. అసలు గూడు లేనివారు చిన్న ఇల్లైనా సమకూర్చుకోవాలని... ఇప్పటికే ఉన్నవాళ్లు మరింత విశాలమైన, సౌకర్యవంతమైన ఆవాసం ఉండాలని కోరుకుంటుంటారు. ఎవరి స్థాయిలో వారు ఇంటి కోసం కలలు కంటుంటారు. సోమవారం అంతర్జాతీయ గృహవసతి దినోత్సవం సందర్భంగా.. ఇల్లు, స్థలం కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాస్తు నిపుణులు పి.కృష్ణాదిశేషు సూచించారు.

- ఇంటికోసం కొనుగోలు చేసే స్థలం చిన్నదైనా, పెద్దదైనా నాలుగు మూలలతో పాటు నాలుగు దిక్కులకు ఉండాలనేది వాస్తు శాస్త్ర నిబంధన.
- ఇంటిచుట్టూ నాలుగు వైపులా స్థలం తప్పక వదలాలి. సెట్‌బ్యాక్‌ల పేరుతో భవన నిబంధనలు ఇదే చెబుతోంది. అదేవిధంగా తప్పనిసరిగా ఇల్లు దిక్కులకుండటం శాస్త్రరీత్యా అంతే అవసరం.



- చిన్న స్థలంలో ఇంటిచుట్టూ ఉన్నంతలో కొంచెం స్థలం వదిలి కట్టినా పక్కన స్థలాల్లో వారు సెట్‌బ్యాక్ వదలకుండా, ఎక్కువ అంతస్తులు ఇల్లు కడితే ఇబ్బందే. కాబట్టి నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టడం అందరికీ మంచిది.
- ఇప్పుడన్నీ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లు వస్తున్నాయి. వాస్తు పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకునే కడుతున్నారు. అపార్ట్‌మెంట్ కట్టే స్థలం.. దిక్కులకు ఉన్నా లేకున్నా అందులో కట్టే నిర్మాణం మాత్రం తప్పనిసరిగా దిక్కులకు నాలుగు మూలలు ఉండేవిధంగా కట్టుకున్నట్టయితే చుట్టుపక్కల తగినంత స్థలం ఉంటుంది. కాబట్టి వాస్తు రీత్యా అనుకూలమైన ఫలితాలు పొందవచ్చు.
- అపార్ట్‌మెంట్ల చుట్టూ నాలుగు వైపులా ఉండే స్థలంలో తిరగడానికి వాకింగ్ ట్రాక్ లాంటి ఏర్పాట్లు చేసుకోవచ్చు. స్థలం పెరిగి లేదా తరిగి ఉన్నదాన్ని వేరుచేసి అందులో గార్డెనింగ్ ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవచ్చు.
- ఎక్కువ కుటుంబాలు ఒకే దగ్గరగా నివసిస్తున్నటయితే వాస్తుశాస్త్ర ఫలితాలు అంతగా ఉండవనే వాదనపై భిన్నమైన అభిప్రాయాలు వినిపిస్తుంటాయి. ఇల్లు ఎక్కడ కట్టినా వాస్తు శాస్త్ర ప్రకారం మనిషికి జీవనాధారమైన పంచభూతాలలో పరిశుభ్రమైన గాలి, నీరు, సూర్యుడు నుంచి వచ్చే వెలుతురు పొందాలనేది మూల సిద్ధాంతం.

ఐటీ కారిడార్‌లో నివాసాలు కొనడం చాలా మందికి ఆర్థికంగా భారంగా మారింది. దీంతో శివార్లలో బడ్జెట్ ధరల్లో దొరికే ప్రదేశాలకు వెళుతున్నారు. ఆ రకంగా పలు ప్రాంతాలు అభివృద్ధి చెందాయి. ఓఆర్ఆర్ వరకు నివాసాలకు కేంద్రంగా మారాయి. పని ప్రదేశాలకు దూరమనే భావనలో కొందరు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. సిటీలోనే అందుబాటు ధరల్లో ఎక్కడ దొరుకుతాయా అని అన్వేషిస్తున్నారు. ఇలాంటి వారికి బాలానగర్ చుట్టుపక్కల ప్రాంతం కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. సరికొత్త మైక్రో మార్కెట్‌గా అభివృద్ధి చెందుతోంది.

ఈనాడు స్థిరాస్తి

బాలానగర్‌లో కొనొచ్చా?

ఈనాడు, హైదరాబాద్

పారిశ్రామికవాడగా ఆ ప్రాంతం నగరవాసులు అందరికి ఎంతోకాలంగా పరిచయమే. నైపర్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సీ), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ వంటి కేంద్ర సంస్థలు ఇక్కడ కొలువుదీరి ఉన్నాయి. ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్(ఐడీపీఎల్) వంటి పెద్ద సంస్థ ఈ ప్రాంతంలో వేలమందికి ఉపాధి కల్పించి.. చాలాకాలం క్రితమే మూతపడింది. ఈ సంస్థకు చెందిన వందల ఎకరాలు చుట్టుపక్కల విస్తరించి ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతంగా ఉండటంతో నివాసాలు పెద్దగా ఏర్పాటు కాలేదు. బాలానగర్ దాటి చింతల్, గుండ్లపోచంపల్లి వరకు గేటెడ్ కమ్యూనిటీలు విస్తరించాయి తప్ప ఇక్కడ రాలేదు. ఇటీవలి కాలంలో నగరం మధ్యలో ఉన్న పలు పారిశ్రామికవాడలు క్రమంగా నివాస ప్రాంతాలుగా మారుతూ వస్తున్నాయి. ఈ జాబితాలో బాలానగర్ చేరింది.



మౌలిక వసతుల రాకతో..

బాలానగర్ పేరుతో మెట్రో స్టేషన్ వచ్చాక నివాసాలకు అనుకూలంగా మారింది. జీహెచ్ఎంసీ నిర్మించిన ఫ్లైఓవర్‌తో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభించింది. సోషల్ ఇన్‌ఫ్రా కూడా ఈ ప్రాంతంలో మొదలైంది. మాల్స్, మల్టీప్లెక్స్‌లు వస్తున్నాయి. ఇక ప్రశాంతంగా నివాసం ఉండేందుకు చుట్టుపక్కల ఐడీపీఎల్ భూములు ఉండటంతో పచ్చదనంతో పరిసరాలు కళకళలాడుతున్నాయి. సిటీ మధ్యలో అడవిని తలపిస్తోంది. పేరున్న పాఠశాలలు, ఆసుపత్రులు చుట్టుపక్కల.. ఇంజినీరింగ్ కళాశాలలు ఓఆర్ఆర్ చేరువలో ఉన్నాయి. సమీపంలోని కూకట్‌పల్లి వై జంక్షన్‌లో మెట్రో స్టేషన్‌తో అన్ని ప్రాంతాలకు రవాణా సదుపాయం ఉంది. ఒక పెద్ద మాల్ నిర్మాణం చివరిదశకు చేరింది. 13 కి.మీ.దూరంలోని ఐటీ కారిడార్‌ని చేరుకునేందుకు వేర్వేరు రహదారులు అందుబాటులో ఉన్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా చేరువనే. మొత్తంగా సిటీ మధ్యలోనే ఉన్న ఈ ప్రాంతం బడా ప్రాజెక్టుల రాకతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

ఆకాశహర్మ్యాల నిర్మాణంతో...

ఈ ప్రాంతంలో కూకట్‌పల్లి వైజంక్షన్ మొదలు బాలానగర్ నర్సాపూర్ రోడ్డు వరకు ఆకాశహర్మ్యాల గేటెడ్ కమ్యూనిటీలు నిర్మాణంలో ఉన్నాయి. మరికొన్ని కొత్త ప్రాజెక్టులు వస్తున్నాయి. కొనుగోలుదారుల నుంచి స్పందన బాగుందని నిర్మాణ సంస్థలు అంటున్నాయి. సిటీ మధ్యలో ఐటీ కారిడార్‌కు చేరువలో ఉన్న ప్రాంతం ఇప్పుడు ఇదొక్కటేనని ఒక బిల్డర్ అన్నారు. ఓఆర్ఆర్‌కి దగ్గరలో ఉన్న ధరలకు కాస్త అటుఇటుగానే ఇక్కడ ఫ్లాట్ల ధరలు ఉన్నాయని చెబుతున్నారు. ఐటీ ఉద్యోగులతో పాటు చుట్టుపక్కల ఉన్న ఎంఎస్ఎంఈ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, వ్యాపారస్థులు కొంటున్నట్లు చెప్పారు.



కొనే ముందు ఒకసారి..

- ఈ ప్రాంతంలోనే కాదు... ఎక్కడ కొనుగోలు చేస్తున్నా అనుమతులు అన్నీ ఉన్నాయో లేవో సరిచూసుకోండి. సిటీలో అయితే జీహెచ్ఎంసీ, శివార్లలో హెచ్ఎండీఏ అనుమతులు జారీ చేస్తుంది.
- స్థానిక సంస్థల నుంచి అనుమతుల అనంతరం రెరా రిజిస్ట్రేషన్ జరిగిందా?.. రెరా నెంబరు వచ్చిందో లేదో చూసుకోవాలి.
- చెరువుల సమీపంలో ప్రాజెక్టులైతే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో లేదని నిర్ధారించుకున్నాకే అడుగు ముందుకు వేయాలి.
- ప్రత్యక్షంగా నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలి.

ఈనాడు స్థిరాస్తి CLASSIFIEDS

REAL ESTATE

Advertise your Property on YouTube. Sell or Rent faster with our popular Real Estate Channel. Reach more Buyers & Renters today. Ph: 6301293998.

ఓపెన్ ప్లాట్లు, ఫ్లాట్స్, అగ్రికల్చర్ ల్యాండ్స్, ఫామ్ హౌస్‌లు అమ్మబడును/ కొనబడును. సిటీ 100 KM సరౌండింగ్. RS రియల్ ఎస్టేట్. 9603495544, 9985442184.

FLAT FOR SALE

AMEERPET

Ameerpet DK Road, Unnathi, Ultra-Luxury 3BHK 2500 sq.ft. Beautiful Flat 100% Vastu, gym, Reception, Party area Prestigious landmark. Ph: 9640000350

2BHK, 1215 Sft, Flat 303 East Facing Vijayasree Apartment Opp: Kamma Sangam Ameerpet, Hyd. ✆ 9885333666, 9369333444.

BHEL

Nallagandla- New 3BHK Luxurious Flats for Sale. E/W Facing. Ready to move. GHMC Approved, on 100 Ft Rd. Opp Ramky One Galaxia, Navodaya Clny. ✆ 9848960444, 9848944044.

CHIKKADPALLY

6 Number X Road, Amberpet, 2BHK Flat 1110 sft 5th floor west facing 18 yrs old Flat for Sale. cont: 9246552833

Himayatnagar 3BHK 2650 sft East Facing flat @ prime location with 100 syd UDS. Contact: 8886511101, 9393339594

DILSUKHNAGAR

Saidabad NMR Vivan Residency 3BHK 1590 & 1670 Sq.Ft W/F Flats @ Sairam Nagar Colony, Opp: Ganga Theater, Ready to move. ✆ 9246273324.

Dilsukhnagar New Gaddiannaram Cly behind Shivaganga 3BHK 1770 Sft, 1st Floor, Sri Satyanivas, Sale: 8008431313.

ECIL

Sainikpuri Eswaripuri Colony, Kapra. 2BHK Flat, 1130 Sft, 1st Flr, 2 Yrs old, UDS 40 Yds, Car Parking, Lift. Ph: 9949191244.

Ready to Occupy New 3BHK 1575 Sq.Ft Super Deluxe Flats for sale at Mallapur, Nacharam. Rathi Constructions Mahesh: 9848577552, 6302946914

GACHIBOWLI

Kondapur Raghavendra Colony Ready to Occupy 3BHK Deluxe Flats 1650 sft East & West Facing. Ph: 9849009429

Gachibowli New 2BHK Luxurious Flats for Sale. E/W Facing GHMC Approved, BHEL to Gachibowli 100 Ft Rd. Gulmohar Park Clny. ✆ 9848944044, 9848960444.

Flats for Sale 2BHK (2 Flats) and 1BHK (1 Flat) at Narsingi, Rangareddy (Dist). Near Highway. Contact: 7780758762.

HAYATHNAGAR

Hayathnagar near Vijayawada Highway beside Bus Stop/ MRO Office, Ready to move. Sup. Luxurious 3BHK Flats. 2 Side 30' Rd. E&W. Ph: 9849801477, 9247326642.

GHMC Approved, 2BHK, E/W Face, 1150 Sft, Beside Zee School, Shirdi Nagar, Hayatnagar, Ready to move. Ph: 9100884493, 9100884492.

HITECH CITY

Gated Community Auro Realty @ Hitech City Ready to move. 3BHK Flat 1456 Sft, W/F 10th Floor 2 Car Parkings. 9989582361.

Filmnagar, Jubileehills, New Ready- to- Move, 3BHK Hilltop, Breath-Taking View @ Prime Location. 3200 Sft West & 3800 sft, East. Ph: 9393339594, 8886511101

JEEDIMETLA

Jeedimetla, TSIIC Clny, Shapur Rd, New 2&3 BHK, 1000-1550 Sft @ 5500 Per Sft. Gym, Party Area, 100% Vasthu. Ph: 9989225665, 8790738313.

KUKATPALLY

Gajularamaram- New 2BHK Luxurious & Spacious Flats E/N Facing. Ready to move. GHMC Approved. Nr. Samskruthi Avenue & Balaji Layout ✆ 9848944044, 9848960444.

Flat for Sale. 1400 Sft Commercial Space suitable for Hospitals, Offices, Ready to move with Tenant 40,000/- Rent. KPHB Road-4 ✆ 9581111479, 8885861116.

L.B.NAGAR

L.B. Nagar Chintalkunta 'X' Rd 2&3 BHK Luxury 176 Flats G+5 Upper, Floors near Metro, VJA H/W. Round the Clock Security, Ready to Occupy. G-Community. 9160600664, 9573822655, 040-66313144.

Nagole, 3BHK Gated Community 1240 sft, Car Parking 3rd Floor In Environ Towers. Near Nagole Metro. Ph: 9393002227

MEDCHAL

Kompally Dulapally Rd, Near Chaitanya School 2BHK E/F- 1230 Sft, N/F- 1060 Sft, W/F- 1200 Sft Flat for Sale. ✆ 9908056449.

Affordable 2BHK Flats. Ready to occupy! near India's Largest Bio-Tech Hub, Genome Valley, Perfect Investment. Must see. Contact Ph: 82475 28242.

NIZAMPET

Pragathi Nagar- New 2BHK & 3BHK Luxurious Flats HMDA Approved, Semi Gated Community, Ready to move. NRI Cly. ✆ 9848944044, 9848960444.

నిజాంపేట్ నయారా పెట్రోల్ బంకు ఎదురుగా, బస్ స్టాప్ దగ్గరలో, 2వ ఫ్లోర్ N/E కార్నర్ 1535 Sft ఫ్లాట్ అమ్మబడును. ఫోన్: 7520888999, నో బ్రోకర్స్.

RAJENDRANAGAR

New 3BHK Flats for Sale in Jay Raj Residency Apartments at Pragati Colony, Mailardevpally, Rajendranagar near Aramghar 'X' Roads, Modern Amenities & Bank Loan Facility Available. OC Received, Good Vastu ✆ 9849010077, 9100015559.

SECUNDERABAD

1800 SFT posh 2 BHK Flat Semi-furnished, 2 parking's, Trimulgherry. Phone: 9493391041, 9177524385

Old Bowenpally, Samatha Nagar Luxury 3BHK, each Floor 1 Flat A Block- 2590 Sft, B- Block- 2745 Sft. For Sale ✆ 9908056449.

Spacious 3BHK Flats near Tarnaka, 1360 Sq.Ft. (Feels like 1600 Sq.Ft) Ready to occupy. Gated Community, Modern Amenities. Visit now!. Ph: 8897323735.

SHADNAGAR

High Returns Villa Plots @ Shadnagar: DTCP/ RERA Approved, Rs. 11,500/- yard., 2 GMS Gold & 200 GMS Silver. ✆ 90522 23812/ 99668 38314.

TUKKUGUDA

Sai Teja Challa Elite, Thukkuguda, HP Petrol Bunk Beside Lane: E,W&N Facing 2BHK & 3BHK Flats (1150 S.Ft & 1895 S.Ft). ✆ 80087 47444/ 90100 47444.

UPPAL

2BHK, 1150 Sft, HMDA/ RERA Approved. 100% Vastu, Brick work in progress @ Pillar # 93, KLM Mall lane, Shankar Nagar ✆ 9866999942, 9866308389.

Phone: 8247593929, Chilakamarthy Homes, near Stadium Metro Stn, 3 BHK, New, 1350 sft, East, 60' road, Gated, HMDA, 85L.

Uppal, Super Dlx 3BHK Indp Flats 1350 Sft, 100% Vastu, Handover in 1 Month. Nr. Rajiv Gandhi Stadium & Genpact @ High court colony. Ph: 9030003226.

BANJARAHILLS

Banjara Hills, 3BHK Ready To Move, Luxury Brand New Flat. Starts at 2.50 Crores. Behind Care Hospital for Sale. Contact +91 7075021177. Brokers Excuse.

GENERAL

PARADISE
427 LUXURY APARTMENTS
at Hayathnagar, L.B.Nagar, Hyd



- GHMC Area
- 5 min from ORR
- 10 min from LB Nagar

with Clubhouse & Amenities
Price ₹ 5,150* per sft.
3 BHK Price ₹ 59.01* Lacs
Rera reg. No: P02400000970
*Amenities, Parking, Registration & GST extra
Modi Builders
www.modibuilders.com
7677 120 120
9154 324 517
sales@modibuilders.com

HOUSE FOR SALE

DILSUKHNAGAR

Chaitanyapuri near DSNR, G+2, House for Sale. 238 Sq.Yd. W/F, 4- 2BHKs 2.8 Cr. Rent 60K. Cellar 5 Parking Avlbl. Ph: 9063877877.

ECIL

Shamirpet at Hakimpet, Exit:07, East/ West, Triplex Villas G+2, 2800/ Sft- 180 Sq.Yards, G+2, 3350/ Sft- 200 Sq. Yards, Luxurious Mega Gated Community. Ready to move. Property Googler. Ph: 8886667778.

Near ORR Exit No.8, Keesara inside & outside Dammaiguda & Nagaram GHMC Limits Deluxe Indp. & Duplex 2, 3, 4 BHK Houses from 800 Sft to 2000 Sft from 47 to 99 L. in Gated Community. HMDA Venture with Club House and all Amenities ✆ 7286061111, 9100886668, 9100995559.

200 Sq.Yds. & G+3 Reg. Land 2nd Plot- Main Rd. Nr. Firing Range, Balaji Nagar, Yapral, Sec-Bad. Phone: 9491384626, 7013253169.

GACHIBOWLI

Fully Furnished Villa 4BHK & Home Theatre Narsingi Gardenia Florence Gated Community. Ph: 9966662068

GHATKESAR

Affordable 2BHK Villas, Ready to move! Rampally, near Ghatkesar, Swimming Pool, Club House, Modern Amenities. Last few Villas. Contact Ph: 9502429292.

G+1, 2200 Sft, 125 Sq.Yd, Plot No.198, Aushapur, New City C Sector, Warangal H/Way, S/F Nr. Anukushapur- Aushapur Road. 9848059995, 9010586368.

HAYATHNAGAR

Hayathnagar 200 Sq.Yds. G+2 House, 36x50 Size, N/F Loan Approved Property with LRS & Permission 1 Cr 95 Lakhs. Negotiable. ✆ 9963001469.

KUKATPALLY

Triplex Villa 212 Sq.Yds 3000 Sft for Sale in a Community 1KM from Miyapur Metro. Genuine Buyers Call: 9542805317.

MEDCHAL

Kompally Aparna, G+2 independent Duplex House, 222 sq.yds, Semi Furnished, W/S Corner. ✆ 9000779552, 8520003330

NIZAMPET

2BHK, W/F, 120 sq.yds independent house, prime location, 2yrs old, 1/2km to water tank and main road Nizampet. Ph: 9392523894

UPPAL

Medipally, Surya Medows, Nr Nandanavanam Park. 2,800 sft, E&W Face. Trilplex Villas Sale. Ph: 9676954179, 8121265479

Uppal Sai baba Cly 200 Sq.yds, 3000 Sft Built up G+1 (36x50) fully Furnished 4 BHK 5 Bath rooms 24 hrs water. Price 2.7 Cr (nego) ✆ 9959153318

GENERAL

పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4 BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ ఫర్ సేల్, 4.5 ఎకరాలు లగ్జరీ పార్క్, లక్ష SFT లగ్జరీ ప్రీమియం క్లబ్‌హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph: 96666 85222.

మహేశ్వరం ఎలక్ట్రానిక్ సెజ్ పక్కనే HMDA & RERA అప్రూవ్డ్, మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో 2BHK & డూప్లెక్స్ విల్లాస్ ఫర్ సేల్, రెడీ టు మూవ్. Ph: 96666 85222.

LAND FOR SALE

MAHESHWARAM

Maheshwaram 6 Acer Land Sale prime Location 4km Mak Project 12km Ring Road nearby SEZ Maheshwaram. Ph: 7416238665

20 Acr Land R1 Zone 40 Feet B.T. Road @ Maheshwaram, Rs. 3.50 Cr. per Acr. Clear Title. No Broker. Contact Cell: 9381219453.

VIKARABAD

1 Acre 34 Guntas Agriculture Land for Sale at Chevella 15 Lacs per Gunta, Genuine Buyers Please Cont: 9347031188.

GENERAL

అర ఎకరం భూమి (2420 గ॥) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లుతో జడ్చర్ల తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

4 ఎకరాల మామిడి తోట అమ్మకానికి కలదు. బోరు రూములు & భద్రతతో కూడిన ఫెన్సింగ్ HMDA పరిధిలో కీసర ORR నుండి 12 కిలోమీటర్ల దూరం, రెసిడెన్షియల్ జోన్- 3 లో ఉన్నది. గమనిక: 10 గుంటల చొప్పున ఇంటర్నల్ దారులు తీసి ఎవెన్యూ ప్లాంటేషన్ చేసినాము. V/M బొమ్మల రామారం, యాదాద్రి జిల్లా. Ph: 9666901444, 9014705777.

Hyd. $ 40 KMS, కరీంనగర్ మేడ్చల్ హైవే మధ్యలో వంటిమామిడికి 8 KMS 30' రోడ్ శాకారంలో 11 ఎకరాల భూమి అమ్మబడును. (9 ఎ. నాల భూమి, 2 ఎ. నాల Agri భూమి) సతీష్‌రావు. సెల్: 99490 28838.

PLOT FOR SALE

BALAPUR

Balapur 400 Feet RCI Road near Edify School HMDA Approved Plots for Sale. Bank Loan Available. Ph: 9849040000, 9849558822.

HMDA Approved Fully Developed Residential Plots @ Badangpet Opp. New Muncipal Office, Library, Airport to TCS Road near Int. Schools, Colleges. 9666148089, 9581213344.

BHEL

Ameenpur 267 Sq.Yds (2 Plots) for Sale at Janmabhoomi Sairam Enclave Phase-II. Contact: 9014766805, 9246506595.

Ameenpur- Janachaitanya HUDA Layout, SaiAmbica & Sai Rajeshwari: 200 yds E/F, Loan Available. Ph: 9291524148, 9676318357

DILSUKHNAGAR

DSNR P&T Colony Kodandaram Nagar 363 Sq.Yds 60x55 Clear Title Plot for Sale. Contact ✆ 9848686658, 8888877346

ECIL

Near ORR Exit No.8, Keesara inside & outside Dammaiguda & Nagaram GHMC Limits Open Plots 100, 125, 150, 175, 200, 250, 300 Sq.Yds @ 20K to 35K in Gated Community. HMDA Venture with Club House with all Developments ✆ 7286061111, 9100886668, 9100995559.

Open plot 80 sq yds S/F (15x50) in Kowkur @ Venkusa Estates gated community- HMDA layout for sale. Ph: 9866503601

ECIL, Kapra Subhash Chandra Nagar 333 Sq.Yds, E/F 65,000/- Fixed per Sq. Yard. No Brokers only genuine Buyers. Ph: 9885975666.

GHATKESAR

Pinewoods: Open Plots @ Aushapur near Ghatkesar! Last 8 Plots left! Gated Community with Excellent Amenities & Club house. Rates @ Rs. 13,000/- Sqyd. HMDA Approved. Call: 7677120120.

వరంగల్ హైవే బీబీనగర్ AIIMS స్వర్ణగిరి టెంపుల్ దగ్గరలో 8 రకాల పండ్ల మొక్కలతో ఫామ్ ల్యాండ్ కలదు. T.S. పాస్ బుక్ ఇవ్వబడును. 9000242796.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బీబీ నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥ క॥ ఆల్ డె॥ స్పాట్ రిజి॥. బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9989032598.

HAYATHNAGAR

Vijayawada Highway Facing Projects HMDA & DTCP RERA Villa Projects Highway Commercial Plots Avlble. Cont: 9989754992.

KUKATPALLY

342 Sq.Yds 1.8 Lakhs per Sq.Yd. Behind Traffic Police Station & Metro Cash 'n' Carry, Kukatpally. Brokers excuse. ✆ 9985427122, 9845333298.

PLOT FOR SALE
VIVEKANANDA NAGAR COLONY, KUKATPALLY
Adjacent 1 Acre Vinayak park
150 Sq. YARD'S, 30x45 FEET
EAST & WEST Facing Roads
Ph: 90141 35437
TIMINGS: 10am to 7pm only

L.B.NAGAR

200 Square Yards, East LRS full paid. Ravendra Colony, Nagole, 1 KM from Lucky Restaurant. Ph: 9848955015.

MAHESHWARAM

200 Sq.Yards E/F R1 Zone DTCP Final Approved Layout Plot for Sale. Total Amount Rs. 16,00,000/- Lakhs. ✆ 6302646055.

MEDCHAL

Commercial Plots for Sale. Opposite Modi Builders @ Aliabad (V), Shameerpet (M), 3000 Sq.Yds, DTCP Final Approved & HMDA Plots @ Turkapally. Ph: 9966099764.

Medchal, Green Meadows, Highway Facing Approved Villa Plots with all Development at just 13,500 per Yd. ✆ 9704145679.

MOINABAD

APPA Junction @ Moinabad 20 minutes drive from Gachibowli Farm Lands 418, 565, 1000, 1210 SqYds with 6 years old Mango Trees. Ph: 9000053259

MOKILA

Mokila 150 feet Road Facing Farm Plots with Club House member ship Nearby Villa Projects. Contact: 8143539073

మోకిల 150 ft Rd Face లో 15 K లో farm Plots కలవు with Club House, All aminities. Ph: 9014049781

NIZAMPET

Bachupally Simhapuri- 200/ 400 Yds Aeronagar- 250/ 500 Yds IDPL- 250/ 480 Yds Lahari- 267/ 500 Yds GPR- 400/ 560 Yds. 6301829066.

PATANCHERU

HMDA Villa Plot for Sale @ Patancheru admeasuring 200 Sq.yds. Ready for Construction. 2 Mins from ORR. Ph: 8897301021

కంది మండలం ఆరుట్ల గ్రామ పరిధిలో 40 Ft-Rd- ఫేసింగ్ 1815 గ॥ ఫామ్ ప్లాట్ అమ్మకం మార్కెట్ వాల్యూ 10K అతితక్కువ ధరకే కలదు. Ph: 9494509834

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం రుద్రారం గ్రామం 6 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. # 8121025389.

SANGAREDDY

Sadashivpet owner Plots (DTCP) for Sale. opp to MRF, National- H/W Face. 18,800 (N). Owner going abroad. Ph: 7569488372

Sadasivapet. Mumbai H/way DTCP & RERA. full. Dev. Gated community. Bank Loan. Rs: 9499/-, Spot Reg. Ph: 9951685471. 6281244462

SECUNDERABAD

Plot for Sale. East Facing Balamrai, Mahendra Hills, Secunderabad. Phone ✆ 9701482985.

SHADNAGAR

Launching & Dussera Offer: Buy 242 Sq.Yds Farm Plot get Free 1 BHK Farm House 6999/- per Sq.Yd. Shadnagar nr. RRR ✆ 9676606974.

Kothur, Golden Habitat, HMDA Approved Villa Plots in Kothur Nr. to Microsoft & other Development. Ltd Period Offer. Call: 9000241333.

TLR Ventures DTCP Approved with LP. No: 09/2024, Villa Plots @ Shadnagar beside Bangalore Highway, Bank Loan. 9000053259

దసరా స్పెషల్ ఆఫర్ షాద్‌నగర్ @ కేశంపేట్ టౌన్‌లో DTCP & RERA కలిగిన వెంచర్‌లో 150 గజాలు 16 లక్షలు ఆఫర్ ప్రైస్ 13 లక్షలు. డైరెక్ట్ కంపెనీ. Ph: 9949695027

SRISAILAM HIGHWAY

DTCP Villa Plot for Sale in Fortune Butterfly City Kadthal 500 syd in Clouds Park & TimesII Call: ✆ 9618029141

Villa Plots @ Meerkhanpet, Nr. Amazon Data Center, AI & Future City, Srisailam H/W, Spot Regt. Bank loan. Ph: 8886200526

Invest 1 Cr & Take 1.5 Cr worth 1000 Sq.Yds. Villa Plots (Already Developed LL Share) @ Kadthal- Srisailam H/W Nr. Future City. Raja: 9966744544.

శిల్పారామవ రియాల్టీ కార్పొరేషన్ పెద్ద కందుకూరు, హైదరాబాద్ అప్రూవ్డ్ లేఅవుట్ నందు 500 గజాల ప్లాటు అమ్మబడును. రూ. 22,000/-. Ph: 8526529999, 7794900000.

Plots @ Fourth City
కందుకూరు టౌన్‌లో హైవే ప్రక్కన ఇళ్ళ మధ్య HMDA వెంచర్‌లో ప్రీమియం ప్లాట్స్. బ్యాంక్ లోన్
కందుకూరు దగ్గర 70 acr ఫాం ల్యాండ్ ప్రాజెక్ట్‌లో రిసార్ట్ సౌకర్యంతో లగ్జరీ ప్లాట్స్ కలవు. గజం: 8000/-
9885552209

FARM PLOTS
ఫామ్ ప్లాట్స్, శ్రీశైలం రోడ్, మహేశ్వరం మరియు కందుకూరు
Size: 242, 484 sqyds,
క్లబ్ హౌస్ & ప్లాంటేషన్, గేటెడ్ కమ్యూనిటీ, ఫ్రీ మెయింటనెన్స్
9676171633

SHAMSHABAD

హైదరాబాద్ బెంగళూరు హైవే రాజాపూర్ పోలేపల్లి సెజ్‌లో 1500 స్క్వేర్ యార్డ్స్ ఓపెన్ ప్లాట్స్ అమ్మకం contact: Ph: 7675012057

SHANKARPALLI

HMDA VILLA PLOT @ SANKARAPALLY TOWN
SARK GREEN TOWN HOMES
HMDA Final Approved
220 Sq.yds
PLOT FOR SALE
Suitable for Ready to Villa Construction
Rs: 28000/- per sq yd
✆ 8374988887

UPPAL

Uppal- Medipally, Satyanarayanapuram, Road No: 12, West Facing, 320 Sq.yds Plot For Sale. LRS Approved. Ph: 9440215640

YADAGIRIGUTTA

వరంగల్ హైవేకి అతి దగ్గరలో, RRR కి చేరువలో DTCP అప్రూవ్డ్ లేఔట్. దసరా, దీపావళి ఆఫర్ గ॥కే. 4999/-. లక్కీ డ్రాలో ప్లాట్ గెలుచుకోండి. ఆలేరు. Ph: 8106826332

GENERAL

తెల్లాపూర్, మైహోమ్ సాముక్ వజ్రం ఫైరేంజ్ అపార్ట్‌మెంట్స్‌కి మంతన ఇంటర్నేషనల్ స్కూల్‌కి ఆనుకొని 75 గజాల కమర్షియల్ స్థలం అమ్మబడును. ఫోన్: 9885286593.

PLOTS FOR SALE
Sagar Highway Facing
@ IBRAHIMPATNAM
HMDA LP No. 156/2022
SAMRUDDHI DEVELOPERS
Ph: 9000375375

COMMERCIAL SPACE FOR SALE

Commercial Shop Available for Sale on as is where is basis in Engineer Syndicate, RP Road, Kingsway, Secunderabad. Admeasuring (SBA- 402 Sq.Ft.) Contact No: 9246309425.

Kokapet Grade-A Commercial Office Space for Sale. Rs. 85 Lakhs High Rental Value. Contact: 7330730038.

Hostel Building For Sale
at KPHB
Monthly Rent Getting 5 Lakhs
14034 Sft N/W Corner
Ph: 733 700 2702

LEASE

ఎకరం (1.10) గుంటలు కాంపౌండ్, కరెంటు కలిగిన ఓపెన్ ల్యాండు లీజ్‌కు ఇవ్వబడును. దమ్మాయిగూడ చౌరస్తా దగ్గర, చెరువు వెనకాల. Ph: 9348212354.

LEASE/ RENT

LB.Nagar 'X' Roads towards Sagar Ring Road 200' Main Road & 30' Backside Road, G+4 Floors, 14000Sft With Cellar, new Complete building, OC received & Ready to occupy. Ph: 9391428899, 9059415299

PROPERTY FOR SALE

Gachibowli- 200 yds @8cr, Rent: 4L, 1300 yds Sq.yd @ 1.30L, Comm Building @ 20cr Rent: 10L & 300, 500, 1000 yds. Ph: 9100587259

LAND REQUIRED

A premium International School Req. min. 2-6 Acres Land with/ without Building for 30 yrs. Lease Nr. Kompally, Attapur- Shamshabad Rd., Gandipet, Narsingi- Kollur-Mokila- Nalagandla-Patancheru & Hayatnagar. Ph: 9848017745

భూమి కావలెను, ఆయిల్ పామ్ సాగు కోసం రైతు సొసైటీకి 10 నుండి 50 ఎకరాలు ఖరీదుకు భూమి కావలెను. ధర ఎకరం 10 లక్షల లోపు. సంప్రదించండి: 9440522536, 7013226716.

TO LET

Darga Husain Shahwali, Nr Western Plaza, 2BHK, W/F, Total-10 Flats, 2nd, 4th & 5th Flrs, 1000sft on Rent. Ph: 9030826557, 8897473185

COMMERCIAL

For Rent: Commercial Building of 12000 Sft (P+ 5 Floors) Situated At Gaddiannaram (750 mts from Dilsukhnagar Metro) Suitable for Educational Institutions, Health Care Services, Quick Commerce Facilities etc. Phone: 9542981138, 9849911712

KPHB Cly, Ph-VI Opp.Pickn Buy Stores Comm Space, 2nd & 5th Flr, each 2125 Sft, for IT/Banks/Clinics/Gym etc. Ph: 9963643586.

Shed For Lease- 15000 Sft @ Gowlidoddi, Gachibowli Warehouse/ Service Center Contact: 9765134567/ 8179007077

Prime Fully Furnished Commercial Office Space approx 1.5 Lacs Sq.Ft. for Sub Lease. Ideal for Telecom, Hardware R&D, Training and Related Facilities @ Campus location near Shamshabad, Hardware Park, Hyderabad. Key Features like State- of- the- Art Amenities, 24/7 Power backup, Well- Equipped Meeting Rooms and Work Stations, Cafeteria, Security and Parking facilities Etc. are in place. WhatsApp No: 9506424744.

Commercial Space Rent, beside Nexa Showroom Bowenpally- Balanagar Road, RAMP Facility Avbl, G+1, 5000 Sft (Parking Avabl). Ph: 9000556688.

Shops And Godown For Rent At Hitension Wire Road, Sainikpuri. Shop-250 Sft, Each Godown-1000 Sft. Ph: 7901691311

Commercial Space 1300 Sft, 2nd Floor, Opp: Muthoot Finance, NGO's Colony, Min. Road, Vanasthalipuram. ✆ 8497972190.

Commercial Space (Two Rooms) available in First Floor at Block No.4, B.N. Reddy Nagar, Cherlapally, Kapra ✆ 8099065704.

WANTED

Wanted Land & Building for Lease/ Rent for School in and around Ameerpet. 12,000 Sq.Ft to 20,000 Sq.Ft. Ph/WhatsApp: 9100774129.

నిలిచిన సరఫరా.. ప్రయాణికుల హైరానా

● రైళ్లకు నీటిని ఇవ్వలేని స్థితిలో రైల్వే



రైలు బోగీలో నీరు నింపుతున్న సిబ్బంది (పాత చిత్రం)

కాచిగూడ: కాచిగూడ రైల్వే స్టేషన్‌కు జలమండలి నీటిసరఫరా నిలిచిపోవడంతో నెలరోజులుగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోజువారీ రైళ్లతోపాటు దసరా స్పెషల్స్‌కూ నీళ్లివ్వలేని పరిస్థితి. స్టేషన్‌కు వచ్చేవారి నీటి అవసరాలూ తీర్చలేని దుస్థితి ఏర్పడింది. నగరంతోపాటు దక్షిణాది రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు, కేరళ, గోవా నుంచి పలు రైళ్లు ఉత్తరాది రాష్ట్రాలు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, దిల్లీకి రాకపోకలు సాగిస్తాయి. ప్రయాణికులకు అవసరమైన నీటిని కాచిగూడ స్టేషన్‌లో ట్యాంకుల్లో నింపుతారు. ఈమేరకు నీటిని జలమండలి నుంచి కొనుగోలు చేసి నెలకు రూ.లక్షల్లో బిల్లు చెల్లిస్తున్నారు. స్టేషన్ అవసరాలు, రైళ్లకు రోజుకు 9లక్షల లీటర్లు అవసరం కాగా సెప్టెంబర్ మొదటి వారం నుంచి జలమండలి 3 లక్షల లీటర్ల నీటినే సరఫరా చేస్తోంది.

రోజువారీ రైళ్లు	:	100
ప్రయాణికులు	:	40 వేలు
నీటిని అందిస్తున్నవి	:	80
మొత్తం రైళ్లకు నీరు అవసరం	:	9 లక్షల లీటర్లు
ప్రస్తుతం జలమండలి ఇస్తున్నది	:	3 లక్షల లీటర్లు
ఒక్కో రైలుకు సగటున	:	11,250 లీటర్లు
జలమండలికి నెలవారీ బిల్లు	:	రూ.45 లక్షలు

ఒప్పందానికి మించి...

– కృష్ణ, జలమండలి, డీజీఎం

రోజుకు ఆరు లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయాలని రైల్వేతో ఒప్పందం ఉంది. అంతకుమించి నీటిని సరఫరా చేస్తున్నాం. నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు.

నెల రోజులుగా ఇబ్బందులు

– భాస్కర్, ఐఓడబ్ల్యూ, కాచిగూడ స్టేషన్

నెల రోజులుగా నీటి సరఫరాలో ఇబ్బందులను సృష్టిస్తున్నారు. 9 లక్షల లీటర్ల డిమాండ్ ఉంటే.. 3 లక్షల లీటర్లు మాత్రమే ఇచ్చారు. దీంతో రైళ్లకు, స్టేషన్‌కు నీటిని ఇవ్వలేకపోతున్నాం.



హాలీవుడ్ స్ఫూర్తి.. నవరాత్రుల్లో మెరిసి

హాలీవుడ్ సినిమాల్లో కనిపించే ఓ వింత జంతువు ఆకృతి ట్రక్కులో తరలుతూ వాహనదారులను ఆకట్టుకుంది. మియాపూర్‌లో నిర్వహించనున్న దేవీ నవరాత్రుల వేడుకల కోసం ఈ బొమ్మను థర్మాకోల్‌తో రూపుదిద్దారు. కృష్ణానగర్ నుంచి తరలివెళ్తూ కావూరి హిల్స్ వద్ద కెమెరాకు చిక్కింది.

పాకాల 'అలయ్ బలయ్' 7న



గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

బషీర్‌బాగ్: జనగామ జిల్లా పాకాలకి చెందిన వారు జంటనగరాల్లో నివసిస్తున్నారని.. వారిని ఒక చోట చేర్చాలని ఈ నెల7న పాకాల'అలయ్ బలయ్' పేరిట ఆత్మీయ సమావేశంనిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నిర్వహణ కమిటీ ప్రతినిధులు డాక్టర్ బి. విద్యాకుమార్, వి.సోమయ్య, జిలకర రవి కుమార్, బి.సుధాకర్, గోలి ప్రకాశ్, బి. చంద్రమౌళి వివరాలు వెల్లడించారు. బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్ (ప్రెస్‌క్లబ్)లో ఉదయం పది గంటలకు కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు.

బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి. చిత్రంలో సాయియాదవ్, శ్రీనివాస్, రమణ

గోల్నాక, న్యూస్‌టుడే: దేశంలో 70 కోట్ల మంది ఉన్న బీసీల సంక్షేమానికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. జాతీయ బీసీ కార్పొరేషన్‌కు రూ.లక్ష కోట్లు కేటాయించి.. యువత స్వయం ఉపాధికి రాయితీ రుణాలు ఇవ్వాలన్నారు. శుక్రవారం కాచిగూడలో నిర్వహించిన సమావేశంలో నేతలు సాయియాదవ్, శ్రీనివాస్, రమణలతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో బీసీలకు అన్యాయం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్రమోదీ బీసీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

నల్లగండ్లలో వైష్ణవి చైతన్య సందడి



శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: నల్లగండ్లలో సినీనటి 'బేబీ' ఫేం వైష్ణవి చైతన్య సందడి చేశారు. శుక్రవారం ఇక్కడ చందన బ్రదర్స్ షాపింగ్ మాల్‌ను ఆమె ప్రారంభించారు. పలు డిజైనర్ వస్త్రాలను ఆమె ప్రదర్శించి సందడి చేశారు. షోరూం మేనేజింగ్ డైరెక్టర్ జానా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయంలో బతుకమ్మ వేడుక



బతుకమ్మలతో ఈశాన్య రాష్ట్రాల గిరిజన కళాకారులు

బొల్లారం: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు సందడి చేశారు. నిలయం నిర్వహణ అధికారి రజని ప్రియ బతుకమ్మలను అలంకరించి వేడుకలను ప్రారంభించారు. భారతీయ కళా మహోత్సవంలో పాల్గొంటున్న ఈశాన్య రాష్ట్రాల కళాకారులు వేడుకల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకున్నారు.

సమగ్ర కుల గణనకు ఉద్యమం



మాట్లాడుతున్న గుజ్జ సత్యం. చిత్రంలో రఘుపతి, సురేష్, నందగోపాల్, సతీష్, ఉదయ్

కాచిగూడ: రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలనే బీసీల డిమాండ్‌ను ప్రభుత్వం నెరవేర్చకుంటే ఉద్యమిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హెచ్చరించారు. కుల గణన జరిపి బీసీలకు రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళితే సహించబోమన్నారు. శుక్రవారం కాచిగూడలో నిర్వహించిన సమావేశంలో నేతలు నందగోపాల్, సతీష్, ఉదయ్, రఘుపతితో కలిసి ఆయన మాట్లాడారు.

రెడ్డి జేఏసీ సన్మాన సభ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న రాంరెడ్డి, చిత్రంలో జేఏసీ ప్రతినిధులు

రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 6న హైటెక్ సిటీ శిల్పారామంలో జరుగనున్న రెడ్డి ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ ఛైర్మన్ల సన్మాన సభను విజయవంతం చేయాలని రెడ్డి జేఏసీ ప్రతినిధులు కోరారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.

ఈనాడు స్థిరాస్తి

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ పునాదులు బలంగా ఉన్నాయి. సెంటిమెంటే బలహీనంగా ఉందని నిపుణులు అంటున్నారు. ప్రతికూల మార్కెట్ సెంటిమెంట్ కారణంగా పెట్టుబడులు పెట్టడం అనిశ్చితిగా భావించాల్సిన అవసరం లేదంటున్నారు. తెలివైన పెట్టుబడిదారులు దీన్ని సువర్ణ అవకాశంగా మలచుకుంటారని చెబుతున్నారు.



పునాదులు బలం.. పుంజుకోవడం ఖాయం

ఈనాడు, హైదరాబాద్

దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌కు మౌలిక వసతుల పరంగా ఎన్నో సానుకూలతలు ఉన్నాయి. కొత్తగా మరిన్ని మౌలిక వసతులు రాబోతున్నాయి. ఫలితంగా నగరం నలువైపులా విస్తరించేందుకు అవకాశం ఉంది. ట్రిపుల్ ఆర్ వరకు నగరం కలిసిపోతోంది. ఇతర నగరాలతో పోలిస్తే నీటి సమస్యలు తక్కువే. కృష్ణా, గోదావరి జలాలను తరలిస్తున్నారు. నగరానికి మణిహారంగా ఓఆర్ఆర్ ఉంది. మెట్రో విస్తరణ ప్రణాళికలను సర్కారు ప్రకటించింది. ఈ మౌలిక వసతులన్నీ భవిష్యత్తులో నగరంలో సమకూరుతాయి. రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు ఇవి బలమైన పునాదులుగా పనిచేస్తున్నాయి.



దీర్ఘ కాలానికి స్థిరాస్తిలో..

ఇంటి అవసరం ఉన్నవారు మార్కెట్‌తో సంబంధం లేకుండా కొనుగోళ్లు చేస్తున్నారు. మిగులు నిధులు ఉన్నవారు దీర్ఘకాలానికి స్థిరాస్తిలో పెట్టుబడి పెడుతున్నారు. మంచి వృద్ధి ఉంటుందనే భరోసాతో ఉన్నారు. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో కొంతమంది మాత్రం వేచిచూసే ధోరణిలో ఉన్నారు.

కొనడం ఆపొద్దు..

చేతిలో మిగులు సొమ్ములు ఉంటే వృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో కొనుగోలు చేయడానికి ఇది సరైన సమయం అని నిపుణులు చెబుతున్నారు. కొనడానికి ఆసక్తి కలిగిన వారు వస్తే భూ యజమానులు, రియల్టర్లు సైతం ధరలను తగ్గించడానికి సిద్ధపడుతున్నారు. అమాంతం పెంచిన ధరలు కాకుండా వాస్తవిక ధరకు ఇచ్చేందుకు సుముఖంగా ఉంటున్నారు.

పెరగడం ఖాయం..

వేర్వేరు కారణాలతో మార్కెట్ సెంటిమెంట్‌పై కొంత ప్రతికూల ప్రభావం ఉంది. ప్రభుత్వం తమ విధానాలను స్పష్టం చేయడం, వడ్డీరేట్లు తగ్గడం, ప్రపంచ పరిణామాల్లో మార్పులు వంటి వాటిపై ఆధారపడి ఎప్పుడైనా పుంజుకునే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పెరగడం అనేది ఖాయమని.. ఆ సమయం ఎప్పుడు అనేది మాత్రం ఎవరూ చెప్పలేరు కాబట్టి.. అందుకు సిద్ధంగా ఉండాలని సూచిస్తున్నారు. పెరిగితే ఒనగూరే రాబడులను అందుకోవాలంటే ముందు నుంచే అనువైన స్థిరాస్తుల అన్వేషణ మొదలు పెట్టాలన్నది వారి సూచన. బేరమాడి మంచి ధరలకు స్థిరాస్తిని కొనుగోలు చేయవచ్చు.

చిక్కుల్లేకుండా..

మార్కెట్ పెరుగుతున్నప్పుడు హడావుడిలో మోసపోవడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు తగినంత సమయం ఉంది. స్థిరాస్తులను ఎంపిక చేసుకునేటప్పుడు టైటిల్‌పై వివాదాలు లేకుండా చూసుకోవాలి. చెరువుల సమీపంలో, ప్రభుత్వ భూముల పక్కన ఉండే స్థలాల కొనుగోళ్లలో మరింత అప్రమత్తంగా ఉండాలి.



ప్రభుత్వ విధానాలు వెల్లడైతే..





మార్కెట్ సెంటిమెంట్‌పై ఆధారపడి రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతుంది. కొత్త ప్రభుత్వం వచ్చాక విధానపరమైన నిర్ణయాల్లో స్పష్టత కోసం వేచిచూసే ధోరణిలో మార్కెట్ ఎదురుచూసింది. ఇందులో నుంచి తేరుకునేలోపు హైడ్రా కూల్చివేతలతో కొనుగోలుదారులు ఆయోమయంలో పడ్డారు. వేచి చూసే ధోరణిలో ఉన్నారు. హైదరాబాద్ మార్కెట్ పునాదులు గట్టివి కాబట్టి సర్కారు తమ విధానాలను ప్రకటిస్తే మళ్లీ పెరగడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు మరో సమస్య కూడా మార్కెట్లో ఉంది. అందుబాటు ధరల్లో ఇళ్ల లభ్యత తగ్గుతూ వస్తోంది. ఆదాయం వార్షికంగా 10 శాతం పెరిగితే ఇంటి ధర అంతకు అయిదు రెట్లు పెరగడంతో కొనలేకపోతున్నారు. ఇది కూడా కొనుగోళ్లు మందగించడానికి ఒక కారణం. ఇలాంటి పరిస్థితుల్లో అప్పు చేసి పెట్టుబడులు పెట్టడం రిస్కే. నగదు ఉంటే మాత్రం వేచిచూడకుండా అనువైన స్థిరాస్తిని దీర్ఘకాల అవసరాల కోసం కొనుగోలు చేయవచ్చు.

- ఎ.సుమంత్‌రెడ్డి, ఛైర్మన్, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ ఇండియా

కార్యాలయాల లీజింగ్ 70 మిలియన్లు చేరొచ్చు

ఈనాడు, హైదరాబాద్

ఈ ఏడాది ఆఖరు నాటికి దేశంలో కార్యాలయాల స్థూల లీజింగ్ 70 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణానికి చేరొచ్చని స్థిరాస్తి కన్సల్టెన్సీ సంస్థ సీబీఆర్ఈ అంచనా వేసింది. 9 నగరాలకు సంబంధించి గత సంవత్సరం 61.5 మి.చ.అ. లీజింగ్ జరిగింది. దీంతో పోలిస్తే 14 శాతం పెరిగి 70 మి.చ.అ.కు చేరుకోవచ్చని అంచనా వేసింది. దేశీయ సంస్థలు, గ్లోబల్ క్యాపబుల్ సెంటర్స్(జీసీసీ)ల మద్దతు కార్యాలయాల లీజింగ్‌లో రికార్డు స్థాయిలో వృద్ధి ఉంటుందని విశ్లేషించింది. జనవరి నుంచి సెప్టెంబరు 2024 నాటికి 53.8 మి.చ.అ. లీజింగ్ జరిగిందని తెలిపింది.

- ఈ ఏడాది తొలి మూడు త్రైమాసికాల్లో బెంగళూరు, ముంబయి, దిల్లీ-ఎన్‌సీఆర్, హైదరాబాద్, చెన్నై, పుణె, కొచ్చి, కోల్‌కతా, అహ్మదాబాద్ నగరాల్లో గత ఏడాదితో పోలిస్తే 19 శాతం వృద్ధి నమోదైంది.
- బెంగళూరులో 10.5 నుంచి 16.5 మి.చ.అ.లకు పెరిగింది. ముంబయిలో 5.1 నుంచి 6.7 మి.చ.అ.లకు; హైదరాబాద్‌లో 6.7 నుంచి 7.3 మి.చ.అ.లకు పెరిగింది.
- పుణెలో 5.1 నుంచి 6.3కి, కోల్‌కతాలో 1 నుంచి 1.2 మి.చ.అ.లకు మేర వృద్ధి నమోదైంది.

పాత బండిని తుక్కు చేస్తే కొత్త వాహనానికి రాయితీ

● గ్రీన్ ట్యాక్స్, జరిమానాల నుంచీ మినహాయింపు

ఈనాడు, హైదరాబాద్: మీ దగ్గర పదిహేనేళ్లు పైబడిన పాత బైకు లేదా కారు ఉందా? ఇలాంటి వాహనాలకు తరచూ మరమ్మతులు, అధిక ఇంధన వాడకం.. ఫిట్‌నెస్ సరిగా లేక ప్రమాదాలు వంటి సమస్యలు వస్తుంటాయి. పైగా గ్రీన్ ట్యాక్స్ పేరుతో రవాణా శాఖకు పన్ను కట్టాలి. రెండో బండి కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ సమయంలో జీవితపన్ను కింద అదనంగా మరో 2 శాతం పన్ను చెల్లించాలి. ఇలాంటి వ్యయప్రయాసలు తొలగిపోనున్నాయి. పాత వాహనాల 'తుక్కు విధానం'పై రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీని తీసుకువస్తోంది. ప్రతిపాదనలు సీఎం రేవంత్‌రెడ్డికి చేరాయి. నేడో, రేపో ఉత్తర్వులు వెలువడే అవకాశాలున్నాయి.

జీవిత, త్రైమాసిక పన్నులో మినహాయింపు

కాలం చెల్లిన వాహనాల్ని తుక్కు కింద మార్చే వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని 'వాలంటరీ వెహికిల్ ఫ్లీట్ మోడ్రనైజేషన్ ప్రోగ్రాం/వెహికిల్ స్క్రాప్ పాలసీ'ని రవాణాశాఖ ప్రతిపాదించింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ద్విచక్ర వాహనాల్ని తుక్కుగా మారిస్తే జీవిత పన్నులో కనీసం రూ.వెయ్యి నుంచి రూ. ఆరేడు వేల వరకు, నాలుగు చక్రాల వాహనాలకు అయితే కనీసం రూ.15 వేలు, గరిష్ఠంగా రూ.50 వేల వరకు రాయితీని ప్రతిపాదించినట్లు తెలిసింది. నూతనంగా కొనుగోలు చేసే వాహనం విలువ ఆధారంగా ఈ రాయితీ మొత్తం ఉంటుందని రవాణాశాఖ వర్గాల సమాచారం. ఈ రాయితీ కొనుగోలు చేసే నూతన వాహనం వ్యక్తిగత అవసరాలకు వాడేదైతే.. ఆన్ రోడ్ ప్రైస్(ఎక్స్ షోరూం ధరతోపాటు లైఫ్ ట్యాక్స్)లో తగ్గిస్తారు. రవాణా వాహనమైతే ప్రతి త్రైమాసికంలో చెల్లించే పన్నులో 10 శాతం చొప్పున ఎనిమిదేళ్లపాటు రాయితీ ఇవ్వాలని ప్రతిపాదించారు. కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం వాహన తుక్కు విధానాన్ని తీసుకురాగా.. ఏపీ, గుజరాత్, యూపీ, కర్ణాటక తదితర రాష్ట్రాలు ఇప్పటికే అమల్లోకి తీసుకువచ్చాయి. కాలం చెల్లిన ప్రైవేటు వాహనాల్ని తుక్కు కింద మార్చడం స్వచ్ఛందమే తప్ప నిర్బంధం కాదని రవాణాశాఖ వర్గాలు తెలిపాయి. అదే ప్రభుత్వ వాహనాలకు 15 ఏళ్లు దాటితే తుక్కుగా మార్చడం తప్పనిసరి చేశారు.




కర్ణాటకలోని ఓ స్క్రాప్ యూనిట్ తుక్కుగా మార్చేందుకు తెచ్చిన వాహనం ✦ తుక్కుగా మార్చిన తర్వాత ఇలా..


తుక్కు రాయితీలు ఏ వాహనాలకు ఎప్పుడంటే?

● వ్యక్తిగత: 15 ఏళ్లు పైబడిన వాటికి ● రవాణా: 8 ఏళ్లు పైబడిన వాటికి

ఉదాహరణకు బైక్ లేదంటే కారును 17 ఏళ్లుగా ఉపయోగిస్తున్నారనుకుంటే రెండేళ్లకు గ్రీన్ ట్యాక్స్ కట్టాలి. పాత బండిని స్క్రాప్ చేస్తే ఆ రెండేళ్ల పన్ను మినహాయింపు ఇస్తారు. రవాణా వాహనాల త్రైమాసిక పన్ను చెల్లింపులో ఆలస్యమైతే జరిమానా వేస్తారు. పాత రవాణా వాహనాన్ని తుక్కుగా మారిస్తే ఆ జరిమానాను మినహాయిస్తారు. కొత్త బండి కొనుగోలులో ఆ విలువపై నిర్ణీత మేరకు రాయితీ వస్తుంది. ఉదాహరణకు రూ.20 లక్షల కారు కొంటే దానిపై చెల్లించే జీవితపన్ను సుమారు రూ.2.60 లక్షలు ఉంటుంది. జీవితపన్నుగా కట్టే మొత్తం నుంచి పాత బండిని తుక్కుగా మార్చినందుకు వచ్చే రాయితీ మొత్తాన్ని తగ్గిస్తారు. ఉదాహరణకు ఈ రాయితీ మొత్తం రూ.50 వేలుగా నిర్ధారిస్తే.. అప్పుడు రూ.22.60 లక్షలకు బదులుగా రూ.22.10 లక్షలు చెల్లిస్తే సరిపోతుంది. వాహనాలను తుక్కుగా మార్చేందుకు ప్రత్యేకంగా యూనిట్లు ఉంటాయి. ప్రముఖ వాహన తయారీ కంపెనీలు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అక్కడ వాహనాన్ని తుక్కుగా మార్చాక ఓ ధ్రువపత్రం ఇస్తారు. కొత్త బండి కొనుగోలు సమయంలో దాన్ని సమర్పిస్తే వ్యక్తిగత వాహనాలకు రాయితీ ఇస్తారు.

కలిసికట్టుగా ఆదుకుందాం కష్టాల నుంచి గట్టెక్కిద్దాం!

ఇంట్లో ఏదో ఒక వస్తువు పాడైపోతే బాగుచేయించుకుంటాం. కానీ ఇళ్లకు ఇళ్లే నీట మునిగిపోతే ఎవరైనా ఏం చేయగలరు. సాయం కోసం ఎదురుచూడటం తప్ప. రాష్ట్రంలో నెల కిందట వచ్చిన వరద చాలా మందిని ఇలాంటి నిస్సహాయ స్థితిలోకే నెట్టేసింది. వారందరినీ కష్టాల నుంచి ఒడ్డెక్కించేందుకు సహృదయులు ఎంతోమంది విరాళాలతో ముందుకొస్తున్నారు.



పర్వత వర్ధనమ్మ
దుద్దుకూరు, ప్రకాశం జిల్లా
విరాళం: రూ.1,00,000



చెన్నుపాటి ఇందిరాదేవి
హైదరాబాద్
విరాళం: రూ.1,00,000

తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితులకు అండగా నిలిచేందుకు రామోజీ గ్రూపు తరఫున రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన 'ఈనాడు సహాయనిధి'కి ఉదారంగా విరాళాలు ఇస్తున్న దాతలకు కృతజ్ఞతలు. ఈనాడు పిలుపు అందుకొని స్పందిస్తున్న సహృదయుల వివరాలు..

ఈనాడు సహాయనిధికి విరాళాలిచ్చిన దాతలు

వ్యక్తులు / సంస్థలు	సాయం (రూ.లలో)
కొమ్మిశెట్టి సత్యకుమారి, ద్రాక్షారామ, తూర్పుగోదావరి జిల్లా	50,000
డా.మద్దిపట్ల వీఆర్ ప్రసాద్, హైదరాబాద్	20,000
మల్లెల యలమంద, ఈపూరుపాలెం, బాపట్ల జిల్లా	15,000
గొట్టిపాటి శ్రీనివాసరావు, విజయవాడ	12,350
ఎ.కామేశ్వరి, కడప	10,116
మల్లంపాటి పద్మశ్రీ, హైదరాబాద్	10,001
ఎం.సుబ్బారావు, నెల్లూరు	10,000
ధూళిపాళ్ల సీతారావమ్మ, హైదరాబాద్	10,000
నిబగిరి సుహాసిని, మెదక్	10,000
చెట్టింపల్లి శ్రీనివాస రాఘవాచార్య, మహబూబ్‌నగర్	10,000
వి.విద్యాశంకర్, హైదరాబాద్	10,000
వేజెండ్ల సుబ్బారావు, తెనాలి	10,000
కూస జగన్మోహన్‌రెడ్డి, హనుమకొండ	10,000
పుల్లఖండ చంద్రశేఖర్, మధిర, ఖమ్మం జిల్లా	9,000
డా.పి.జగదీశ్వరప్రసాద్, విశాఖపట్నం	7,000
బోగారి శ్రీనివాస్, చెన్నై	5,100
వేపా అన్నపూర్ణ, హైదరాబాద్	5,001
సి.శ్రీరాములు, సుమశ్రీ, బెంగళూరు	5,001
బూమింజర్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు	5,000
జూలూరు శంకర్, హైదరాబాద్	5,000
ఎస్.విజయభాస్కరరావు, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా	5,000
మేకల పెద్ద గోవిందమ్మ, శేరిపల్లి, వనపర్తి జిల్లా	5,000
కామేపల్లి అంజమ్మ, దర్శి, ప్రకాశం జిల్లా	5,000
బి.పుష్పరాణి, సికింద్రాబాద్	5,000
డి.ఎస్.ఎన్.రాజు, హైదరాబాద్	5,000
సీహెచ్ చంద్రశేఖరరావు, విశాఖపట్నం	5,000
కోనేరు నాగేశ్వరరావు, విజయవాడ	5,000
రావిపాటి రుషీశ్వరరావు, తెనాలి	5,000

కనికరం చూపుదాం.. కన్నీరు తుడుద్దాం

RAMOJI GROUP

దాతలకు ముఖ్య సూచన: మీరిచ్చే విరాళాలకు రసీదులు పొందేందుకు ఈ వివరాలు పంపవలసిందిగా మనవి.
1. దాత పేరు 2. పూర్తి చిరునామా 3. పాన్‌కార్డు నంబరు.
● ఈ వివరాలను 9154990933 నంబరుకు లేదా relieffund@eenadu.in ఈ మెయిల్ ఐడీకి పంపగలరు.

విరాళాలు పంపవలసిన ఎకౌంట్ వివరాలు
ఈనాడు రిలీఫ్ ఫండ్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
సైఫాబాద్ బ్రాంచి,
SB A/C No: 370602010006658
IFSC: UBIN0537063



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే. చిత్రంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, న్యాయసేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి పంచాక్షరి

హైకోర్టులో ఉచిత వైద్య, రక్తదాన శిబిరం

ఈనాడు, హైదరాబాద్: జాతీయ న్యాయసేవాధికార సంస్థ సూచనలతో తెలంగాణ న్యాయసేవాధికార సంస్థ, ఉస్మానియా ఆసుపత్రి, నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థలతో కలిసి శుక్రవారం హైకోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ప్రారంభించారు. న్యాయవాదులు, హైకోర్టు సిబ్బందికి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలన్న లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ జస్టిస్ సుజయ్‌పాల్, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ జస్టిస్ అభినందకుమార్ షావిలితోపాటు పలువురు న్యాయమూర్తులు, న్యాయసేవాధికార సంస్థ సభ్యకార్యదర్శి పంచాక్షరి, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నరసింహారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.రవీందర్‌రెడ్డి, ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాకేశ్‌కుమార్ సహాయ్, నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ మయూర్ పట్నాల తదితరులు పాల్గొన్నారు.

'మంత్రులతో ముఖాముఖి' సోమవారానికి వాయిదా

హైదరాబాద్, న్యూస్‌టుడే: గాంధీభవన్‌లో శనివారం జరగాల్సిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమం మరోసారి వాయిదా పడింది. శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల శనివారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే శనివారం నాటి కార్యక్రమాన్ని కూడా సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ నిజామాబాద్ జిల్లా పర్యటనలో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ప్రజలు, కార్యకర్తలు వినతుల సమర్పణకు సోమవారం గాంధీభవన్‌కు రావాలని పార్టీ విజ్ఞప్తి చేసింది.

బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కాకా ఎనలేని సేవలు: సీఎం

ఈనాడు, హైదరాబాద్: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాకా (జి.వెంకటస్వామి) నిర్విరామంగా కృషి చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పేద ప్రజల హృదయాలలో దీపమై వెలిగిన మహనీయుడు కాకా అని కొనియాడారు. అక్టోబరు 5న కాకా జయంతి సందర్భంగా ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్రమంత్రిగా ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. సింగరేణి కార్మికుల జీవితాల్లో చెరగని ముద్ర వేశారని సీఎం గుర్తుచేసుకున్నారు.

8 వరకు ఓ మోస్తరు వర్షాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో శనివారం నుంచి 8వ తేదీ వరకు ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రమంతటా అక్కడక్కడ వానలు పడతాయని సూచించింది. శుక్రవారం రాష్ట్రంలోనే అత్యధికంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం సేత్వార్ మెహిదీపట్నంలో 6.5సెం.మీ. వర్షం కురిసింది. హైదరాబాద్ జిల్లా ఆసిఫ్‌నగర్ మండలం నవోదయ కమ్యూనిటీ హాల్ ప్రాంతంలో 5, జోగులాంబ గద్వాల జిల్లా కల్లూరు తిమ్మనదొడ్డి 4.8 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

కల్తీ నెయ్యిపై దర్యాప్తునకు స్వతంత్ర సిట్

● సుప్రీంకోర్టు ఆదేశం



ఈనాడు, దిల్లీ: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీ కోసం సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగినట్లు నమోదైన ఎఫ్ఐఆర్‌పై దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. ఇందులో సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్ర పోలీసుల నుంచి ఇద్దరు, భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నుంచి ఒక సీనియర్ అధికారిని నియమించాలని ఆదేశించింది. సీబీఐ అధికారుల పేర్లను ఆ సంస్థ డైరెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ అధికారుల పేర్లను ఏపీ ప్రభుత్వం, ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారి పేరును ఆ సంస్థ ఛైర్‌పర్సన్ ప్రతిపాదించాలని నిర్దేశించింది. ఈ బృంద దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షించాలని ఆదేశించింది. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీ కోసం సరఫరా చేసిన నెయ్యిలో జంతుకొవ్వు కలిసిందని గుజరాత్‌లోని నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలోని కాఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో దానిపై తదుపరి విచారణ జరపడానికి ఏపీ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని పక్కనపెట్టి సుప్రీంకోర్టు పర్యవేక్షణలో లేదా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలోనో, హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోనో ఈ రంగంలోని ఇతర నిపుణులతో కలిపి స్వతంత్ర దర్యాప్తు జరిపించాలంటూ వైకాపా ఎంపీ, తితిదే బోర్డు మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ఖండేరావు చవ్హాంకే, బెంగళూరుకు చెందిన డాక్టర్ విక్రమ్ సంపత్, దుష్యంత్ శ్రీధర్ అనే వ్యక్తులు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేశారు. విచారణ జరిపిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

'ఒకే సరఫరాదారు నుంచి జులై 6న వచ్చిన రెండు ట్యాంకర్లు, 12న వచ్చిన రెండు ట్యాంకర్ల నెయ్యి కల్తీ అయినట్లు ఎఫ్ఐఆర్ నమోదైంది. కల్తీ నెయ్యిని లడ్డూ ప్రసాదం తయారీలో ఉపయోగించారని అందులో ఉన్న ఆరోపణ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే వీలుంది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తు కొనసాగించాలా లేదా స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలా అన్నదానిపై కేంద్ర ప్రభుత్వ సలహాలు, సూచనలు తెలుసుకొని చెప్పాలని గత విచారణ సమయంలో సొలిసిటర్ జనరల్‌ను కోరాం. ఆ సిట్‌లోని అధికారులంతా మంచి ప్రతిష్ఠ ఉన్నవారేనని తెలిసిందని, అందువల్ల దానితో దర్యాప్తు కొనసాగిస్తే సమస్యేమీ ఉండదని ఆయన చెప్పారు. సిట్‌లోని సభ్యుల కంటే సీనియర్ అయిన కేంద్ర ప్రభుత్వ అధికారి ఆ దర్యాప్తును పర్యవేక్షించేలా కోర్టు ఆదేశించవచ్చని ఆయన సూచించారు. కోర్టును రాజకీయ యుద్ధక్షేత్రంగా ఉపయోగించుకోవడానికి అనుమతించబోమని స్పష్టం చేస్తున్నాం. అయితే కోట్ల మంది మనోభావాలకు ఉపశమనం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వ పోలీసులు, సీబీఐ, ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రతినిధులతో కూడిన స్వతంత్ర సిట్ ద్వారా దర్యాప్తు జరిపించాలని నిర్ణయించాం. దాన్ని సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో కొనసాగించడం సముచితమని భావిస్తున్నాం. ఈ ఉత్తర్వులకు అనుగుణంగా పెండింగ్‌లో ఉన్న అన్ని పిటిషన్లపై విచారణ ముగిస్తున్నాం. అయితే ఈ ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారుల స్వతంత్రత, నిష్పాక్షికతపై వ్యక్తం చేసిన అభిప్రాయంగా భావించకూడదని స్పష్టం చేస్తున్నాం' అని పేర్కొంది.

ఆ విషయాన్ని సుబ్బారెడ్డి దాచిపెట్టారు

తితిదే తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా స్పందిస్తూ.. తితిదే ఛైర్మన్‌గా పనిచేసిన వైవీ సుబ్బారెడ్డి ప్రస్తుతం విజిలెన్స్ విచారణను ఎదుర్కొంటున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దానికి వ్యతిరేకంగా సుబ్బారెడ్డి హైకోర్టులో రిట్ దాఖలు చేశారన్నారు. ఆ విషయాన్ని ప్రస్తుత పిల్‌లో చెప్పకుండా దాచిపెట్టారని కోర్టుకు తెలిపారు.

ఆవిష్కరణలకు ప్రోత్సాహం

● కేంద్ర మంత్రి జయంత్ చౌధరి
● ఐఎస్‌బీలో ఐవీఐ ప్రోగ్రాం ప్రారంభం

రాయదుర్గం, న్యూస్‌టుడే: భారత్‌లో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అంకుర వ్యవస్థ బలోపేతానికి కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర నైపుణ్యాభివృద్ధి, విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి తెలిపారు. దీని కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గచ్చిబౌలి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో ఐవీఐ (ఐ వెంచర్ ఇమర్సివ్) ప్రోగ్రాం పేరుతో ఆరు నెలల కొత్త కోర్సును ప్రవేశపెట్టారు. ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల, ఐ-వెంచర్ ఫ్యాకల్టీ డైరెక్టర్ ప్రొ.భగవాన్ చౌధరిలతో కలిసి మొదటి బ్యాచ్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా కార్యక్రమాల ద్వారా దేశంలో నైపుణ్యాభివృద్ధి, అంకుర వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలతోపాటు పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి.. విద్యార్థుల సరికొత్త ఆలోచనలు, ప్రతిభను గుర్తించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రొ.భగవాన్ చౌధరి మాట్లాడుతూ.. సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో వచ్చే విద్యార్థులను ఐవీఆర్ ప్రోగ్రాంకు ఎంపిక చేస్తామని తెలిపారు. విద్యార్థుల ఆవిష్కరణలు, ఆలోచనలకు వాస్తవ రూపం ఇస్తామని, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. నిధుల అవకాశాలూ, మార్కెటింగ్ సహకారం, ఐఎస్‌బీ పూర్వ విద్యార్థులతో అనుసంధానం వంటివి కల్పిస్తామని చెప్పారు. 12వ తరగతి/ఇంటర్ ఉత్తీర్ణులై.. సరికొత్త ఆలోచనలతో వచ్చే వారికి ప్రవేశం ఉంటుందని వివరించారు. 51 మందితో తొలి బ్యాచ్ తరగతులు ఆరంభించామని తెలిపారు. కార్యక్రమంలో ఐ వెంచర్ డైరెక్టర్ సౌమ్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఐవీఐ ప్రోగ్రాం తరగతులు ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జయంత్ చౌధరి. చిత్రంలో డీన్ మదన్ పిల్లుట్ల, ప్రొ.భగవాన్ చౌధరి

రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ మాయమాటలు: ఏలేటి



భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాయమాటలు చెబుతోందని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శించారు. రైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలంటూ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) ఎదుట శుక్రవారం భాజపా ఆధ్వర్యంలో ఒక్క రోజు దీక్ష రైతుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటివరకు 20 లక్షల మంది రైతులకే రుణమాఫీ జరిగిందని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పడం రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. చందుపట్ల పీఏసీఎస్ పరిధిలో ఒక్కరికి కూడా మాఫీ జరగకపోవడం శోచనీయమని దుయ్యబట్టారు. భారాసతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెడితే ఈ పార్టీ కూడా ప్రజలు, రైతులను మోసం చేస్తోందన్నారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కాసం వెంకటేశ్వర్లు, ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రెండో రౌండ్‌కు 1,465 ఎంబీబీఎస్ సీట్లు

● రేపటి వరకు ఆప్షన్లకు అవకాశం

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లోని కన్వీనర్ కోటా సీట్లలో రెండో రౌండ్ ఆప్షన్లకు అవకాశం ఉన్న ఎంబీబీఎస్ సీట్ల వివరాలను శుక్రవారం కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం వెల్లడించింది. మొదటి రౌండ్‌లో సీట్ల కేటాయింపు, ఎంబీబీఎస్ సీట్ల అడ్మిషన్ల అనంతరం అందుబాటులో ఉన్న సీట్ల వివరాలు ఇలా ఉన్నాయి. రెండో రౌండ్‌కు కన్వీనర్ కోటాలో మొత్తం 1,465 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉండగా, మైనార్టీ కాలేజీల్లో 14 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. రెండో రౌండ్‌లో కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్ల ఎంపికకు ఈ నెల ఆరో తేదీ మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆప్షన్లకు విశ్వవిద్యాలయం అవకాశం కల్పించింది. మొదటి రౌండ్‌లో ఎంబీబీఎస్ సీట్లు దక్కించుకున్న వారిలో 17 మంది విద్యార్థులు కళాశాలల్లో అడ్మిషన్లు తీసుకోలేదు.

కేటగిరీల వారీగా అందుబాటులో ఉన్న ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య

కేటగిరి	జనరల్	బాలికలు
ఓపెన్ కేటగిరి	74	35
ఎస్సీ	111	60
ఎస్టీ	58	22
బీసీ (ఏ)	161	30
బీసీ (బీ)	267	123
బీసీ (సీ)	15	4
బీసీ (డీ)	197	98
బీసీ (ఈ)	73	40
ఈడబ్ల్యూఎస్	48	49

యూట్యూబ్ ఛానల్ వ్యక్తి మానసికంగా వేధిస్తున్నాడు!

● కలెక్టర్‌కు లేఖ రాసి మహిళా పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నం

కురవి, న్యూస్‌టుడే: ఓ వ్యక్తి తనను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడని.. ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పేర్కొంటూ ఓ మహిళా పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గ్రామపంచాయతీ కార్యాలయంలోనే దోమల మందు తాగిన ఆమె ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి.. దాన్ని మండల పంచాయతీ కార్యదర్శుల వాట్సప్ గ్రూప్‌లో పెట్టారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లిలో శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటన వివరాలివి.. వంగూరి నాగలక్ష్మి రెండేళ్లుగా తట్టుపల్లి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. "గ్రామానికి చెందిన యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న ఓ వ్యక్తి గ్రామ పంచాయతీలో చేస్తున్న ప్రతి పనిలో కలుగజేసుకుంటూ ఏడాదిగా నన్ను మానసికంగా వేధిస్తున్నాడు. డీఎల్‌పీవో, ఎంపీడీవో, ఎంపీవోలకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదు. వేధింపులు తట్టుకోలేకపోతున్నా.. నా చావుతోనైనా అతనిపై చర్యలు తీసుకుని నా ఆత్మకు శాంతి చేకూర్చాలి. అందుకే దోమల మందు తాగాను" అని ఆమె లేఖలో పేర్కొన్నారు. వాట్సప్ గ్రూప్‌లో ఆ లేఖ చూసిన ఎంపీడీవో వీరబాబు, ఎంపీవో గౌస్ కార్యదర్శులకు ఫోన్‌చేసి ఆ గ్రామానికి బయలుదేరారు. ఈలోగా గ్రామంలోని ఆశా కార్యకర్తలు ఆమెను ఆటోలో కురవి వరకు తీసుకొచ్చారు. ఆ సమయంలో కురవి పర్యటనలో ఉన్న డీఎల్‌పీవో కనకదుర్గ ఆమెను కారులో మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, వివిధ మండలాల కార్యదర్శులు నాగలక్ష్మిని కలిసి వివరాలు తెలుసుకున్నారు. కాగా ఈ విషయాన్ని కురవి ఎస్సై సతీష్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

'డీఎస్సీ-2008 మెరిట్ జాబితాలో తప్పులు'

కరీంనగర్ డీఈవో కార్యాలయం ఎదుట అభ్యర్థుల ఆందోళన

కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో డీఎస్సీ-2008 అభ్యర్థుల మెరిట్ జాబితాలో తప్పులు దొర్లాయంటూ కొందరు స్థానిక డీఈవో కార్యాలయం ఎదుట శుక్రవారం సాయంత్రం ఆందోళనకు దిగారు. నాటి మెరిట్ జాబితాలో ఉండి.. వివిధ కారణాలతో ఎంపిక కాని అభ్యర్థులను రాష్ట్ర ప్రభుత్వం ఒప్పంద పద్ధతిలో ఎస్జీటీలుగా నియమిస్తోంది. ఈ మేరకు గత నెల 27 నుంచి ధ్రువపత్రాల పరిశీలనను చేపట్టారు. ఇటీవల తొలి జాబిత ప్రకటించగా.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఆ అభ్యర్థుల్లో 61 మంది ఇప్పటికే వివిధ ఉద్యోగాల్లో చేరిపోయారు. దీంతో వారి పేర్లను తొలగించి 186 మందితో మరో జాబితాను ప్రకటించారు. అందులో గతంలో ప్రకటించిన మెరిట్ జాబితాలో లేనివారు 16 మంది ఉండగా.. జాబితాలో ఉన్న 13 మంది పేర్లు లేవు. దీంతో వాళ్లు అధికారులకు విన్నవించడంతో విద్యాశాఖ శుక్రవారం తుది జాబితా ప్రకటించింది. అందులోనూ 9 మంది పేర్లు లేవు. ధ్రువపత్రాల పరిశీలనకు శనివారం చివరి రోజు కావడంతో పేర్లు లేని అభ్యర్థులు డీఈవో ఛాంబర్ ముందు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' డీఈవో జనార్దన్‌రావును వివరణ కోరగా.. అప్పట్లో మెరిట్ సాధించి, జాబితాలో తప్పిపోయినవారిని గుర్తించి ఇప్పుడు ప్రకటించడంతో కొత్తవారిగా కనిపిస్తున్నారని, నిబంధనల మేరకు దాన్ని తయారుచేశామని తెలిపారు.

'రాష్ట్రాలకు ఖనిజాలపై పన్ను హక్కు' తీర్పు పరిశీలనకు సుప్రీంకోర్టు నిరాకరణ

దిల్లీ: ముడి ఇనుము తదితర ఖనిజాలపై పన్ను విధించే హక్కు, దీనికి సంబంధించిన శాసనాధికారం రాష్ట్రాలదేనని స్పష్టం చేస్తూ జులై 25న వెలువరించిన తీర్పును పరిశీలించాలన్న అభ్యర్థనలను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. సీజేఐ ఛాంబర్‌లో రివ్యూ పిటిషన్లను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం...ఆ అభ్యర్థనలకు విచారణార్హత లేదని స్పష్టం చేసింది. తీర్పులో ఎటువంటి లోపంలేదని పేర్కొంది. ఈ ఉత్తర్వుపై సంతకం చేసిన వారిలో జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ అభయ్ ఎస్.ఓక్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్ ఉన్నారు. సెప్టెంబరు 24న తీసుకున్న ఈ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు.

వీసీల ఎంపికకు సెర్చ్ కమిటీల భేటీ

● తెలంగాణ వర్సిటీ సమావేశం వాయిదా

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు ఉప కులపతుల(వీసీ)ను ఎంపిక చేయడానికి శుక్రవారం సెర్చ్ కమిటీలు భేటీ అయ్యాయి. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ విశ్వవిద్యాలయం సెర్చ్ కమిటీ సమావేశం వాయిదా పడింది. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం శుక్రవారం జేఎన్‌టీయూహెచ్, శాతవాహన, తెలంగాణ విశ్వవిద్యాలయాలతోపాటు ఆచార్య జయశంకర్ వ్యవసాయ వర్సిటీ, శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం సెర్చ్ కమిటీల సమావేశాలు జరగాల్సి ఉండగా.. వాటిలో తెలంగాణ వర్సిటీ సమావేశాన్ని అకస్మాత్తుగా వాయిదా వేశారు. మిగిలిన వర్సిటీలకు సంబంధించిన సమావేశాలు యథావిధిగా నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల వీసీల ఎంపికకు సచివాలయంలో నిర్వహించిన సమావేశాలకు ప్రభుత్వ నామినీగా సీఎస్ శాంతికుమారి, ఐకార్, గవర్నర్ ప్రతినిధులు హాజరయ్యారు. దరఖాస్తుదారుల జాబితాలను పరిశీలించి వారి అర్హత ప్రమాణాలను అంచనా వేశారు. సెర్చ్ కమిటీ నిర్దేశించిన పేర్ల జాబితాను త్వరలో ప్రభుత్వానికి సమర్పించనున్నారు. మరోవైపు అంబేడ్కర్, ఆర్కిటెక్చర్, కాకతీయ, తెలంగాణ వర్సిటీల సమావేశాలను దసరా పండుగలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. సమావేశాలు పూర్తయ్యాక అయినా ఆయా వర్సిటీలకు వీసీలను నియమిస్తారా? కొంతకాలం పెండింగ్‌లో పెడతారా? అన్నది తేలాల్సి ఉంది.

మా సామాజిక వర్గానికే కావాలని పట్టు?: కాకతీయ, ఉస్మానియా వర్సిటీల వీసీలను తమ సామాజిక వర్గానికే కేటాయించాలని కొన్ని సామాజిక వర్గాల నేతలు గట్టిగా కోరుతున్నారు. ఓ మంత్రి వద్ద ఓ వర్గం నేతలు పట్టుబట్టడంతోనే గురువారం జరగాల్సిన కాకతీయ వర్సిటీకి సంబంధించిన సెర్చ్ కమిటీ సమావేశం వాయిదా పడినట్లు తెలిసింది.

పశువైద్య వర్సిటీకి ఎప్పుడో..

పశువైద్య విశ్వవిద్యాలయం వీసీ పదవి గత జనవరి నుంచి ఖాళీగా ఉంది. ఈ పదవి కోసం 28 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో అర్హుల ఎంపికకు సెర్చ్ కమిటీ ఏర్పాటు కావాల్సి ఉండగా.. ఆ ప్రక్రియ ఇంతవరకు ప్రారంభం కాలేదు. ఇతర వర్సిటీల సెర్చ్ కమిటీల సమావేశాల అనంతరం పశువైద్య వర్సిటీ వీసీ ఎంపికకు కమిటీ వేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.





EENADU Vol: 51, Iss: 56 | Printed and Published by D N Prasad on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt. Ltd. Printed at Ushodaya Publications, Eenadu Press, Plot No. A-1/1, Block No. 3, Industrial Development Area, Uppal, Hyderabad, Medchal District - 500 039, Telangana State. Published at Eenadu Corporate Office, Ramoji Film City, Anajpur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District - 501 512, Telangana State. Editor: D N Prasad. Phone: 040-22232223. RNI No. 27656/75. Regd. No. HSE/1009/2024-26, Eenadu, Hyderabad. Licensed to Post without Pre-payment. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. | Founder Ramoji Rao

ఈనాడు

హైదరాబాద్ 5-10-2024 శనివారం సిటీ సంపుటి 51. సంచిక 56

THE LARGEST CIRCULATED TELUGU DAILY


రూ. 6-50 పేజీలు 22+16 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

Dasara Celebrations
SOUTH INDIA shopping mall
Textiles | Jewellery
Telangana | Andhra Pradesh




దసరా వేడుకలు
ఈ వేడుకలలో సరికొత్త డిజైన్లతో అద్భుతమైన కలెక్షన్
ఛాలెంజ్ ఆఫర్స్
అబ్బురపరిచే ఆఫర్లు... అత్యధిక సేవింగ్స్
Mens wear
3 pcs ₹1800 shirts & pants
purchase of 2499/- get a bag@ ₹199
purchase of 3999/- get a bag@ FREE
2 pcs ₹1695 cotton pants
2 pcs ₹1995 mens jeans
textiles purchase of 10,000/- get a BAG FREE
2 pcs ₹1695 casual shirts
FLAT 10% bottoms
FLAT 15% shirts
KIDS WEAR
₹495 girls skirts
3 PCS ₹845 girls cotton frocks
6 TO 18 ₹895 boys cotton capris
4 PCS ₹600 boys shorts
₹795 boys shirts
₹695 boys shirts
5 PCS ₹500 girls t-shirts
₹995 girls palazo set
₹645 boys shirts
₹895 boys shirts
4 PCS ₹550 boys shorts
M TO XL ₹595 boys cotton capris
3 PCS ₹645 girls cotton frocks
4 PCS ₹500 girls t-shirts
3 PCS ₹645 Boys t-shirt/ nickers
6 TO 18 ₹795 boys cotton capris
4 PCS ₹500 girls shorts
4 PCS ₹550 girls t-shirts
₹1195 boys pants
4 PCS ₹650 boys shorts
4 PCS ₹550 girls shorts
4 PCS ₹600 girls shorts
₹1295 boys pants
₹1395 boys pants
PATTU SAREES
₹1295 Meenakshi pattu
₹1295 Lepakshi pattu
2 pcs ₹2795 Tissue pattu
₹2995 Swarna pattu
₹3495 Kubera pattu
western wear
starts @ ₹295 T-shirts onwards
50% OFF Casual kurthis
50% OFF Jeans & women pants
buy 2 ₹799 Dress materials
buy 3 ₹444 Nighty
buy 3 ₹1199 Night dress
buy 3 ₹555 palazo
buy 1 @ ₹349
buy 2@ ₹595
classic leggings
buy 2 combo ₹1499 patiyala set
buy 3 ₹1599 palazzo set
buy 2 ₹1999 lehangas
50% OFF on MAU PATTU SAREES
2 PCS ₹350 jacquard border saree
₹325 kaju burfi sarees
2 PCS ₹378 munga kota sarees
2 PCS ₹378 manipuri kota sarees
2 PCS ₹398 orissa cotton & lichi silk sarees
2 PCS ₹450 tanganil silk sarees
2 PCS ₹450 khadi silk sarees
2 PCS ₹450 malai crepe saree
1 PC ₹475 gadwal fancy sarees
2 PCS ₹550 dhopa silk sarees
2 PCS ₹498 geogette & vedica sarees
3 PCS ₹550 cotton sarees
₹595 lucknow & soft silk saree
₹595 organza silk sarees
2 PCS ₹598 sania visose sarees
2 PCS ₹598 bangalore & rajwadi silk
2 PCS ₹695 work sarees
2 PCS ₹695 chandini silks
₹695 kozhicode silk sarees
2 PCS ₹750 jute print saree
2 PCS ₹798 lenin & handloom silk saree
₹895 patola silk sarees
2 PCS ₹898 lenin lining & banarasi saree
2 PCS ₹998 ellampalli silk
2 PCS ₹998 narayanpet & satin silk saree
4 PCS ₹999 fancy sarees
2 PCS ₹1198 banarasi silk saree
2 PCS ₹1298 banarasi broket
₹1295 kanchi tissue sarees
₹1295 banarasi khadi sarees
₹1495 kanchi gold meena
SAREES
సరికొత్త ఫెస్టివ్ కలెక్షన్ ఎవ్వరు ఇవ్వని తక్కువ ధరలతో...
Shop on EMI
& Get UPTO ₹10,000/- Instant Discount
6 / 9 / 12 Months EMI Options available
TOLL FREE 1800 570 1999
R.S. Brothers™
TEXTILES | JEWELLERY
Hyderabad | Secunderabad
Email : info@rsbrothers.net | Shop us @ www.rsbrothers.net Follow us on : RSBrothersIndia rsbrothersindia



ఈనాడు

హైదరాబాద్ 5-10-2024 శనివారం సిటీ సంపుటి 51. సంచిక 56

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 22+16 www.eenadu.net

Hyderabad, Visakhapatnam, Vijayawada, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru





ఈ సారి గజగజే!

- ఈ నెల... వచ్చే నెలలో చలిగాలులు ఉండొచ్చని ఐఎండీ అంచనా



ఈనాడు, హైదరాబాద్: ఈ ఏడాది చలి పులి పంజా విసిరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. సెప్టెంబరు నెలతో వానాకాలం ముగిసింది. ఉత్తర భారతదేశానికి విస్తరించిన నైరుతి రుతుపవనాల తిరోగమనం కూడా ప్రారంభమైంది. అయితే, ఈ పవనాల కదలికలు కాస్త నెమ్మదిగా ఉన్నట్లు వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నెలలో లా నినా ఏర్పడే పరిస్థితులు ఉండడంతో దేశవ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉండొచ్చని భారత వాతావరణశాఖ భావిస్తోంది. ఈ పరిస్థితులు వాయవ్య, మధ్య భారత దేశాల్లో విపరీతమైన చలిగాలులు వీచేందుకు దారితీస్తాయని అంచనా వేస్తున్నారు. మరోవైపు దేశ వాయవ్య భాగమైన పంజాబ్, దిల్లీ ప్రాంతాల నుంచి రుతుపవనాల తిరోగమనం సాగుతోంది. ఈనెల మొదటి వారానికి మధ్య, ఈశాన్య భారతదేశాన్ని వీడినట్లయితే రుతుపవనాలు నిర్దిష్ట అంచనాల మేరకే కదలికలు ఉన్నట్లు భావిస్తారు. ఆలస్యమైతే మాత్రం ఈ నెల, వచ్చే నెల చలి తీవ్రత పెరిగే అవకాశం ఉంటుంది. ఈనెల 17 నాటికి తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను దాటి పవనాలు వెనక్కు వెళ్లిపోతాయన్న అంచనాలు ఉన్నాయి. అప్పటి వరకు ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. రాష్ట్రంలో రెండేళ్ల నుంచి చలి తీవ్రత అధికంగానే ఉంటోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో అతి తక్కువగా 3.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత 1973లో నమోదైంది. 2023లో వికారాబాద్ జిల్లా గండీడ్‌లో 3.5 డిగ్రీలు నమోదైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత అత్యధికంగా ఉంటోంది. రాష్ట్రంలో సగటు చలికాల ఉష్ణోగ్రతలు 22 నుంచి 23 డిగ్రీల సెల్సియస్ కాగా కొన్నేళ్లుగా దీని కన్నా తక్కువ స్థాయిలో సగటు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

పొరుగుసేవల పంచాయతీ కార్యదర్శుల కొనసాగింపు

- ప్రభుత్వ ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: గ్రామ పంచాయతీల్లో పొరుగుసేవల విధానంలో పని చేస్తున్న 1,109 మంది కార్యదర్శులను మరో ఏడాది కొనసాగించనున్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఈ శాఖలో 2021లో తొమ్మిది వేల మంది శాశ్వత పంచాయతీ కార్యదర్శుల నియామకాలు చేపట్టిన తర్వాత పలు సాంకేతిక కారణాలతో ఖాళీలు ఏర్పడ్డాయి. ప్రభుత్వం వాటిని పొరుగు సేవల విధానంలో భర్తీ చేసింది. వారికి నెలకు రూ. 19,500 వేతనం చెల్లిస్తూ ఏటా పొడిగిస్తోంది. తాజాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో కూడా వారి సేవలను కొనసాగిస్తూ ఉత్తర్వులిచ్చింది.

సన్నాల కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు!

- అవసరాల మేరకు నిర్ణయం తీసుకునే అధికారం కలెక్టర్లకు..

ఈనాడు, హైదరాబాద్: సన్నాలకు బోనస్ ఇవ్వనున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లలో గోల్‌మాల్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల అమలుకు యంత్రాంగం సిద్ధం అవుతోంది. ఒకే కేంద్రంలో సన్న, దొడ్డు వడ్ల కొనుగోలు చేస్తే సమస్యలు వచ్చే అవకాశం ఉందని సన్నాల కొనుగోలుకు విడిగా కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఏయే రకాలకు బోనస్ వర్తిస్తుందన్న విషయంపై ప్రభుత్వం ఇప్పటికే స్పష్టత ఇచ్చింది. బియ్యపు గింజ పొడవు, వెడల్పు నిష్పత్తి నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉంటేనే క్వింటా సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ వర్తిస్తుంది. ఈ మేరకు గుర్తించేందుకు అధికారులు కేంద్రాలకు ప్రత్యేక పరికరాల్ని పంపిస్తున్నారు.

దిగుబడుల ఆధారంగా నిర్ణయం

వానాకాలం వడ్ల కొనుగోలుకు రాష్ట్రవ్యాప్తంగా 7,139 కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో ఎన్నింటిని సన్న వడ్లకు కేటాయించాలన్న నిర్ణయాధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఇచ్చిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ 'ఈనాడు'కు తెలిపారు. దిగుబడుల ఆధారంగా నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. విస్తీర్ణం ప్రకారం చూస్తే సన్నాల సాగులో నిజామాబాద్ అగ్రస్థానంలో, నల్గొండ, జగిత్యాల, కామారెడ్డి, ఖమ్మం జిల్లాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 480 కేంద్రాల్ని ప్రతిపాదించారు.

...మిగతా 13లో



కేంద్రాలకు తెచ్చిన సన్న వడ్లలో కొన్ని గింజలను తీసుకుని రోలు మాదిరిగా ఉండే ఈ గుండ్రటి చెక్క బాక్సులో పోసి తిప్పుతారు. దీంతో పొట్టు, బియ్యపు గింజలు విడిపోతాయి



ఒక బియ్యం గింజను 'గ్రెయిన్ కాలిపర్' అనే ఈ మిషన్‌లో వేసి పొడవు, వెడల్పు కొలుస్తారు. నిర్దేశిత ప్రమాణాల మేరకు ఉంటే సన్నాలుగా కొనుగోలు చేస్తారు.

ప్రమాణాలు ఇలా...

బోనస్ వర్తించే 33 రకాలను వ్యవసాయశాఖ ఇప్పటికే విడుదల చేసింది. ఇవేగాకుండా నిబంధనల మేరకు ఉన్న మిగిలిన రకాలనూ సన్నాలుగానే పరిగణిస్తామని పేర్కొంది.

- గింజ పొడవు 6 మి.మీ. కంటే తక్కువుండాలి.
- వెడల్పు 2 మి.మీ. కంటే ఎక్కువ ఉండొద్దు.
- పొడవు, వెడల్పు నిష్పత్తి 2.5 మి.మీ. కంటే ఎక్కువుండాలి.


ఆసియాలోనే భారీ
ఫర్నిచర్ అమ్మకం
వరకు 63% తగ్గింపు
అమ్మకం నేడే ప్రారంభం!
ఉచితం
హోండా యాక్టివా 6G
₹99,999* ఫర్నిచర్ కొనుగోలుపై
ఈరోజు మాత్రమే! సిసి డిస్కౌంట్ ₹7,000 ప్రభావక ధర ₹92,999
ఈ దశాబ్దపు డీల్
టేక్ ఉడ్ సోఫా సెట్: 3+1+1
MRP ₹47,499 Sale ₹19,999 PER DAY EMI ₹22
ఆల్ మోటరైజ్డ్: 2 ఎలక్ట్రిక్ రిక్లైనర్స్‌తో 3 సీటర్ + 2 ఎలక్ట్రిక్ రిక్లైనర్స్‌తో 2 సీటర్ + ఎలక్ట్రిక్ రిక్లైనర్‌తో 1 సీటర్
MRP ₹2,91,499 Sale ₹99,999 PER DAY EMI ₹108 CC Discount up to ₹7,000 Effective Price ₹92,999
కార్వింగ్ సోఫా 3+2+2 MRP ₹2,13,499 Sale ₹99,999
MRP ₹1,60,999 Sale ₹69,999 PER DAY EMI ₹75
యాక్టివా ప్యాకేజీ: 3+2 సోఫా సెట్ + 4 కుర్చీలతో మార్బుల్ డైనింగ్ టేబుల్ + హైడ్రాలిక్ కింగ్ సైజ్ బెడ్ + 2 సింగిల్ కాట్స్ + టివి స్టాండ్ + డ్రెస్సింగ్ మిర్రర్ + ఉచితం యాక్టివా 6G
MRP ₹3,02,999 Sale ₹99,999 PER DAY EMI ₹108 CC Discount up to ₹7,000 Effective Price ₹92,999
వెరోనా: ఆర్ట్ లెదర్ రిక్లైనర్ సోఫాసెట్: 3+1 రిక్లైనర్
ఉచితం రూ.15,000 విలువగల సెంటర్ టేబుల్ + వాల్ యూనిట్
MRP ₹91,499 Sale ₹39,999 PER DAY EMI ₹43
రిక్లైనర్ సోఫా సెట్: 3 రిక్లైనర్స్‌తో 3 సీటర్ + 2 రిక్లైనర్స్‌తో 2 సీటర్
3 Seater 1st Time in India 3 Recliners
MRP ₹1,61,999 Sale ₹69,999 PER DAY EMI ₹75
సఫారి సోఫా సెట్: 3+2 దివాన్
MRP ₹51,999 Sale ₹22,222 PER DAY EMI ₹24
గ్లాస్ డైనింగ్ టేబుల్
4 సీటర్
MRP ₹21,999 Sale ₹7,999 PER DAY EMI ₹9
6 సీటర్
MRP ₹28,499 Sale ₹9,999 PER DAY EMI ₹11
బ్రెజిల్: సోఫా సెట్ 3+2 + సెంటర్ టేబుల్
ఉచితం రూ.7,000 విలువ గల సెంటర్ టేబుల్
MRP ₹39,499 Sale ₹16,999 PER DAY EMI ₹18
యాంటియోచ్: సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్ 6 సీటర్ (4 కుర్చీలు +1 బెంచ్)
MRP ₹54,999 Sale ₹22,999 PER DAY EMI ₹25
ఉచితం రూ. 15,000 విలువ గల 2 కుర్చీలు మరియు టేబుల్
ప్రీమియం క్వాలిటీ ఉడెన్ డైనింగ్ టేబుల్‌తో 6 కుర్చీలు
MRP ₹42,999 Sale ₹23,999 PER DAY EMI ₹26
ప్రీమియం క్వాలిటీ లార్జ్ సైజ్ వార్డ్‌రోబ్
చికాకో: 2 డోర్
MRP ₹17,449 Sale ₹7,999 PER DAY EMI ₹8
బనోరా: 4 డోర్
MRP ₹31,990 Sale ₹13,999
రాకీ సోఫా 3+2+1
MRP ₹51,499 Sale ₹22,999 PER DAY EMI ₹25
ఎల్ టైప్ / కార్నర్ సోఫా సెట్ (7 సీటర్)
MRP ₹48,499 Sale ₹20,999 PER DAY EMI ₹23
ప్రీమియం క్వాలిటీ బెడ్‌రూమ్ సెట్: డబుల్ బెడ్ + బెడ్ సైడ్ టేబుల్ + 6 డోర్ వార్డ్ రోబ్ + డ్రెస్సింగ్ టేబుల్ + స్టూల్
MRP ₹82,999 Sale ₹39,999 PER DAY EMI ₹43
హే: టేక్‌ఉడ్ క్వీన్ సైజ్ బెడ్
ఉచితం రూ.15,000 విలువ గల పరుపు
MRP ₹45,999 Sale ₹18,999 PER DAY EMI ₹20
ఫ్రాన్స్: ప్రీమియం క్వాలిటీ స్టడీ టేబుల్
ఉచితం కుర్చీ
MRP ₹9,499 Sale ₹6,999
చిల్డ్రన్ స్టడీ టేబుల్
MRP ₹6,499 Sale ₹2,999
హైడ్రాలిక్ బెడ్
MRP ₹47,499 Sale ₹20,999 PER DAY EMI ₹23
ఉచితం రూ.9,000 విలువ గల పరుపు
Scan to know more!
An ISO-9001:2015 Certified Company
BANTIA Furnitures
Affordable Lifestyles Since 1955
బంటియా ఎస్టేట్, సిఖ్ రోడ్, సికింద్రాబాద్
79950 00930, 040-27841562 79933 33351
కార్పొరేట్ బుకింగ్స్ లేదా బల్క్ ఆర్డర్ల కొరకు, enquiry@bantia.in వద్ద మాకు ఇమెయిల్ చేయండి. సిబిల్ గురించి చింతలేదు. 600 సిబిల్ స్కోర్‌తో రుణాలు/ఇఎంఐ. ఇప్పుడే కొనండి మరియు మీ 1వ ఇఎంఐ 120 రోజుల తర్వాత వచ్చే సంవత్సరం 2025 నుండి ప్రారంభమగును. ఇఎంఐ ఐచ్ఛికాలు 36 నెలల వరకు కలవు (బంటియా వద్ద మాత్రమే). మీ పాత ఫర్నిచర్ ఎక్చేంజ్‌పై పొందండి 20% వరకు తగ్గింపు *
ఎ.ఎస్.రావు నగర్ • అత్తాపూర్ • బోడుప్పల్ • చందానగర్ • దిల్‌సుఖ్‌నగర్ • హైటెక్ సిటీ • కర్మన్‌ఘాట్ • కొంపల్లి • కూకట్‌పల్లి • నాగోల్ • సికింద్రాబాద్ • వరంగల్ • విజయవాడ • www.bantia.in

4 కార్పొరేషన్లుగా జీహెచ్‌ఎంసీ!

- ఈ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెల్లడి
- 'స్పీడ్'గా మౌలిక వసతుల కల్పనకు కృషి



సదస్సులో ప్రసంగిస్తున్న కోమటిరెడ్డి

ఈనాడు, హైదరాబాద్ - మాదాపూర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చివేసేలా మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం 'స్పీడ్ (స్మార్ట్, ప్రోయాక్టివ్, ఎఫిషియంట్, ఎఫెక్టివ్ డెలివరీ)'గా దూసుకెళుతోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇందులోభాగంగానే మూసీనది సుందరీకరణ, కొత్త విమానాశ్రయాల నిర్మాణం, శాటిలైట్ టౌన్‌షిప్‌ల ఏర్పాటు, మెట్రో విస్తరణ, జీహెచ్‌ఎంసీ పునర్వ్యవస్థీకరణ, సికింద్రాబాద్‌తోపాటు ఇతర నగరాల అభివృద్ధి, రాజధానిలో ఎలివేటెడ్ కారిడార్లు, రీజనల్ రింగ్‌రోడ్డు, హైకోర్టు భవన నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కాంప్లెక్స్, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం వంటి 19 ప్రాజెక్టులు చేపట్టామన్నారు. జీహెచ్‌ఎంసీని 4 కార్పొరేషన్లుగా విభజించి ఎన్నికలకు వెళ్లే అంశం పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అసోచాం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్-2024'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మూసీ ప్రక్షాళన చేస్తామని చెబుతూ గతంలో భారాస ప్రభుత్వం జైకా నుంచి రూ.10 వేల కోట్ల రుణం తీసుకొని అధికారం పోగానే ఇప్పుడు వద్దని గగ్గోలు పెడుతోందని ఆయన విమర్శించారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే రాజకీయాలు చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రగతికి అడ్డుపడే రాజకీయాలు ప్రజలకు నష్టం చేస్తాయన్నారు. "హైదరాబాద్ దశ-దిశను మార్చేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుంది. రోడ్లు, ఆర్వోబీలు, ఆర్‌యూబీలు, కొత్త లింకురోడ్ల నిర్మాణంపై దృష్టి పెట్టాం. పట్టణప్రాంతాల్లో ఘనవ్యర్థాల నిర్వహణ సవాల్‌తో కూడుకుంది.. దీన్ని పరిష్కరించేందుకు కొత్త సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించి మురుగునీటి వ్యవస్థను మెరుగు పరుస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి ఇప్పటికే మా ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించింది. ప్రపంచంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా మార్చేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకెళుతున్నాం. రాష్ట్రంలో పర్యావరణ సుస్థిరతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రపంచబ్యాంకుతో కలిసి 'నెట్ జీరో ఎమిషన్స్' లక్ష్యంగా కృషి చేస్తోంది" అని మంత్రి వివరించారు. సదస్సులో అమెరికన్ కాన్సులేట్ జనరల్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ సెక్షన్ చీఫ్ ఫ్రాంక్ పి.టల్లూటో, ఫినిక్స్ గ్రూప్ ఛైర్మన్ సురేష్ చుక్కపల్లి, అల్దార్ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ పూనమ్ కశ్యప్, అసోచాం రాష్ట్ర ప్రతినిధి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల ఉద్యోగుల లెక్కలు ఇవ్వండి

- నేటి సాయంత్రంలోగా పంపాలని అన్ని ప్రభుత్వ విభాగాలను కోరిన ఆర్థికశాఖ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాల వారీగా ఉద్యోగుల లెక్కలపై ప్రభుత్వం దృష్టిసారించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అధ్యయనం చేసి ఎస్సీ వర్గీకరణపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఆ కమిటీ అధ్యయనంలో భాగంగా మొత్తం ప్రభుత్వ ఉద్యోగులతోపాటు, కార్పొరేషన్లు, ప్రభుత్వ సొసైటీలు సహా అన్ని విభాగాల్లో ఎస్సీ ఉద్యోగుల పేర్లు, హోదా, ఉప కులంతో సహా వివరాలన్నీ పంపాలని ఆర్థికశాఖ తాజాగా అంతర్గత ఉత్తర్వులు జారీచేసింది. రిజర్వేషన్ల ప్రకారం ఎస్సీల వాటా మేరకు ఉద్యోగులున్నారా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం చూడాలని సుప్రీంకోర్టు సూచించింది. మొత్తం ఉద్యోగుల్లో ఏ కేటగిరీలో ఎందరు ఉన్నారనే సమగ్ర గణాంకాలు సేకరిస్తున్నారు. ఈ వివరాలను శనివారం సాయంత్రంలోగా ఆన్‌లైన్‌లో పంపాలని ఆర్థికశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్‌ను సైతం ఏర్పాటు చేసింది. మంజూరైన పోస్టులెన్ని, వాటిలో ప్రస్తుతం ఉన్న ఖాళీలెన్ని, పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఏ రిజర్వుడు కేటగిరీ వారు ఎంతమంది ఉన్నారనే వివరాలను విడివిడిగా నమోదు చేస్తున్నారు. మొదటిసారి ఉపకులం పేరు వారీగా వివరాలు సేకరిస్తున్నట్లు అధికారులు వివరించారు.


ఆస్ట్రేలియా ప్రజాప్రతినిధులతో నరసింహాచార్యులు, గుత్తా సుఖేందర్‌రెడ్డి, బండా ప్రకాశ్, అరెకపూడి గాంధీ

అసెంబ్లీని సందర్శించిన ఆస్ట్రేలియా ప్రజాప్రతినిధులు

ఈనాడు, హైదరాబాద్: ఆస్ట్రేలియా దేశానికి చెందిన ప్రజాప్రతినిధుల బృందం శుక్రవారం తెలంగాణ అసెంబ్లీ కార్యాలయాన్ని సందర్శించారు. ఆస్ట్రేలియా మంత్రులు రిచర్డ్ రియోర్డాన్, బ్రాడ్ బట్టిన్‌లు శాసనసభ, శాసనమండలిని పరిశీలించి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్, పీఏసీ ఛైర్మన్ అరెకపూడిగాంధీ, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ నరసింహాచార్యులు వారిని సన్మానించారు.

చేతబడి అనుమానంతో మహిళ సజీవ దహనం!

- మెదక్ జిల్లాలో అమానుషం
- ఏడుగురిపై కేసు నమోదు


ముత్తవ్వ

రామాయంపేట, న్యూస్‌టుడే: మూఢ నమ్మకాలు ఓ మహిళను బలిగొన్నాయి. చేతబడి అనుమానంతో దాయాదులే ఆమెపై పెట్రోలు పోసి సజీవ దహనం చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాలలో గురువారం రాత్రి ఈ అమానుష ఘటన చోటుచేసుకుంది. ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ద్యాగల ముత్తవ్వ (45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమె చేతబడి చేయడంతోనే తాము తరచూ అనారోగ్యానికి గురవుతున్నామని.. ఆమె ఇంటికి సమీపంలో ఉంటున్న దాయాదులు అనుమానించారు. గురువారం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమెపై దాడిచేసి తీవ్రంగా కొట్టారు. అనంతరం పెట్రోల్ పోసి నిప్పంటించారు. కుటుంబ సభ్యులు ఆమెను కాపాడేందుకు ప్రయత్నించగా వారిపైనా దాడి చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆమెను ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి, డీఎస్పీ వెంకటరెడ్డి, సీఐ వెంకటరాజాగౌడ్ శుక్రవారం సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి భర్త బాలయ్య ఫిర్యాదు మేరకు నిందితులు ద్యాగల రామస్వామి, మురళి, శేఖర్, లక్ష్మి, రాజ్యలత, మహాలక్ష్మి, పోచమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైల్వే ప్రైవేటీకరణ ప్రశ్నే లేదు: అశ్వినీ వైష్ణవ్

నాసిక్: రైల్వేలను ప్రైవేటీకరించే ప్రశ్నేలేదని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. తమ దృష్టంతా తక్కువ ధరలకు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపైనే ఉందన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో శుక్రవారం జరిగిన 'రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) రైజింగ్ డే' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రూ.400 కన్నా తక్కువ ఖర్చుతోనే ప్రజలు 1,000 కి.మీ.ల వరకు సౌకర్యవంతంగా ప్రయాణించేలా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు.

సీఎం అధికారిక నివాసాన్ని వీడిన కేజ్రీవాల్

దిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కన్వీనర్, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి అధికారిక నివాసాన్ని ఖాళీ చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా నివసిస్తున్న ఆ ఇంటి నుంచి శుక్రవారం తన తల్లిదండ్రులు, భార్య, కుమారుడు, కుమార్తెలతో కలిసి బయటకు వచ్చారు. బంగ్లా తాళాలను కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ ప్రభుత్వ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బంది వారికి వీడ్కోలు పలికారు. అనంతరం రెండు వాహనాల్లో వారు అక్కడి నుంచి బయలుదేరారు. లుటియన్స్‌లోని ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న 5వ నంబరు బంగ్లాలో గృహ ప్రవేశం చేశారు. ఆప్ కేంద్ర కార్యాలయానికి సమీపంలో ఉన్న ఈ బంగ్లా పంజాబ్‌కు చెందిన పార్టీ రాజ్యసభ సభ్యుడు అశోక్ మిత్తల్‌కు అధికారికంగా కేటాయించిన భవనం. ఆప్ ఎంపీకి కేటాయించిన బంగ్లాను కేజ్రీవాల్ అనధికారికంగా ఆక్రమించారంటూ శుక్రవారం భాజపా నేత విజయ్ గోయల్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు ఫిరోజ్ షా మార్గంలో ఆందోళనకు దిగారు. బంగ్లా విషయమై రాజ్యసభ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేస్తానని విజయ్ గోయల్ పేర్కొన్నారు.

కమలానికి సవాల్!



- హరియాణాలో ఆసక్తికరంగా సమీకరణాలు

హరియాణా నుంచి ప్రకాశ్ భండారీ

చిన్న రాష్ట్రమే అయినప్పటికీ దేశ రాజకీయాల్లో హరియాణా కీలక పాత్ర పోషిస్తుంటుంది. పదేళ్లుగా ఆ రాష్ట్రాన్ని పాలిస్తున్న భాజపా.. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో హ్యాట్రిక్ కొట్టాలని ఉవ్విళ్లూరుతోంది. కానీ అదంత సులభం కాదు. దీర్ఘకాలంగా అధికారంలో ఉండటంతో ప్రజల్లో పెరిగిన వ్యతిరేకతతోపాటు కుల సమీకరణాలు ఆ పార్టీకి ఈసారి ప్రతికూలంగా మారే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

కాంగ్రెస్: జాట్‌లు, ఎస్సీల మద్దతుతో జోష్

హరియాణా రాజకీయాల్లో జాట్ (ఓబీసీ)ల ప్రాబల్యం ఎక్కువ. ఎస్సీలూ చాలా నియోజకవర్గాల్లో ఫలితాలను తారుమారు చేయగలరు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో జాట్‌లు, ఎస్సీలే 40% వరకూ ఉంటారు. ఆ రెండు వర్గాలూ ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి భూపీందర్‌సింగ్ హుడ్డా నేతృత్వంలోని కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. నిజానికి జాట్‌లు దీర్ఘకాలంగా భాజపాకు మద్దతుగా నిలుస్తూ వచ్చారు. అయితే సీఎం పదవి విషయంలో తమ వర్గం నేతలకు ఆ పార్టీలో అన్యాయం జరుగుతోందని ప్రస్తుతం వారు ఆగ్రహంతో ఉన్నారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లోనూ మెజార్టీ జాట్ ఓటర్లు హస్తం పార్టీ వైపే మొగ్గుచూపారు. కీలక నేత అశోక్ తన్వర్ భాజపాను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో.. ఎస్సీల్లో హస్తం పార్టీకి ఆదరణ మరింత పెరిగింది! రెజ్లర్ వినేశ్ ఫొగాట్ రాకతో కాంగ్రెస్‌కు మహిళా ఓటర్ల మద్దతు కూడా అధికమైనట్లు కనిపిస్తోంది. భూపీందర్ హుడ్డా, కుమారి శెల్జాల మధ్య విభేదాలు కాంగ్రెస్‌కు కొంత ఇబ్బందికరంగా మారాయి. శెల్జా ఎక్కువగా ఎస్సీ రిజర్వుడు సీట్లలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ గెలిస్తే తమ వర్గం నేత సీఎం అవుతారని ఎస్సీలు ఆశిస్తున్నారు.

భాజపా: యాదవులపై ఆశలు

జాట్‌ల మద్దతు తగ్గడంతో కలిగే నష్టాన్ని యాదవుల ఓట్లతో భర్తీ చేసుకోవాలని భాజపా ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా దిల్లీ చుట్టుపక్కల ఉన్న అహిర్వార్ ప్రాంతంలో యాదవుల ఓట్లను గంపగుత్తగా రాబట్టుకునేందుకు ఆ పార్టీ కృషిచేస్తోంది. కమలదళం గెలిస్తే.. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న తమ వర్గం నేత రావ్ ఇందర్‌జిత్‌సింగ్ సీఎం అవుతారన్న ఆశతో యాదవులు ఆ పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. పంజాబీల ఓట్లపైనా భాజపా భారీగానే ఆశలు పెట్టుకుంది. అయితే మనోహర్‌లాల్ ఖట్టర్‌ను సీఎం పదవి నుంచి పార్టీ తప్పించడంపై వారు ఒకింత ఆగ్రహంగా ఉన్నారు. 23 సీట్లున్న గ్రాండ్ ట్రంక్ రోడ్ బెల్టుపై భాజపా ప్రత్యేకంగా దృష్టిసారించింది.

బీఎస్పీతో జతగా ఐఎన్ఎల్‌డీ

ఐఎన్ఎల్‌డీ, బీఎస్పీ జట్టుగా ఈ ఎన్నికల బరిలో దిగుతున్నాయి. జాట్‌లు, ఎస్సీల ఓట్లపైనే అవి ఎక్కువగా గురిపెట్టాయి. అయితే రాష్ట్రంలో బీఎస్పీ ప్రభావం అంతంతమాత్రమే. మరోవైపు- భాజపాతో పొత్తు నుంచి బయటికొచ్చినప్పటి నుంచీ దుశ్యంత్ చౌతాలా నేతృత్వంలోని జననాయక్ పీపుల్స్ పార్టీ (జేజేపీ) పరిస్థితి అంత మెరుగ్గా కనిపించడం లేదు. సిక్కులు పంజాబ్‌తో సరిహద్దు జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు. వారు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వైపు మొగ్గుచూపొచ్చు. పంజాబ్, దిల్లీలను ఆనుకొని ఉన్న సీట్లలోనే ఆప్ కాస్త బలంగా ఉంది. భాజపా, కాంగ్రెస్‌ల ఓట్లను అది చీల్చే అవకాశాలు ఉన్నాయి.

నేడే పోలింగ్

చండీగఢ్: దేశవ్యాప్తంగా ఆసక్తి రేకెత్తిస్తున్న హరియాణా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. రాష్ట్రంలోని మొత్తం 90 నియోజకవర్గాల్లో శనివారం ఓటింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ ఓటింగ్ జరుగుతుంది.

హరియాణా ఎన్నికల ముఖచిత్రం

మొత్తం నియోజకవర్గాలు	90
బరిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య	1,031
వారిలో మహిళలు	101
స్వతంత్ర అభ్యర్థులు	464
రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య	2,03,54,350
వారిలో పురుషులు	1,07,75,957
మహిళలు	95,77,926
ట్రాన్స్‌జెండర్లు	467
పోలింగ్ కేంద్రాల సంఖ్య	20,632





సచివాలయ భవనం మూడో అంతస్తు నుంచి దూకి వలపై పడిన అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ నరహరి ఝిర్వాల్, ఎన్సీపీ (అజిత్ పవార్) ఎమ్మెల్యే కిరణ్ లహమాటే, భాజపా గిరిజన ఎంపీ హేమంత్ సవారా ★ ఆందోళన చేస్తున్న నరహరి ఝిర్వాల్‌తో సమావేశమైన మంత్రి గిరీశ్ మహాజన్

మహారాష్ట్ర సచివాలయం పైనుంచి

దూకిన డిప్యూటీ స్పీకర్

- ఎమ్మెల్యే, ఎంపీ కూడా..
- ధన్‌గర్‌లకు ఎస్టీ హోదాను వ్యతిరేకిస్తూ చర్య

ముంబయి: మహారాష్ట్ర సచివాలయంలో శుక్రవారం అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. గిరిజన తెగకు సంబంధించిన రిజర్వేషన్ విషయంలో నిరసన తెలుపుతూ డిప్యూటీ స్పీకర్ నరహరి ఝిర్వాల్‌తోపాటు అతని సహచర నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(అజిత్ పవార్) ఎమ్మెల్యే కిరణ్ లహమాటే, భాజపా గిరిజన ఎంపీ హేమంత్ సవారా మూడో అంతస్తు నుంచి కిందకు దూకడంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అయితే భవనానికి జాలీ(సేఫ్టీ నెట్) ఏర్పాటు చేసి ఉండటంతో వారు సురక్షితంగా బయటపడ్డారు. పోలీసులు వెంటనే వారిని అందులో నుంచి బయటకు తీసుకొచ్చారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని వారు తెలిపారు. ధన్‌గర్ గిరిజన తెగ లేదా గొర్రెల కాపరి సంఘం వారు తమను షెడ్యూల్డ్ తెగ(ఎస్టీ) రిజర్వేషన్ కేటగిరీలో చేర్చాలని కొద్దిరోజులుగా డిమాండ్ చేస్తున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీ వర్గానికి చెందిన డిప్యూటీ స్పీకర్‌తోపాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు నిరసన చేపట్టారు. అధికార మహాయుతి కూటమికి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ కూడా పాల్గొన్నారు. వీరు సచివాలయంలోని మూడో అంతస్తు నుంచి ఒక్కసారిగా కిందకు దూకారు. అనంతరం వారు సచివాలయం ముందు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఝిర్వాల్ మాట్లాడుతూ.. ఈ కోటా సమస్యపై చర్చించేందుకు సీఎం ఏక్‌నాథ్ శిందే తమను కలవడం లేదని ఆరోపించారు. కాగా మహారాష్ట్ర సచివాలయం పైనుంచి కొందరు దూకేందుకు ప్రయత్నించిన ఘటనలు గతంలోనూ పలుమార్లు జరిగాయి. దీంతో ముందు జాగ్రత్త చర్యగా 2018 ఫిబ్రవరిలో రెండో అంతస్తు వద్ద జాలీని ఏర్పాటు చేశారు.




మీ భవిష్యత్తును నిర్దేశించేది అవే..

మీరు మీ భవిష్యత్తును నిర్దేశించుకోలేరు. కానీ ఈరోజు ఏ పనులు చేయాలి, ఎలా చేయాలన్నది మాత్రం తప్పకుండా నిర్ణయించుకోగలరు. అలా రోజూ చేసే పనులే మీ భవిష్యత్తును నిర్దేశిస్తాయి. ఈరోజు మీ పని మీకు సంతృప్తికరంగా అనిపించిందంటే మీ భవిష్యత్తు మెరుగ్గా ఉండబోతోందని అర్థం. అలా అనిపించకపోతే మీరు వెళ్తున్న దారిని ఓసారి సమీక్షించుకొని అవసరమైన మార్పులు చేసుకోండి.

- సీన్ స్వీనీ, రియల్ ఎస్టేట్ డెవలపర్

మేమేం చేశాం పాపం.. మాకెందుకీ శాపం!



ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం కారణంగా పాలస్తీనాలో పసివారు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. ఆడుకోవడానికంటూ తుర్రుమని పరుగెత్తాల్సిన వయసులో అడుగు తీసి అడుగు వేయడానికి మరొకరి సహాయం తీసుకోవాల్సిన దుస్థితితో కుమిలిపోతున్నారు. అందుకు సజీవ తార్కాణాలే ఈ చిత్రాలు. గాజా స్ట్రిప్‌లోని ఖాన్ యూనిస్‌కు చెందిన వసీమ్ మహమ్మద్ ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఓ కాలు కోల్పోగా, సెంట్రల్ గాజా స్ట్రిప్‌లో అల్ బురేజీకి చెందిన పసి పాప రహాఫ్ సాద్ రెండు కాళ్లనూ కోల్పోయింది.

నస్రల్లా వారసుడిపై గురి!

- బీరుట్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

బీరుట్/జెరూసలెం: లెబనాన్‌పై ఇజ్రాయెల్ నిప్పుల వర్షం కురిపిస్తోంది. హెజ్‌బొల్లా అంతమే లక్ష్యంగా రాజధాని బీరుట్‌పై వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లాను హతమార్చిన ఇజ్రాయెల్.. ఇప్పుడు అతని వారసుడు హషీమ్ సఫీద్దీన్‌పై గురిపెట్టింది. దాహియాలోని ఓ బంకర్‌లో సీనియర్ హెజ్‌బొల్లా నేతలతో హషీమ్ సమావేశం నిర్వహించనున్నారన్న పక్కా సమాచారంతో దాడులను తీవ్రతరం చేసింది. ఈ దాడుల్లో హషీమ్ ఏమయ్యాడనేది తెలియరాలేదు. బీరుట్‌లో జరిపిన వైమానిక దాడిలో హెజ్‌బొల్లా కమ్యూనికేషన్ చీఫ్ మహమ్మద్ రషీద్ సకాఫీ హతమైనట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.

■ వెస్ట్‌బ్యాంక్‌లోని తుల్కరెమ్ ప్రాంతంలో ఓ కేఫ్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడిలో 18 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు.

■ గోలన్ హైట్స్‌లో జరిగిన ఓ డ్రోన్ దాడిలో ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన ఇద్దరు సైనికులు మృతి చెందారు. 24 మందికి గాయాలయ్యాయి. ఇరాక్‌లోని ఇరాన్ మద్దతు ఉన్న మిలిటెంట్లు ఈ డ్రోన్ దాడి చేసినట్లు తెలుస్తోంది.

■ యెమన్‌లోని హూతీ తిరుగుబాటుదారులపై శుక్రవారం అమెరికా దాడులు నిర్వహించింది. ఓడరేవు పట్టణమైన హొదైదాపై భారీస్థాయిలో విరుచుకుపడినట్లు తెలుస్తోంది.

ముస్లింలంతా ఏకం కావాలి: ఖమేనీ

ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ముస్లింలంతా ఏకం కావాలని ఇరాన్ సుప్రీం నేత అయాతుల్లా అలీ ఖమేనీ పిలుపునిచ్చారు. దాదాపు ఐదేళ్ల తర్వాత టెహ్రాన్‌లోని మసీదులో జరిగిన శుక్రవారం ప్రార్థనల్లో ఆయన ప్రసంగించారు. చివరిసారి ఆయన 2020లో రివల్యూషనరీ గార్డ్ జనరల్ ఖాసీం సులేమానీ హత్య తర్వాత జరిగిన ప్రార్థనల్లో ఉపన్యాసం ఇచ్చారు. హెజ్‌బొల్లాకు అండగా ఉంటామని తెలిపారు. అవసరమైతే మళ్లీ ఇజ్రాయెల్‌పై దాడిచేయడానికి వెనుకాడబోమని, ఆ దేశానికి పుట్టగతులుండవని హెచ్చరించారు. అంతేకాదు.. గతేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను సమర్థించారు. హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం తనను ఎంతో కలచివేసిందని ఖమేనీ పేర్కొన్నారు. ఈ ప్రార్థనల సందర్భంగా ఖమేనీ పక్కన తుపాకీ ఉండటం గమనార్హం.

రహస్యంగా నస్రల్లా అంత్యక్రియలు..

ఇజ్రాయెల్ దాడిలో మృతిచెందిన హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా అంత్యక్రియలు శుక్రవారం లెబనాన్‌లో రహస్యంగా నిర్వహించినట్లు తెలుస్తోంది. రాజధాని బీరుట్‌లోని ఓ రహస్య ప్రాంతంలో నస్రల్లా మృతదేహాన్ని తాత్కాలికంగా ఖననం చేసినట్లు హెజ్‌బొల్లా వర్గాలు తెలిపాయి.

పూర్తి వివరాలు www.eenadu.net లో..

విమర్శించినంత మాత్రాన

జర్నలిస్టులపై కేసులు పెట్టొద్దు

- ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం

దిల్లీ: ప్రభుత్వంపై విమర్శనాత్మక కథనాలు రాసినంత మాత్రాన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టడం సరికాదని భారత సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. అలా చేస్తే భావ ప్రకటనా స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లేనని స్పష్టం చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలన్న విలేకరి అభిషేక్ ఉపాధ్యాయ్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా శుక్రవారం సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆ విలేకరికి వ్యతిరేకంగా ఎటువంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర రక్షణ కల్పించింది. ప్రభుత్వ పాలనా విభాగాల్లో కుల సమీకరణల ప్రభావం, అధికారుల తీరు గురించి అభిషేక్ ఉపాధ్యాయ్ ఓ కథనం రాశారు. దీంతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో అతనిపై కేసులు నమోదయ్యాయి. వీటిని కొట్టివేయాలని కోరుతూ అభిషేక్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణలో భాగంగా జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ప్రజాస్వామ్య దేశాల్లో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను గౌరవించాలి. భారత రాజ్యాంగ అధికరణం 19(1)(ఎ) ప్రకారం జర్నలిస్టుల హక్కులకు రక్షణ ఉంటుంది. జర్నలిస్టుల కథనాలను విమర్శలుగా భావించి, వారిపై క్రిమినల్ కేసులు పెట్టకూడద'ని ధర్మాసనం పేర్కొంది. యూపీ సర్కారుకు నోటీసు జారీ చేసిన న్యాయస్థానం.. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.



ఎన్నికల ప్రక్రియలో మీ జోక్యమేంటి?

- ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం
- దిల్లీ ఎల్జీని మందలించిన సుప్రీంకోర్టు

దిల్లీ: ఎన్నికల ప్రక్రియలో దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వీకే సక్సేనా జోక్యం చేసుకోవడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఇది సరైన పద్ధతి కాదని, ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమని పేర్కొంటూ ఎల్జీని మందలించింది. దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘంలోని ఆరో సభ్యుడి ఎన్నిక కోసం గవర్నర్ హడావిడిగా ఆదేశాలు జారీ చేయడాన్ని న్యాయమూర్తులు జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఆర్.మహాదేవన్‌ల ధర్మాసనం ప్రశ్నించింది. "ఎన్నికకు ఎందుకంత తొందర? అందులో నామినేషన్‌కు సంబంధించిన అంశాలూ ఉన్నాయి. ఆ సమావేశాన్ని మేయర్ ప్రిసైడ్ చేయాలి. ఈ అంశంలో ఆదేశాలు జారీచేసే అధికారం మీకు (ఎల్జీ) ఎక్కడిది? శాసనసంబంధ అంశాల్లో జోక్యం చేసుకోకూడదు. మీరిలా జోక్యం చేసుకుంటూ పోతే ప్రజాస్వామ్యం ఏమైపోవాలి" అని ఎల్జీని ధర్మాసనం నిలదీసింది. దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం ప్రకారం మేయర్‌గా తాను ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని, కానీ తన స్థానంలో ఓ ఐఏఎస్ అధికారిని ప్రిసైడింగ్ అధికారిగా ఎల్జీ నియమించారని.. ఇది చట్టవిరుద్ధమని పేర్కొంటూ దిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. తదుపరి విచారణ వరకు స్థాయీ సంఘం ఛైర్మన్ ఎన్నికను నిర్వహించకూడదని పేర్కొంది.

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేయండి

- కేంద్రాన్ని కోరిన శరద్ పవార్

సాంగ్లీ: మహారాష్ట్రలో విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల పరిమితిని 50శాతానికి మించి పెంచేలా చట్టాల్లో మార్పును తీసుకురావాలని ఎన్సీపీ(ఎస్పీ) అధ్యక్షుడు శరద్‌పవార్ కేంద్రాన్ని కోరారు. 'తమిళనాడులో 78శాతం రిజర్వేషన్లు ఉన్నప్పుడు, మహారాష్ట్రలో 75శాతం కోటా ఎందుకు ఉండకూడదు' అని శుక్రవారం ఇక్కడ జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రశ్నించారు. కేంద్రం నాయకత్వం వహించి కోటా పరిమితిని పెంచేలా రాజ్యాంగ సవరణ చేయాలని, దీనిని తాము స్వాగతిస్తామని అన్నారు. అదే సమయంలో కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకూ, ఇతర వర్గాల వారికీ రిజర్వేషన్ల విషయంలో భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చే వారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా వాటిని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వ మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. అయితే.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమస్యను పరిష్కరించకుండా అసెంబ్లీ ఎన్నికలకు ముందు శరద్‌పవార్ ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తుతున్నారని శివసేన ప్రశ్నించింది. 75శాతం కోటాను ఆశించడం పవార్ బుద్ధి దివాలా తీసిందనడానికి నిదర్శనమని వంచిత్ బహుజన్ అఘాడీ అధ్యక్షుడు ప్రకాశ్ అంబేడ్కర్ తీవ్ర విమర్శలు చేశారు.

హరియాణాలో మోదీ చక్రవ్యూహం

త్వరలోనే బద్దలవుతుంది

- భాజపాపై రాహుల్ ధ్వజం



దిల్లీ: హరియాణా ఆర్థిక వ్యవస్థలో భాజపా విఫలమైందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆశ్రిత పక్షపాత పెట్టుబడిదారి విధానాల' చక్రవ్యూహాన్ని హరియాణా ప్రజలు త్వరలోనే బద్దలు కొడతారని హెచ్చరించారు. భాజపా వ్యాప్తి చేస్తున్న 'నిరుద్యోగ వ్యాధి' యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని ఆయన మండిపడ్డారు. 'విజయ్ సంకల్ప్ యాత్ర'లో భాగంగా కొందరు మహిళలతో చర్చలకు సంబంధించిన వీడియోను ఈ మేరకు పోస్టు చేసిన రాహుల్..'ఎక్స్' వేదికగా భాజపాపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'భారత్‌లోని రాష్ట్రాల్లో హరియాణాలోనే నిరుద్యోగ సమస్య అధికంగా ఉంది. యువతకు ఉపాధి కల్పించే ప్రతీ వ్యవస్థ వెన్నెముకను భాజపా విరిచింది. అగ్నివీర్ పథకం తీసుకొచ్చి సైన్యంలో చేరాలనుకునే యువత ఆశయాలను నీరుగార్చింది. క్రీడాకారుల కలలను భగ్నం చేసింది. ఫలితంగా రాష్ట్రంలో యువత మత్తుపదార్థాల వలలో నలిగిపోతున్నారు. నిరాశ చెంది నేరాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో పరిస్థితులను మార్చేస్తాం. రెండు లక్షల ఉద్యోగాలను కల్పిస్తాం. మత్తుపదార్థాల నుంచి రాష్ట్రాన్ని విముక్తం చేస్తాం' అని రాహుల్ హామీనిచ్చారు.

చిన్న వ్యాపారాలకు చేయూతనివ్వాలి

'భారతదేశంలో చిన్న ఉత్పత్తిదారులతో కూడిన 5,500 క్లస్టర్లు ఉన్నాయి. వీరికి సరైన మార్గంలో చేయూత అందిస్తే వారి ఉత్పత్తులను ప్రపంచానికి మార్కెట్ చేయొచ్చు. వీరికి ఆర్థిక, సాంకేతిక, నెట్‌వర్క్‌లు, బ్రాండింగ్, మెరుగైన సేవలను అందించడానికి విధానాలు అవసరం. దీనిద్వారా సోపోర్-యాపిల్స్, బళ్లారి-జీన్స్, కొల్హాపురీ-చెప్పులు, మేఘాలయ-పైనాపిల్స్, బిహార్-మఖానా, మొరదాబాద్-ఇత్తడి సామాగ్రి మొదలైన వాటిని ప్రపంచం ఆస్వాదించవచ్చు. దీనికి బనారస్ చీరలే ఉత్తమమైన ఉదాహరణ. ప్రపంచంతో పోటీ పడేందుకు భారత్‌కు శీఘ్రమైన ఆర్థికవృద్ధితోపాటు ఉత్పాదక ఆర్థిక వ్యవస్థ అవసరం. చిన్న వ్యాపారాలకు ఊతమిస్తేనే ఇది సాధ్యమవుతుంది' అని రాహుల్ అభిప్రాయపడ్డారు.

ఆస్పత్రి నుంచి గోవిందా డిశ్చార్జ్

ముంబయి: బాలీవుడ్ నటుడు గోవిందా ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. శుక్రవారం ఉదయం వీల్‌ఛైర్‌లో ఆస్పత్రి నుంచి బయటకు వచ్చిన ఆయనను పలువురు అభిమానులు, ఫొటోగ్రాఫర్లు పరామర్శించారు. తాను త్వరగా కోలుకోవాలని ప్రార్థించిన వారికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరువారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు గోవిందా సతీమణి సునీత అహూజా వెల్లడించారు. ప్రమాదవశాత్తు రివాల్వర్ పేలడంతో ఆయన కాలికి తూటా తగిలి గాయపడిన విషయం తెలిసిందే.

డాల్ఫిన్లూ నవ్వుతాయ్!

తాజా అధ్యయనంలో వెల్లడి

దిల్లీ: డాల్ఫిన్లకు సంబంధించిన ఆసక్తికర విషయం ఒకటి వెలుగులోకి వచ్చింది. అవి ఆడుకునేటప్పుడు నవ్వుకుంటాయని పరిశోధకులు గుర్తించారు. డాల్ఫిన్లు ఒకదానితో మరొకటి కలిసి విహరిస్తున్నప్పుడు మూడింట ఒకవంతు సమయం నవ్వుకుంటూనే ఉంటాయని పేర్కొన్నారు. డాల్ఫిన్లు ఆడుకునేటప్పుడు తీసిన దాదాపు 80 గంటల వీడియో ఫుటేజీని విశ్లేషించి ఇటలీకి చెందిన పీసా యూనివర్సిటీ పరిశోధకులు ఈ వివరాలు వెల్లడించారు. మొత్తంగా 1,288 డాల్ఫిన్ల నవ్వులను రికార్డు చేయగా.. అందులో 92 శాతం అవి పరస్పరం ఆడుకునేటప్పుడే నవ్వాయని తెలిపారు. అలాగే తమ సహచర జీవులు సరదాగా విహరిస్తున్నప్పుడు డాల్ఫిన్లు ఎక్కువగా ఆనందిస్తాయని, దాదాపు 89 శాతం నవ్వులు ఇలాగే ఉన్నట్లు పరిశోధకులు వివరించారు. సాధారణంగా ఇతర క్షీరదాలు తమ ఉల్లాసాన్ని తెలియజేయడానికి ముఖ కవళికలు ఉపయోగిస్తుంటాయని, కానీ డాల్ఫిన్లు వంటివి కూడా నవ్వుతాయనేది ఇప్పటి వరకు తెలియరాలేదని పరిశోధకులు చెప్పారు.

ఆయుధ ఉత్పత్తిలో చైనా స్థాయిని అందుకోవాలి

- భారత వాయు సేనాధిపతి వ్యాఖ్య



ఏపీ సింగ్

దిల్లీ: స్వదేశీ ఆయుధాలకు భారత వాయుసేన ప్రాధాన్యం ఇస్తోందని వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ తెలిపారు. 2047 నాటికి వాయుసేన వద్ద పూర్తిగా దేశీయ సాధన సంపత్తే ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఎయిర్ ఫోర్స్‌డే రానున్న నేపథ్యంలో ఆయన శుక్రవారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. సైనిక సాధన సంపత్తికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తిలో చైనా వేగాన్ని భారత్ అందుకోవాలని ఆయన పేర్కొన్నారు. 'ప్రస్తుతం మనం పొరుగు దేశం కన్నా చాలా వెనుకబడిపోయాం'' అని వ్యాఖ్యానించారు. అయితే సైనికుల సత్తా విషయంలో భారత్ చాలా ముందంజలో ఉందన్నారు. స్వదేశీ యుద్ధ విమానం తేజస్ ఉత్పత్తిలో జాప్యం జరిగిందని చెప్పారు. దీన్ని అధిగమించడానికి ఏటా 24 విమానాలను ఉత్పత్తి చేస్తామన్న హామీని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. 83 తేజస్ మార్క్-1ఏ యుద్ధవిమానాల కోసం వాయుసేన ఆర్డరిచ్చింది. ఈ ఏడాది మార్చి నుంచి వాటి సరఫరా మొదలుకావాల్సింది. కానీ, ఇప్పటివరకూ ఒక్క విమానాన్ని కూడా హెచ్ఏఎల్ అందించలేదు.

తూర్పు లద్దాఖ్‌లో భారత్, చైనాల మధ్య నెల్కొన్న సైనిక ప్రతిష్టంభనను వాయుసేనాధిపతి ప్రస్తావించారు. దాదాపు ఏడాదిన్నరగా అక్కడ పరిస్థితిలో మార్పులేదన్నారు. అక్కడ చైనా చాలా వేగంగా మౌలిక వసతులను అభివృద్ధి చేస్తోందని తెలిపారు. తామూ అదే స్థాయిలో వేగంగా సరిహద్దుల వద్ద సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. చిన్నపాటి వైమానిక స్థావరాలను ఆధునికీకరిస్తున్నామని, కొత్తవి కూడా సిద్ధమవుతున్నట్లు తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కోవడం కోసం ఆయుధ ఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధి సాధించడం ముఖ్యమని చెప్పారు. "యుద్ధంలో ఒక్కరోజులోనే 200 నుంచి 300 క్షిపణులు ప్రయోగించాల్సిన పరిస్థితుల్లో వాటిని సొంతంగానే ఉత్పత్తి చేసుకోవాల్సి ఉంటుంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం కుదరదు'' అని ఏపీ సింగ్ పేర్కొన్నారు.

ప్రపంచంలో పలుచోట్ల యుద్ధాలు జరుగుతున్న నేపథ్యంలో సైనిక సాధన సంపత్తి సరఫరా వ్యవస్థల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాయుసేనాధిపతి తెలిపారు. రష్యా నుంచి మూడు ఎస్-400 క్షిపణి రక్షణ వ్యవస్థలు భారత్‌కు అందాయని చెప్పారు. మిగతా రెండింటిని వచ్చే ఏడాది కల్లా అందిస్తామని రష్యా చెప్పినట్లు వివరించారు.

నేడు రైతుల ఖాతాల్లోకి

రూ.20 వేల కోట్ల పీఎం కిసాన్ నిధులు

9.4 కోట్ల మంది అన్నదాతలకు ప్రయోజనం

దిల్లీ: అన్నదాతలకు వ్యవసాయ పెట్టుబడి సాయం అందించే పీఎం-కిసాన్ పథకం 18వ విడత నిధులు రూ.20 వేల కోట్లు శనివారం విడుదల కానున్నాయి. ఈ పథకం ద్వారా మొత్తం 9.4 కోట్ల మంది పైగా రైతులకు లబ్ధి చేకూరనుంది. వారి ఖాతాల్లోకి నేరుగా ఈ నిధులు జమ కానున్నాయి. నమో శేట్కారీ మహాసన్మాన్ నిధి యోజన కింద మహారాష్ట్ర రైతులు అదనంగా మరో రూ.రెండు వేల కోట్లు పొందనున్నారు. పీఎం-కిసాన్ కింద దేశవ్యాప్తంగా 11 కోట్ల మందికి పైగా రైతులు ఇప్పటి వరకూ రూ.3.45 లక్షల కోట్లను సహాయంగా పొందారు. ఈ స్కీమ్ ద్వారా రైతులకు పంట సాయంగా ఏడాదికి 6 వేల రూపాయలను కేంద్రం అందిస్తోంది. ఈ మొత్తాన్ని మూడు విడతలుగా జమ చేస్తోంది.

భారత జాలర్లను విడుదల చేసిన శ్రీలంక

కొలంబో: తమ ప్రాదేశిక జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారన్న కారణంతో అరెస్టు చేసిన 50 మంది భారత మత్స్యకారులను శ్రీలంక విడుదల చేసింది. తమిళనాడులోని మైలాడుదురై, పుదుక్కోట్టై, నాగపట్నం ప్రాంతాలకు చెందిన 50 మంది జాలర్లను శుక్రవారం విడుదల చేశారని, వీరు త్వరలోనే తమతమ స్వస్థలాలకు చేరుకోనున్నారని కొలంబోలోని భారత హైకమిషన్ ఎక్స్‌లో వెల్లడించింది. భారత్, శ్రీలంక ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసేందుకు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ కొలంబో పర్యటన సందర్భంగా ఈ పరిణామం చోటుచేసుకుంది. గత నెలలో ఏడుగురిని, ఆగస్టులో 30 మంది జాలర్లను శ్రీలంక విడుదల చేసింది.

యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

10మంది కూలీలు మృతి, ముగ్గురికి గాయాలు

మీర్జాపుర్: ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణపనులు పూర్తి చేసుకుని కూలీలతో తిరిగి వస్తున్న ట్రాక్టర్ ట్రాలీని ఓ లారీ ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 10మంది కూలీలు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో ట్రాక్టర్ ట్రాలీలో మొత్తం 13మంది ప్రయాణిస్తున్నట్లు శుక్రవారం పోలీసులు వెల్లడించారు. గురువారం అర్ధరాత్రి దాటాక వారణాసి-ప్రయాగ్‌రాజ్ సరిహద్దు ప్రాంతాలైన కచ్వా, మిర్జా మురాద్ గ్రామాల మధ్యలో లారీ అదుపు తప్పి ట్రాక్టర్‌పైకి దూసుకురావడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. దుర్ఘటనలో గాయపడిన ముగ్గురినీ ఆసుపత్రిలో చేర్పించామని, వారి ఆరోగ్యం నిలకడగా ఉందని అధికారులు వివరించారు.




సదస్సులో మాట్లాడుతున్న జయేశ్‌రంజన్, వేదికపై మృత్యుంజయరెడ్డి, పురుషోత్తమరెడ్డి, దీక్షితులు, మీన్‌పాద్యాల్ చత్రి, ప్రకాశ్ చౌహాన్, స్టాన్‌పోర్డ్ బ్లేడ్, ఆనందమోహన్, బెన్‌మినో ముర్గంటే, విజయలక్ష్మి
★ ఎన్.ఆర్.ఎస్.సి. మాజీ డైరెక్టర్ దీక్షితులును సన్మానిస్తున్న విజయలక్ష్మి, మృత్యుంజయరెడ్డి, పక్కన ప్రకాశ్ చౌహాన్, ఆనందమోహన్

స్పేస్ టెక్నాలజీ వినియోగం పెరగాలి

- వాతావరణ మార్పుల ప్రభావం చాలా ఎక్కువగా ఉంది
- అందువల్లే ప్రకృతి వైపరీత్యాలు అధికమవుతున్నాయ్
- హైదరాబాద్‌లో ప్రారంభమైన అంతర్జాతీయ సదస్సులో శాస్త్రవేత్తలు

ఈనాడు, హైదరాబాద్: వాతావరణ మార్పుల వల్ల ఉత్పన్నమయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో అంతరిక్ష సాంకేతికత (స్పేస్ టెక్నాలజీ) ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు జాతీయ, అంతర్జాతీయ శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో మరింతగా దీనిని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. 'వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ ప్రభావం అంతర్జాతీయంగా చాలా ఎక్కువగా ఉంది. దానివల్లే ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి' అని వివరించారు. పర్యావరణ యాజమాన్యంలో స్పేస్ టెక్నాలజీ పాత్ర అనే అంశంపై ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమాట్రిక్స్(ఐ.ఎస్.జి.), జేఎన్‌టీయూ సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వాతావరణ మార్పుల ప్రభావం సవాల్‌గా మారిన నేపథ్యంలో ఇందుకు గల కారణాలపై అందరి భాగస్వామ్యంతో మరింత ఎక్కువగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. "పర్యావరణంపై ప్రభావం కలిగించే వాటిని గుర్తించాలి. వాటి నుంచి ఉపాధి, ఆర్థిక ప్రయోజనాలు పొందడానికి మంచి అవకాశం ఉంది. వృథా అనుకొన్నవాటి వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడకుండా చూడటంతోపాటు వాటి నుంచి ఆర్థికంగా ప్రయోజనం పొందేలా కొన్ని స్టార్టప్‌లు పని చేస్తున్నాయి. రెండు మూడు దశాబ్దాలుగా వాతావరణ ప్రభావానికి సంబంధించిన అనేక అంశాలపై చర్చ ఉన్నా చాలావాటిపై కార్యాచరణ లేదు. అది సూక్ష్మస్థాయిలో అవసరం. ఎలక్ట్రానిక్ వేస్ట్(ఈ వేస్ట్) ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. ఇది ఆరోగ్యానికి ఎక్కువ హానికరం. అయితే దానిని రీసైక్లింగ్ చేసి విలువ పెంచి వినియోగించడం వంటి స్టార్టప్‌ల వల్ల ఆర్థికంగా ప్రయోజనం కలుగుతుంది. వాతావరణ కాలుష్యాన్ని కూడా తగ్గించవచ్చు" అని వివరించారు.

స్పేస్ స్టార్టప్స్‌లో తెలంగాణ ఛాంపియన్: ప్రకాశ్ చౌహాన్

సామాజికాభివృద్ధికి స్పేస్ టెక్నాలజీ ఉపయోగపడాలన్నదే లక్ష్యమని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్.ఆర్.ఎస్.సి.) డైరెక్టర్ ప్రకాశ్ చౌహాన్ అన్నారు. "వ్యవసాయ రంగానికి ఎన్.ఆర్.ఎస్.సి. సేవలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఐ.ఎం.డి.తో కలిసి ఆగ్రో క్లైమాటిక్ పరిస్థితులపై పని చేస్తున్నాం. గోదావరి, తాప్తీ నదీ ప్రాంతాల్లో 72 గంటలకు ముందే వరద హెచ్చరికలు జారీ చేయగలుగుతున్నాం. మిగిలిన నదులకు కూడా విస్తరిస్తాం. గ్లోబల్ స్పేస్ ఎకానమీలో భారతదేశం వాటా పది శాతం కావాలన్నది లక్ష్యం. ప్రస్తుతం ఇది రెండు శాతంగా ఉంది. దేశంలో 200కు పైగా స్పేస్ స్టార్టప్స్ ఉన్నాయి. తెలంగాణ ఇందులో ఛాంపియన్' అని ఆయన తెలిపారు.

ఒకవైపు వర్షాభావం.. ఇంకోవైపు భారీ వర్షాలు: ఆనందమోహన్

కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి ఆనందమోహన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులతో ఒకవైపు వర్షాభావం, ఇంకోవైపు భారీ వర్షాలు వంటి పరిస్థితులు పెరిగాయని తెలిపారు. రాజస్థాన్‌లో గత ఐదేళ్లలో అన్ని ప్రధాన డ్యాముల్లో హై ఫ్లడ్ లెవెల్ దాటి నీరొచ్చిందన్నారు. ఇక్రిశాట్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్‌పోర్డ్ బ్లేడ్ మాట్లాడుతూ సాంకేతికంగా సాధించే ఫలితాలు వ్యవసాయానికి అండగా ఉండాలని అభిలషించారు. ఈ రంగంలో సమస్యలు, అవకాశాలు రెండింటిపైనా దృష్టి సారించాలని ఉద్బోధించారు. నేపాల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు మీన్‌పొద్యాల్ చత్రి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ ప్రభావం వల్ల ప్రకృతి విధ్వంసాలు పెరుగుతున్నాయని అన్నారు. విధానపరమైన నిర్ణయాల నుంచి కార్యాచరణకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇటలీలోని యూనివర్సిటీ ఆఫ్ బేస్లికాట ప్రొఫెసర్ బెన్‌మినో ముర్గంటే, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ మాజీ డైరెక్టర్, పద్మశ్రీ అవార్డు గ్రహీత దీక్షితులు, పర్యావరణవేత్త పురుషోత్తమరెడ్డి, ఇండియన్ సొసైటీ ఆఫ్ జియోమాట్రిక్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు.. సదస్సు నిర్వాహకులు మృత్యుంజయరెడ్డి, ప్రొఫెసర్ తాటిపర్తి విజయలక్ష్మి తదితరులు మాట్లాడారు. రిమోట్ సెన్సింగ్‌లో, స్పేస్ టెక్నాలజీలో విశేష కృషి చేసిన దీక్షితులును, పర్యావరణవేత్త పురుషోత్తమరెడ్డిని సదస్సులో సన్మానించారు.

హక్కుల సాధనకు పోరాడదాం

టీజీవోల కేంద్ర సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు



టీఎంహెచ్‌జీవోఏ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీనివాసులుకు నియామక పత్రం అందజేస్తున్న శ్రీనివాసరావు తదితరులు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగస్వాములవుతూ హక్కుల కోసం పోరాటం చేస్తామని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలంగాణ వైద్యారోగ్య గెజిటెడ్ అధికారుల సంఘం(టీఎంహెచ్‌జీవోఏ) కమిటీ ఎన్నికలను శుక్రవారం కోఠిలోని ఐఎంఏ భవన్‌లో నిర్వహించారు. అధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శిగా సునీల్‌రాజ్, అసోసియేట్ అధ్యక్షుడిగా రామాంజనేయులు, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చంద్రప్రకాశ్, శశికళారెడ్డి, విద్యావతి, సంయుక్త కార్యదర్శులు రవీందర్, సిరాజుద్దీన్, హన్స్‌లీ, కార్యనిర్వాహక కార్యదర్శి దేవీసింగ్, ప్రచార కార్యదర్శి వెంకటేశ్వర్లు, కార్యాలయ కార్యదర్శి కోటేశ్వరరావు, సాంస్కృతిక కార్యదర్శి విజయ, క్రీడల కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్‌రావు, రజని, ప్రభాకర్, రాగిణి ఎన్నికయ్యారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాలను నిర్వీర్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వంపై ఉద్యోగుల్లో వ్యతిరేకత లేదని, అసంతృప్తి ఉందన్నారు.

నేడు మూసీ పరీవాహక ప్రాంత రైతులతో సమావేశం

హైదరాబాద్, న్యూస్‌టుడే: మూసీ పరీవాహక ప్రాంత రైతులతో శనివారం హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో శనివారం సాయంత్రం నాగోల్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్న సమావేశానికి భువనగిరి పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై మూసీ ప్రక్షాళన విషయంలో ప్రభుత్వానికి మద్దతు తెలుపుతారన్నారు



ఫలితాలను తీసుకొచ్చేది పని మాత్రమే

మీరు బలంగా కోరుకున్నంత మాత్రాన ఏదీ మీకు దక్కదు. విద్య, సామర్థ్యాల్లాంటి అర్హతలు ఉన్నంత మాత్రాన ఏవీ వచ్చి మీ ఒళ్లో వాలవు. అమోఘమైన తెలివితేటలు మీకున్నా అన్నీ మీ దరి చేరవు. మీరు వేటి కోసమైతే నిజంగా కష్టపడి పనిచేస్తారో అవి మాత్రమే మిమ్మల్ని వరిస్తాయి. ఫలితాలను తీసుకొచ్చేది ఆశలు, ఆకాంక్షలు కాదు.. అంకితభావంతో స్థిరంగా పనిచేసే గుణమే.
– కోరీ విల్సన్, బిజినెస్ కన్సల్టెంట్

జనగామ కలెక్టర్ ఫోన్‌పైనా నిఘా!

- వికారాబాద్ కలెక్టర్ సీసీనీ వదల్లేదు..
- 2023 ఎన్నికల్లో అక్రమ ట్యాపింగ్
- ట్యాపింగ్ వ్యవహారంలో కొత్త విషయాలు వెలుగులోకి..

ఈనాడు, హైదరాబాద్: ఫోన్‌ట్యాపింగ్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) పలువురు ఉన్నతాధికారుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు తాజాగా వెల్లడైంది. 2023 సాధారణ ఎన్నికలు జరగడానికి ముందు అప్పటి జనగామ కలెక్టర్‌తోపాటు వికారాబాద్ కలెక్టర్ సీసీ ఫోన్ నంబర్లను నిందితులు ట్యాప్ చేసినట్లు వెల్లడైంది. మరికొందరు రెవెన్యూ అధికారుల ఫోన్లనూ ట్యాప్ చేసినట్లు తేలింది. వీరికి సంబంధించిన కాల్‌డేటా రికార్డ్ (సీడీఆర్) వివరాలను ఈ కేసు ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు.. మరో నిందితుడు మేకల తిరుపతన్నకు పంపించినట్లు బహిర్గతమైంది. రెండురోజుల క్రితం తిరుపతన్న హైకోర్టులో దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌కు కౌంటర్‌గా సమర్పించిన పిటిషన్‌లో పోలీసులు ఈ విషయాల్ని వెల్లడించారు. అయితే ఈ ట్యాపింగ్ వివరాలతో నిందితులు ఏం చేశారన్నది పేర్కొనలేదు. అలాగే రేవంత్‌రెడ్డితోపాటు ఆయన సోదరులు, డ్రైవర్లు, సహాయకులు, అనుచరులకు సంబంధించిన పేర్లు, ఫొటోలు, ఫోన్‌నంబర్లు, వాహనాల నంబర్లు, చిరునామాలు తదితరాలను రెండో నిందితుడు ప్రణీత్‌కుమార్ పీడీఎఫ్ రూపంలో తిరుపతన్నకు పంపించినట్లు పేర్కొన్నారు. వాటి ఆధారంగా తిరుపతన్న బృందం క్షేత్రస్థాయిలో ఆపరేషన్లు నిర్వహించినట్లు వివరించారు.

నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌ఛార్జులపైనా నిఘా!

శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతల కదలికలపై ప్రభాకర్‌రావు బృందం నిఘా ఉంచింది. రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జుల ఫోన్‌నంబర్లతోపాటు ఇతర వివరాలను నిందితులు సేకరించినట్లు దర్యాప్తులో తేలింది. అయితే వీరందరి ఫోన్లనూ ట్యాప్‌చేశారా? అనేది మాత్రం వెల్లడించలేదు. ఇందుకు సంబంధించిన కొన్ని ఆడియోరికార్డులు మాత్రం తిరుపతన్న సెల్‌ఫోన్‌లో లభ్యమయ్యాయి. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్)లో విశ్లేషణ అనంతరం ఈ రికార్డులను నిపుణులు రిట్రీవ్ చేశారు. అలాగే మెదక్ జిల్లా కాంగ్రెస్ అగ్రనేతలు దామోదర్ రాజనర్సింహ, జగ్గారెడ్డిలతోపాటు మరికొందరి ఫోన్ల సీడీఆర్‌లనూ సేకరించినట్లు దర్యాప్తుక్రమంలో గుర్తించారు. మొత్తంగా ఎఫ్ఎస్ఎల్‌లో 348 జీబీల డేటాను వెలికితీసినట్లు హైదరాబాద్ పోలీసులు హైకోర్టుకు సమర్పించిన పిటిషన్‌లో వెల్లడించారు.

ఆరోగ్యానికి... ఉత్తానపాదాసనం

నేలపైన వెల్లకిలా పడుకోండి. ఆపైన విశ్రాంతిగా సాధారణ శ్వాస తీసుకోండి. చేతులను నేలకు ఆనేట్టుగా కాళ్ల పక్కనే ఉంచండి. నెమ్మదిగా శ్వాస తీసుకుంటూ రెండు కాళ్లనూ పైకి లేపండి. ముందు 45 డిగ్రీల కోణం వరకూ ప్రయత్నించి, క్రమంగా 60, 90 డిగ్రీలను చేరుకోవడానికి ప్రయత్నించండి. అదే సమయంలో మోకాళ్లు వంగకుండా చూసుకోండి. కాళ్లు పైకి లేపినప్పుడు పొత్తి కడుపుమీద ఒత్తిడి పడుతుంది. ఇది మేలు చేస్తుంది. కాబట్టి ఆ స్థితిలో 20-30 సెకన్లు ఉండడానికి ప్రయత్నించండి. అలాగని సామర్థ్యానికి మించి ప్రయత్నించొద్దు. తర్వాత నెమ్మదిగా కాళ్లను నేలపై ఆనించి శవాసనంలో విశ్రాంతి పొందండి. ఈ ఆసనం గర్భాశయ గోడలను బలోపేతం చేసి... ఆరోగ్యంగా ఉంచుతుంది. పొట్ట కండరాలను దృఢపరిచి బరువు తగ్గడంలో సహకరిస్తుంది. పునరుత్పత్తి అవయవాల పనితీరుని మెరుగుపరుస్తుంది. మధుమేహం ఉన్నవారికి సైతం మంచి ఆసనం. దీన్ని గర్భిణులు చేయకూడదు. వెన్ను, ఇతర సర్జరీలు చేయించుకున్న వారు డాక్టర్ సలహాతో చేయాలి. మెరుగైన ఫలితాల కోసం ఆసనం వేస్తూ కొన్ని ఆహార నియమాలు పాటించాలి. ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. ఇవి ఇనుము, ఫోలేట్ సమృద్ధిగా అందేలా చేస్తాయి. బాదం, వాల్‌నట్స్, అవిసె, చియా గింజలు, బీన్స్, కాయధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి.

- శిరీష, యోగ గురు



వసుంధర

vasundhara@eenadu.in



స్నేహ

ఒకరి కడుపు నింపితే వచ్చే ఆనందమేంటో తెలుసా? అలాగని మీరు తినగా మిగిలింది ఇవ్వొద్దు. మీకు చేసుకునేటప్పుడే ఇద్దరికి అదనంగా వండండి. మనవల్ల ఒకరు తృప్తిగా భోంచేశారన్న భావన కలుగుతుంది. మీరే స్వయంగా ఇచ్చారనుకోండి... ఆ కడుపు నిండిన వారి ముఖంలోని ఆనందం మీకు మరింత సంతోషాన్ని తెచ్చిపెడుతుంది... అంటూ లక్షలమంది నిరాశ్రయులకు ఇంటి భోజనాన్ని అందిస్తున్నారు స్నేహ మోహన్‌దాస్. నవరాత్రుల సందర్భంగా ఈ కలియుగ అన్నపూర్ణని కలుసుకుందామా?

మిగిలింది కాదు... వండి ఇవ్వండి!

'మనం పెద్ద పెద్ద దానాలే చేయక్కర్లేదమ్మా... ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టినా చాలు. అదీ గొప్ప సాయమే' అనేవారట స్నేహ వాళ్లమ్మ. ప్రత్యేక దినాల్లో పేదలు, పిల్లలను ఇంటికి పిలిచి మరీ అన్నం పెట్టేవారట. అది చూసి అమ్మ, తాతయ్యలతో కలిసి స్నేహ కూడా పెద్దయ్యాక ప్రతివారం గుడిదగ్గర పేదవాళ్లకి భోజనం అందివ్వడం మొదలుపెట్టారు. కడుపు నిండా తిని వాళ్లు 'చల్లగా ఉండమ్మా' అని దీవిస్తోంటే... ఆ మాటలకంటే వాళ్ల కళ్లల్లోని సంతృప్తే ఆమెకు ఆనందాన్ని ఇచ్చేది. వీళ్లది చెన్నై. స్నేహ అన్నామలై యూనివర్సిటీ నుంచి సోషల్‌వర్క్‌లో పీజీ చేశారు. గాయని, డబ్బింగ్ ఆర్టిస్ట్ కూడా.

ఏం చేసినా పేదవారి కడుపు నింపాలి అనే ఆలోచించేవారామె. చదువుకునేప్పుడు రెస్టరంట్‌లో తిన్నాక చాలామంది టిప్ ఇవ్వడం గమనించిన స్నేహకి ఓ ఆలోచన తట్టింది. రెస్టరంట్ వారితో మాట్లాడి కౌంటర్ దగ్గర ఓ గాజు డబ్బా ఉంచారు. వాళ్లిచ్చే టోకెన్ వెనక 'రూ. 30 ఇవ్వండి... ఒకరి కడుపు నింపుతా'మని రాయించారు. వినియోగదారులు కౌంటర్‌లో అదనంగా రూ. 30 చెల్లించి, ఆ టోకెన్‌ని డబ్బాలో వేస్తే చాలు. ప్రతినెలా స్నేహ, తన స్నేహితులు అక్కడికి వచ్చి కూపన్‌లను బట్టి, డబ్బులు సేకరించుకుని వెళ్లేవారు. వాటితో సరకులు కొని వంట చేసి పేదలు, ఫుట్‌పాత్‌లపై ఉండేవారు, అనాథ పిల్లలకు పంచేవారు. అలా సాగుతోన్న తన దారిని 2015లోని చెన్నై వరదలు మార్చాయి. ఆ సమయంలో ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. వారంతా ఆకలితో అలమటించడం చూసిన ఆమె ఫేస్‌బుక్, వాట్సాప్‌ల ద్వారా 'ఫుడ్‌బ్యాంక్ ఇండియా' పేరుతో ఆహార సేకరణ మొదలుపెట్టారు. అయితే అందరూ వారు తినగా మిగిలింది ఇవ్వడం చూసి... 'మిగిలింది కాదు... మీతోపాటు మరో ఇద్దరికి వండి దాన్ని ఇవ్వండి. అదే వారికిచ్చే గౌరవం' అంటూ ప్రచారం చేశారు. దీనికి స్పందన బాగా వచ్చింది. తనే వారి దగ్గర్నుంచి ఆహారం సేకరించేవారు. అదిచూసి వలంటీర్లూ ముందుకొచ్చారు.

ఈమె సేవల గురించి తెలిసి దేశంలోని ఇతర ప్రాంతాల వారూ స్పందించడం మొదలుపెట్టారు. అలా ఇతర నగరాలకూ తన సేవలు విస్తరించారు స్నేహ. సరిగ్గా కొవిడ్‌కి ముందు ఆవిడకు ప్రసవమైంది. ఆ అనిశ్చిత పరిస్థితికి ఆమె కూడా కంగారుపడినా... ఎంతోమంది ఉపాధి కోల్పోవడం, ఆకలితో అలమటిస్తూ ఉండటం చూసి తట్టుకోలేకపోయారు. కరోనాతోపాటు ఆకలితోనూ పోరాడాలనుకుని అడుగు బయటపెట్టారు. 'గ్రేటర్ చెన్నై కార్పొరేషన్'తో కలిసి పనిచేశారు. పేదవారికి ఆహారం, సరకులు, మందులు ఇవ్వడమే కాదు నీడలేని వారిని షెల్టర్ హోమ్‌లకీ పంపారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ కమ్యూనిటీ కిచెన్‌నీ ఏర్పాటు చేశారు. కేవలం ఆ సమయంలోనే లక్షలమంది కడుపు నింపారామె. ఆ ఏడాది ప్రధాని మోదీ స్ఫూర్తినిచ్చే మహిళల్ని ఎంపిక చేసి, తమ గురించి ఆయన 'ఎక్స్' హ్యాండిల్‌లో పోస్ట్ చేసే అవకాశమిచ్చారు. వారిలో 33 ఏళ్ల స్నేహ కూడా ఒకరు. 'పోషకాహారం అందరి హక్కు అని భావిస్తాన్నేను. అందుకే తాజా ఆహారానికే మా ప్రాధాన్యం. కొన్నిసార్లు వండింది తీసుకుంటే... ఇంకొన్నిసార్లు ఎవరైనా ఇచ్చిన సరకులను వండించి పంచుతుంటాం. ఎవరూ ఆకలితో ఉండొద్దు అనేదే నా ధ్యేయం' అంటారీమె. 'ఫుడ్‌బ్యాంక్'కి దేశవ్యాప్తంగా 20కి పైగా ఛాప్టరులున్నాయి. కేవలం ఆహారం పంచడమే కాదు... పేదలకు నైపుణ్య శిక్షణ ఇప్పించి వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడేలానూ చేస్తున్నారు. తన ఆలోచనతో ఇంతమంది ఆకలి తీరుస్తోన్న స్నేహ... అన్నపూర్ణే కదూ!

శ్రీ అన్నపూర్ణాదేవి!



శక్తిరూపం

నవరాత్రుల్లో మూడో రోజు దుర్గమ్మ... కాశీ విశ్వేశ్వరుడి ప్రియ పత్ని అయిన 'శ్రీఅన్నపూర్ణాదేవి'గా భక్తులకు దర్శనమిస్తుంది. ఎడమచేతిలో బంగారు పాయసం పాత్రతో తన భర్త ఈశ్వరుడికి భిక్షను అందించే రూపంలో ఆ జగదాంబ కనిపిస్తుంది. ఆమెను కొలిస్తే ఆకలి బాధలు ఉండవని భక్తుల విశ్వాసం. ఓసారి శివుడు పార్వతీదేవితో భౌతిక ప్రపంచమే కాదు, మానవులు తినే అన్నమూ మాయే అన్నాడట. ఆ మాటలకు ఆగ్రహించిన పార్వతి తన ప్రాముఖ్యతను చూపించాలనుకుని అదృశ్యమైపోయిందట. ఆమె అంతర్ధానంతో ప్రపంచమంతా ఆకలితో అలమటించింది. ఎంతైనా అమ్మ కదా! ఆ పరిస్థితిని చూసి తట్టుకోలేకపోయింది. దాంతో తిరిగి కాశీకి చేరుకుని అందరి ఆకలినీ తీర్చిందట. ఇదంతా చూసిన పరమేశ్వరుడు ఆహార ప్రాధాన్యతను గుర్తించి తన మాటలను వెనక్కి తీసుకున్నాడట. అంతేకాదు, భిక్ష పాత్రను చేతపట్టుకుని పార్వతీదేవి దగ్గరకు వెళ్లి ఆహారాన్ని స్వీకరించాడని పురాణాలు చెబుతున్నాయి. ఇక, అప్పటి నుంచి పార్వతీదేవి కాశీలో అన్నపూర్ణగా కొలువుదీరి భక్తుల ఆకలి తీరుస్తోందని ప్రజల నమ్మకం. ఈ కథ అమ్మ కారుణ్యాన్నీ, ఆకలి విలువనూ, ఆహార ప్రాధాన్యతనీ చెబుతోంది. ఈ మూడింటి గొప్పతనాన్ని తెలుసుకున్నవారికి ఎప్పుడూ అన్నానికి లోటుండదని ఆ జగన్మాత తత్త్వం వెల్లడిస్తోంది. అంతేకాదు, ఇంటిల్లిపాది ఆకలిని తీరుస్తూ, ఇంటికి వచ్చే అతిథులకు వండి వడ్డిస్తూ ఓర్పుతో, నేర్పుతో జీవితాన్ని నెట్టుకొచ్చే... స్త్రీమూర్తులందరూ అన్నపూర్ణాదేవి ప్రతిరూపాలేననీ, ఆ పర్వమేశ్వరి అంశ కలిగినవారేనని బోధిస్తోంది.

ఎన్నిసార్లు బరువు చూసుకోవాలి?



బరువు తగ్గాలనే లక్ష్యంతో ఉండేవాళ్లు.. మంచి ఫలితం రావాలంటే, ఎంత తరచుగా బరువుని గమనించుకోవాలనే అంశంపైన యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, యూనివర్సిటీ ఆఫ్ వర్జీనియా ఉమ్మడిగా ఓ అధ్యయనం చేశాయి. అధిక బరువు లేదా ఊబకాయం సమస్యతో బాధపడుతున్న 74 మందిపైన ఈ అంశాన్ని పరిశీలించారు. ఒక వెయిట్‌లాస్ ప్లాన్‌ను మూడు నెలలపాటు పాటించిన సమయంలో, ఆపైన తొమ్మిది నెలలపాటు ఆ బరువుని కొనసాగించే ప్రయత్నంలో ఉన్నప్పుడు వీరిని పర్యవేక్షించారు. ఆహార నియమాల్ని పాటిస్తూ, వ్యాయామాల్ని చేస్తూ... వారంలో మూడు రోజులైనా కచ్చితంగా బరువు చూసుకునేవాళ్లు పెరగకుండా ఉన్నారట. వారంలో అయిదు రోజులు చూసుకున్నవాళ్లు కాస్త బరువు తగ్గారట. వారంలో ఒకట్రెండు రోజులే చూసుకున్నవాళ్లు మాత్రం తిరిగి బరువు పెరిగారట.

మెరిసే... సీతమ్మవారి జడగంటలు

పూల జాతర

పూలు మన సంస్కృతిలో ఓ భాగం. అవి లేనిదే ఏ పూజ, పండగా పూర్తి కాదు. అందులోనూ బతుకమ్మ అంటేనే పూల సంబరం. దీన్ని పేర్చేందుకు వాడే పూలలో సీతమ్మ జడ గంటలు ముందు వరుసలో ఉంటాయి. వీటికే కోడిజుట్టు పువ్వులు, సీతమ్మ జడ బంతులు, ముఖమల్ పువ్వులు, మహారాణీ పువ్వులు... అనే చాలా పేర్లు ఉన్నాయి. ఆంగ్లంలో సెలోసియా అని పిలిచే ఈ మొక్క ప్రతి కొమ్మకూ సన్నాయి ఆకృతిలో పూలు వికసిస్తాయి. వర్షాకాలంలో మొదలైన ఈ పూల సందడి... చలికాలం దాటేవరకూ ఉంటుంది. ఇక, సూర్య కాంతి వీటిపై ప్రసరించినప్పుడు ఈ పూలు మెరిసిపోతూ ఆకట్టుకుంటాయి. వీటిల్లో ఎక్కువగా రాణీ రంగు పుష్పాలే ఎక్కువగా కనిపించినా ఎరుపు, పసుపు, ఊదా... వంటి మరెన్నో వర్ణాల్లోనూ దొరుకుతున్నాయి. సెలోసియా మొక్కను పాశ్చాత్య దేశాల్లో ఎండబెట్టి పూల అలంకరణల్లో వాడతారు. సంప్రదాయ ఆయుర్వేద వైద్యంలో రక్తస్రావ సమస్యలకు, గ్యాస్ సంబంధిత ఇన్ఫెక్షన్ల నివారణకు, అతిసారం, తలనొప్పి చికిత్సల్లోనూ వాడతారు.



బంగారం-వెండి



4న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ.లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	7,120	7,110
వెండి (గ్రా)	103.00	101.00

	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం (24క్యా)	78,140	78,000	75,900	75,890	77,950	77,550	77,630	77,550	77,400	77,290
ఆర్నమెంట్	72,000	71,900	71,100	71,100	72,090	71,810	71,360	71,210	71,200	71,100
వెండి (కిలో)	94,407	93,829	93,700	93,700	92,500	91,500	93,200	93,000	92,000	92,000

కళను కలకాలం నిలపాలని...



సంచిత







నచ్చిన పని చేయాలంటే ఆసక్తి మాత్రమే సరిపోదు. ఆ రంగంలో ముందడుగు వేసే ధైర్యమూ కావాలి. అలా కోల్‌కతాకు చెందిన సంచిత నాథ్ కళకోసం కార్పొరేట్ కెరియర్‌ని సైతం తృణప్రాయంగా వదిలేశారు. ఇండియన్ ఆర్ట్ కాటేజ్ పేరుతో ఆర్ట్‌గ్యాలరీ నిర్వహణలో దూసుకుపోతున్నారు.

అభిరుచి ఉండాలే కానీ.. . ఎడారిలో కూడా పూలు పూయించొచ్చు. కళాకారులకూ ఈ సూత్రం వర్తిస్తుందని నమ్ముతా. చిన్నప్పటి నుంచీ నాకు ఆర్ట్ అంటే ఆసక్తి. స్కూలు వయసులోనే స్కెచింగ్, పెయింటింగ్, రంగోలీ, గ్రీటింగ్ కార్డుల తయారీ వంటి పోటీలో పాల్గొని విజేతగా నిలిచేదాన్ని. ఆ ఆసక్తితోనే అసోంలో ఫైన్ ఆర్ట్స్ పూర్తి చేశా. అయితే, డిగ్రీ అయ్యాక భవిష్యత్తు ఉన్న రంగమని భావించి యానిమేషన్ కోర్సు చేశా. విజువల్ ఎఫెక్ట్ ఆర్టిస్ట్‌గా హైదరాబాద్, ముంబయిల్లో వీఎఫ్ఎక్స్ స్టూడియోలో పనిచేశా. ఆ సమయంలోనే 'ది గోల్డెన్ కంపాస్', 'లైఫ్ ఆఫ్ పై'తో పాటు కొన్ని హాలీవుడ్, బాలీవుడ్ సినిమాలకూ పనిచేశా. కానీ, అది నేను ఇష్టపడిన రంగం కాదేమో అనిపించడంతో బయటకు వచ్చేశా. ఎంబీఏ చేసి ఓ కార్పొరేట్ కంపెనీలో చేరా. మరో పక్క 'సంచిస్ అవెన్' పేరుతో కేకుల తయారీ ఆరంభించా. అంతకు కొన్నాళ్ల ముందే నాకు పెళ్లయ్యింది. మావారు దేబర్షి షష్మాల్ ఆర్టిస్ట్. మా మామగారు ధీరేన్ షష్మాల్... ప్రముఖ ఇలస్ట్రేటర్. మహా శ్వేతాదేవి, ఆశాపూర్ణాదేవి వంటి రచయితలతో పాటు కిషోర్ భారతి పబ్లిషర్స్, నిర్మల్ బుక్ ఏజెన్సీలతో కలిసి పనిచేశారు. ఆపై సొంతంగా ఆర్ట్‌గ్యాలరీని ఏర్పాటు చేశారు. కళాకారులుగా వారు తీరికలేకుండా ఉండటంతో... ఆర్ట్ గ్యాలరీ నిర్వహణ బాధ్యతలు అందుకున్నా. ఇందుకోసం డెలాయిట్‌లో చేస్తోన్న ఉద్యోగం వదిలిపెట్టేశా. ఆధునిక మేనేజ్‌మెంట్ టెక్నిక్స్‌తో సంస్థను కొత్తదారుల్లో నడిపిస్తున్నా. ఆర్ట్ కలెక్టర్లు, ఔత్సాహికులు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, హాస్పిటాలిటీ ఇండస్ట్రీ గ్యాప్‌ని తగ్గించడానికి నా వంతు కృషి చేస్తున్నా. పెయింటింగ్‌లు, శిల్పాలు, వాల్ ఆర్ట్, గ్లాస్ ఆర్ట్... ఏదైనా సరే సంప్రదాయ, ఆధునిక శైలులన్నింటినీ మేం అందిస్తాం. ప్రదేశం ఏదైనా సృజనాత్మకంగా మారుస్తాం. ఇలా పశ్చిమ్‌బంగ, ఛత్తీస్‌గఢ్, దిల్లీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలతో పాటు పలు ప్రైవేట్ హోటళ్లు, రిసార్ట్‌లన్నింటినో అందంగా తీర్చిదిద్దాం. దేశవ్యాప్తంగా మా సేవలు అందిస్తున్నాం.

హాయిగా రెడీ అవ్వండిక!

చీరకట్టుకోసం

ఓవైపు పండగ వాతావరణం... రానుందేమో పెళ్లిళ్ల సీజన్. చీరలు, ఓణీలదే సందడంతా. కానీ వాటిని కట్టే సమయంలోనే తంటా అంతా. అందుకే వీటిని తెచ్చుకోండి...



పవిటకు ప్రత్యేకం



చిన్నగా... సమాన మడతలతో పెట్టే పవిట ఎంత బాగుంటుందో! కానీ దాన్ని పెట్టడంలోనే తంటా. ఒక టేమో పెద్దదవుతుంది. మరొకటేమో చిన్నగా చిరాకు పెడుతుంది. కొన్ని వస్త్రరకాలైతే ఓ పట్టాన లొంగవు కూడా. అసలే చీరలతో విసుగు అనే ఈ తరం అమ్మాయిలకు ఇదెంత చిరాకు. అందుకే ఈ పల్లూ మేకర్‌ని తెచ్చుకోండి. జిగ్‌జాగ్‌లా ఉండే దీన్ని చీరమీద పరచి, దానికి అనుగుణంగా మడుస్తూ రావడమే! పూర్తయ్యాక ఫోల్డర్‌ని లాగేస్తే సరి. సమాన మడతలతో పల్లూ సిద్ధం.

జారిపోవిక...

వేడుకల వేళ ప్రతిక్షణం ఫొటో రెడీగా ఉండాలంటారీ తరం అమ్మాయిలు. అలాగని పండగవేళ కదలకుండా కూర్చుంటామంటే కుదురుతుందా? బోలెడు పనులు. ఈ హడావుడిలో పవిట కాస్త తొలగడం, ఒక మడత మీదకి మరొకటి వెళ్లడం...



నగలేమో పూర్తిగా పవిట కుచ్చుల్లోకి వెళ్లడం... తీరా ఎప్పుడో ఫొటో చూసుకుని అరెరే ఇలా అయ్యిందే అని ఫీలవ్వడం. ఎందుకొచ్చిన తంటా... ఈ డ్రెస్సింగ్ లేదా డబుల్ సైడెడ్ స్ట్రాప్స్ తెచ్చుకుంటే సరి. పవిట, నగలు... వేటినైనా అతికించేయడమే. కదలనీయదు... కనిపించదు కూడా.

కుచ్చిళ్లకో పరికరం





కుచ్చిళ్లు పోయడం ఓ కళ. అవెంత అందంగా పోస్తే... చీర కట్టూ అంతే అందంగా కనిపిస్తుంది. కానీ వాటిని పోయడమే సమస్యా? అయితే ప్లీట్ మేకర్ సాయం తీసుకోండి. పరికరాన్ని నడుము వద్ద దోపాలి. ఇది పుస్తకం మాదిరిగా వస్తుంది. ఒక్కో లేయర్‌కీ చీరను తగిలిస్తూ వెళ్లడమే. పూర్తయ్యాక పిన్ను పెట్టి, పరికరం పైకి లాగేస్తే సరి. అందమైన కుచ్చిళ్లు కళ్లముందు ఉంటాయి. ఇది పల్లూ పెట్టుకోవడానికీ సాయపడుతుంది.

ఆ ఇబ్బందికి చెక్



కుర్తీ, టీ షర్టులు వేరు... చీరకు వేసే బ్లవుజులు వేరు. వీటికి బ్యాక్‌నెక్ కొంచెం పెద్దగా ఉంటేనే అందం. అందుకని కోరి మరీ కుట్టించుకుంటారంతా. సమస్యల్లా బ్రా స్ట్రాప్స్ బయటకు కనిపించడమే. పదే పదే బయటికి కనిపిస్తోంటే ధ్యాసంతా దానిమీదే ఉంటుంది. ఇక పండగనెలా ఆస్వాదిస్తాం? అందుకే ఈ లో బ్యాక్ బ్రా కన్వర్టర్‌ని తెచ్చుకోండి. పొడవైన వీటి స్ట్రాప్స్‌ని బ్రాకి రెండువైపులా తగిలించి ముందుకొచ్చేలా అడ్జస్ట్ చేసుకుంటే చాలు. బయటికొస్తుందన్న బెంగ ఉండదు.



ఈతరం అమ్మలు!

అంజలి... శారీరక, మానసిక ఆరోగ్యాల పట్ల అవగాహన ఉన్న అమ్మాయి. ప్రెగ్నెన్సీ కారణంగా ఫిట్‌నెస్ రొటీన్‌ను వదలాలనుకోలేదు. వైద్యుల సలహాతో ఈ సమయంలో చేయాల్సిన వర్కవుట్లను ప్రత్యేకించి రూపొందించుకుంది. అలానే ఓ న్యూట్రిషనిస్టుని సంప్రదించి ప్రత్యేక డైట్ ప్రణాళిక కూడా వేసుకుంది. ఇప్పుడు ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సమయంలోనూ ఆహార, వ్యాయామాలను నిపుణుల ద్వారా తెలుసుకుని పాటిస్తోంది. ఒక్క అంజలినే కాదు... ఈతరం అమ్మలంతా సంపూర్ణ ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తున్నారు.

నేల సారవంతంగా ఉంటేనే పంట ఏపుగా ఎదుగుతుంది. అలానే మనం ఆరోగ్యంగా ఉంటేనే పండంటి బిడ్డ పుడుతుంది. ఈ సూత్రంతోనే ఇప్పుడు 'ప్రినేటల్ ఫిట్‌నెస్'కు ప్రాధాన్యం పెరిగింది. దాంతో కాబోయే తల్లులు యోగా, పిలాటీస్, స్ట్రెంత్ ట్రైనింగ్ లాంటి వాటిల్లో భాగస్వాములవుతున్నారు. అంతేకాదు, ఒకప్పుడు డెలివరీ తరవాత ఆరు నుంచి తొమ్మిది నెలలపాటు వ్యాయామం చేయకుండా వేచి చూసేవారు. ఇప్పుడు పోస్ట్ నేటల్ ఫిట్‌నెస్‌లో కూడా అనేక మార్పులు వచ్చాయి. చాలామంది తల్లులు డయాస్టసిస్ రెక్టి (ప్రసవం తరవాత కూడా పొట్టలావుగా ఉండడం)సమస్య బారిన పడకుండా ఉండేందుకు వైద్యుల సూచన మేరకు వ్యాయామాలు సాధ్యమైనంత తొందరగా మొదలుపెడుతున్నారు. మంచం మీద కూర్చొని కూడా శరీరానికి ఎటువంటి హానీ లేకుండా తేలిగ్గా చేయగలిగేవి కావడం వల్ల సిజేరియన్ అయిన వాళ్లూ సౌకర్యంగా చేయొచ్చు. అంతేనా ఒకప్పుడు పత్యం పేరుతో చాలా రకాల ఆహారాలు తినేవారు కాదు. దాంతో పోషకాహార లోపం బారిన పడేవారు. ఇప్పుడు ఆ అపోహలకు చెక్‌పెట్టి సమతులాహారం తీసుకునే తల్లుల సంఖ్యా పెరిగింది.



మానసికంగానూ...

ఒకప్పుడు ఆరోగ్యమంటే చాలావరకూ శరీరానికి సంబంధించినదిగానే చూసేవారు. కానీ ప్రస్తుత పరిస్థితులు మారాయి. మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన ఉంటోంది. దాంతో ఈతరం అమ్మలు తాము ఎదుర్కొనే యాంగ్జయిటీ, డిప్రెషన్, పోస్ట్‌పార్టమ్ బ్లూస్ లాంటి వాటిని గుర్తించగలుగుతున్నారు. అంతేకాదు, ఇప్పుడు వైద్యులు కూడా ఎటువంటి మానసిక సమస్యలు లేనప్పటికీ థెరపీని 'ప్రెగ్నెన్సీ వెల్‌నెస్'లో భాగంగా సూచిస్తున్నారు. థెరపీ వద్దనుకునే వాళ్లు ధ్యానం, బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ లాంటి సింపుల్ వ్యాయామాలనూ ఎంచుకుంటున్నారు. మొత్తానికి ఈతరం అమ్మలు సంపూర్ణ ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నారు!

భాగ్యములిచ్చే బతుకమ్మ



భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం ఎదుట శుక్రవారం సాయంత్రం బతుకమ్మ ఆడారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆటపాటలతో మహిళలు సందడి చేశారు.

వానమ్మా.. సమృద్ధిగా కురిసేనమ్మా

గ్రేటర్ పరిధిలో ఈ ఏడాది వానకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిశాయి. శివార్లతో పోలిస్తే ప్రధాన నగరంలోనే అత్యధిక వర్షపాతం నమోదైంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువే కరుణించాడు వరుణుడు. వర్షాలతో పాటు జనం అవస్థలూ పడ్డారు. ప్రస్తుతం నమోదైన వర్షపాతాల ఆధారంగా పాఠాలు నేర్చుకుంటే నీటిని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ప్రజల ఇబ్బందులను తీర్చవచ్చు.

ఈనాడు, హైదరాబాద్



శంకర్‌పల్లిలో జోరు..

గండిపేట ఎగువన ఉన్న శంకర్‌పల్లి ప్రాంతంలో ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిశాయి. శంకర్‌పల్లిలో 1024.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం కంటే 58 శాతం అధికం. సిటీ మొత్తంలోనే వెయ్యి మీ.మీ. పైన ఇక్కడ ఒక్కచోటే కురిసింది. గండిపేట జలాశయం నిండటంతో పలుమార్లు గేట్లు తెరిచి దిగువకు నీరు వదిలారు.

	హైదరాబాద్	మేడ్చల్-మల్కాజిగిరి	రంగారెడ్డి
సాధారణం	625.0	608.9	539.0
కురిసింది	838.0	735.1	708.7
అధికం (శాతాల్లో)	34	31	21

తిరుమలగిరిలో లోటు

☛ నగరంలోనే ఉన్న తిరుమలగిరి ప్రాంతంలో ఈసారి సరైన వర్షాలు పడలేదు. 641.5 మి.మీ. కురవాల్సి ఉండగా... 521.3 మి.మి. మాత్రమే పడింది. సాధారణం కంటే 19 శాతం తక్కువ.

☛ భూగర్భ జలాలు తక్కువగా ఉండే శంషాబాద్ ప్రాంతంలోనూ లోటు వర్షపాతమే నమోదైంది. ఇక్కడ 627.3 మి.మీ. గాను 619.9 మి.మీ. మాత్రమే కురిసింది. ఒక శాతం లోటు నమోదైంది.

పాఠాలు నేర్చుకుంటేనే...

● వాతావరణ మార్పుల ప్రభావంతో తక్కువ వ్యవధిలో ఎక్కువ వర్షపాతం కురిసే సంఘటనలు పెరిగాయి. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనే వ్యూహం లేకపోవడంతో రహదారులపై వరద పారింది. లోతట్టు ప్రాంతాలు మునిగాయి. ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి.

● వచ్చే వానాకాలం నాటికి వరద కాలువల సామర్థ్యం పెంచాలి. గంటలో ఐదారు సెం.మీ. వర్షపాతం పడినా తట్టుకునేలా డిజైన్ చేయాలని పట్టణ ప్రణాళిక నిపుణులు అంటున్నారు.

● వాతావరణ సూచనలు ప్రజలకు చేరేలా హైడ్రా చర్యలు చేపట్టాలి. ఆ సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవకాశం ఉంటుంది.

● విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం, వాటిని డ్రైన్లలో వేస్తుండటంతో వరద ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలి.

● లోతట్టు ప్రాంతాల్లో హడావుడిగా మొదలెట్టిన వరద నీటి నిల్వ ట్యాంకులను త్వరగా పూర్తిచేయాలి.

● వరద నీరు ఒడిసి పట్టే ఏర్పాట్లు ఉండాలి. ఇంకుడు గుంతలు, ఇంజెక్షన్ వెల్స్ సంఖ్య పెంచాలి.

పది నిమిషాలకొకటి..

అయినా విముఖత

ఐటీ కారిడార్‌లో ఏసీ బస్సులపై అనాసక్తి

ఈనాడు, హైదరాబాద్: ఐటీ కారిడార్‌కు వేర్వేరు మార్గాల్లో గ్రేటర్ ఆర్టీసీ 350 బస్సులను నడుపుతోంది. అందులో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులే అధికం. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చాక పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉద్యోగులు, ఇతర ప్రయాణికుల సౌకర్యార్థం 23 ఏసీ బస్సులను ప్రారంభించింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పోల్చితే ఏసీ బస్సులను ఉద్యోగులు వినియోగించుకోవడం లేదు.



క్షేత్ర స్థాయి పరిశీలన.. ఐటీ కారిడార్ మార్గంలో ఏసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ పెంచడాన్ని సవాల్‌గా తీసుకున్న అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నారు. ఏసీ బస్సులు తిరుగుతున్న మార్గాల్లో ప్రయాణికుల బస్సుల ఎంపిక, వారు కోరుకుంటున్న సౌకర్యాలు తదితర అంశాలను విశ్లేషిస్తున్నారు. ఉద్యోగుల పనివేళలు, ఆ సమయానికి ఉన్న బస్సులు, ఆయా మార్గాల్లో ప్రత్యామ్నాయాల రవాణా సదుపాయాలతో పోటీ తదితర అంశాల ఆధారంగా నివేదిక రూపొందించి మార్పులు చేర్పులు చేయనున్నారు. ప్రధానంగా క్యాబ్‌లు, ఆటో రిక్షాలు, మెట్రో, బైక్ రెంటల్ ఏజెన్సీల నుంచి ఆర్టీసీ గట్టి పోటీ ఎదుర్కొంటుంది.

ఆక్యుపెన్సీ ఇలా.. (శాతాల్లో..)

ఆర్డినరీ	100
ఏసీ బస్సులు	60

ఇ-మెట్రో ఛార్జీలతో పోల్చితే రూ.5-10 తేడాతో ప్రతి పది నిమిషాలకో బస్సు ఉన్నా ప్రయాణికులు ఆసక్తి చూపడం లేదు.

చెర విడిపించి.. చెరువును సుందరీకరించి

ప్రతీ తటాకం చరిత్రను వెలికితీస్తున్న హైడ్రా

డిసెంబర్ నాటికి అభివృద్ధి చేయాలని నిర్ణయం

ఈనాడు-సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి: నెల రోజుల పాటు కూల్చివేతలకు విరామం ఇచ్చిన హైడ్రా. . ఈ వ్యవధిలో మహానగరం పరిధిలోని ప్రతి చెరువు చరిత్రను వెలికితీయాలని నిర్ణయించింది. ఇందులో సుమారు 200 మంది అధికారులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. దీనికి అత్యాధునిక వ్యవస్థల వినియోగించనున్నారు. భవిష్యత్తులో ఇళ్ల నిర్మాణంలో అక్రమాలు చోటు చేసుకుండా రియల్‌టైం లొకేషన్ వ్యవస్థనూ అందుబాటులోకి తేవడానికి కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కూల్చిన చెరువులను తిరిగి పునరుద్ధరించడానికి హైడ్రా ప్రణాళికను రూపొందిస్తోంది. మరోవైపు ఇప్పటికే కూల్చివేతలు చేపట్టిన చెరువుల సుందీరకరణను పనులను ఈ వారంలో మొదలు పెట్టాలని నిర్ణయించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి కొన్ని చెరువుల సుందరీకరించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని అనుకుంటున్నారు.



అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్ పెట్టేలా..

నగరంలో ఒకవైపు బల్దియా, మరోవైపు హెచ్ఎండీఏ ఎలాంటి పరిశీలన చేయకుండానే భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడంతో అక్రమాలు జరుగుతున్నాయని తేలింది. ఒక సర్వే నంబర్‌ను తీసుకుని మరో సర్వే నంబరులో భవనాలు నిర్మిస్తున్న విషయం హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రియల్‌టైం లొకేషన్ వ్యవస్థను తీసుకురావడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఒక సర్వే నంబర్‌ను కొడితే దానిఫొటోతో సహా క్షేత్రస్థాయిలో కోఆర్డినేట్స్ అధికారులకు తెలిసేలా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అక్రమ రిజిస్ట్రేషన్లు జరగకుండా నిరోధించవచ్చని అధికారులు చెబుతున్నారు.

ఉపగ్రహ చిత్రాలతో పోల్చుతూ...

హైదరాబాద్ జిల్లా పరిధిలో 185 చెరువులు, హెచ్ఎండీఏ పరిధిలో 3500 చెరువులు ఉన్నాయి. వీటిలో చాలావరకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను గుర్తించలేదు. కొన్నింటికి ప్రాథమికంగా నోటిఫికేషన్ ఇచ్చారు. ఇప్పుడు చెరువులన్నింటి చరిత్రను వెలికి తీస్తున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ఉపగ్రహ చిత్రాలతో ప్రస్తుతం ఉన్న చెరువులను సరిపోలుస్తోంది. ప్రతి చెరువులో 60 శాతం ఆక్రమణకు గురైనట్లు అధికారులు గుర్తించారు. మూసాపేటలో చెరువును ఓ నిర్మాణ సంస్థ సీఎస్ఆర్ కింద అభివృద్ధి చేయడానికి తీసుకుని ఎఫ్‌టీఎల్‌ను మార్చేశారని చెబుతున్నారు. బాచుపల్లిలో ఓ నిర్మాణ సంస్థ ఏకంగా చెరువు ఎఫ్‌టీఎల్‌లోనే రెండు పెద్ద టవర్ల నిర్మించినట్లు తేల్చారు. క్షేత్రస్థాయిలో ఈ సమాచారాన్ని అంతటిని సేకరించి అన్ని ఆధారాలతో ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వాలని అనుకుంటున్నారు. వారికి కొంత గడువు ఇచ్చిన తరువాతే కూల్చివేతలు చేపట్టాలని నిర్ణయించారు.

సర్కారు ఖాతాలోనే..

కేబీఆర్ పార్కు కూడళ్ల అభివృద్ధి

రూ.826 కోట్లు చెల్లిస్తామంటూ పురపాలకశాఖ ఉత్తర్వు



అధికారులు రూపొందించిన ప్లాన్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రం ఏర్పాటయ్యాక జీహెచ్ఎంసీకి రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొదటిసారి ఆర్థిక తోడ్పాటు అందింది. కేబీఆర్ పార్కు చుట్టూ 6 కూడళ్ల అభివృద్ధికయ్యే రూ.826 కోట్ల వ్యయాన్ని, జీహెచ్ఎంసీ అందిస్తామన్న ఆర్థిక సాయం కింద సర్కారే భరిస్తుందని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ శుక్రవారం ఉత్తర్వు జారీ చేశారు. తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి రూ.1000 కోట్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఎఫ్‌డీ) కలిగిన జీహెచ్ఎంసీ.. ప్రభుత్వ స్థాయిలో జరగాల్సిన మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులను భుజానికెత్తుకుని రూ.6 వేల కోట్ల అప్పుల్లో కూరుకుపోయింది. ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని దుస్థితిలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో.. కొత్త పనులు చేపట్టడం జీహెచ్ఎంసీకి సాధ్యపడదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటీ (హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ప్రాజెక్టు కింద కేబీఆర్ పార్కు కూడళ్లను ప్రభుత్వ ఖర్చుతో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

పాత ఒప్పందం రద్దు.. గత సర్కారు 2016లో కేబీఆర్ పార్కు చుట్టూ రూ.586 కోట్లతో బహుళ స్థాయి పైవంతెనల నిర్మాణానికి సిద్ధమవగా.. కేబీఆర్ పార్కులోని జీవ వైవిధ్యాన్ని దెబ్బతీసేలా పార్కు స్థలంలో పైవంతెనలను నిర్మిస్తున్నారంటూ పర్యావరణ ప్రేమికులు జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ప్రస్తుతం అది కోర్టులో ఉంది. దాంతో పాత ఒప్పందాన్ని సర్కారు రద్దు చేస్తూ.. కొత్తగా టెండర్లు పిలిచి, వెంటనే పనులు చేపట్టాలని పురపాలకశాఖ జీహెచ్ఎంసీని ఆదేశించింది.

ఆగకుండా.. ఆటంకం లేకుండా..

☛ ట్రాఫిక్ సమస్యలపై పోలీసుల కార్యాచరణ

☛ మూడు కమిషనరేట్లలో సమస్యల గుర్తింపు



ఈనాడు- హైదరాబాద్

నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై మూడు కమిషనరేట్ల పోలీసులు దృష్టి సారించారు. ప్రాంతాలవారీగా సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు కసరత్తు ప్రారంభించారు. ఆక్రమణలు, మలుపుల వద్ద దారి సక్రమంగా లేకపోవడం, రోడ్డుపై విద్యుత్ స్తంభాలు, నీరు నిలిచే ప్రాంతాలు, ఇంజినీరింగ్ సమస్యలు.. ఇలా అన్ని రకాల సమస్యలను క్షేత్రస్థాయిలో మరోమారు గుర్తిస్తున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, విద్యుత్, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో వేగంగా పూర్తిచేయనున్నారు. హైడ్రా కూడా ఇందులో పాలుపంచుకోనుంది.

161 ప్రాంతాలపై దృష్టి

● నగరంలో 127 కీలక జంక్షన్లున్నాయి. దాదాపు 161 ప్రాంతాల్లో రహదారులపై నీరు నిలుస్తున్నట్లు గుర్తించారు. ఇలాంటి చోట్లే సాధారణ రోజులతోపాటు పాటు వర్షం వేళ ట్రాఫిక్ సమస్య ఉంటోంది.

● మెహదీపట్నం, లక్డీకాపూల్, హిమాయత్‌నగర్, మాసబ్‌ట్యాంక్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో వర్షం వచ్చినప్పుడు ట్రాఫిక్ పోలీసులు, వాహనదారులకు సవాలుగా మారుతోంది. ఈ ప్రాంతాలపై ప్రస్తుతం దృష్టి సారించారు.

● కీలక జంక్షన్లలో ఫ్రీలెఫ్ట్‌లతో పాటు రహదారి విస్తీర్ణం పెంచాలని యోచిస్తున్నారు. మరోవైపు వాతావరణ శాఖతో సమన్వయంతో. . చర్యలు చేపట్టాలని మూడు కమిషనరేట్ల అధికారులు నిర్ణయించారు.

● ట్రాఫిక్ పోలీసులు వాతావరణ శాఖతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటారు. ఆ శాఖ హెచ్చరికలు వెలువడగానే ట్రాఫిక్ సిబ్బంది రద్దీగా ఉండే, నీరు నిలిచే ప్రాంతాలకు చేరుకుని పర్యవేక్షిస్తారు. డీఆర్ఎఫ్ సిబ్బంది నీటిని తొలగించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేస్తారు.

250 విద్యుత్ స్తంభాల తొలగింపు

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా రోడ్డుపై ఉండే విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్నారు. గత 8 నెలల్లో 250కిపైగా స్తంభాలను తొలగించారు. సెప్టెంబరులోనే 25కిపైగా స్తంభాలను మరోచోట ఏర్పాటుచేయించారు. ఐటీ కారిడార్‌పై ఎక్కువ దృష్టిపెట్టారు. తాజాగా సైబరాబాద్ కమిషనర్ అవినాశ్ మహంతి, జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి.. 13 చోట్ల రహదారిలో విద్యుత్ స్తంభాలున్నట్లు గుర్తించారు. ఐటీ కారిడార్‌లో వర్షం వేళ రోడ్లపై నీరు నిలవడం ఒకటైతే, ఐటీ కంపెనీలకు చెందిన 5 లక్షల మంది ఉద్యోగులు ఒకేసారి బయటకు రావడం మరో ఇబ్బంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఐటీ కంపెనీల వేళలు ఒకేసారి కాకుండా కొంత వ్యత్యాసం ఉండేలా సమన్వయం చేస్తున్నారు.



కుటుంబ పెద్దతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

చెప్పినవే నమోదు చేయండి

ఈనాడు, హైదరాబాద్, శామీర్‌పేట, శంషాబాద్ న్యూస్‌టుడే: ఒకే రాష్ట్రం.. ఒకే కార్డు విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ ప్రక్రియలో కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు మాత్రమే నమోదు చేయాలంటూ ఉన్నతాధికారులు సర్వే బృందాలకు సూచనలిచ్చారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని 13 శాసనసభ నియోజకవర్గాల్లో 26చోట్ల గురువారం నుంచి ప్రయోగాత్మక సర్వే ప్రారంభమైంది. రెవెన్యూ, మున్సిపల్, జీహెచ్ఎంసీ అధికారులు బృందాలుగా ఏర్పడి వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్తున్నారు. కుటుంబ పెద్దగా మహిళ పేరును నమోదు చేసిన అనంతరం ఇంట్లో ఉంటున్న కుటుంబ సభ్యుల వివరాలను ప్రత్యేక ఫారంలో పొందుపరుస్తున్నారు.

కొత్త డేటా.. సమాచారం..

కార్డు జారీ కోసం సర్వేబృందాలు సేకరిస్తున్న సమాచారమంతా కొత్త డేటాగా అధికారులు పరిగణిస్తున్నారు. ఆహార భద్రత కార్డులున్న కుటుంబ వివరాలు మాత్రమే ప్రభుత్వం వద్ద ఉన్నాయి. పదేళ్లలో అనూహ్యంగా వచ్చిన మార్పులు, పెరిగిన కుటుంబాలు, పట్టణ ప్రాంతాల్లో కిరాయి ఇళ్లలో ఉంటున్న కుటుంబాల వివరాలన్నీ డిజిటల్ కార్డు సర్వేలోకి వస్తున్నాయి. రేషన్ కార్డు తరహాలో కుటుంబ సభ్యులంతా కలిసి ఒక ఫొటో తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు. వారు అంగీకరించని పక్షంలో సరేనంటూ అధికారులు చెబుతున్నారు.

టీ 20 మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు

● 12న భారత్-బంగ్లా మ్యాచ్

● నేటి నుంచి టికెట్ల విక్రయం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీపీ

ఉప్పల్, న్యూస్‌టుడే: ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో టీ20 క్రికెట్ మ్యాచ్ జరగనుంది. ఈనెల 12న భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగే మ్యాచ్‌కు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. క్రికెట్ స్టేడియంలో శుక్రవారం భద్రత, ఇతర సౌకర్యాలపై వివిధ విభాగాల అధికారులతో రాచకొండ సీపీ సుధీర్‌బాబు సమీక్ష నిర్వహించారు. అనంతరం హైదరాబాద్ క్రికెట్ సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు దల్జీత్‌సింగ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు.

కట్టుదిట్టమైన భద్రత:సీపీ ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్టుగా సీపీ సుధీర్‌బాబు తెలిపారు. టికెట్ల విషయంలోనూ ఎలాంటి గందరగోళం జరగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. పారదర్శకంగా టికెట్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. బ్లాక్‌లోనూ, నకిలీ టికెట్లను అమ్మేవారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్టేడియం లోపల, బయట సీసీటీవీలను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు.

టికెట్ల ధరలు రూ.750-15వేల వరకు.. టీ20 క్రికెట్ మ్యాచ్ టికెట్లను కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే విక్రయించనున్నట్టుగా హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు తెలిపారు. పేటీఎం ఇన్‌సైడర్ వెబ్‌సైట్/అప్‌లో శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు టికెట్ల విక్రయం ఆన్‌లైన్‌లో ప్రారంభం అవుతుందన్నారు. ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకున్న వారు ఈనెల 8 నుంచి 12 వరకు జింఖానా మైదానంలో పొందే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. టికెట్ల ధరలు రూ.750 నుంచి రూ.15వేల మధ్య ఉన్నాయన్నారు.

రవాణా శాఖకు రాబడి దండి

● అత్యధిక ఆదాయం మహానగరం నుంచే..

● ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లా నుంచి రూ.2092 కోట్లు




ఈనాడు, హైదరాబాద్: మహానగరం పరిధిలోని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, జిల్లాల ద్వారా రవాణాశాఖకు కాసుల పంట పండింది. వివిధ పన్నులు, ఇతర ఛార్జీల రూపంలో గత ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు దాదాపు రూ.2092 కోట్లు ఆదాయం సమకూరింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల పరిధిలోని మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాలను కలుపుకొని రూ.1436 కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉప రవాణా శాఖ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ వెల్లడించారు. మొత్తం రాష్ట్ర ఆదాయం రూ.3195 కోట్లు రాగా... అందులో ఉమ్మడి రంగారెడ్డి నుంచి 45 శాతం సమకూరిందన్నారు. మొత్తం రంగారెడ్డి జిల్లా వార్షిక ఆదాయం రూ.1792 కోట్ల లక్ష్యాన్ని సులువుగా అధిగమిస్తామని చెప్పారు. ఇప్పటివరకు రంగారెడ్డి జిల్లా నుంచి రూ.802 కోట్లు, మేడ్చల్-మల్కాజిగిరి నుంచి రూ.595కోట్లు, వికారాబాద్ నుంచి రూ.39 కోట్లు రాబడి వచ్చింది. హైదరాబాద్ జిల్లా సైతం ఆర్టీఏకు కాసుల వర్షం కురిపించింది. గడిచిన ఆరు నెలల్లో వివిధ రకాలుగా రూ.656.03 కోట్లు సమకూరింది. ఇందులో సింహభాగం జీవితకాలపు పన్ను కింద రూ.531.62 కోట్లు వచ్చాయని జేటీసీ రమేష్ తెలిపారు. ఆర్థిక సంవత్సర లక్ష్యాన్ని సులువుగా అధిగమిస్తాయని పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జీవితకాలపు పన్ను కింద ఏకంగా రూ.1120 కోట్లు సమకూరింది.

ఆదాయం ఇలా.. (రూ.కోట్లలో)

కేటగిరి	రంగారెడ్డి	హైదరాబాద్
త్రైమాసిక పన్ను	161	38.17
జీవితకాలపు పన్ను	1120	531.62
వివిధ ఫీజులు	92	51.38
సర్వీస్ ఛార్జెస్	21	12.43
హరిత పన్నులు	10	7.91
తనిఖీల రుసుములు	32	14.52
మొత్తం	1436	656.03

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట



పూజల్లో పాల్గొన్న భక్తులు, ఆలయ ప్రతినిధులు

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని రెడ్ వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కనుల పండువగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శుక్రవారం శ్రీవారికి క్షీరాభిషేకం, కల్యాణ మహోత్సవం, అన్న ప్రసాద వితరణ, శేష వాహనంపై తిరువీధి ఉత్సవం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్దసంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సైదాబాద్: నిర్వహణ పనుల దృష్ట్యా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని అస్మాన్‌గఢ్ (సీఈ-8) … ఒక ప్రకటనలో తెలిపారు. ఉ. 10 గంటల నుంచి 11.30 వరకు.. ఛావునీ, 82 బస్టాప్, బాగే జహరా, యాకుత్‌పురా నాలా పరిసరాలు, ఫైర్ స్టేషన్, ఆర్య సమాజ్, అమీర్ ఫాతిమా మసీదు, రామాలయం టెంపుల్, అక్బర్‌బాగ్ క్రాస్‌రోడ్, దయానంద్‌నగర్. ● మ.3 నుంచి సా. 4.30 వరకు.. అక్బర్‌బాగ్, పల్టన్ చౌరస్తా, దయానంద్‌నగర్, ఆనంద్‌నగర్, మలక్‌పేట పరిసరాలు. **సరూర్‌నగర్:** భవ్య ఆస్పత్రి, ఫణిగిరి కాలనీ 11 కేవీ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి 11:30 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డీఈ రామ్‌కృష్ణ తెలిపారు. ● పెద్దఅంబర్‌పేట్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిలిపివేస్తున్నారు. ● మోర్, విజయపురి కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు అంతరాయం ఉంటుంది.

కుటుంబ డిజిటల్ కార్డు సర్వే ప్రారంభం

అక్బర్‌బాగ్: కుటుంబ డిజిటల్ కార్డు వివరాల నమోదు ప్రక్రియ మలక్‌పేట నియోజకవర్గంలోని ఓల్డ్ మలక్‌పేటలో శుక్రవారం ప్రారంభమైంది. ప్రయోగాత్మకంగా ఇందుకు వాహెద్ నగర్ కాలనీని ఎంపిక చేశారు. ఇక్కడ ఉంటున్న కుటుంబాల వివరాలు సేకరించేందుకు అధికారుల బృందాలు ఇంటింటికి వెళుతున్నాయి. ఒక్కో బృందం ప్రతిరోజు 40 ఇళ్లను సందర్శించి కుటుంబ సభ్యుల సమాచారం నమోదు చేయాల్సి ఉందని మలక్‌పేట సర్కిల్-6 ఉప కమిషనర్ జయంత్ తెలిపారు. సర్వేలో ఆయా కుటుంబాల్లో జననం, మరణాలు, కొత్తగా వివాహమైన వారు, ఇల్లు మారిన వారు, విదేశాల్లో స్థిరపడిన వారు తదితర సమాచారం సేకరిస్తున్నారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి కార్డులు మంజూరు చేయనున్నట్లు ఉప కమిషనర్ పేర్కొన్నారు.

వరద నిలిచి.. మురుగైంది!



హయత్‌నగర్-తొర్రూరు మార్గంలోని ఓ కల్వర్టు వద్ద వాననీరు నిలిచి ఇలా మురికి కూపంగా మారింది. పరిసరాల్లోని వారు చెత్తాచెదారం అందులో పారబోస్తున్నారు. దోమలు విజృంభిస్తున్నాయని త్వరిత గతిన తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొరవడిన ట్రాఫిక్ వ్యూహం..

రాకపోకలకు నరకం

రేడియల్ రోడ్డు నిర్మాణ పనుల వేళ పోలీసుల నిర్లక్ష్యంతో వాహనదారులకు కష్టాలు

బండ్లగూడ, న్యూస్‌టుడే: వాహన రాకపోకల నియంత్రణకు పోలీసులు తగిన ప్రణాళిక అమలు చేయకపోవడంతో.. రేడియల్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ట్రాఫిక్ ఇక్కట్లు వాహనదారుల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. నాగోల్ నుంచి బండ్లగూడ మీదుగా ఓఆర్ఆర్ వరకు రేడియల్ మార్గం ఉంది. ఇందులో జీహెచ్ఎంసీ పరిధిలోని 2.5 కిలోమీటర్ల మేర పునర్నిర్మాణం చేపట్టారు. ఈ క్రమంలో దారిలో నీరు నిలిచే ప్రాంతాల్లో బీటీ స్థానంలో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. పనుల నిమిత్తం బల్దియా అధికారులు ట్రాఫిక్ పోలీసుల అనుమతులు తీసుకున్నారు. వారి సూచనల మేరకు రోడ్డుకు ఒక వైపు పనులు చేపడుతుండగా.. మరో వైపు రాకపోకలు సాగుతున్నాయి. దీంతో ఇరుకుగా ఉన్న దారిలో భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు సమస్య తలెత్తుతోంది. పైగా రోడ్డు గుంతలమయంగా ఉండటంతో కొన్ని ప్రాంతాల్లో రాకపోకలు నరకప్రాయంగా మారాయి. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గంలో కొన్నిసార్లు క్యూరింగ్ పూర్తికాకముందే కొత్త సీసీ రోడ్డుపైనా భారీ వాహనాలను అనుమతిస్తున్నారు. దీంతో కుంగిపోయే ప్రమాదముంది.

అవగాహన లేక వస్తున్నారు: బండ్లగూడ నుంచి తాజా హోటల్ వరకు సాగుతున్న పనులపై వాహనదారులకు అవగాహన లేక ఇటుగా వచ్చి ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్నారు. పోలీసులు నాగోల్ వద్దే సూచిక ఏర్పాటు చేసి వాహనాలు మళ్లిస్తే మేలు. అప్పుడు విజయవాడ, వరంగల్ హైవే వైపు పోయే వారు ఎల్బీనగర్, ఉప్పల్ మీదగా వెళ్తారు. దీంతో కొంత వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.



ఆనంద్‌నగర్ చౌరస్తాలో బారులు తీరిన వాహనాలు



క్యూరింగ్ పూర్తికాకముందే భారీ వాహనాల రాకపోకలు

సెలవులు ముగిసేలోపు పూర్తి చేయిస్తాం

– అరుణాయాదవ్, నాగోల్ కార్పొరేటర్

వాహనాల నియంత్రణ, మళ్లింపుల అంశం ట్రాఫిక్ అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకోమని కోరతాను. పనులు వేగంగా చేయమని గుత్తేదారు వెంటపడుతూనే ఉన్నాను. దసరా సెలవలు ముగిసేలోగా పూర్తి చేయిస్తాం.

ఇలా చేస్తే మేలు...

రేడియల్ రోడ్డు వైపు ఉన్న రాజీవ్ స్వగృహ గేటునూ తెరిపించి సముదాయం లోపల నుంచి వాహనాలను డీ మార్టు వైపు మళ్లించవచ్చు.

ఆనంద్‌నగర్ చౌరస్తా వద్ద ఐదు రోజులుగా ఒక వైపు నిర్మాణ పనులు కేవలం రాత్రివేళల్లోనే చేస్తున్నారు. వాహనదారులు రెండో వైపు రాకపోకలు సాగిస్తూ ఎలాగూ ఇబ్బందులు పడుతున్నందున పగలూ కొనసాగించి త్వరగా ముగించాలి.

నిర్మాణం సాగుతున్న రోడ్డు పక్కన ఉన్న కాలనీల అంతర్గత మార్గాలనూ వినియోగించుకునేలా పోలీసులు చర్యలు తీసుకోవాలి. కనీసం బైకులు, కార్లను మళ్లించాలి. అప్పుడు భారీ వాహనాలు రేడియల్ రోడ్డుపై కొంత సులువుగా రాకపోకలు సాగించవచ్చు.

బండ్లగూడ చెరువు కట్టకింద ఉన్న రోడ్డునూ ఉపయోగించుకోవాలి. ఇందుకు ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేసుకున్న గేటును తొలగిస్తే వాహనాలు నేరుగా బండ్లగూడ చౌరస్తాకు వెళ్లవచ్చు. ఇదే కట్ట నుంచి సాయినగర్ మీదుగా అల్కాపురికీ పోవచ్చు. పత్తుల్లాగూడ కొత్తరోడ్డుకు ట్రాఫిక్‌ను మళ్లిస్తే డీఆర్ఎఫ్ కేంద్రం, జైపురికాలనీ మీదుగా నాగోల్ చేరుకోవచ్చు.

ఓఆర్ఆర్ నుంచి వచ్చే ట్రాఫిక్ ఇటు రాకుండా ఇందు అరణ్య వద్ద ఉన్న జీఎస్ఐ గేటు నుంచి మన్సూరాబాద్ వైపు మళ్లించాలి. ఇందుకు పోలీసులు జీఎస్ఐ అధికారుల అనుమతి తీసుకుంటే చాలా వరకు ఉపశమనం కలుగుతుంది.

నగరంలోకి భారీ వాహనాల రాకపోకల ప్రవేశంపై నిషేధం ఉన్న సమయాల్లోనూ పోలీసుల కళ్లముందే తిరుగుతున్నాయి. కనీసం ఈ రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకైనా ఆ నిబంధనను అమలు చేయడం అవసరం.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్:	76759 19030
మలక్‌పేట:	80085 73284
హయత్‌నగర్:	98336 64897
కర్మన్‌ఘాట్:	94400 32872
బండ్లగూడ:	96034 78579
మూసారాంబాగ్:	79933 00559

న్యూస్‌టుడే, అక్బర్‌బాగ్

? మలక్‌పేట్‌లోని మహబూబ్ మాన్షన్ మార్కెట్లో పలుచోట్ల చెత్త కుప్పలు పేరుకుపోయాయి. రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడుతున్నాం. –వినోద్‌కుమార్, వ్యాపారి

✓ గుత్తేదారుకు చెప్పి చెత్త కుప్పలు తొలగిస్తాం. – దామోదర్, మార్కెట్ ఉన్నత శ్రేణి అధికారి

దసరాకు ప్రత్యేక బస్సులు

కంచన్‌బాగ్, న్యూస్‌టుడే: దసరా పండగ సందర్భంగా పలు ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక బస్సులు ఈ నెల 5 నుంచి 12 వరకు నడిపించనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ హయత్‌నగర్ డివిజన్ డిప్యూటీ రీజినల్ మేనేజర్(ఆపరేషన్స్) వి.సుచరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంజీబీఎస్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, సంతోష్‌నగర్, ఉప్పల్ నుంచి విజయవాడ, కోదాడ, సూర్యాపేట, నల్గొండ, మిర్యాలగూడ, ఖమ్మం, ఆమన్‌గల్, కల్వకుర్తి, చింతపల్లి, మాల్, వరంగల్, హన్మకొండ, భువనగిరి తదితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని వివరించారు. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

ఎల్బీనగర్: ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు స్థలాల్ని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, అధికారులు శుక్రవారం పరిశీలించారు. పెద్ద చెరువు వద్ద, చంద్రపురి కాలనీలో స్థలాలను ఎంపిక చేసి రూ.31 లక్షలతో జిమ్ పరికరాలు అమర్చనున్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు మహిళలు సైతం వ్యాయామాలు చేసుకోవడానికి వీలుగా పరికరాలను ఏర్పాటు చేస్తామని కార్పొరేటర్ వివరించారు. జీహెచ్ఎంసీ ఏఈ స్వప్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు ఘన నివాళి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: మాదిగ అమరవీరుల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణను సాధ్యం చేసిందని పలువురు ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు అన్నారు. ఎల్బీనగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర మహనీయులకు, అమర వీరులకు ఘనంగా నివాళి అర్పించారు. దళిత ఐకాస ఛైర్మన్ ఈదుల పరుశురాం మాదిగ, రిజర్వేషన్ పోరాట సంఘం అధ్యక్షులు వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నిరుపేదల మేలుకే గురుకుల విద్యాలయాలు



డా. వర్షిణికి మొక్క అందిస్తున్న అధికారిణి నిర్మల

మూసారాంబాగ్, న్యూస్‌టుడే: గురుకుల విద్యాలయాలను ఇతర సంస్థలతో పోల్చుకోకూడదని, ఉన్నత ఆశయాలు, మెరుగైన ఆలోచనలతో నిరుపేదల కోసం ఏర్పడ్డాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి డా.అలుగు వర్షిణి అన్నారు. నూతన గురుకుల అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం చైతన్యపురి గురుకుల మహిళా న్యాయ కళాశాలలో ఏర్పాటు చేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. చిన్ననాటి గురువులను గుర్తు చేసుకొని చక్కటి బోధన అందించాలని, విధివిధానాలు తప్పక ఆచరించాలని పేర్కొన్నారు. విద్యార్థులను తమ పిల్లలుగా భావించి నేర్పించాల్సిన అన్ని అంశాలను తెలియజేయాలని వివరించారు. సంస్థ సంయుక్త కార్యదర్శులు అనంతలక్ష్మి, సక్రునాయక్, నిర్మల, కళాశాల ప్రిన్సిపల్ డా. మానస, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

గరీబోళ్లను పండగకు దూరం చేసిన ప్రభుత్వం: ఎంపీ

నాగోలు: చైతన్యపురి డివిజన్‌లోని మూసీ పరీవాహక ప్రాంతాలైన న్యూమారుతీనగర్, గణేష్‌నగర్, ఫణిగిరి కాలనీ, వినాయక్‌నగర్, కొత్తపేట డివిజన్ సత్యానగర్‌లోని బాధితులను ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం పరామర్శించారు. గరీబోళ్లను పండగ చేసుకోనీయకుండా చేసిన రేవంత్‌రెడ్డికి భయం పట్టుకుందని.. అందుకే మంత్రులు అవాకులు, చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. కూల్చివేతల విషయమై భయభ్రాంతులకు గురై అస్వస్థతతో ఆస్పత్రిలో చేరిన వినాయక్‌నగర్ కాలనీవాసి లక్ష్మమ్మను ఫోనులో పరామర్శించారు. ఇటీవల ఆత్మహత్యాయత్నం చేసిన మహేష్‌ను ధైర్యంగా ఉండాలని సూచించారు. తుది వరకు బాధితుల పక్షాన పోరాడతానని.. అందరూ ఐక్యంగా ఉండాలని పేర్కొన్నారు. భాజపా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ నర్సింహగుప్తా పాల్గొన్నారు.



మూసీ బాధితులతో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

అయిదు తరాల ఆత్మీయ సమ్మేళనం



వనస్థలిపురం, న్యూస్‌టుడే: అయిదు తరాల ఆత్మీయ సమ్మేళనం అందరినీ ఆశ్చర్యపరిచింది. దాదాపు 110 మంది కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి సందడి చేశారు. ఓరుగంటి రామనర్సయ్య, జగ్గమ్మ దంపతుల కుటుంబ సభ్యులు ఇటీవల ఓ ఫంక్షన్ హాల్‌లో కలిసి పండగ చేసుకున్నారు. ప్రస్తుత తరాలకు బంధాలు, బంధుత్వాలు, ప్రేమ, ఆప్యాయతల గురించి తెలియజేసేలా కార్యక్రమం నిర్వహించారు. వీరిలో ఏడాది వయసున్న పిల్లల నుంచి 88 ఏళ్ల వయసున్న వాళ్లున్నారు.

ఉద్యోగం పేరిట సైబర్ మోసం

నాగోలు, న్యూస్‌టుడే: పార్ట్‌టైం ఉద్యోగ అవకాశం కోసం నౌకరీ యాప్‌లో తన ప్రొఫైల్‌ను పోస్టుచేసిన యువతి సైబర్ నేరగాడి మాటలు నమ్మి రూ.1.43 లక్షలు పోగొట్టుకుంది. ఎల్బీనగర్ ఠాణా పోలీసుల కథనం ప్రకారం... ఎల్బీనగర్‌లో నివసించే ఓ ఫార్మసీ విద్యార్థిని సెప్టెంబరు నెల మూడోవారంలో నౌకరీ యాప్‌లో తన ప్రొఫైల్‌ను పోస్టుచేసింది. అదే రోజు ఓ గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. జీతం జమకు బ్యాంకు ఖాతా వివరాలు అవసరమని చెప్పడంతో ఆమె చెప్పేసింది. ఖాతాలో పెద్ద మొత్తం నగదు నిల్వ చూపితేనే ఉద్యోగం ఖాయమవుతుందనడంతో తల్లి ఖాతా నుంచి సొమ్మును తన ఖాతాకు బదిలీ చేయించుకుంది. ఆ సొమ్మును గుర్తుతెలియని వ్యక్తి కోరిన విధంగా అతడు చెప్పిన ఖాతాకు బదలాయించింది. 13 లావాదేవీల ద్వారా రూ.1,43,500 పంపాక.. అవతలి వ్యక్తి మోసం చేశాడని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది.

యువతిని మోసగించిన యువకుడిపై కేసు

నాగోలు, న్యూస్‌టుడే: పెళ్లి పేరిట ఓ యువతిని నమ్మించి మోసం చేసిన యువకుడిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... ఆల్వాల్‌కు చెందిన సాయికుమార్(26) నాగోలులోని ఓ హోటల్‌లో బౌన్సర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడే సీనియర్ కెప్టెన్‌గా ఉన్న యువతిని ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి లోబరచుకున్నాడు. గత ఏప్రిల్‌లో ఆమెతో నిశ్చితార్థం సైతం చేసుకున్నాడు. పెళ్లి విషయం మాత్రం వాయిదా వేయసాగాడు. నిలదీస్తే ఆమెను తీవ్రంగా కొట్టి పెళ్లి చేసుకోను పొమ్మన్నాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించాలి

నాగోలు, న్యూస్‌టుడే: నగరంలో వేలాది మంది పేదలతో గుడిసెలు వేయించి.. వారి సొంతింటి కోసం పోరాడిన తెలంగాణ తొలి, మలి దశ పోరాట యోధుడు.. సీడబ్ల్యూసీ సభ్యుడు జి.వెంకటస్వామి జయంతిని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించాలని తెలంగాణ మాల సంఘాల ఐకాస ఛైర్మన్ చెన్నయ్య ఓ ప్రకటనలో కోరారు. దిల్‌సుఖ్‌నగర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ట్యాంక్‌బండ్ వద్దనున్న కాకా విగ్రహంతోపాటు రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంలోనూ ఆయన అభిమానులు హాజరై నివాళులు అర్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఐకాస వర్కింగ్ ఛైర్మన్ బాల కిషన్, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు, గోపోజు రమేష్ పాల్గొన్నారు.



దిల్‌సుఖ్‌నగర్ ఆద్య కళాశాలలో..



రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో...

నృత్యాల జోరు.. సంబరాల్లో హుషారు

ఎల్బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలు కోలాహలంగా కొనసాగాయి. వివిధ విద్యాసంస్థల్లోనూ నిర్వహించిన సంబరాల్లో విద్యార్థినులు ఆటపాటలతో సందడి చేశారు.





దిల్‌సుఖ్‌నగర్ ప్రగతి మహిళా కళాశాలలో..



మలక్‌పేట ప్రభుత్వ బాలికల కాలేజీలో..



హయత్‌నగర్ పోలీసు ఠాణాలో సిబ్బంది

ఎమ్మెల్యేను కలిసిన కాలనీ కార్యవర్గం

బండ్లగూడ: నాగోల్ డివిజన్ బండ్లగూడ సమీపంలోని శ్రావణశ్రీ ఎన్‌క్లేవ్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిశారు. భారాస డివిజన్ అధ్యక్షులు చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారిని సన్మానించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ముంపు సమస్య పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. నాలా పనులు గుత్తేదారు మధ్యలో ఆపేసినట్లు ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఆయన వెంటనే జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారుతో మాట్లాడారు. కార్మికులు అందుబాటులో లేరని, దసరా తర్వాత పనులు ప్రారంభిస్తారని వారు చెప్పారు.

నూతన కార్యవర్గం: అధ్యక్షుడిగా బి.వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఎస్.పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.సునీల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎస్.కిషన్, కోశాధికారిగా కె.సుధాకర్‌రెడ్డి నియమితులయ్యారు.




ఎల్బీనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి. – న్యూస్‌టుడే, ఎల్బీనగర్



మన్సూరాబాద్ శ్రీసాయినగర్ దుర్గా అమ్మవారి ఆలయంలో గాయత్రీమాతగా...



కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ ఆలయంలో గాయత్రీదేవిగా..




ఎన్జీవోస్ కాలనీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో బాలాత్రిపుర సుందరి..



పల్టన్‌లోని హరిహర క్షేత్రంలో మహాలక్ష్మీదేవి రూపంలో




గాయత్రీదేవి అలంకరణలో ఆర్కేపురంలోని కుర్తాళం ప్రత్యంగిరా అమ్మవారు



హయత్‌నగర్ శ్రీనివాస కాలనీలో..

గాయత్రీమాత దర్శనం పులకించిన భక్తజనం

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఎక్కువ చోట్ల గాయత్రీమాతగా అమ్మవారు దర్శనమిచ్చారు.



గాయత్రీదేవిగా కొలువైన కొత్తపేటలోని ప్రసన్న మహాకాళి



కొత్తపేట అష్టలక్ష్మి అమ్మవారికి సూర్యప్రభ వాహన సేవ



ఆలయంలో చండీహోమం నిర్వహిస్తున్న పండితులు



గజలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన ఉజ్జయిని మహాకాళి

ఉజ్జయిని.. వరప్రదాయిని

బన్సీలాల్‌పేట్, రాణిగంజ్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం గజలక్ష్మీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈఓ జి.మనోహర్ రెడ్డి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మహామండపంలో విద్యాపండితులు వేణుమాధవ శర్మ నేతృత్వంలో చండీహోమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

పెద్దమ్మతల్లి.. భక్తుల కల్పవల్లి



జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు పెద్దమ్మతల్లి గజలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. కమలం మీద పద్మాసన భంగిమలో కూర్చొని ఉన్న అమ్మవారు ఒక చేతిలో కమలాలను పట్టుకొని ఉండగా మిగిలినవి అభయహస్తం, వరదముద్ర చేతులుగా దర్శనమిచ్చాయి. చుట్టూ ఉన్న ఏనుగులు తొండాలతో నీటిని చల్లుతుండగా గులాబీ రంగు చీరలో అమ్మవారు భక్తులకు సాక్షాత్కరించారు. భక్తులు ఉదయం నుంచే పెద్దఎత్తున తరలివచ్చారు. వేడుకల్లో భాగంగా ఆలయ వ్యవస్థాపక సభ్యుడు విష్ణువర్ధన్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. వారాంతం కావడంతో ఆలయ దారుల్లో ట్రాఫిక్ సమస్యలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఆలయంలో అమ్మవారిని రోజూ ఉదయం నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు భక్తులు దర్శించుకోవచ్చు. ఆలయంలో మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ నిర్వహించారు.

ఎల్లమ్మ దర్శనం.. ఎల్లెడలా పరవశం




మహాలక్ష్మీదేవి అలంకరణలో



ఎల్లమ్మ దేవస్థానంలో జరిగిన సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ రకాల పూజల్లో ప్రముఖులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

● బల్కంపేట ఎల్లమ్మ మహాలక్ష్మీదేవి అలంకరణలో శుక్రవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మూలవిరాట్‌ను పలువురు భక్తులు తీసుకొచ్చిన రూ.51 లక్షల విలువైన నోట్లతో అలంకరించారు. దేవస్థానంలో సామూహిక లక్ష్మీ కుంకుమార్చన నిర్వహించారు.



రూ.51 లక్షలతో అలంకరించిన ఎల్లమ్మ మూలవిరాట్

నాలుగు గంటలు.. నరకం

మెహిదీపట్నం-అత్తాపూర్ మార్గంలో ట్రాఫిక్ జాం

ఆసిఫ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రధాన రహదారిలో దారి పొడవునా ఇసుక లారీలు, నిబంధనకు విరుద్ధంగా సాయంత్రానికి వరుసకట్టే ప్రయివేటు బస్సులు.. అకస్మాత్తుగా మొదలైన వర్షంతో సమస్య తీవ్రంగా మారింది. అరకిలోమీటరు దూరం ప్రయాణించేందుకు 2 గంటల సమయం పట్టింది. ఇదీ శుక్రవారం సాయంత్రం మెహిదీపట్నం- అత్తాపూర్ మార్గంలో వాహనదారులు నరకం చవిచూశారు. నగరంలో ట్రాఫిక్ పోలీసులు నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. కీలక సమయంలో హోంగార్డులపై నిర్వహణ భారం వదిలేసిన ఫలితం తీవ్ర ప్రభావం చూపింది. మెహిదీపట్నం నుంచి శంషాబాద్, పటాన్‌చెరు వైపు వెళ్లే ప్రధాన మార్గంలో సాధారణ సమయంలోనే మాసబ్‌ట్యాంక్ నుంచి రేతిబౌలి వరకూ రాకపోకలు సాగించటం ఇబ్బందిగా ఉంటోంది. శుక్రవారం సాయంత్రం వర్షం పడటంతో పిల్లర్ నంబరు 101 వద్ద వరద చేరింది. రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో కావటంతో గమ్యం చేరేందుకు వాహనదారులు గల్లీలోకి వాహనాలను మళ్లించారు.

దాంతో ఆసిఫ్‌నగర్, గుడిమల్కాపూర్, టోలిచౌకి, రేతిబౌలి, లంగర్‌హౌస్ ప్రాంతాల్లోని వీధులన్నీ కిక్కిరిసిపోయాయి. మెహిదీపట్నం నుంచి శంషాబాద్ వైపు వెళ్లేందుకు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవేపై నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలను అనుమతించటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రేతిబౌలి నుంచి పిల్లర్ నంబరు 80 వరకూ ప్రయివేటు బస్సులు, హోటళ్లు, ఫుట్‌పాత్ మార్గాల వెంబడి కార్లు, ద్విచక్రవాహనాలు నిలపటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రరూపం దాల్చింది.



భక్తితో కొలిచి.. నిమజ్జనంతో నిర్జీవమై

నిరుపేదల కుటుంబాల్లో విషాదం



రోదిస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

శామీర్‌పేట, న్యూస్‌టుడే: పండగ పూట దేవుడంటే ఇష్టమని గణేశుడిని కొలిచారు.. ఆ దేవుడి నిమజ్జనమే వారి పాలిట మృత్యు పాశం అవుతుందని ఊహించలేదు. ఆటవిడుపు కాస్త ఆ ముగ్గురు చిన్నారుల ఇంట పండగపూట శుక్రవారం విషాదం నింపింది. ఆ కుటుంబాల్లో ఒక్కొక్కరిది ఓ వ్యథ.. గ్రామానికి చెందిన వారు ఒకరైతే మరో రెండు కుటుంబాలు పొట్ట చేతపట్టుకుని బతుకు దెరువుకు వలస వచ్చారు.

● మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఘన్‌పూర్ గ్రామానికి చెందిన ఆవుల అలియాస్ వీరబోయిన స్వామి-శోభ దంపతులు 15ఏళ్ల క్రితం కొల్తూరు గ్రామానికి వచ్చారు. ఈ దంపతులకు ఇద్దరు ఆడపిల్లలు, ఓ కుమారుడు. 2021లో స్వామి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. పిల్లల పోషణ భారమంతా శోభ మోస్తోంది. ఒక్కగానొక్క కుమారుడు మనోజ్(9) చనిపోవడంతో కన్నీరుమున్నీరు అవుతోంది.

● కటికెలహుస్సేన్-సంగీత దంపతులు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రం. వీరు కొల్తూరుకు వలస వచ్చారు. అద్దె ఇంట్లోనే ఉంటూ ఇద్దరు కుమారులను పోషించుకుంటున్నారు. పెద్ద కుమారుడు మణికంఠ(13) చెరువులో పడి మృతి చెందడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోతోంది. ● కొల్తూరు గ్రామానికి చెందిన సలెంద్రికనకరాజు యాదవ్-లావణ్య దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వీరిలో చిన్నవాడైన హర్షవర్ధన్‌యాదవ్(11) పండగపూట చెరువులో పడి చనిపోవడంతో జీర్ణించుకోలేకపోతున్నారు.

మున్నేరులో రసాయన వ్యర్థాలను కలిపే యత్నం

లారీని అడ్డుకున్న స్థానికులు

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: హైదరాబాద్ పరిధిలోని పలు రసాయన పరిశ్రమల నుంచి సేకరించిన వ్యర్థాలను లారీ ట్యాంకర్‌లో తీసుకొచ్చి మున్నేరులో కలిపేందుకు యత్నిస్తుండగా స్థానికులు అడ్డుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఖమ్మం గ్రామీణ మండలం గుదిమళ్ల పంచాయతీ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. మున్నేరులో వ్యర్థాలను పోసేందుకు ఓ ట్యాంకర్ రాగా దాన్ని స్థానికులు అనుసరించి అడ్డుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్యాంకర్‌ను ఠాణాకు తీసుకెళ్లేందుకు యత్నించగా స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో ఇలా రసాయన వ్యర్థాలతో వచ్చిన వాహనాన్ని పట్టుకుని అప్పగిస్తే వెంటనే వదిలేశారని, అవే ట్యాంకర్లు మళ్లీ వస్తున్నాయని ఆరోపించారు. కలెక్టర్ కార్యాలయానికి తీసుకెళ్లాలని పట్టుబట్టారు. చివరకు ట్యాంకర్‌ను ఠాణాకు తరలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌కు చెందిన లారీ డ్రైవర్ కృష్ణ, యజమాని మధుసూదన్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

పదిలో నాలుగు కంపెనీలు ఇక్కడే

ఐటీ, ఫార్మాలకు మించి ఉపాధి కల్పిస్తున్న ఎంఎస్ఎంఈ రంగం



ఈనాడు, హైదరాబాద్ : హైదరాబాద్ అనగానే ఐటీ, ఫార్మా రంగాలే గుర్తుకొస్తాయి. ఈ రెండింటికి మించిన ఉపాధి కల్పిస్తున్న మరో రంగమే సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈలు). తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈలలో 40 శాతం రాజధాని పరిధిలోని 3 జిల్లాల్లోనే ఉన్నాయి. గుండుసూదులు మొదలు క్షిపణులు, రాకెట్లలో ఉపయోగించే విడిభాగాల వరకు నగరంలోనే ఉత్పత్తి అవుతాయి. డీఆర్‌డీవో చేపట్టే ప్రయోగాల్లో ఉపయోగించే పరికరాలను రూపొందించే సంస్థలే 2వేల దాకా ఉంటాయి. కేంద్రం తీసుకొచ్చిన ఉద్యమ్ రిజిస్ట్రేషన్‌లో తెలంగాణ నుంచి 8.93 లక్షల ఎంఎస్ఎంఈలు నమోదైతే.. నగరంలోని మూడు జిల్లాల్లోనే 3.58 లక్షలు ఉన్నాయి. సేవల రంగం, ఆహార ప్రాసెసింగ్, ఇంజినీరింగ్, వస్త్ర, ఆటో కంపోనెంట్స్, ఆరోగ్య, జీవశాస్త్రాలు, ప్లాస్టిక్, పాలిమర్స్, ఎలక్ట్రానిక్స్, ఐటీ హార్డ్‌వేర్, ఆభరణాల వరకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో తయారు చేస్తుండటంతో లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారు.

మహిళలే ఔత్సాహికవేత్తలుగా..

ఎంఎస్ఎంఈ రంగంలో మహిళా ఔత్సాహికవేత్తలు పెరుగుతున్నారు. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది మహిళల్లో ఒకరు ఎంఎస్ఎంఈ సంస్థను నడుపుతున్నారు. 58,644 మంది మహిళా ఔత్సాహికవేత్తలు వేర్వేరు రంగాల్లో సంస్థలను ఏర్పాటు చేసి రూ.వేల కోట్ల వ్యాపారం చేస్తున్నారు. మహిళల పేరుతోనే పారిశ్రామిక వాడలు ఉన్నాయి. వీరి భాగస్వామ్యం మరింత పెంచేదిశగా సర్కారు చొరవ చూపుతోంది.

ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రకారం ఎంఎస్ఎంఈలు

తెలంగాణ వ్యాప్తంగా **8,93,790**

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో **3,58,563**

తెలంగాణలో నగరం వాటా **40%**

మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఎంఎస్ఎంఈలు **25,000** (ఉత్పత్తి, సేవల రంగంలో)

గృహిణులకు శిక్షణతో...

ఎంఎస్ఎంఈలలో చాలా మార్పులొస్తున్నాయి. అందుకు తగ్గ నైపుణ్యం కలిగిన మానవవనరుల కొరత ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇంతకుముందు పనిలో చేరాక నైపుణ్యాలు అలవర్చుకున్న వారే అధికం. ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి సాంకేతికతల నేపథ్యంలో అందుకు తగ్గ నైపుణ్యాలు అవసరం అంటున్నాయి పరిశ్రమలు. కొత్తగా తెచ్చిన పాలసీతో నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. పట్టణాల్లో మిగతా వర్గాలతో పోలిస్తే మహిళలకు ఎంఎస్ఎంఈలు అనుకున్న స్థాయిలో పనిని కల్పించలేకపోయాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ వర్గం లక్ష్యంగా నైపుణ్యాలు నేర్పిస్తే ఎంఎస్ఎంఈ రంగం మరింతగా విస్తరించేందుకు అవకాశం ఉంటుందంటున్నారు.

జంతువులతో వచ్చే వైరస్‌లే తీవ్ర ప్రమాదకరం

'ఈనాడు'తో ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ రంగారెడ్డి బుర్రి



ఈనాడు, హైదరాబాద్: "భవిష్యత్తులో జంతువుల ద్వారా వచ్చే వైరస్‌లే ప్రమాదకరంగా పరిణమించనున్నాయి. సాధారణ ఫ్లూ జ్వరాలను తొందరగా తగ్గించుకునేందుకు అపరిమితంగా యాంటీ బయాటిక్స్ మందులు వినియోగించడంతో మన శరీరాలకు యాంటీ బయాటిక్స్ మోతాదు పనిచేయక యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ పెరిగింది. శాశ్వత మహమ్మారిగా మారిన దీన్ని నియంత్రించేందుకు ప్రభుత్వంతో పాటు విశ్వవిద్యాలయాలు, ఫార్మా, వైద్య రంగాల నిపుణులతో కలిసి టాస్క్‌ఫోర్స్ ప్రారంభించనున్నామ"ని ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ బుర్రి రంగారెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో గ్లోబల్ సౌత్ కాన్ఫరెన్స్ సదస్సును నిర్వహిస్తున్న ఆయన 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు. యాంటీ మైక్రోబియల్ కారణంగా గతేడాది ప్రపంచవ్యాప్తంగా యాభై లక్షల మంది మృతిచెందారని తెలిపారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే...

అడవి జంతువులకు వచ్చే జబ్బులు మనుషుల్లోకి ..

అడవి జంతువుల్లో వస్తున్న జబ్బులు వైరస్‌లుగా మారి ఉత్పరివర్తనాలు చెంది మనుషుల శరీరాల్లోకి వెళుతున్నాయి. గబ్బిలాల ద్వారా వచ్చిన వైరసే కొవిడ్... తాజాగా ఎం-పాక్స్, కొద్దినెలల కిందట నిపా వైరస్‌లు ఈ కోవకు చెందినవే. అందుకే అటవీ ప్రాంతాల్లో జంతువుల పరిరక్షణ చాలా కీలకం. భవిష్యత్తులో కొవిడ్-19 తరహా వైరస్‌లు మరిన్ని సోకే ప్రమాదం పొంచిఉందని వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. ఆఫ్రికా దేశాలు, మధ్య ప్రాచ్య దేశాలు, చైనాలో ఈ తరహా వైరస్‌లు పెరుగుతున్నాయని నివేదికలు చెబుతున్నాయి. ఇక మన ఇళ్లలో ఉండే పెంపుడు జంతువుల కారణంగా కూడా వైరస్‌లు సోకే అవకాశాలున్నాయి. అందుకే ముందు జాగ్రత్త చర్యగా వాటికి టీకాలు వేయించాలి. కుక్కలను పెంచుకునేవారు మరిన్ని జాగ్రత్తలు పాటించాలి.

ప్రత్యేక టాస్క్‌ఫోర్స్.. కార్యాచరణ.. శ్వేతపత్రాలు

రోజురోజుకు పెరుగుతున్న యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్సీ తీవ్రతను తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్రాల తరపున చేపట్టిన చర్యలు మరింత ప్రణాళికాబద్ధంగా ఉండేందుకు.. విశ్వవిద్యాలయాల్లోని పరిశోధకులు, వైద్యరంగ నిపుణులు, ఫార్మా సంస్థల ప్రతినిధులతో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేయనున్నాం. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్సీ(ఏఎంఆర్)ను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కార్యాచరణను ఈ టాస్క్‌ఫోర్స్ బృందం ముందుకు తీసుకెళ్లనుంది. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో క్లినిక్‌లు, ఆసుపత్రులు నిర్వహిస్తున్న ప్రైవేటు వైద్యులు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యులకు.. వారి వద్దకు వచ్చే ప్రజలు, రోగులకు అనవసరంగా యాంటీ బయాటిక్స్ మందులు సూచించవద్దని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెళ్లేలా టాస్క్‌ఫోర్స్ బృందం చర్యలు చేపట్టనుంది.

వెలుగుతూ..ఆరిపోతూ!

- పీవీఎన్ఆర్ దారిలో చిమ్మచీకట్లు
- నిర్వహణ పట్టించుకోని హెచ్ఎండీఏ

ఈనాడు, హైదరాబాద్: అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుతో అనుసంధానమైన కీలక రహదారి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే నిర్వహణను మహానగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) గాలికొదిలేసింది. వెలుగుతూ... ఆరిపోతున్న విద్యుత్తు దీపాలతోపాటు... రోడ్డుపై గుంతలతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రహదారి కింద నుంచి కూడా భారీ సంఖ్యలో వాహనాలు ఎయిర్‌పోర్టు ఇతర ప్రాంతాలకు వెళ్లి వస్తుంటాయి. ఫ్లైఓవర్ కింద వైపు దీపాలు అమర్చడం వల్ల ఆ కాంతి నేరుగా రహదారిపై పడి వాహనాల రాకపోకలకు సులువుగా ఉంటోంది. కొంతకాలంగా అవి సక్రమంగా వెలగడం లేదు. రేతిబౌలి జంక్షన్ నుంచి అత్తాపూర్ వరకు.. కొంతసేపు వెలుగుతూ.. మరికొంతసేపు ఆరిపోతున్నాయి.



లైట్లు వెలిగినప్పుడు ఇలా..

వర్షం పడితే జలపాతాలే...

భారీ వర్షం పడితే ఫ్లైఓవర్ కింద నుంచి వెళ్లడం ద్విచక్ర వాహనదారులకు సాహసమే. వంతెనపై నుంచి వరద కిందకు వచ్చేలా ఉన్న వ్యవస్థ పలు ప్రాంతాల్లో దెబ్బతింది. గడ్డిఅన్నారం, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లో ఫ్లైఓవర్ నుంచి వరద జలపాతాన్ని తలపిస్తోంది. కింద నుంచి వెళ్లే వాహనదారులు తడిసి ముద్ద అవుతున్నారు. మొత్తం 11.5 కిలోమీటర్ల రహదారి పక్కన ఇంకుడు గుంతలు నిర్మించి వరదను వాటిలోకి మళ్లిస్తే ఏటా కొన్ని లక్షల లీటర్ల నీటిని భూగర్భంలోకి పంపే అవకాశం ఉంది.

వాన నీరు ఆగడంతో...

ఫ్లైఓవర్‌పైనా పలు ప్రాంతాల్లో గుంతలు దర్శనమిస్తున్నాయి. గడ్డిఅన్నారం వద్ద పైకి వెళ్లే ర్యాంపు మొదట్లో గుంత మాదిరి ఏర్పడి వర్షపు నీరు భారీ ఎత్తున ఆగుతోంది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.

ప్రజారోగ్య పటిష్టతకు టీఎంసీ కృషి భేష్



డా.క్రిస్టినా చోంగ్తూకు జ్ఞాపిక అందజేస్తున్న టీఎంసీ ఛైర్మన్ డా.కె.మహేష్‌కుమార్, డా.జి.శ్రీనివాస్

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ప్రజారోగ్యాన్ని పటిష్టం చేయడంలో తెలంగాణ వైద్య మండలి(టీఎంసీ) చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి డా.క్రిస్టినా చోంగ్తూ పేర్కొన్నారు. కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో అన్ని హంగులతో నూతన భవన సముదాయంలోకి తరలించిన టీఎంసీ కార్యాలయాన్ని కౌన్సిల్ ఛైర్మన్ డా.మహేష్‌కుమార్, వైస్‌ఛైర్మన్ డా.జి.శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా.లాలయ్య, టీవీవీపీ కమిషనర్ డా.అజయ్‌కుమార్ తదితరులతో కలిసి ప్రారంభించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన టీఎంసీ బృందం అనేక సంస్కరణలతో ముందుకు సాగుతుందన్నారు. టీఎంసీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్ మాట్లాడుతూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్న అర్హతలేని(నకిలీ) వైద్యులను కట్టడి చేస్తూ.. వైద్యవిద్యను బలోపేతం చేస్తూ.. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు.

ఉద్యానాల్లో చిన్నారులకు చోటేది?

'కోటి మంది నివసించే రాజధానిలో పిల్లలు ఆడుకునేందుకు సరైన పార్కులు లేవు. చెట్లు, కుర్చీలు, చుట్టూ వాకింగ్ ట్రాక్‌లు మాత్రమే అనే అభిప్రాయానికి అతుక్కుపోయారు. దాన్నుంచి జీహెచ్ఎంసీ బయటపడాలి. చిన్నారుల జీవితంలో ఆటపాటలు భాగం కావాలి. అందుకు బల్దియా బాధ్యత తీసుకోవాలి. ఎకరం, అంతకు మించి విస్తీర్ణమున్న అన్ని పార్కుల్లో పిల్లలు ఆడుకునేందుకు వసతులు ఏర్పాటు చేయాలి.' **- రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి (ఇటీవల ఓ సమావేశంలో అధికారులకు చేసిన దిశానిర్దేశం ఇది.)**

ముఖ్యమంత్రి సూచనలతో పార్కుల అభివృద్ధికి జీహెచ్ఎంసీ పార్కుల విభాగం చర్యలకు శ్రీకారం చుట్టింది. త్వరలోనే క్రీడా వసతులను ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కేపీహెచ్‌బీ రోడ్డు నం.1, యూసఫ్‌గూడ, జూబ్లీహిల్స్ తదితర ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ పార్కు స్థలాలు క్రీడా ప్రాంగణాలుగా మారాయి.

- **అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి**
- **చిన్నారులకు ఆడుకునే వసతులు కల్పించాలని సూచన**



జీహెచ్ఎంసీనే అక్కడ క్రీడా వసతులను అభివృద్ధి చేసి నిర్వహణను ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. అదే అదనుగా కొందరు అధిక రుసుం వసూలు చేస్తున్నారు. ఇటీవల కావూరి హిల్స్ పార్కు స్థలాన్ని కాలనీ సంఘమే ప్రైవేటు వ్యక్తులకు 25ఏళ్లపాటు లీజుకిచ్చిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. లీజుకు తీసుకున్న ప్రైవేటు వ్యక్తి పార్కులో టెన్నిస్, వాలీబాల్, ఇతరత్రా క్రీడా వసతులను అభివృద్ధి చేసి అధిక రుసుములను వసూలు చేయడం ప్రారంభించారు. స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి పార్కును రక్షించింది.

919 కాలనీ పార్కులు..

- బంజారా చెరువు వద్దనున్న ఎమరాల్డ్ మిఠాయి దుకాణం ఎదురుగా త్రిభుజాకారంలో చిన్న పార్కు ఉంటుంది. అందులో మొక్కలు నాటి, రెండు బెంచీలను వేసి జీహెచ్ఎంసీ చేతులు దులిపేసుకుంది. ఖైరతాబాద్ సర్కిల్‌లోని నవీన్‌నగర్ ప్రధాన రహదారిపై చిన్నపాటి త్రిభుజాకార ఖాళీ స్థలం చెత్త కుప్పగా మారింది. ఆనంద్‌నగర్‌కాలనీ, వెంకటరమణకాలనీ, పద్మకాలనీల్లోని పార్కులన్నీ ఉదయం, సాయంత్రం నడకకు ఉపయోగపడుతున్నాయి.
- బంజారాహిల్స్ ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ వద్ద బటర్‌ఫ్లై పార్కుకు ఇటీవలి వరకు ఉదయం 10గంటలకే తాళం వేసేవారు. పక్కనున్న ఓబుల్ రెడ్డి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేయడంతో సిబ్బంది పగటి పూట తాళం వేయట్లేదు.

- ఈనాడు, హైదరాబాద్



బంతిపూల తోట.. బతుకమ్మల వేళ

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండగ వేళ.. ఓ రైతు సాగు చేసిన బంతిపూల తోట ఎరుపు, పసుపు రంగుల పువ్వులతో విరబూసింది. నగర శివారు కందుకూరు మండలంలో కొత్తగూడ నుంచి పులిమామిడి దారిలోని పొలంలో ఈ తోట వాహనదారులను ఆకట్టుకుంటోంది. –న్యూస్‌టుడే, కందుకూరు

ముదిరాజ్ వధూవరుల రిజిస్ట్రేషన్ నేడు, రేపు



సోమాజిగూడ, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన ఈనాడు పెళ్లిపందిరి ఆధ్వర్యంలో ముదిరాజ్ సామాజిక వర్గ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోందని నిర్వాహకులు తెలిపారు. సోమాజిగూడలోని ఈనాడు కార్యాలయంలో ఈనెల 5, 6వ తేదీల్లో (శని, ఆదివారాల్లో) ఈ కార్యక్రమం జరగనుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, వారి కుటుంబ సభ్యులు ఈ రెండు రోజుల్లోనూ ఉదయం 9 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పాల్గొని ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం 91543 40820, 91549 92572 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారానూ చేసుకోవచ్చని, అలాంటి వారు వధూవరుల ఫోటోలు, బయోడేటా పైన సూచించిన నంబర్లకు వాట్సప్‌లో పంపాలని తెలిపారు.

ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న మాజీ హోం గార్డుకు రిమాండ్

సికింద్రాబాద్ : ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న మాజీ హోంగార్డును పోలీసులు రిమాండుకు తరలించారు. శుక్రవారం చిలకలగూడ ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తూర్పు మండల అదనపు డీసీపీ నరసయ్య, ఏసీపీ జైపాల్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డీఐ రమేష్ గౌడ్ వివరాలు వెల్లడించారు. చిలకలగూడలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఉన్న అబ్రహం జాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. గాంధీ ఆసుపత్రి, మెట్రో పార్కింగ్ ప్రదేశంలో నిలిపి ఉన్న వాహనాలను అపహరిస్తున్నట్లు జాన్ తెలిపాడని పేర్కొన్నారు. నిందితుడి నుంచి 8 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. జాన్ గతంలో హోంగార్డుగా పని చేసి మానేశాడు. ఆర్థిక సమస్యలు తలెత్తడం, మత్తు పదార్థాలకు కూడా బానిసవడంతో దొంగతనాల బాట పట్టినట్లు పోలీసులు తెలిపారు.



రహదారి.. దాటాలంటే దడే

విజయవాడ మార్గాన్ని ఎక్స్‌ప్రెస్ వేగా విస్తరిస్తున్న నేపథ్యంలో అటూఇటూ రాకపోకలు సాగించేందుకు స్థానికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిని దాటేందుకు చాలా దూరం ప్రయాణించాల్సి రావడంతో అడ్డదారులు వెతుక్కుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు.

హుస్సేన్ సాగర్‌లో కాలుష్యం పైపైకి!

ఈనాడు, హైదరాబాద్



- నిమజ్జనాల అనంతరం పీసీబీ అధ్యయనం
- గతేడాదితో పోలిస్తే మారని తీరు

గణేష్ విగ్రహాల నిమజ్జన సమయంలో హుస్సేన్ సాగర్‌లో విపరీతమైన జల కాలుష్యం నమోదైందని కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) వెల్లడించింది. లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్ వైపు ఐదు చోట్ల క్రోమియం అధిక మోతాదులో ఉన్నట్టు నిర్ధారించింది. విగ్రహాల నిమజ్జనానికి ముందు, తర్వాత జలాశయం చుట్టుపక్కల ఆరు ప్రాంతాల్లో నీటి నాణ్యత పరీక్షించిన పీసీబీ తాజాగా ఫలితాలను వెల్లడించింది. ఎన్టీఆర్ పార్కు వద్ద రెండు చోట్ల, లుంబినీ పార్కు సమీపంలో, నెక్లెస్‌రోడ్, లేపాక్షి హ్యాండిక్రాఫ్ట్స్, బుద్ధ విగ్రహం వద్ద అనేక శాంపిళ్లను సేకరించిన అధికారులు ల్యాబ్‌కు పంపారు. నీటిలోని టీఎస్ఎస్(టోటల్ సస్పెండెడ్ సాలిడ్స్), టీడీఎస్(టోటల్ డిజాల్వ్‌డ్ సాలిడ్స్), డీవో(డిజాల్వ్‌డ్ ఆక్సిజన్), సీవోడీ(కెమికల్ ఆక్సిజన్ డిమాండ్), బీవోడీ(బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్), టోటల్ కోలిఫామ్, ఫీకల్ కోలిఫామ్ స్థాయిలు ఎలా ఉన్నాయో వెల్లడించారు.

నిర్ధారించింది ఇదీ.. ● విగ్రహాల నిమజ్జనం వేళ అన్ని చోట్ల టీఎస్ఎస్(టోటల్ సస్పెండెడ్ సాలిడ్స్-నీటి అడుగున చేరే మలినాలు), టర్బిడిటీ ఎక్కువ మోతాదులో ఉంది. తర్వాత తగ్గినా, నిమజ్జనం ముందున్న స్థాయికి మాత్రం చేరుకోలేదు.

- ఎన్టీఆర్ పార్కు, బుద్ధ విగ్రహం, లుంబినీ పార్కు వద్ద అత్యధిక మోతాదులో టీడీఎస్(టోటల్ డిజాల్వ్‌డ్ సాలిడ్స్) నమోదైంది. దీంతో చర్మంపై దుద్దుర్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి.
- కెమికల్ ఆక్సిజన్ డిమాండ్(సీవోడీ), బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్(బీవోడీ) స్థాయిలు పెరిగిపోయాయి. బీవోడీ పెరిగితే కాలుష్యం పెరిగినట్టే అని నిపుణులు చెబుతున్నారు. లీటరు నీటిలో 3 ఎంజీల కంటే ఎక్కువ నమోదు కాకూడదు. అన్ని ప్రాంతాల్లో అంతకు మించి నమోదైంది. ● జలచరాల మనుగడకు అవసరమైన డిజాల్వ్‌డ్ ఆక్సిజన్(డీవో) లీటరు నీటిలో 4ఎంజీల కంటే తక్కువగా ఉండకూడదు. చాలా చోట్ల 2.5-4 మధ్య నమోదైంది. ● గతేడాదితో పోలిస్తే ఎన్టీఆర్ పార్కు ప్రాంతం మినహా ఇతర ప్రాంతాల్లో టీడీఎస్ స్థాయిలు ఒకేలా ఉన్నాయి. ఎన్టీఆర్ పార్కు, లుంబినీ పార్కు, నెక్లెస్‌రోడ్ ప్రాంతాల్లో కెమికల్ ఆక్సిజన్ డిమాండ్ తక్కువగా నమోదైంది.

బతికుండానే.. చనిపోయినట్లు ధ్రువపత్రం

- రూ.కోటి విలువైన స్థలం రిజిస్ట్రేషన్
- భారాస మహిళా నేత, ఐదుగురి అరెస్టు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: ఓ ఖాళీ స్థలపై కన్నేసిన కొందరు.. ఏకంగా ఆ స్థల యజమాని మృతి చెందినట్లు నకిలీ ధ్రువపత్రాన్ని సృష్టించారు. సబ్ రిజిస్ట్రార్ సాయంతో రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు. ఇందులో కీలక సూత్రధారిగా ఉన్న బారాస మహిళా నేత, మరో ఐదుగురిని అరెస్టుచేశారు. షాపూర్‌నగర్‌లోని బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డీసీపీ సత్యనారాయణ, బాలానగర్ ఏసీపీ హనుమంతరావు, జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్‌తో కలిసి డీసీపీ కె.సురేశ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. ఉప్పుగూడ



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కె.సురేశ్‌కుమార్, పక్కన అదనపు డీసీపీ సత్యనారాయణ

హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్‌కు సుభాష్‌నగర్-వెంకట్రాద్రినగర్‌లో 200 గజాల స్థలం ఉంది. ఆ స్థలం ఖాళీగా ఉన్నట్లు సుభాష్‌నగర్‌కు చెందిన భారాస మహిళా నేత పద్మజారెడ్డి, అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క(32) గుర్తించింది. హయత్‌నగర్‌కు చెందిన రేపాక కరుణాకర్(34)ను సంప్రదించింది. రూ.3.50 లక్షలు చెల్లించి నకిలీపత్రాల తయారీకి ఒప్పందం చేసుకుంది. ఇంటి యజమాని 1992లోనే మృతి చెందినట్లు మరణ ధ్రువపత్రం సృష్టించారు. రవిశంకర్ అనే వ్యక్తిని అతడి కుమారుడిగా సృష్టించారు. ఆధార్ కేంద్రం ఆపరేటర్‌గా గగనం నరేంద్ర(25) సహకారంతో హరీశ్ అనే వ్యక్తిని రవిశంకర్‌గా చూపించేందుకు నకిలీ పాన్‌కార్డు తయారు చేయించారు. దాంతో ఆధార్‌లో పేరు మార్పులు చేశారు. 2023 ఫిబ్రవరిలో కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం అప్పటి అధికారిణి జ్యోతి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారికి ఈ స్థలాన్ని రవిశంకర్ విక్రయించినట్లు రిజిస్ట్రేషన్ పూర్తి చేయించారు. నిందితుల వద్ద పోలీసులు నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, స్కానర్ తదితర పరకరాలను స్వాధీనం చేసుకున్నారు. అశోక్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు.

దొంగతనం నింద తట్టుకోలేక ఒకరి ఆత్మహత్య


పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ఫోన్లు పోయాయని.. నీవే తీశావని నింద వేయడంతో మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పటాన్‌చెరు ఎస్సై అంబర్య తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామానికి శ్యామ్‌ప్రసాద్(26) అనే వ్యక్తి ఐనోల్ గ్రామం టీఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరంలో వైద్యసేవలు పొందేందుకు రెండు రోజుల నుంచి అక్కడే ఉంటున్నాడు. శిబిరంలో పక్కన ఉన్నవారి ఫోన్లు చోరీకావడంతో శ్యామ్‌ప్రసాద్‌ను అనుమానించారు. దీంతో మనస్తాపం చెందిన అతను గురువారం రాత్రి నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య యత్నం చేసుకోబోయాడు. కిందపడి కాళ్లు విరిగి తీవ్రంగా గాయాలవ్వడంతో అతన్ని బీరంగూడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దాదాపు అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడు. మృతుని సోదరుడు ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పలు ప్రాంతాల్లో భారీ వర్షం

మెహిదీపట్నంలో 5 సెం.మీ.

ఈనాడు, హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆసిఫ్‌నగర్, బండ్లగూడ, గోల్కొండ ప్రాంతాల్లో అరగంట నుంచి గంట పాటూ జోరుగా కురిసింది. రహదారి లోతట్టు ప్రాంతాల్లో అడుగు లోతు వరద పారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. మెహిదీపట్నంలో 50.5 మి.మీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. కంచన్‌బాగ్‌లో 48.3 మి.మీ., ఆసిఫ్‌నగర్‌లో 46.5 మి.మీ, కందికల్‌గేటు వద్ద 39.5 మి.మీ. వర్షం కురిసింది. లంగర్‌హౌస్‌లో 35.3, చాంద్రాయణగుట్టలో 30.5, డీఎంఆర్ఎల్‌లో 23.5, నాగోల్‌లో 19.8, జూపార్కు వద్ద 15.8 మి.మీ. వర్షపాతం నమోదైంది.

స్వరాష్ట్రాల్లో తెలుగుకు నిరాదరణ



పురస్కార గ్రహీతలతో తనికెళ్ల భరణి, ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డా.జుర్రు చెన్నయ్య, డా.వసుంధరారెడ్డి, సుమతీనరేంద్ర తదితరులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: తేనెకన్న తీయనైన తెలుగు భాషకు స్వరాష్ట్రాల్లోనే నిరాదరణకు గురవ్వడం బాధాకరమని ప్రముఖ సినీనటుడు, దర్శకుడు తనికెళ్ల భరణి అన్నారు. శుక్రవారం రాత్రి బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో 2024 ఏడాదికిగాను ఎనిమిది మంది సాహితీవేత్తలకు పురస్కారాలను ప్రదానం చేశారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా.జుర్రు చెన్నయ్య స్వాగతం పలికారు. ఆచార్య కాత్యాయని విద్మహే, డా.పి.భాస్కరయోగి, మోతుకూరి నరహరి, ఆచార్య ఎస్.భక్తవత్సలరెడ్డి, నాగవరం బలరామ్, డా.వెలుదండ సత్యనారాయణ, రేడియం, డా.తిరుమల శ్రీనివాసాచార్యల పురస్కార పత్రాలు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. సభలో సాహితీవేత్తలు డా.వసుంధరారెడ్డి, ఆచార్య సుమతీనరేంద్ర, డా.సి.లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

'ఎస్సీ ఉద్యోగాల భర్తీపై సీఎంకు సాష్టాంగ నమస్కారం'



సాష్టాంగ నమస్కారం చేస్తున్న దండోరా నాయకులు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్‌ను ఉప వర్గీకరణ చేసి ఎస్సీలకు కేటాయించిన ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి సమీపంలో తెలంగాణ మాదిగ దండోరా నేతలు శుక్రవారం సీఎంకు సాష్టాంగ నమస్కారం దండోరా పేరుతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధికార ప్రతినిధి దేవని సతీష్ మాదిగ ఆధ్వర్యంలో సీఎం ఇంటి వైపు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో నేతలంతా అక్కడే రోడ్డుపై సాష్టాంగ నమస్కారం పెడుతూ ఆందోళన నిర్వహించారు. అక్టోబరు 9న ఎల్బీ స్టేడియంలో జరిగే డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకంలో ఎస్సీల వాటా 15 శాతం పక్కకు పెట్టాలనీ.. చెరువులను, కుంటలను హైడ్రా పేరుతో కాపాడినట్లు మాదిగల ఉద్యోగాలను కబ్జా చేస్తున్న వారి నుంచి కాపాడాలన్నారు. తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షుడు శ్యాంసుందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మోజెస్ మాదిగ పాల్గొన్నారు.

చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఈనాడు డిజిటల్, హైదరాబాద్ : హైదరాబాద్‌ను చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్లతో శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమ్రపాలి మాట్లాడుతూ.. జోనల్ కమిషనర్లు, ఎస్.ఎస్.డబ్ల్యూ ఇంజినీర్లతో చర్చించి తుది నివేదికను రెండు రోజుల్లో అందజేయాలని శానిటేషన్ ఏసీని కోరారు. స్వచ్ఛ ఆటో వాహనాలకు జీపీఎస్ లింక్ ఇచ్చినందున రూట్ మ్యాప్ తయారు చేసి ఆ మ్యాప్ ప్రకారం ఇంటింటికీ చెత్త సేకరణ పూర్తి స్థాయిలో చేసే విధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

లౌడ్ స్పీకర్లకు ఏసీపీల అనుమతి తప్పనిసరి

రాయదుర్గం, న్యూస్‌టుడే: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో శుభకార్యాలు, సభలు, సమావేశాల్లో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయాలనుకునే వారు సంబంధిత ఏసీపీల నుంచి తప్పనిసరిగా లైసెన్స్ పొందాలని కమిషనర్ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కార్యక్రమాలను మూడు కేటగిరీలుగా విభజించారు. 1963 లైసెన్సింగ్, వినియోగ చట్టం కింద ఈ నిబంధనలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, వాయిస్ పొల్యూషన్ కంట్రోల్ చట్టం-2000 ప్రకారం చర్యలకు ఉపక్రమించినట్లు వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డీసీపీ నుంచి లైసెన్స్ లేకుండా సౌండ్ సిస్టమ్స్ నిర్వాహకులు (వ్యాపారులు) సభలు, సమావేశాల్లో లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేయకూడదని కమిషనర్ అవినాశ్ మహంతి స్పష్టం చేశారు.

శంకర్‌పల్లిలో రామ్‌రాజ్ షోరూం ప్రారంభం



షోరూం ప్రారంభిస్తున్న రామచంద్రయ్య

చేవెళ్ల, న్యూస్‌టుడే: శంకర్‌పల్లి పట్టణంలో రామ్‌రాజ్ నూతన షోరూంను వనవాసి కల్యాణ్ ఆశ్రమ సీనియర్ ప్రచారక్ కోరిగింజ రామచంద్రయ్య శుక్రవారం ప్రారంభించారు. అన్ని వసతులతో వినియోగదారులను ఆకట్టుకునేలా షోరూం ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, లావణ్య, ప్రవీణ్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన చిన్ననాటి స్నేహం



మనోజ్ కుమార్, స్పందన

మియాపూర్, న్యూస్‌టుడే: మియాపూర్ ఠాణా పరిధిలో గతనెల 30న సంచలనం సృష్టించిన యువతి స్పందన హత్య కేసులో మిస్టరీని పోలీసులు ఛేదించారు. చిన్ననాటి స్నేహితుడే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ వివరాలను మియాపూర్ సీఐ దుర్గా రామలింగ ప్రసాద్ వెల్లడించారు. మియాపూర్ పరిధిలోని దీప్తి శ్రీనగర్ కాలనీ సీబీఆర్ ఎస్టేట్స్‌లో ఉండే స్పందన గతంలో ఓ ప్రైవేటు బ్యాంకులో పని చేసి మానేసింది. భర్తతో మనస్పర్థలు రావడంతో ప్రస్తుతం తల్లితో కలిసి ఇంటి వద్దే ఉంటోంది.

ప్రేమ పేరుతో వేధింపులు.. ఒంటరిగా ఉంటున్న ఆమెకు దగ్గరయ్యేందుకు చిన్ననాటి స్నేహితుడు ఏలూరుకు చెందిన మనోజ్ కుమార్ అలియాస్ బాలు ప్రయత్నాలు ప్రారంభించాడు. ప్రేమిస్తున్నానంటూ కొంతకాలంగా ఆమె వెంట పడుతున్నాడు. మనోజ్ కుమార్ ప్రేమ ప్రతిపాదనకు ఆమె అంగీకరించకపోవడంతో హత్య చేయాలని పథకం పన్నాడు. గతనెల 30న స్పందన తల్లి విధుల నిమిత్తం పాఠశాలకు వెళ్లగా ఆమె ఒంటరిగా ఉందని ఇంటికి వచ్చాడు. తన వెంట తెచ్చుకున్న గ్రానైట్ రాయితో ఆమె తలపై మోది స్క్రూడ్రైవర్‌తో మొహంపై దాడి చేసి హత్య చేశాడు. తరువాత కొన్ని వివరాలను స్నేహితుడి మాదిరిగా పోలీసులకు అందించే యత్నం చేశాడు. హత్య చేయడంతో పాటు ఎటువంటి బెరుకు లేకుండా తాపీగా తిరిగి స్పందన ఇంటికి చేరుకుని అందరితో కలివిడిగా ఉంటూ అనుమానం రాకుండా నటించాడు. సీసీ కెమెరాల దృశ్యాలు, సెల్‌ఫోన్ లోకేషన్ ఆధారంగా పలు కోణాల్లో విచారించడంతో ఈ హత్య వ్యవహారం వెలుగు చూసింది.

సహాయ టీపీఓకు ముందస్తు బెయిలు

ఈనాడు, హైదరాబాద్: నిజాంపేట ప్రగతి నగర్‌లోని ఎర్రకుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలకు అనుమతించారన్న కారణంగా హైడ్రా ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి ఎం.సుధీర్‌కుమార్‌కు హైకోర్టు శుక్రవారం ముందస్తు బెయిలు మంజూరు చేసింది. సుధీర్‌కుమార్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జువ్వాడి శ్రీదేవి షరతులతో ముందస్తు బెయిలు మంజూరు చేశారు. హైడ్రా ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో నిందితుడిగా చందానగర్‌కు చెందిన జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎన్.సుదాంశ్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి విచారణను ఈ నెల 22కు వాయిదా వేశారు.

ఐటీ కారిడార్‌లో ఇన్‌స్పెక్టర్ల బదిలీ

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: ఐటీ కారిడార్‌లోని గచ్చిబౌలి ఠాణా, మాదాపూర్ ట్రాఫిక్ ఠాణాలో పనిచేస్తున్న ముగ్గురు ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ శుక్రవారం సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ● గచ్చిబౌలి ఠాణా ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.ఆంజనేయులు సైబరాబాద్ ఈఓడబ్ల్యూ విభాగానికి బదిలీ అయ్యారు. ● గచ్చిబౌలి డీఐగా పనిచేస్తున్న కె.శ్రీనివాస్‌గౌడ్ శంకర్‌పల్లి ఎస్‌హెచ్ఓగా బదిలీపై వెళ్తున్నారు. ● శంకర్‌పల్లి ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మహ్మద్ హబీబుల్లా ఖాన్ గచ్చిబౌలి ఠాణా ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు. ● మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న జి.నర్సయ్య షాద్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీపై వెళ్తున్నారు ● షాద్‌నగర్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బి.సత్యనారాయణ మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా నియమితులయ్యారు.

చికెన్ ధరలు

ఫాంరేటు	114–00
రిటైల్	136–00
డ్రెస్డ్	197–00
స్కిన్‌లెస్	224–00

స్నాప్‌చాట్.. నేరగాళ్ల స్పాట్

ఈనాడు, హైదరాబాద్

- గతేడాది సెప్టెంబరులో బెంగళూరులోని నైజీరియన్ల నుంచి డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న లింకును టీజీన్యాబ్ ఛేదించింది. సినీ ప్రముఖులూ నిందితుల దగ్గర డ్రగ్స్ కొంటున్నట్లు గుర్తించారు. డ్రగ్స్ ముఠాను వినియోగదారులు ఎలా సంప్రదిస్తున్నారని ఆరా తీయగా స్నాప్‌చాట్ అని తేలింది. సందేశాలు అవతలి వ్యక్తులు ఎప్పటికప్పుడు అదృశ్యమవ్వడంతో దీని ద్వారా సంప్రదింపులు జరిపేవారని తేలింది.
- తన కుమార్తె నగ్నచిత్రాలు సేకరించి ఓ వ్యక్తి వేధిస్తున్నాడని నగర సైబర్‌క్రైమ్ పోలీసులకు తండ్రి నుంచి ఫిర్యాదు అందింది. పోలీసులు దాదాపు 15 రోజులు దర్యాప్తు చేసి యువకుణ్ని అరెస్టు చేశారు. నిందితుడు స్నాప్‌చాట్‌లో బాలిక నగ్నచిత్రాలు సేకరించి.. ఇతరులకు షేర్ చేస్తున్నట్లు గుర్తించారు. యాప్‌లోని సౌలభ్యాల దృష్ట్యా ఈ మాధ్యమం ఉపయోగిస్తున్నట్లు తేలింది.



సందేశం.. ఫొటో ఏదైనా పంపించాక అవతలి వ్యక్తి చూడగానే వెంటనే అదృశ్యమవుతాయి. స్నేహితుడి జాబితాలో ఉంటే చాలు వాళ్లు ఎప్పుడు ఎక్కడున్నారో ప్రాంతంతో సహా ఇట్టే తెలుసుకోవచ్చు.. ఫొటోలు, వీడియోలు, క్విజ్, గేమ్స్ తదితర ఆకర్షణీయ ఫీచర్లు ఎన్నో ఉన్న ప్రముఖ సామాజిక మాధ్యమం స్నాప్‌చాట్ నేరగాళ్లకు అడ్డాగా మారుతోంది. కత్తికి రెండువైపులా పదును ఉన్నట్లు ఇందులోని ఫీచర్లకు ఆకర్షితులై యువత ఎక్కువగా యాప్‌ను వినియోగిస్తుంటే.. మోసగాళ్లు అంతే అనువుగా మార్చుకుంటున్నారు. లైంగిక వేధింపులు, అశ్లీల చిత్రాల షేరింగ్, డ్రగ్స్ విక్రయాలు, సైబర్ నేరాలు తదితర అనేక అసాంఘిక కార్యకలాపాల కోసం యాప్‌ను వినియోగిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడవుతోంది. ఇటీవల కళాశాల యువత డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల్ని వినియోగిస్తూ పోలీసులకు పట్టుబడుతున్నారు. వీరంతా వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేక గ్రూపుల ద్వారా సంభాషణలు జరుపుతున్నట్లు గుర్తించారు. దీనిపై నిఘా పెంచి డ్రగ్స్ సరఫరాదారుల్ని కటకటాలు లెక్కించడంతో నేరగాళ్లు స్నాప్‌చాట్‌వైపు మళ్లుతున్నారు.

స్పందన ఆలస్యం.. దర్యాప్తునకు ఆటంకం

సైబర్, సెక్స్‌టార్షన్ వంటి నేరాల్లో అవతలి వ్యక్తుల సమాచారం బాధితులు తెలుసుకోలేరు. గుర్తుతెలియని నెంబర్ల నుంచి వీడియోలు, మార్ఫింగ్ ఫొటోలు పంపి వేధిస్తుంటారు. బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు స్నాప్‌చాట్ యూజర్ డేటా పొందడంలో ఆలస్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఫలానా యూజర్ ఐడీ వినియోగిస్తున్న వ్యక్తి డేటా కావాలని యాప్ నోడల్ అధికారుల్ని కోరినప్పుడు స్పందన ఆలస్యంగా ఉంటోందంటున్నారు. దీనివల్ల దర్యాప్తు ఆలస్యం తోపాటు నేరగాళ్లు తప్పించుకోవడానికి కొత్త మార్గాలు ఉపయోగిస్తున్నారు.

మున్నూరు కాపుల బతుకమ్మ సంబరాలు 6న



బ్రోచర్‌తో మంత్రి సురేఖ, మణికొండ వెంకటేశ్వర్‌రావు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: మున్నూరుకాపుల బతుకమ్మ సంబరాలను ఈ నెల 6న కాచిగూడలోని మున్నూరు కాపు సంఘంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం కట్టెల సుభాష్, ప్రతినిధులు ప్రహ్లాద్, గోవింద్, బాలరాజు, మహిళా అధ్యక్షురాలు ప్రీతి, కల్పన, సుజాత తదితరులు మంత్రి కొండా సురేఖతో బ్రోచర్లు విడుదల చేయించారు.

ఒకేసారి నాలుగు విదేశీ వర్సిటీల్లో ప్రవేశాలు



లక్కినేని శర్మిష్ట

ఈనాడు, హైదరాబాద్: అర్థశాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చదవాలన్న లక్ష్యంతో నాలుగు ప్రముఖ విదేశీ విశ్వవిద్యాలయాలకు దరఖాస్తు చేసుకున్న లక్కినేని శర్మిష్ట అరుదైన అవకాశాన్ని పొందారు. ఈ ఏడాది జనవరి నుంచి మార్చి వరకూ ఆమె యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకానమిక్స్, యూనివర్సిటీ బొక్కోని, యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్‌లకు దరఖాస్తు చేసుకోగా అన్నింటి లోనూ ప్రవేశాలు లభించాయి.

ఛాంపియన్

మహిళల క్రికెట్లో పొట్టి కప్పు మొదలవుతుంటే.. మన జట్టుపై ఎన్నో ఆశలు! ఈసారి కప్పు కొట్టే సత్తా ఉన్న జట్టుగా అంచనాలు! కానీ హర్మన్‌ప్రీత్ సేన టోర్నీని ఘోర పరాజయంతో మొదలుపెట్టింది. న్యూజిలాండ్‌పై పేలవ రికార్డును కొనసాగిస్తూ ఆ జట్టు చేతిలో మరో పరాజయం చవిచూసింది. ఓటమి తేడా కూడా ఎక్కువ కావడం భారత జట్టు సెమీస్ అవకాశాలకు పెద్ద దెబ్బే.

ఏదో అనుకుంటే..

● భారత్ పేలవ ప్రదర్శన

● తొలి మ్యాచ్‌లో కివీస్ చేతిలో చిత్తు



హర్మన్‌ప్రీత్ (15)



కివీస్ క్రికెటర్ల ఆనందం

దుబాయ్

టీ20 ప్రపంచకప్ ఫేవరెట్లలో ఒకటనుకున్న భారత జట్టు.. టోర్నీని పేలవంగా ఆరంభించింది. శుక్రవారం తన తొలి మ్యాచ్‌లో ఏకంగా 58 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చేతిలో చిత్తయింది. మొదట కెప్టెన్ సోఫీ డివైన్ (57; 36 బంతుల్లో 7×4)తో పాటు ఓపెనర్ జార్జియా ప్లిమర్ (34; 23 బంతుల్లో 3×4, 1×6) రాణించడంతో కివీస్ 4 వికెట్లకు 160 పరుగులు చేసింది. భారత బౌలర్లలో రేణుక సింగ్ (2/27), ఆశ శోభన (1/22), అరుంధతి రెడ్డి (1/28) ఆకట్టుకున్నారు. ఛేదనలో భారత్ తేలిపోయింది. రోజ్‌మేరీ మైర్ (4/19), లియా తహుహు (3/15), ఈడెన్ కార్సన్ (2/34)ల ధాటికి 19 ఓవర్లలో 102 పరుగులకే కుప్పకూలింది. 15 పరుగులు చేసిన హర్మన్‌ప్రీతే టాప్‌స్కోరర్. ఆదివారం తన తర్వాతి మ్యాచ్‌లో భారత్.. పాకిస్థాన్‌ను ఢీకొంటుంది.

ఏ దశలోనూ..: మహిళల టీ20ల్లో 161 అంటే తేలికైన లక్ష్యం కాదు. అందులోనూ బౌలర్ల ఆధిపత్యం సాగుతున్న పొట్టి కప్పులో ఇది ఇంకా సవాలుతో కూడుకున్నదే. అయితే బలమైన బ్యాటింగ్ ఆర్డర్ ఉన్న భారత్.. ఛేదనలో గట్టిగానే ప్రయత్నిస్తుందని అభిమానులు ఆశించారు. కానీ ఆ బలం కాగితం మీదే అనిపించేలా భారత బ్యాటర్లు తేలిపోయారు. ఒక్కరూ క్రీజులో నిలవలేకపోయారు. పేలవ షాట్లు ఆడి వికెట్లు ఇచ్చేశారు. భారత్‌ను తొలి దెబ్బ కొట్టింది స్పిన్నర్ ఈడెన్ కార్సన్. ఆమె బంతిని తప్పుగా అంచనా వేసిన షెఫాలి (2) తనకే రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. కాసేపటికే స్మృతి (12) కూడా ఈడెన్ బౌలింగ్‌లోనే షాట్‌కు ప్రయత్నించి ఔటైపోయింది. కెప్టెన్ హర్మన్ కాసేపు నిలకడగానే ఆడినా.. రోజ్‌మేరీ ఆమెను వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. హర్మన్ సమీక్ష కోరినా ఫలితం లేకపోయింది. 42 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన భారత్‌ను మిగతా బ్యాటర్లు కూడా ఆదుకోలేదు. ప్రతి ఒక్కరూ షాట్‌కు ప్రయత్నించడం.. ఔటవడం.. ఇదీ వరస. జెమీమా (13), రిచా (12), దీప్తి (13)లను ఔట్ చేసిన తహుహు.. భారత్‌కు పరాభవాన్ని ఖాయం చేసింది. రోజ్‌మేరీ లోయరార్డర్ పని పట్టడంతో మరో ఓవర్ మిగిలుండగానే భారత ఇన్నింగ్స్ ముగిసింది. మొదట కివీస్‌కు సుజీ బేట్స్ (27), ప్లిమర్ శుభారంభం అందించారు. టోర్నీ చరిత్రలోనే అత్యధిక పరుగులు చేసిన సుజీ ఓ ఎండ్‌లో ఆచితూచి బ్యాటింగ్ చేయగా.. మరోవైపు ప్లిమ్మర్ ధాటిగా ఆడింది. తొలి వికెట్‌కు 67 పరుగులు జోడించాక వీళ్లిద్దరూ అదే స్కోరు వద్ద వెనుదిరిగారు. ఆ తర్వాత కెప్టెన్ సోఫీ డివైన్ అందుకుంది. అమేలియా (13), బ్రూక్ హాలిడే (16)ల సహకారంతో జట్టుకు మెరుగైన స్కోరును అందించింది. రేణుక చివరి రెండు ఓవర్లలో రెండు వికెట్లు తీసి కివీస్‌కు కాస్త కళ్లెం వేసింది.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: సుజీ బేట్స్ (సి) శ్రేయాంక (బి) అరుంధతి 27; ప్లిమర్ (సి) స్మృతి (బి) శోభన 34; అమేలియా (సి) పూజ (బి) రేణుక 13; సోఫీ నాటౌట్ 57; హాలిడే (సి) స్మృతి (బి) రేణుక 16; మ్యాడీ నాటౌట్ 5; ఎక్స్‌ట్రాలు 8 మొత్తం: (20 ఓవర్లలో 4 వికెట్లకు) **160**; **వికెట్ల పతనం:** 1-67, 2-67, 3-99, 4-145; **బౌలింగ్:** పూజ వస్త్రాకర్ 1-0-9-0; రేణుక సింగ్ 4-0-27-2; దీప్తి శర్మ 4-0-45-0; అరుంధతి రెడ్డి 4-0-28-1; ఆశ శోభన 4-0-22-1; శ్రేయాంక పాటిల్ 3-0-25-0

భారత్ ఇన్నింగ్స్: స్మృతి (సి) గ్రీన్ (బి) కార్సన్ 12; షెఫాలివర్మ (సి) అండ్ (బి) కార్సన్ 2; హర్మన్‌ప్రీత్ ఎల్బీ (బి) మైర్ 15; జెమీమా (సి) గ్రీన్ (బి) తహుహు 13; రిచా ఘోష్ (సి) డివైన్ (బి) తహుహు 12; దీప్తిశర్మ (సి) డివైన్ (బి) తహుహు 13; అరుంధతి (సి) బేట్స్ (బి) మైర్ 1; పూజ (బి) అమేలియా 8; శ్రేయాంక (సి) పెన్‌ఫోల్డ్ (బి) మైర్ 7; ఆశ నాటౌట్ 6; రేణుక (సి) డివైన్ (బి) మైర్ 0; ఎక్స్‌ట్రాలు 13 **మొత్తం:** (19 ఓవర్లలో ఆలౌట్) **102**

వికెట్ల పతనం: 1-11, 2-28, 3-42, 4-55, 5-70, 6-75, 7-88, 8-90, 9-102; **బౌలింగ్:** జెస్ 3-0-13-0; కార్సన్ 4-0-34-2; రోజ్‌మేరీ మైర్ 4-0-19-4; అమేలియా 4-0-19-1; తహుహు 4-0-15-3

సెమీస్.. ఛాన్సుందా?

ఆడింది ఒక్క మ్యాచే. ఓటమి ఒక్కటే. అయినా టీ20 ప్రపంచకప్‌లో భారత్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టమయ్యాయి. అందుక్కారణం.. గ్రూప్-ఎలో ఉన్నవాటిలో ఏదీ తేలికైన జట్టు కాకపోవడం. ఆరుసార్లు ఛాంపియన్ ఆస్ట్రేలియా అగ్రస్థానంతో గ్రూప్ నుంచి సెమీస్ చేరుతుందని అంచనా. పాకిస్థాన్, బంగ్లాదేశ్ కొంచెం బలహీనం కాబట్టి భారత్, న్యూజిలాండ్‌ల్లో ఒకటి సెమీస్ చేరుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. కాబట్టి ముఖాముఖి మ్యాచ్‌లో ఎవరు గెలిస్తే వారిదే సెమీస్ బెర్తు అని తీర్మానించారు. ఇప్పుడు కివీస్ భారీ తేడాతో భారత్‌ను ఓడించి తన అవకాశాలను మెరుగుపరుచుకుంది. హర్మన్‌సేన ఇప్పుడు మిగతా మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిస్తేనే ముందంజ వేసే అవకాశముంటుంది. కివీస్ చేతిలోనే ఇలా ఓడిన జట్టు.. ఆస్ట్రేలియాను ఓడించడమంటే అంత తేలిక కాదు. ఆ మ్యాచ్ ఓడితే మిగతా రెండు మ్యాచ్‌ల్లో భారీ తేడాతో గెలవాలి. అదే సమయంలో కివీస్.. ఆస్ట్రేలియా చేతిలోనే కాక మరో జట్టు చేతిలోనూ ఓటమి పాలవ్వాలి. మరోవైపు పాకిస్థాన్, బంగ్లాదేశ్ సంచలనాలు సృష్టిస్తే సమీకరణాలు వేరుగా ఉంటాయి. మొత్తంగా ఈ ఓటమితో భారత్ అవకాశాలు సంక్లిష్టమయ్యాయి.



అమేలియా నాటౌటా?

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా అమేలియా రనౌటైనా.. అంపైర్లు నాటౌట్‌గా ప్రకటించడం వివాదాస్పదమైంది. 14వ ఓవర్ చివరి బంతిని ఎక్స్‌ట్రా కవర్స్ వైపు పంపి ఒక పరుగు తీసింది. స్క్వేర్ లెగ్ అంపైర్ బంతి పూర్తయిందన్న ఉద్దేశంతో షూలేస్ కట్టుకుంటూ కనిపించింది. అయితే బ్యాటర్లు అమేలియా, సోఫీ రెండో పరుగు కోసం ప్రయత్నించారు. హర్మన్ నుంచి బంతి అందుకున్న వికెట్ కీపర్ రిచా ఘోష్ అమేలియాను రనౌట్ చేసింది. అమేలియా కూడా ఔటన్న ఉద్దేశంతో పెవిలియన్‌కు కదిలింది. కానీ అంపైర్ బంతి అప్పటికే డెడ్ అయినట్లు ప్రకటించి ఆమెను వెనక్కి పిలిచింది. దీనిపై భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ అంపైర్‌తో వాదించినా ఫలితం లేకపోయింది. అయితే అమేలియా తర్వాతి ఓవర్లోనే ఔటైపోయింది.

దక్షిణాఫ్రికా ధనాధన్

● వెస్టిండీస్‌పై ఘనవిజయం



దుబాయ్: మహిళల టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాకు అదిరే ఆరంభం. శుక్రవారం గ్రూప్-బి మ్యాచ్‌లో సఫారీ జట్టు 10 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన విండీస్.. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఎంలబా (4/29) ధాటికి తడబడింది. 20 ఓవర్లలో 118/6కే పరిమితమైంది. చక్కని బంతులతో విండీస్ బ్యాటర్లకు కళ్లెం వేసిన ఎంలబా.. కీలక వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బ కొట్టింది. స్టెఫాని టేలర్ (44 నాటౌట్; 41 బంతుల్లో 2×4, 1×6) ఒంటరి పోరాటం చేయకపోతే విండీస్ స్కోరు 100 కూడా దాటేది కాదు. టేలర్ కాక డాటిన్ (13), షిమైన్ క్యాంప్‌బెల్ (17) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోర్లు చేశారు. ఎంలబాకు తోడు మరిజేన్ కాప్ (2/14) ప్రత్యర్థికి కళ్లెం వేయడంలో కీలకపాత్ర పోషించింది. లక్ష్యాన్ని సఫారీ బ్యాటర్లు ఆడుతూ పాడుతూ ఛేదించారు. ఓపెనర్లు లారా వోల్వార్ట్ (59 నాటౌట్; 55 బంతుల్లో 7×4), టాజ్మిన్ బ్రిట్స్ (57 నాటౌట్; 52 బంతుల్లో 6×4) అజేయ అర్ధసెంచరీలతో జట్టుకు ఘన విజయాన్ని అందించారు. దక్షిణాఫ్రికా 17.5 ఓవర్లలోనే వికెట్ కోల్పోకుండా లక్ష్యాన్ని అందుకుంది. ఎంలాబాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్: 118/6 (స్టెఫాని టేలర్ 44 నాటౌట్, డాటిన్ 13, షిమైన్ 17; ఎంలాబా 4/29, మరిజేన్ కాప్ 2/14) **దక్షిణాఫ్రికా:** 119/0 (లారా వోల్వార్ట్ 59 నాటౌట్; టాజ్మిన్ బ్రిట్స్ 57 నాటౌట్)

ముకేశ్ మెరుపులు

● ప్రపంచ జూనియర్ షూటింగ్

● తెలుగు తేజానికి నాలుగో స్వర్ణం



ముకేశ్

లిమా (పెరూ): ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలుగు తేజం ముకేశ్ నెలవల్లి అదరగొడుతున్నాడు. ఈ గుంటూరు కుర్రాడు నాలుగో స్వర్ణాన్ని ఖాతాలో వేసుకున్నాడు. శుక్రవారం పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో ముకేశ్, రాజ్‌వర్ధన్ పటేల్, హర్‌సిమర్ సింగ్‌లతో కూడిన భారత బృందం అగ్రస్థానంలో నిలిచింది. ఈ టోర్నీలో భారత్‌కు ఇది 11వ స్వర్ణం. ఇందులో ముకేశ్ ఖాతాలో నాలుగు పసిడి పతకాలు ఉండడం విశేషం. ఇప్పటికే అతడు 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ వ్యక్తిగత విభాగం, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత, టీమ్ కేటగిరీల్లో బంగారు పతకాలు కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం గుంటూరులోని కేఎల్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్న ముకేశ్.. 2016 నుంచి షూటింగ్‌లో అదరగొడుతున్నాడు. 10 మీటర్లు, 25 మీటర్ల ర్యాపిడ్ పిస్టల్ విభాగాల్లో స్థిరంగా రాణిస్తున్నాడు. పుణెలోని గన్ ఫర్ గ్లోరీ అకాడమీలో శిక్షణ పొందుతున్న అతడు ఈ ఏడాది జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 4 జాతీయ రికార్డులు నెలకొల్పుతూ 4 స్వర్ణాలు కైవసం చేసుకున్నాడు. మరోవైపు ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో ముకేశ్, రాజ్‌వర్ధన్ ఫైనల్ చేరినా.. రాజ్యవర్ధన్ 4.. ముకేశ్ అయిదో స్థానాలతో ముగించారు. మొత్తంగా భారత్ 16 పతకాలతో (11 స్వర్ణాలు, 1 రజతం, 4 కాంస్యాలు) అగ్రస్థానంలో ఉంది. చైనా (3 స్వర్ణాలు, ఒక రజతం) రెండో స్థానంలో కొనసాగుతోంది.

ఏడేళ్ల తర్వాత హాకీ లీగ్

దిల్లీ: భారత క్రీడాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) ఏడేళ్ల తర్వాత పునరాగమనం చేయనుంది. కొత్త అవతారంలో మళ్లీ అలరించనుంది. ఈ ఏడాది డిసెంబరు 28న ప్రారంభమయ్యే లీగ్‌లో పురుషులతో పాటు మహిళలూ బరిలో దిగనున్నారు. పురుషుల్లో 8, మహిళల్లో 6 జట్లు లీగ్‌లో తమ అదృష్టం పరీక్షించుకోనున్నాయి. హెచ్ఐఎల్‌లో మహిళల జట్లు పాల్గొంటుండటం ఇదే తొలిసారి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1 వరకు జరిగే లీగ్‌కు రవూర్కెలా (పురుషులు), రాంచి (మహిళలు) ఆతిథ్యమిస్తాయి. ఈనెల 13 నుంచి 15 వరకు క్రీడాకారుల వేలం జరగనుంది. రూ.2 లక్షలు, రూ.5 లక్షలు, రూ.10 లక్షలు కనీస ధరతో క్రీడాకారుల్ని మూడు కేటగిరీలుగా విభజించారు. పురుషుల విభాగంలో చెన్నై- ఛార్లెస్ గ్రూపు, లఖ్‌నవూ- యదు స్పోర్ట్స్, పంజాబ్- జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్, పశ్చిమ బెంగాల్- శ్రాచి స్పోర్ట్స్, దిల్లీ- ఎస్‌జీ స్పోర్ట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ (మహేశ్ భూపతి), ఒడిశా- వేదాంత లిమిటెడ్, హైదరాబాద్- రెజొల్యూట్ స్పోర్ట్స్, రాంచి- నవోయం స్పోర్ట్స్ వెంచర్స్. మహిళల్లో హరియాణా- జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్, పశ్చిమ బెంగాల్- శ్రాచి స్పోర్ట్స్, దిల్లీ- ఎస్‌జీ స్పోర్ట్స్, ఒడిశా- నవోయం స్పోర్ట్స్ వెంచర్స్ ఫ్రాంఛైజీలు ఖరారయ్యాయి. మహిళల్లో మిగతా రెండు ఫ్రాంఛైజీల్ని త్వరలోనే నిర్ణయించనున్నారు.

ముంబయికి ఆధిక్యం

● రెస్టాఫ్ ఇండియాతో ఇరానీ ట్రోఫీ



పృథ్వీ షా

లఖ్‌నవూ: రెస్టాఫ్ ఇండియాతో ఇరానీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబయి 121 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సంపాదించింది. ఓవర్‌నైట్ స్కోరు 289/4తో నాలుగో రోజు, శుక్రవారం తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిన రెస్ట్.. ఒక దశలో 393/4తో తిరుగులేని స్థితిలో నిలిచింది. కానీ స్పిన్నర్ షామ్స్ ములాని (3/122) స్వల్ప వ్యవధిలో ఓవర్‌నైట్ బ్యాటర్లు అభిమన్యు ఈశ్వరన్ (191), ధ్రువ్ జురెల్ (93)లను ఔట్ చేసి రెస్ట్‌ను దెబ్బకొట్టాడు. వీళ్లిద్దరూ వెనుదిరిగాక మరో స్పిన్నర్ తనుష్ కొటియన్ (3/101) విజృంభించడంతో మరో 21 పరుగులకే రెస్ట్ ఆలౌటైంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ముంబయి.. సారాంశ్ (4/67), మానవ్ సుతార్ (2/40)ల ధాటికి తడబడింది. ఆట చివరికి 153/6తో నిలిచింది. పృథ్వీ షా (76) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుతం ముంబయి 274 పరుగుల ముందంజలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 537 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

ముంబా మాస్టర్స్ బోణీ



కార్ల్‌సన్

లండన్: గ్లోబల్ చెస్ లీగ్‌లో ముంబా మాస్టర్స్ బోణీ కొట్టింది. శుక్రవారం జరిగిన పోరులో ఆ జట్టు 14-5తో గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్‌ను ఓడించి తొలి విజయాన్ని నమోదు చేసింది. మాక్సిమ్ లాగ్రెవ్ చేతిలో అయిదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ ఓడిపోవడం గ్యాంజెస్‌ను దెబ్బతీసింది. కోనేరు హంపి, రోనక్ విజయాలు నమోదు చేసి ముంబాను గెలిపించారు. కీలక ఆటగాడు అర్జున్ ఇరిగేశి.. విదిత్ గుజరాతితో డ్రా చేసుకోవడం కూడా గ్యాంజెస్ ఓటమికి మరో కారణం. మరో పోరులో అలాస్కన్ నైట్స్ 14-2తో అమెరికన్ గ్యాంబిట్స్‌ను ఓడించింది. నిహాల్ సరీన్, అలీనా, జాంగ్‌జోయి, షహ్ర్యార్ అలస్కాన్ ఈ గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఇంకో పోరులో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ 17-4తో అల్పైన్ ఎస్‌జీ పైపర్స్‌ను చిత్తు చేసింది. అలీరెజా, వీయియా, వాలెంటినా, జవోకిహిర్ తమ గేమ్‌లు నెగ్గి త్రివేణిని గెలిపించారు. ముఖ్యంగా అలీరెజాతో పోరులో ప్రపంచ నంబర్‌వన్, అల్పైన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ అనూహ్యంగా ఓడిపోయాడు. ఎత్తులు వేసే వ్యవధి ముగియడంతో అతడు పరాజయం చవిచూశాడు. మరోవైపు వీయీ చేతిలో ప్రజ్ఞానంద కూడా ఓడడంతో అల్పైన్ ఓటమి వైపు నిలవక తప్పలేదు.

తొలి టీ20లో పరుగుల పంటే



గ్వాలియర్ స్టేడియం

గ్వాలియర్: బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన టీమ్ఇండియా.. టీ20 పోరుకు సిద్ధమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆదివారం గ్వాలియర్‌లో తొలి టీ20 జరగబోతోంది. ఈ మ్యాచ్‌లో పరుగుల వరద పారబోతోందని స్టేడియం వర్గాల సమాచారం. గ్వాలియర్‌లో 14 ఏళ్ల విరామం తర్వాత అంతర్జాతీయ మ్యాచ్ జరగబోతుండడం విశేషం. ఇక్కడ కొత్తగా నిర్మించిన శ్రీమంత్ మాధవరావ్ సింధియా స్టేడియం తొలి మ్యాచ్‌కు ఆతిథ్యమివ్వబోతోంది. ఇటీవలే ఇక్కడ మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్ టీ20 టోర్నీ జరిగింది. అందులో బ్యాటర్లు పరుగుల పంట పండించారు. నాలుగుసార్లు స్కోరు 200 దాటింది. తొలి మ్యాచ్‌లోనే జబల్‌పూర్ లయన్స్ జట్టు 249 పరుగులు చేయగా.. భోపాల్ లీపార్డ్స్ జట్టు 216 స్కోరు సాధించింది. ఫైనల్లో మాల్వా పాంథర్స్ జట్టు 193 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఇక్కడి పిచ్‌లో పెద్దగా మార్పేమీ లేదని.. ఆదివారం బ్యాటర్ల ఆధిపత్యం సాగడం ఖాయమని మధ్యప్రదేశ్ క్రికెట్ సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు. పిచ్ స్పిన్నర్లకూ సహకరిస్తుందని సమాచారం.

ప్రపంచ టెన్నిస్ లీగ్‌లో నగాల్



నగాల్

అబుదాబి: భారత టెన్నిస్ స్టార్ సుమిత్ నగాల్ ప్రపంచ టెన్నిస్ లీగ్ (డబ్ల్యూటీఎల్)లో పాల్గొనబోతున్నాడు. డిసెంబర్ 19న అబుదాబిలో ఆరంభం కాబోతున్న ఈ లీగ్‌లో ప్రపంచ 83వ ర్యాంకర్ నగాల్ ఏ జట్టు తరఫున బరిలో దిగుతాడనేది ఇంకా తెలియలేదు. రష్యా స్టార్ డానియల్ మెద్వెదెవ్, యుఎస్ ఛాంప్ అర్యానా సబలెంక, వింబుల్డన్ ఛాంపియన్ క్రెజికోవా లాంటి టాప్ ప్లేయర్లు ఈ లీగ్‌లో ఆడబోతున్నారు. 2023 డబ్ల్యూటీఎల్ లీగ్‌లో విజేతగా నిలిచిన ఈగల్స్ జట్టులో సభ్యులుగా ఆడిన మెద్వెదెవ్, ఆండ్రీ రుబ్లెవ్ మరోసారి కలిసి ఆడబోతున్నారు. ఇదే జట్టులో టేలర్ ఫ్రిట్జ్ (ఏడో ర్యాంకర్), హర్కాజ్ (8వ ర్యాంకర్), కాస్పర్ రూడ్ (తొమ్మిదో ర్యాంకర్) కూడా ఉన్నారు.

రషీద్ ఇంట పెళ్లి భాజా

కాబుల్: అఫ్గానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్‌ఖాన్ ఓ ఇంటివాడయ్యాడు. కాబుల్‌లో గురువారం ఈ వివాహ వేడుక జరిగింది. ఈ పెళ్లికి అఫ్గాన్ సహచర క్రికెటర్లు హాజరయ్యారు. రషీద్‌తో పాటు అతడి ముగ్గురు సోదరులు కూడా ఒకేరోజు పెళ్లి చేసుకోవడం విశేషం. ఒకవైపు భద్రత సిబ్బంది వివాహ వేదిక వద్ద తుపాకులతో పహారా కాస్తుంటే.. మరోవైపు బాణసంచా మోత మోగుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతం అవుతున్నాయి.



కుటుంబ సభ్యులతో రషీద్



ముంబయిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా

బోపన్న జోడీ శుభారంభం



బోపన్న

షాంఘై: ఏటీపీ షాంఘై మాస్టర్స్ టెన్నిస్ టోర్నమెంట్లో రోహన్ బోపన్న-ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జంట శుభారంభం చేసింది. శుక్రవారం పురుషుల డబుల్స్ తొలి రౌండ్లో బోపన్న ద్వయం 6-4, 6-3తో పాబ్లో కరెనో-పెడ్రో మార్టినెజ్ (స్పెయిన్) జోడీని ఓడించింది. 63 నిమిషాల్లో ముగిసిన ఈ పోరులో అయిదు ఏస్‌లు సంధించిన బోపన్న జంట.. మూడుసార్లు ప్రత్యర్థి సర్వీస్ బ్రేక్ చేసి విజయాన్ని అందుకుంది. ఈ క్రమంలో ఒక్కసారి మాత్రమే సర్వీస్ కోల్పోయింది. మరోవైపు ఈ టోర్నీలో సింగిల్స్‌లో ఇప్పటికే భారత్ పోరాటం ముగిసింది. సుమిత్ నగాల్, రామ్‌కుమార్ రామనాథన్ తొలి రౌండ్లోనే ఓడారు.

బీసీసీఐ ఏసీయూ చీఫ్‌గా శరద్‌కుమార్

దిల్లీ: బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం(ఏసీయూ) అధిపతిగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి శరద్‌కుమార్ నియమితుడయ్యారు. ఉగ్రవాద నిరోధక సంస్థ ఎన్ఐఏకు నాలుగేళ్లు సారథ్యం వహించిన శరద్‌కుమార్‌ను ఏసీయూ నూతన చీఫ్‌గా బీసీసీఐ ఎంపిక చేసింది. గతనెల 29న జరిగిన బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో శరద్‌కుమార్ పేరుకు ఆమోదముద్ర వేసినట్లు బోర్డు వర్గాలు తెలిపాయి. 68 ఏళ్ల శరద్‌కుమార్ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. 1979 బ్యాచ్ హరియాణ కేడర్‌కు చెందిన శరద్‌కుమార్ 2013 నుంచి 2017 వరకు ఎన్ఐఏ చీఫ్‌గా వ్యవహరించారు.

'ఐబీఏతో తెగతెంపులు చేసుకోండి'

దిల్లీ: అంతర్జాతీయ బాక్సింగ్ సంఘం (ఐబీఏ)తో అనుబంధం కొనసాగిస్తున్న సమాఖ్యల సభ్యత్వాలను రద్దు చేయాలని జాతీయ ఒలింపిక్ కమిటీ (ఎన్‌ఓసీ)లను అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ఆదేశించింది. ఐబీఏతో తెగతెంపులు చేసుకోని ఎన్‌ఓసీలపై 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో నిషేధం విధిస్తామని స్పష్టంచేసింది. "ఐబీఏకు అనుబంధంగా ఉన్న ఎన్‌ఓసీలు తమ సంబంధాలు కొనసాగించవు. ఒకవేళ ఐబీఏతో అనుబంధం కొనసాగిస్తే.. సదరు ఎన్‌ఓసీ క్రీడాకారులు 2028 ఒలింపిక్స్‌లో పాల్గొనలేరు" అని ఎన్‌ఓసీలకు రాసిన లేఖలో ఐఓసీ పేర్కొంది. ఐబీఏతో తెగతెంపులు చేసుకున్న ఐఓసీ.. ప్రపంచ బాక్సింగ్ (డబ్ల్యూబీ)కు మద్దతు ఇస్తోంది.

తెలంగాణ నుంచి సహకారం లేదు..

- క్రిమినల్ కేసుల్లో సమాచార లోపంపై సుప్రీంకోర్టు అసంతృప్తి
- వీడియో కాన్ఫరెన్స్ విచారణలో డీజీపీపై ప్రశ్నల వర్షం
- పోలీసులు, న్యాయవాదుల మధ్య సమన్వయలోపాన్ని సరిదిద్దాలని ఆదేశం
- తీసుకున్న చర్యలపై నాలుగు వారాల్లో అఫిడవిట్ దాఖలుకు నిర్దేశం



ఈనాడు, దిల్లీ: కోర్టు విచారణలో ఉన్న క్రిమినల్ కేసుల సమాచారాన్ని అందించడంలో తెలంగాణ ప్రభుత్వం తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పోలీసు అధికారులు, న్యాయవాదుల మధ్య ఉన్న సమన్వయలోపాన్ని వెంటనే సరిదిద్దుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించింది. సూర్యాపేట డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వట్టె జానయ్య కేసులో దాఖలైన ఛార్జిషీట్ల గురించి రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదికి పూర్తి సమాచారం అందించడంలో విఫలమైన అధికారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వీటన్నిటిపై నాలుగు వారాల్లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది. వట్టె జానయ్యపై గత భారాస ప్రభుత్వ హయాంలో నమోదైన కేసుల్లో ఎప్పుడెప్పుడు ఛార్జిషీట్లు దాఖలయ్యాయన్న వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది చెప్పలేకపోవడంతో జస్టిస్ హృషీకేశ్‌రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్‌భట్టిలతో కూడిన ధర్మాసనం ఆశ్చర్యానికి గురైౖ.. డీజీపీని తమ ముందు హాజరుకావాలని ఈ నెల 1న ఆదేశించింది. దీంతో డీజీపీ జితేందర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుముందు హాజరవగా.. ఆయనపై న్యాయమూర్తులు ప్రశ్నల వర్షం కురిపించారు. 'కేసుల ఛార్జిషీట్లు దాఖలు చేసినప్పుడు వాటి తేదీలు మీ వద్ద ఉంటాయా? లేదా? కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉన్న తెలంగాణలో.. ఏ స్టేషన్‌లో ఏం జరిగినా ఒక్క క్లిక్‌తో అన్ని విషయాలూ డీజీపీకి తెలిసే పరిస్థితి ఉందని పోలీసులు చెబుతున్నారు. మరి ఈ విషయంలో ఎక్కడ తప్పు జరిగిందన్న విషయాన్నైనా మీరు కనీసం కనిపెట్టారా? తప్పు జరిగి ఉంటే ఆ బాధ్యత ఎవరిది? మీ అధికారులదా? లేదంటే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదిదా? ఇందుకు బాధ్యులైన అధికారులపై ఏం చర్యలు తీసుకున్నారు?' అంటూ జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి వరుస ప్రశ్నలు సంధించారు. అందుకు డీజీపీ స్పందిస్తూ.. ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకున్నామని, తమ వద్ద సమాచారం లేకపోవడం వల్లే ఇది జరిగిందని, భవిష్యత్తులో పునరావృతం కానివ్వబోమని ధర్మాసనానికి విన్నవించారు. ఇందులో తమ అధికారిదే తప్పని, ఆయన న్యాయవాదికి అవసరమైన సమాచారం ఇవ్వలేదని అంగీకరించారు. ఆ అధికారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎవర్ని బాధ్యుల్ని చేస్తున్నారు? : జస్టిస్ భట్టి

క్రిమినల్ కేసుల్లో తెలంగాణ నుంచి కోర్టులకు తగిన సహకారం అందడంలేదని డీజీపీని ఉద్దేశించి జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టి వ్యాఖ్యానించగా.. డీజీపీ క్షమాపణలు చెప్పారు. భవిష్యత్తులో అలాంటి లోపాలు లేకుండా చూసుకుంటామని డీజీపీ బదులివ్వగా.. 'ప్రస్తుతం లోపం గురించి ఏమంటారు? దానికి ఎవర్ని బాధ్యుల్ని చేస్తున్నారు?' అని జస్టిస్ భట్టి ప్రశ్నించారు. సంబంధిత అధికారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని డీజీపీ పునరుద్ఘాటించారు. జస్టిస్ హృషీకేశ్‌రాయ్ జోక్యం చేసుకుంటూ.. తెలంగాణ నుంచి తమకు తరచూ ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. తర్వాత జస్టిస్ భట్టి స్పందిస్తూ 'డీజీపీ చెప్పింది విన్నాం, తర్వాత అన్నీ మరిచిపోయి కేసును మూసేశాం అనుకోవద్దు. మా ఆదేశాలకు అనుగుణంగా.. ఏ చర్యలు తీసుకున్నారు, పరిస్థితులను మెరుగుపరచడానికి ఏం చేశారన్నది తెలుసుకోవాలనుకుంటున్నాం. మీ అధికారిని ఇక్కడ హాజరవ్వాలని ఆదేశించడానికి కారణమేంటంటే.. వారి వాదనలు పూర్తిగా రాజకీయ ఆదేశాలకు అనుగుణంగా ఉంటున్నాయి. మీరు దాని ప్రకారం ఎఫ్ఐఆర్‌లను అంగీకరించి ఛార్జిషీట్లు దాఖలు చేస్తున్నారు. అందుకే మేం ఎఫ్ఐఆర్ తేదీ, ఆ తర్వాత ఎన్ని రోజుల్లో ఛార్జిషీట్లు దాఖలు చేశారని అడిగాం. దానిపై డీజీపీని అఫిడవిట్ దాఖలు చేయమని చెప్పండి' అని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది దేవినా సెహగల్‌ను ఆదేశించారు. అంతకుముందు జస్టిస్ భట్టి.. న్యాయవాది దేవినా సెహగల్ కోర్టుకు సహకరిస్తున్న విధానంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అందుకు ఆమె క్షమాపణలు చెప్పారు. మళ్లీ డీజీపీ హాజరుకావాల్సిన అవసరం లేకుండా మినహాయింపునివ్వండి అని ఆమె చేసిన విజ్ఞప్తిని ధర్మాసనం పరిగణనలోకి తీసుకోలేదు. మేం వ్యక్తం చేసిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని.. లేదంటే హాజరు కావాల్సి వస్తుందని జస్టిస్ భట్టి స్పష్టం చేశారు.



అన్నపూర్ణగా భద్రకాళి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో రెండో రోజైన శుక్రవారం వరంగల్ శ్రీభద్రకాళి అమ్మవారు అన్నపూర్ణ అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. - న్యూస్‌టుడే, రంగంపేట(వరంగల్)

దొడ్డు వడ్లకూ రూ.500 బోనస్ ఇవ్వాలి: కేటీఆర్



ఈనాడు, హైదరాబాద్: రైతులు పండించే ప్రతి క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తామంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. కేవలం సన్న వడ్లకే రూ.500 బోనస్ ప్రకటించడం అన్యాయమని, దొడ్డు వడ్లకూ చెల్లించాలని అన్నారు. ఈ మేరకు రైతుల సమస్యలకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావిస్తూ శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. "రాష్ట్రంలో 80 శాతానికి పైగా రైతులు పండించేవి దొడ్డు వడ్లేనన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసు. అయినా సన్న వడ్లకు మాత్రమే బోనస్ చెల్లిస్తామనడం రైతులను మోసం చేయటమే. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎకరాకు రూ.7500 చొప్పున రైతుభరోసా పేరిట ఇస్తామంటూ హామీ ఇచ్చింది. ప్రస్తుతం వానాకాలం సీజన్ పూర్తవుతున్నా ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదు. రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకపోతే పోరాటం చేయక తప్పదు" అని ఆ లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

కోడి కత్తి ప్రాణం తీసింది..

కన్నెపల్లి, న్యూస్‌టుడే: కోడి కాళ్లకు కత్తులు కట్టే వ్యక్తి ఆ కత్తి గాటుతోనే ప్రాణాలు కోల్పోయిన సంఘటన మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం మడవెల్లి పంచాయతీ పరిధిలోని బొత్తపల్లిలో శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. దసరా పండగను పురస్కరించుకొని బొత్తపల్లి గ్రామ శివారులో గుట్టుచప్పుడు కాకుండా కోడిపందేలు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన బండి మధనయ్య(42) ఓ కోడి కాలికి కత్తి కడుతుండగా అది ఒక్కసారిగా ఎగిరింది. ఈ క్రమంలో ఆయన ఎడమ మోచేతికి కత్తి తగలడంతో నరం తెగి తీవ్ర రక్తస్రావమైంది. స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతిచెందారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

రాహుల్‌గాంధీ ఇంటి ముందు ధర్నా

దసరాలోపు రుణమాఫీ చేయకుంటే..

- రైతు ధర్నాలో మాజీ మంత్రి హరీశ్‌రావు

ఈనాడు, మహబూబాబాద్, న్యూస్‌టుడే, తొర్రూరు: ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం అందరికీ షరతులు లేకుండా దసరాలోగా రూ.2 లక్షల పంట రుణాలను మాఫీ చేయాలి.. లేకపోతే పండగ తర్వాత భారాస నేతలందరం దిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఇంటి ముందు ధర్నా చేసి రుణమాఫీ అమలు చేయిస్తామని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో భారాస ఆధ్వర్యంలో చేపట్టిన రైతుధర్నాలో ఆయన పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపం నుంచి ఎడ్లబండిలో ర్యాలీగా ధర్నా వద్దకు చేరుకుని మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి డిసెంబరు 9లోగా రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేదు. దీనిపై నేను రోజూ అడగడంతో ఆగస్టు 15లోగా చేస్తానని పార్లమెంటు ఎన్నికల ముందు చెప్పి ఓట్లు వేయించుకున్నారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట్లాడిన రేవంత్‌రెడ్డి మోసగాడు అని తేలిపోయింది. మొత్తం రుణమాఫీ అయ్యింది హరీశ్‌రావు రాజీనామా చేయాలని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.. మాఫీ అయితే ఈ ధర్నాకు ఇంత మంది ఎందుకు వచ్చారు. 22 లక్షల మందికి మాఫీ చేశామని. మిగతా వారికి కాలేదని మంత్రి తుమ్మలే చెప్పారు. ఆ 22 లక్షల మందికి కూడా మాఫీ కాలేదు.



ఎడ్లబండిపై ర్యాలీగా ధర్నా వేదికకు వస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు, పక్కన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బండి తోలుతున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ★ జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారిపై రైతుల ర్యాలీ

కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో చెప్పాలి

అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ అని చెప్పి ఇప్పుడు సన్నాలకి మాత్రమే అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలి. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో అరాచకం చేస్తున్నారు. మూసీని ఆనుకొని ఉన్న పేదల ఇళ్లు కూలగొడితే ఊరుకోం. కడియం శ్రీహరి కాంగ్రెస్‌లో ఎందుకు చేరారో చెప్పాలి. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుంది. రాజయ్యను గెలిపించుకుందాం" అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ధర్నాలో శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, తాటికొండ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలలో రైతుల ర్యాలీ

జగిత్యాల, న్యూస్‌టుడే: ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, అన్ని రకాల ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని, పెట్టుబడి సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం రైతులు ర్యాలీ నిర్వహించారు. రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో జగిత్యాల-కరీంనగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట సుమారు 3 గంటల పాటు బైఠాయించారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఓ రైతు సొమ్మసిల్లి పడిపోగా పోలీసులు ఆసుపత్రికి తరలించారు. కలెక్టర్ బి.సత్యప్రసాద్ రైతుల నుంచి వినతిపత్రం తీసుకున్నారు.

హైడ్రా చర్యల నిలిపివేతకు హైకోర్టు నిరాకరణ


కూల్చివేతలపై కె.ఎ.పాల్ ప్రజాప్రయోజన వ్యాజ్యం

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా చేపట్టిన చర్యల నిలిపివేతకు హైకోర్టు నిరాకరించింది. స్పష్టమైన అభ్యర్థన లేకుండా గాలిలో ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేతలు చేపట్టారంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ వ్యక్తిగత హోదాలో హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. కె.ఎ.పాల్ వాదనలు వినిపిస్తూ.. చెరువుల రక్షణకు హైడ్రా చేపట్టిన చర్యలు అభినందనీయమని, అయితే కూల్చివేతలు నిబంధనల ప్రకారం జరగడంలేదని, పేదవారికో న్యాయం, పెద్దలకో న్యాయం అన్నట్లుగా ఉందన్నారు. నోటీసులు ఇవ్వకుండా బడుగుల ఇళ్లను కూల్చివేసిన హైడ్రా.. సీఎం సోదరుడికి నోటీసులు జారీ చేసి 30 రోజులు దాటినా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. సర్వే నిర్వహించి ఆక్రమణలు గుర్తించాలని, బాధితులకు నోటీసులిచ్చి వారి వివరణ తీసుకోవాలన్నారు. ఈ పిటిషన్‌పై విచారణ ముగిసేదాకా కూల్చివేతలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని కోరగా ధర్మాసనం నిరాకరించింది. ప్రతివాదుల వాదన వినకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమన్న ధర్మాసనం.. కౌంటరు దాఖలు చేయాలని పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, హైడ్రాకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

గ్రూప్-1 వివాదంపై హైకోర్టు తీర్పు వాయిదా

ఈనాడు, హైదరాబాద్: గ్రూప్-1 పరీక్షల నిర్వహణ వివాదంపై దాఖలైన పిటిషన్లపై సుదీర్ఘ విచారణ అనంతరం హైకోర్టు శుక్రవారం తీర్పు వాయిదా వేసింది. గ్రూప్-1 పోస్టుల భర్తీ నిమిత్తం 2022లో జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయకుండా మరో నోటిఫికేషన్ జారీ చేయడం చెల్లదని, ప్రాథమిక కీలో ఉన్న తప్పులను సవరించాలన్న అభ్యంతరాలను పట్టించుకోకపోవడాన్ని సవాలు చేస్తూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలుచేశారు. అంతకుముందు ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది రాహుల్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కీలో జరిగిన పొరపాట్లను మాత్రమే సవరించామని, కేవలం రెండు ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు తప్పులుండటంతో నిపుణుల కమిటీ సిఫారసుల మేరకు వాటిని తొలగించినట్లు తెలిపారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణలో జాప్యం జరిగి అభ్యర్థులు నష్టపోయారని, నిరుద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, పిటిషన్లను కొట్టివేయాలని కోరారు. దీనిపై పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ. . దాదాపు 7 ప్రశ్నలకు సమాధానాలు తప్పుగా ఉన్నాయన్నారు. సమాధానాలకు దేన్ని ప్రామాణికంగా తీసుకోవాలన్నదానిపై కమిషన్‌కు స్పష్టతలేదని, గతంలో కూడా అవకతవకలు జరగడంతో ఇదే హైకోర్టు పరీక్షలను రద్దు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కీ లో సమాధానాలు సరిగా లేని 7 ప్రశ్నలను తొలగించి, అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసి మెయిన్స్ నిర్వహించాలని కోరారు. ఇరుపక్షాల వాదనలను విన్న న్యాయమూర్తి తీర్పును వాయిదా వేశారు.

ఫోన్ వినియోగంతో పిల్లలకు చేటు



పిల్లలు టీవీ లేదా మొబైల్ స్క్రీన్ చూస్తున్నప్పుడు వారి మెదడు వినియోగం చాలా తక్కువగా ఉంటుంది. దీంతో వారు నేర్చుకొనేది, ఆలోచనలకు పదును పెట్టేది కూడా తక్కువగానే ఉండటం వల్ల మానసిక వికాసానికి చోటుండదు. అలాగే ఫోన్‌లో నిమగ్నమైనప్పుడు చుట్టూ ఉన్నవారితో సంభాషించరు. దీనివల్ల వారి సామాజిక, సమగ్రాభివృద్ధికి చేటు కలుగుతుంది. అదే ఫోన్‌కు దూరంగా ఉన్నప్పుడు పిల్లలు ఆటలను ఆస్వాదిస్తారు. తోటివారితో కలసిపోతారు. ఊహాలోకంలో విహరిస్తారు. పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఇవే కీలకం.

- బెన్ బ్రింకర్, ఫిట్‌నెస్ కోచ్

సన్నాల కొనుగోలుకు ప్రత్యేక కేంద్రాలు!

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఎనిమిది లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని.. ఇందులో ఏడు లక్షల టన్నులు సన్నాలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ రకంగా ఈ జిల్లాలో 408 కేంద్రాల్లో సన్నాలకే కేటాయించే అవకాశాలున్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలో 45,329 ఎకరాల్లో వరి సాగయితే.. మొత్తం సన్నాలే వేశారు. దీంతో ఈ జిల్లాలోని 30 కేంద్రాల్లో సన్నాలే కొనుగోలు చేయనున్నారు.

సాగు విస్తీర్ణం, దిగుబడి ఇలా..

- వరి సాగు: 60.80 లక్షల ఎకరాల్లో
- దిగుబడి అంచనా: 146.70 లక్షల టన్నులు
- కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా: 91.00 లక్షల టన్నులు
- ఇందులో దొడ్డు రకం: 44.00 లక్షల టన్నులు
- సన్న రకం: 47.00 లక్షల టన్నులు

రీసైక్లింగ్‌కు అడ్డుకట్ట పడేలా

రైతుల నుంచి కొనుగోలు చేసే దొడ్డు, సన్న వడ్లకు కనీస మద్దతు ధరను ఎఫ్‌సీఐ చెల్లిస్తుంది. సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. దొడ్డు రకంతో పోలిస్తే సాగు ఖర్చు అధికం, దిగుబడి తక్కువ. దీంతో దొడ్డు రకాల సాగుకు రైతులు ప్రాధాన్యమిస్తున్నారు. అయితే రేషన్‌కార్డుల ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యాన్ని లబ్ధిదారుల్లో ఎక్కువమంది ఉపయోగించట్లేదు. ఈ నేపథ్యంలో రైతుల్ని ప్రోత్సహించేందుకు బోనస్‌గా సన్నాల కొనుగోలుకు దాదాపు రూ.2,400 కోట్లు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం అవుతోంది. రేషన్‌కార్డులపై సన్న బియ్యం ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. బియ్యం రీసైక్లింగ్ జరగకుండా అడ్డుకట్ట వేసేలా ఈ నిర్ణయం దోహదపడనుంది.

నల్గొండ భారాస కార్యాలయ నిర్మాణంపై యథాతథస్థితి

హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: నల్గొండ జిల్లాలో భారత రాష్ట్ర సమితి పార్టీ భవనం నిర్మాణానికి సంబంధించి యథాతథస్థితిని కొనసాగించాలంటూ హైకోర్టు శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కూల్చివేత చర్యలు చేపడతామంటూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జారీ చేసిన నోటీసుల్లో జోక్యం చేసుకోవాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రూ.లక్ష జరిమానా విధిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ భారాస తరఫున రమావత్ రవీందర్‌కుమార్ హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది పి.శ్రీరఘురాం వాదనలు వినిపిస్తూ.. ఇదే భవన నిర్మాణ అనుమతుల తిరస్కరణకు సంబంధించి సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై మరో అప్పీలు పెండింగ్‌లో ఉందని, ఈ నెల 21న విచారణకు రానుందని తెలిపారు. వాదనలను విన్న ధర్మాసనం ఈ అప్పీలును కూడా దాంతో పాటు విచారణ చేపడతామంటూ 21కి వాయిదా వేసింది. అప్పటివరకు భారాస భవన నిర్మాణంపై యథాతథస్థితిని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసింది.

7న రాష్ట్రాలతో కేంద్ర హోం శాఖ సమావేశం

● 6న దిల్లీకి వెళ్లనున్న సీఎం రేవంత్!

ఈనాడు, హైదరాబాద్: దేశంలో 'శాంతిభద్రతలు' అంశంపై అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సీఎస్‌లు, డీజీపీలతో ఈ నెల 7న దిల్లీలో కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. సాధారణ శాంతిభద్రతలు, తీవ్రవాద సమస్యపై చర్చిస్తారు. కేంద్ర హోంమంత్రి హాజరుకానున్న ఈ సమావేశంలో తెలంగాణ నుంచి సీఎస్, డీజీపీతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే అవకాశముంది. ఇందుకు సీఎం ఈ నెల 6వ తేదీనే దిల్లీకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. సీఎం రెండు రోజులపాటు దిల్లీలో పర్యటించనున్నట్లు సమాచారం. ఈ మేరకు సమావేశంలో రాష్ట్రం తరఫున చర్చించాల్సిన అంశాలపై ప్రభుత్వం నివేదిక రూపొందిస్తోంది.

తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావాలి: రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే తెలంగాణ విద్యా విధానంలో మార్పు రావాలని రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి అన్నారు. హైదరాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో శుక్రవారం జరిగిన ఎస్టీయూటీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల నుంచి ఆచార్యుల వరకు తరగతి గదుల్లో మొబైల్ ఫోన్లు వాడుతున్నారని చెప్పారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో తరగతికి ఒక టీచర్ ఉండాలని, అది జరగాలంటే ఒక గ్రామంలో ఉన్న రెండు మూడు పాఠశాలలను విలీనం చేస్తే అయిదుగురు ఉపాధ్యాయులు వస్తారని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నాణ్యమైన విద్య కోసం ఎటువంటి చర్యలు తీసుకోవాలన్న అంశంపై సంఘం నేతల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పర్వత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.సదానందంగౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రణాళికలోని అంశాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నేతలు సదయ్య, ప్రసాద్, గజేందర్, పోల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.







యాదాద్రి విద్యుత్కేంద్రం

యాదాద్రికి ఇంజినీర్లు కావలెను!

667 'ఓ అండ్ ఎం' పోస్టుల భర్తీలో జాప్యం

ఈనాడు, హైదరాబాద్: యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రంలో విద్యుదుత్పత్తిని త్వరగా ప్రారంభించడానికి కీలకమైన ఇంజినీర్ల కొరత ఏర్పడింది. 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ కేంద్రాన్ని ప్రారంభించాలంటే ఆపరేషన్, నిర్వహణ (ఓ అండ్ ఎం) విభాగాలకు 667 మంది ఇంజినీర్లు అవసరం. ఈ పోస్టులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2017 మే 9నే ఉత్తర్వులు జారీచేసింది. నిర్దేశిత గడువు ప్రకారం ఈ కేంద్రం నిర్మాణం పూర్తయితే 2019-21 కల్లా రెండేళ్లలో ఓ అండ్ ఎం ఇంజినీర్ల పోస్టులన్నీ భర్తీ కావాలి. నిర్మాణంలో జాప్యంతో ఈ పోస్టుల భర్తీ గురించి జెన్‌కో పట్టించుకోలేదు. యాదాద్రిలో ఒక్కొక్కటి 800 మె.వా. స్థాపిత ఉత్పత్తి సామర్థ్యం గల 5 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 12న తొలుత రెండో యూనిట్‌లో ప్రయోగాత్మకంగా ఉత్పత్తిని ప్రారంభించారు. వచ్చే నెల 6న ఒకటో యూనిట్‌ను కూడా ప్రారంభించేందుకు నిర్మాణసంస్థ భెల్ ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే డిసెంబరులో 3, 2025 ఫిబ్రవరిలో 4, మార్చి చివరికల్లా 5 యూనిట్‌లో ఉత్పత్తి ప్రారంభించాలని జెన్‌కో పాలకమండలి తాజాగా నిర్మాణ గడువులను పొడిగించింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు పోస్టుల భర్తీ అంశం తెరపైకి వచ్చింది. 2017లోనే రాష్ట్ర ప్రభుత్వం పోస్టులను మంజూరు చేసినా.. వాటి భర్తీకి జెన్‌కో పాలకమండలి ఆమోదముద్ర వేయాల్సి ఉంది.

పదోన్నతులపై వివాదంతోనేనా?

ప్లాంటు మొత్తం పూర్తికావడానికి వచ్చే మార్చి వరకు గడువును పొడిగించిన నేపథ్యంలో అప్పటికి మొత్తం 5 యూనిట్లలో ఉత్పత్తి ప్రారంభమైతేనే మొత్తం 667 మంది ఇంజినీర్లు అవసరమవుతారు. ఇప్పుడే పదోన్నతులిచ్చేసి ఆ పోస్టులన్నీ నింపాలని కొందరు ఇంజినీర్లు సంస్థపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. కానీ రూ.లక్షల్లో జీతాలిచ్చి ఇప్పుడే అన్ని పోస్టులు నింపితే ప్రజాధనం వృథా అవుతుందన్న ఉద్దేశంతో యాజమాన్యం ఆపినట్లు సమాచారం. కొన్ని మాత్రమే భర్తీ చేయడానికి పదోన్నతులిస్తే ఊరుకునేది లేదని కొందరు అడ్డుపడుతున్నారు. ఉత్పత్తి ప్రారంభమయ్యే దశకు చేరినా.. ఈ వివాదం కారణంగా కనీస సిబ్బందిని కూడా నియమించలేదు.





EENADU Vol: 51, Iss: 56 Printed and Published by D N Prasad on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt. Ltd. Printed at Ushodaya Publications, Eenadu Press, Plot No. A-1/1, Block No. 3, Industrial Development Area, Uppal, Hyderabad, Medchal District - 500 039, Telangana State. Published at Eenadu Corporate Office, Ramoji Film City, Anajpur Village, Abdullapurmet Mandal, Ranga Reddy District - 501 512, Telangana State. Editor: D N Prasad. Phone: 040-22232223. RNI No. 27656/75. Regd. No. HSE/1009/2024-26, Eenadu, Hyderabad. Licensed to Post without Pre-payment. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. Founder Ramoji Rao



రాజస్థాన్‌లోని కోటాలో గురువారం దసరా మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాలీవుడ్ నటీమణి, భాజపా నాయకురాలు హేమా మాలిని నృత్యప్రదర్శన

కాంగ్రెస్‌తో.. డ్రగ్స్ ఉచ్చులోకి యువత

దిల్లీలో పట్టుబడిన రూ.5,620 కోట్ల మాదకద్రవ్యాలపై అమిత్ షా విమర్శ ● తుషార్ మా నేత కాదు : కాంగ్రెస్



దిల్లీ, శిమ్లా: కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యువతను క్రీడలు, విద్య, కొత్త ఆవిష్కరణల వైపు తీసుకువెళుతుండగా.. కాంగ్రెస్ పార్టీ మాదకద్రవ్యాల చీకటి ప్రపంచంలోకి నెట్టాలని చూస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిల్లీలో బుధవారం పట్టుబడిన రూ. 5,620 కోట్ల డ్రగ్స్ రాకెట్‌లో కాంగ్రెస్ నేతగా చెబుతున్న తుషార్ గోయల్ పేరు ప్రముఖంగా వినిపిస్తుండటంతో అమిత్ షా విమర్శలు గుప్పించారు. డ్రగ్స్ వ్యవహారంలో కాంగ్రెస్ నేత ప్రమేయం ఉండటం ప్రమాదకరం, సిగ్గుచేటని ధ్వజమెత్తారు. ''కాంగ్రెస్ పాలనలో పంజాబ్, హరియాణాలతోపాటు మొత్తం ఉత్తర భారతంలోని యువత మాదకద్రవ్యాల వల్ల పడిన కష్టాలు చూశాం. రాజకీయ పలుకుబడులతో సంబంధం లేకుండా డ్రగ్ డీలర్ల నెట్‌వర్క్ ఎక్కడున్నా మోదీ ప్రభుత్వం పెకలిస్తుంది'' అని 'ఎక్స్' వేదికగా అమిత్ షా స్పందించారు. తుషార్ గోయల్ దిల్లీ యువజన కాంగ్రెస్ ఆర్టీఐ సెల్ ఛైర్మన్ అని భాజపా చెబుతుండగా.. అఖిల భారత యువజన కాంగ్రెస్ దీనిని ఖండించింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కారణంగా 2022 అక్టోబరు 17న తుషార్‌ను పార్టీ నుంచి బహిష్కరించినట్లు తెలిపింది. భాజపా నేతలతో తుషార్ గోయల్ దిగిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన కాంగ్రెస్ మీడియా హెడ్ పవన్ ఖేడా.. కేంద్ర మంత్రులు అబద్ధాలను ఎలా ప్రచారం చేస్తున్నారో చూడండని వ్యాఖ్యానించారు. భాజపా జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ వాదనను తిరస్కరించారు. డ్రగ్స్ కేసులో తుషార్ పేరు బయటకురాగానే పాత తేదీతో లేఖను సృష్టించారని ఆరోపించారు. కాంగ్రెస్ చెబుతున్నదే నిజమైతే 'డిజిటల్ ప్రూఫ్' చూపాలని డిమాండ్ చేశారు. హిమాచల్ ప్రదేశ్‌లోని బిలాస్‌పుర్‌లో భాజపా రాష్ట్ర శాఖ ఏర్పాటుచేసిన సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల వ్యసనం పెరుగుతోందన్నారు. దిల్లీలో భారీగా పట్టుబడిన డ్రగ్స్ వెనుక కాంగ్రెస్ నేత హస్తం ఉన్నట్లు నడ్డా తెలిపారు.

దిల్లీ డ్రగ్స్ వెనుక.. దుబాయ్ వీరేంద్ర!

ఇంటర్నెట్ డెస్క్: దిల్లీలో బుధవారం పట్టుబడిన రూ.5,620 కోట్ల విలువైన కొకైన్, గంజాయి వెనుక అంతర్జాతీయ స్మగ్లర్ల హస్తం ఉన్నట్లు గుర్తించారు. మాదకద్రవ్యాల ముఠా సూత్రధారిగా దుబాయ్‌లో ఉంటున్న భారతీయుడు వీరేంద్ర బసోయా పేరు వినిపిస్తోంది. ఈ కేసులో అయిదో నిందితుడు జితేంద్రపాల్ సింగ్ అలియాస్ జెస్సీ గురువారం బ్రిటన్‌కు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అమృత్‌సర్‌లో అరెస్టు చేశారు. ఈ ముఠాకు దేశవ్యాప్తంగా నెట్‌వర్క్ ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. జెస్సీ గత 17 ఏళ్లుగా బ్రిటన్‌లోనే ఉంటున్నాడు. భారత్‌లో మత్తుపదార్థాల వ్యాపారం పర్యవేక్షణ నిమిత్తం పంజాబ్‌కు వచ్చాడు. దిల్లీలో జరుగుతున్న అరెస్టులతో అప్రమత్తమై తిరిగి బ్రిటన్‌కు వెళ్లే ప్రయత్నాల్లో ఉండగా అరెస్టు చేశారు. అంతకుముందు పట్టుబడిన నిందితులు పోలీసు విచారణలో దుబాయ్‌లోని వీరేంద్ర పేరు చెప్పినట్లు సమాచారం. గతేడాది పుణెలో స్వాధీనం చేసుకొన్న రూ.3,000 కోట్ల మ్యావ్-మ్యావ్ డ్రగ్స్ వెనుక కూడా ఇతడి హస్తం ఉన్నట్లు గుర్తించారు. అప్పట్లో పోలీసులు దిల్లీ సమీపంలోని పిలాంజిలో గల వీరేంద్ర ఇంటిపై దాడి చేయగా.. తప్పించుకొన్నాడు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే కుమార్తెతో వీరేంద్ర కుమారుడి వివాహం గతేడాది జరిగింది. పోలీసులు డ్రగ్స్ కేసులో వీరేంద్రను గతంలో అరెస్టు చేసినా.. బెయిలుపై వెంటనే బయటకు వచ్చాడు. ఆ తర్వాత దుబాయ్‌కు మకాం మార్చి, అంతర్జాతీయ డ్రగ్ సిండికేటుతో కలిసి వ్యాపార కార్యకలాపాలు కొనసాగించాడు. ఈ క్రమంలో తుషార్ గోయల్‌తోనూ జత కలిశాడు. దుబాయ్ నుంచి వచ్చే ప్రతి కొకైన్ లావాదేవీకి రూ.3 కోట్లు ఇస్తానని అతడితో ఒప్పందం చేసుకొన్నట్లు తెలుస్తోంది.

వైట్‌హౌస్‌లో ఇద్దరు భారతీయ అమెరికన్లకు శిక్షణ

వాషింగ్టన్: భారత సంతతికి చెందిన ఇద్దరు యువతులకు అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధంలో ఫెలోషిప్‌లు లభించాయి. 2024-25 సంవత్సరానికి ఫెలోషిప్‌లు పొందిన మొత్తం 15 మందిలో ఈ ఇద్దరు భారతీయ అమెరికన్లు ఉన్నారు. వారిలో ఒకరు బోస్టన్‌కు చెందిన పద్మినీ పిళ్ళై కాగా, రెండోవారు న్యూయార్క్‌కు చెందిన నళినీ టాటా. ప్రతిభావంతులైన యువ అమెరికన్లు పరిపాలన వ్యవహారాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతోపాటు సామాజిక నాయకత్వంలో వ్యక్తిగతంగా పాలు పంచుకునే అవకాశాన్ని ఇవ్వడానికి 1965 నుంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. తాజాగా ఎన్నికైన 15 మంది ఏడాదిపాటు వైట్‌హౌస్‌లో ఉండి మంత్రులు, ఉన్నతాధికారులతో కలసి పనిచేస్తారు. తరవాత తమ తమ సామాజిక గ్రూపులలో నాయకత్వ పాత్ర పోషించడానికి వారికి ఈ అనుభవం తోడ్పడుతుంది. పద్మినీ పిళ్లైని సామాజిక భద్రతా విభాగంలో, నళినీ టాటాను వైట్ హౌస్ క్యాబినెట్ వ్యవహారాల విభాగంలో నియోగిస్తారు. పద్మిని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ)లో శాస్త్రజ్ఞురాలిగా కొవిడ్, క్యాన్సర్లపై పరిశోధనలు చేస్తున్నారు. నళినీ టాటా స్లోయేన్ కేటరింగ్ క్యాన్సర్ పరిశోధనా కేంద్రంలో న్యూరోసర్జన్.

10 మీటర్ల ఎత్తయిన చందమామ నమూనా!

- చంద్రయాన్ విజయానికి గుర్తుగా ఐఐఎస్ఎఫ్‌లో ఏర్పాటుకు నిర్ణయం

దిల్లీ: ఇండియా ఇంటర్‌నేషనల్ సైన్స్ ఫెస్టివల్ (ఐఐఎస్ఎఫ్)కు ఈ ఏడాది గువాహటిలోని ఐఐటీ వేదిక కాబోతోంది. నవంబరు 30 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని కేంద్ర శాస్త్ర సాంకేతిక వ్యవహారాల శాఖ, విజ్ఞాన భారతి అనే స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. గత ఏడాది చంద్రయాన్-3 ప్రాజెక్టు విజయానికి నిదర్శనంగా ఈ వేదిక వద్ద 10 మీటర్ల ఎత్తు, 7 మీటర్ల వ్యాసం కలిగిన ఒక చందమామ నమూనాను ఏర్పాటు చేయబోతున్నారు. బ్రిటిష్ ఆర్టిస్ట్ లూక్ జెర్రమ్ దీన్ని సిద్ధం చేస్తారు. ఇందులో ఒక్కో సెంటీమీటరు ప్రాంతం.. చందమామ ఉపరితలంపై 5 కిలోమీటర్ల ప్రాంతాన్ని ప్రతిబింబిస్తుంది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత విజయాలను గుర్తుచేసుకునేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కేంద్ర శాస్త్ర, సాంకేతిక వ్యవహారాల శాఖ మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. ఇందులో ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలిచేందుకు అవసరమైన ఆలోచనలపై ఈ కార్యక్రమంలో చర్చలు జరుగుతాయని చెప్పారు.

హిమాచల్‌లో టాయిలెట్ ట్యాక్స్ వివాదం.. అబ్బే ఉత్తిదే అన్న సుఖు సర్కారు

ఇంటర్నెట్ డెస్క్: హిమాచల్ ప్రదేశ్‌లో 'టాయిలెట్ సీట్ ట్యాక్స్' వివాదాస్పదమైంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషనే ఇందుకు కారణం. పట్టణ ప్రాంతాల్లో ఒక్కో టాయిలెట్ సీటుకు రూ.25 చొప్పున పన్ను వసూలు చేయాలని, ఒక ఇంట్లో ఎన్ని టాయిలెట్లు ఉంటే అన్నింటిపైనా పన్ను చెల్లించాల్సిందేనని ఆ ఉత్తర్వుల సారాంశం. ఇది రాజకీయ విమర్శలకు దారితీయడంతో.. అబ్బే అంతా ఉత్తిదే అని రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. దీనిపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. "నమ్మశక్యంగా లేదు. ప్రధాని స్వచ్ఛతను ఒక ఉద్యమంలా చేస్తుండగా, టాయిలెట్లు ఉన్నవారిపై కాంగ్రెస్ పన్నులు వేస్తోంది" అని విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్ జలశక్తి విభాగం దీనిపై స్పందించింది. ' 'టాయిలెట్ సీట్ల సంఖ్య ఆధారంగా పన్నులు విధిస్తామని, మురుగునీటి కనెక్షన్లు ఇస్తామనే వార్తల్లో వాస్తవం లేదు. గతంలో లాగానే మురుగునీటి కనెక్షన్లు మంజూరు చేస్తాం. ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషను నీటిపన్నుకు సంబంధించినది మాత్రమే" అని స్పష్టత ఇచ్చింది.

పాకిస్థాన్ పర్యటనకు కేంద్రమంత్రి జైశంకర్

- 15–16 తేదీల్లో ఎస్సీవో సమావేశం

దిల్లీ: విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నెల 15-16 తేదీల్లో ఇస్లామాబాద్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) వార్షిక సమావేశానికి ఆయన హాజరుకానున్నారు. ఈ విషయాన్ని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ శుక్రవారం వెల్లడించారు. ఈసారి ఎస్సీవో సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న పాకిస్థాన్ నుంచి ఆహ్వానం అందినట్లు ఆగస్టు 30న కేంద్రం ధ్రువీకరించింది. ఈ శిఖరాగ్ర సమావేశంలో ఎస్సీవో సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులు ఆయా దేశాల మధ్య ఆర్థిక, సామాజిక-సాంస్కృతిక, మానవతా సహకారంపై దృష్టి సారించనున్నారు. దీంతో పాటు పలు దఫాలుగా సీనియర్ అధికారుల సమావేశాలూ జరగనున్నాయి. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత భారత మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. గతంలో 2015 డిసెంబరులో సుష్మా స్వరాజ్ ఇస్లామాబాద్ వెళ్లారు. జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించడం, ఆర్టికల్ 370 రద్దు వంటి పరిణామాల తర్వాత పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ నేపథ్యంలో జైశంకర్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. షాంఘైలో 2001లో జరిగిన శిఖరాగ్ర సదస్సులో ఎస్సీవో ఏర్పాటైంది. తొలుత ఇందులో రష్యా, చైనా, కిర్గిజ్ రిపబ్లిక్, కజక్‌స్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లు ఉండగా.. 2017లో భారత్, పాకిస్థాన్‌లు శాశ్వత సభ్యత్వం పొందాయి. గతేడాది భారత్ ఆతిథ్యంలో వర్చువల్‌గా జరిగిన ఈ సదస్సు సందర్భంగా ఇరాన్ శాశ్వత సభ్య దేశంగా చేరింది.

శ్రీలంక అధ్యక్షుడితో భేటీ

కొలంబో: విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ శుక్రవారం శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకేతో సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సహకారాన్ని మరింత పటిష్ఠపరచుకోవడంపై చర్చించారు. శ్రీలంక ఆర్థిక పునర్నిర్మాణానికి భారత్ సహాయం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక రోజు పర్యటన నిమిత్తం లంకకు వచ్చిన జైశంకర్ ఆ దేశ ప్రధాని హరిణి అమరసూర్యను, విదేశీ వ్యవహారాల మంత్రి విజితా హెరాత్‌ను కూడా కలుసుకున్నారు. గత నెల 23న దిసనాయకే నేతృత్వంలో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ) ప్రభుత్వం ఏర్పడిన పక్షం రోజులకే శ్రీలంకను సందర్శించిన మొట్టమొదటి విదేశీ ప్రతినిధి జైశంకరే. పర్యాటకం, ఇంధనం, జాతీయ భద్రత, మత్స్య వనరులు, పెట్టుబడుల రంగాలలో భారత్‌తో సహకార వృద్ధికి చర్చలు జరిపామని అధ్యక్షుడు దిసనాయకే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. జైశంకర్ శుక్రవారం శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, ప్రతిపక్ష నాయకుడు సజిత్ ప్రేమదాసతోనూ భేటీ అయ్యారు.



అనుర కుమార దిసనాయకేతో జైశంకర్



గోరఖ్‌పుర్‌లో గురువారం ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో చదరంగం ఆడుతున్న దేశంలోనే అత్యంత పిన్న వయస్కుడైన ఫిడే రేటెడ్ చదరంగం క్రీడాకారుడు కుశాగ్ర అగర్వాల్. ఈ చిన్నారి వయసు 5 ఏళ్ల 11 నెలలు మాత్రమే కావడం విశేషం.

నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులను జైలుకు పంపిస్తాం

- స్టే మంజూరు చేయలేం
- గుజరాత్ కూల్చివేతలపై సుప్రీంకోర్టు

దిల్లీ: గుజరాత్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత ప్రక్రియపై స్టే మంజూరు చేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే నిబంధనలను ఉల్లంఘించి కూల్చివేస్తే అధికారులను జైలుకు పంపిస్తామని.. ఆ నిర్మాణాలను తిరిగి నిర్మించమని ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొంది. గిర్ సోమనాథ్ జిల్లాలో ఇస్లాం నిర్మాణాలను, ముస్లింల నివాసాలను అధికారులు కూల్చివేస్తున్నారని, సుప్రీంకోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. యథాతథ స్థితిని కొనసాగించాలంటూ పిటిషనర్లు చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది.

హైకోర్టులు వాటి తీర్పులను వెనక్కితీసుకోవడంపై మార్గదర్శకాలిస్తాం

- సుప్రీంకోర్టు వెల్లడి

దిల్లీ: బహిరంగ విచారణ సమయంలో ఇచ్చిన ఆదేశాలను ఆ తర్వాత వాటంతటవే మార్చివేస్తున్న హైకోర్టుల తీరును కట్టడి చేసేలా మార్గదర్శకాలు రూపొందిస్తామని సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. మాజీ ఐఏఎస్ అధికారిపై నమోదైన మనీలాండరింగ్ కేసును కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు ఆ నిర్ణయాన్ని మార్చుకుని మళ్లీ దానిని విచారణకు చేపట్టడాన్ని సవాల్ చేస్తూ వ్యాజ్యం దాఖలైంది. శుక్రవారం దీనిపై విచారణ సందర్భంగా జస్టిస్ అభయ్ ఎస్.ఓక్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనం... హైకోర్టులకు మార్గదర్శకాల జారీ విషయాన్ని తెలిపింది. తదుపరి విచారణను నవంబరు 22వ తేదీకి వాయిదా వేసింది.

కేసుల పరిష్కారానికి సమయాన్ని నిర్దేశించాలన్న పిటిషన్ కొట్టివేత

దిల్లీ: బాంబే హైకోర్టులో పెండింగ్ కేసుల పరిష్కారానికి సమయాన్ని నిర్దేశించి తీర్పులు వెలువడేలా ఆదేశించాలన్న పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం తోసిపుచ్చింది. బాంబే హైకోర్టుకు మంజూరైన పోస్టుల ప్రకారం 92 మంది జడ్జీలు ఉండాలని, కానీ 62 మంది న్యాయమూర్తులే ఉన్నారని జస్టిస్ అభయ్ ఎస్.ఓక్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం తెలిపింది. ప్రతి ఒక్క న్యాయమూర్తిపై వందకుపైగా కేసుల భారం ఉందని, ఇటువంటి పరిస్థితుల్లో నిర్దిష్ట సమయంలోగా తీర్పులివ్వాలని ఆదేశించలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది.

చైనా ప్రాజెక్టుల భద్రతకు పాక్ అదనపు నిధులు

ఇస్లామాబాద్: ఈ ఏడాది జూన్‌లో 2.127 లక్షల కోట్ల రూపాయల రక్షణ బడ్జెట్‌ను ఆమోదించిన పాకిస్థాన్ ప్రభుత్వం తమ గడ్డపై చైనా వ్యాపారాలను రక్షించడానికి గురువారం రూ.4,500 కోట్ల అదనపు గ్రాంటును మంజూరు చేసింది. అందులో రూ.3,540 కోట్లను సైన్యానికి, రూ.950 కోట్లను నౌకాదళానికి కేటాయించాలని పాక్ మంత్రివర్గ ఆర్థిక సమన్వయ సంఘం (ఈసీసీ) గురువారం నిర్ణయించింది. చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా (సీపెక్) కింద పాక్‌లో బీజింగ్ నిర్మిస్తున్న ప్రాజెక్టులపై ఉగ్రదాడులు పెరిగిపోతున్నాయి. వీటిని నిరోధించడానికి ఉమ్మడి భద్రతా సంస్థను ఏర్పాటు చేసి అదనపు భద్రతా చర్యలు తీసుకోవాలని చైనా డిమాండ్ చేస్తోంది. ఈ మేరకు ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని ఒత్తిడి చేస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రూ.4,500 కోట్ల అదనపు గ్రాంటును ఈసీసీ మంజూరు చేసింది. 2015లో సీపెక్ ప్రాజెక్టు మొదలైంది. దీనిలో మొదటి దశ కింద 2,520 కోట్ల డాలర్ల విలువైన 38 ప్రాజెక్టులను పూర్తిచేశాయి. సీపెక్-2 కింద 2,680 కోట్ల డాలర్ల విలువైన 26 ప్రాజెక్టులను చేపడుతున్నారు. ఉగ్రదాడుల వల్ల ఈ ప్రాజెక్టులు ఆలస్యమవుతున్నాయి.

చైనా ఎగుమతుల వెల్లువకు కాంగ్రెస్సే కారణం: పీయూష్ గోయల్

వాషింగ్టన్: గతంలో కాంగ్రెస్ నాయకత్వంలోని సంకీర్ణ ప్రభుత్వాల హయాములోనే చైనా నుంచి కారు చవక నాసిరకం వస్తువులు వెల్లువలా వచ్చిపడి భారత పరిశ్రమలను దెబ్బతీశాయని కేంద్ర పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఇలా చైనా ప్రాబల్యం పెరగడానికి కారకులైనవారే ఇప్పటికీ చైనాను వెనకేసుకొస్తున్నారని, ప్రశంసిస్తున్నారని విమర్శించారు. గురువారం ఆయన వాషింగ్టన్‌లో భారతీయ విలేకరులతో మాట్లాడుతూ 2004లో చైనాతో భారత వాణిజ్య లోటు 180 కోట్ల డాలర్లేననీ, 2014 వచ్చేసరికి అది 30 రెట్లు పెరిగి 4,300 కోట్ల డాలర్లయిందని వివరించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గత నెలలో అమెరికాలో పర్యటించినపుడు చైనా ప్రపంచానికే ఫ్యాక్టరీగా ఎదగడానికి కారణం అమెరికా, భారత్ వంటి దేశాలేనని ఆరోపించారు.

నా కుమారుడి హంతకుడినీ చంపాలి

- యూపీలో హత్యకు గురైన దళిత ఉపాధ్యాయుడి తండ్రి ఆవేదన

అమేఠీ: తన కుమారుడితో పాటు అతడి భార్య, కుమార్తెలను కాల్చి చంపిన నిందితుడిని కూడా అదే విధంగా కాల్చి చంపాలని మృతుడి తండ్రి రామ్ గోపాల్ శుక్రవారం ఆవేదనగా పేర్కొన్నారు. తన కుమారుడు మరణించడంతో తనను చూసుకునే దిక్కులేకుండా పోయిందన్నారు. తనకు మరో కుమారుడు ఉన్నాడని, వేరేగా నివసిస్తున్న అతనికి ప్రభుత్వ ఉద్యోగం వస్తే సంతోషిస్తానంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిందితుడిగా భావిస్తున్న చందన్ వర్మ ఎవరో, అతని కులమేంటో తనకు తెలియదని, తాను మాత్రం దళితుడినని తెలిపారు. అంతకు ముందు ఆయన తన కుటుంబ సభ్యుల మృతదేహాలతో రాయ్‌బరేలీలోని ఊంచహార్ ప్రాంతంలో సుదామపురి గ్రామానికి చేరుకున్నారు. స్థానిక ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తరఫున అమేఠీ ఎంపీ కిశోరి లాల్ రాయ్‌బరేలీ చేరుకున్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీతో మృతుడి తండ్రి ఫోనులో మాట్లాడే ఏర్పాటు చేశారు. అమేఠీలోని అహోరవా భవానీ ప్రాంతంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ (35), ఆయన భార్య పూనమ్ (32), కుమార్తెలు దృష్టి (6), సుని (1)లను గురువారం సాయంత్రం ఓ వ్యక్తి కాల్చి చంపాడు. గతంలో పూనమ్‌ను వేధించిన చందన్ వర్మ ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. ఈ ఘటనపై ప్రతిపక్షాలు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు.

'టైం మెషీన్' పేరుతో రూ.35 కోట్లు కొల్లగొట్టిన జంట

కాన్పుర్: టైం మెషీన్‌తో వయసును, యవ్వనాన్ని తిరిగి కోరుకునేవారిని లక్ష్యంగా చేసుకుని రూ.35 కోట్లతో ఉడాయించింది కాన్పుర్‌కు చెందిన ఓ జంట. సాకేత్‌నగర్‌లో రాజీవ్‌కుమార్ దూబే, అతని భార్య రష్మీ దూబే రివైవల్ పేరిట థెరపీ సెంటర్‌ను ప్రారంభించారు. అందులో 'హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ'ని టైం మెషీన్ ద్వారా అందిస్తామని కస్టమర్లను నమ్మించారు. కాన్పుర్‌లో కలుషితమైన గాలితో ప్రజలు వృద్ధాప్యం బారిన పడుతున్నారని, టైం మెషీన్‌తో 65 ఏళ్ల వయసు ఉన్న వారిని 25 ఏళ్ల వారిగా మారుస్తామని ఆ దంపతులు కరపత్రాలతో ప్రచారం చేశారు. దీని కోసం పలు ప్యాకేజీలను కూడా ప్రకటించారు. వీరి మోసాలకు బలైన బాధితురాలు రేణు సింగ్ రూ.7లక్షల వరకు మోసపోయారు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించారు. పలువురిని మోసం చేసి రూ.35 కోట్లు సంపాదించిన ఆ జంట విదేశాలకు పారిపోయిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని థెరపీ సెంటర్‌లో తనిఖీలు చేస్తున్నట్లు డీసీపీ అంకితా శర్మ వెల్లడించారు.

భారత్ మరింత బలోపేతం కావాలి

- ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్


కోటా: భారత్ ఎప్పటికీ హిందూ దేశంగానే ఉంటుందని, మరింత ప్రగతిశీలతను, పోటీతత్వాన్ని, బలాన్ని సంతరించుకోవాలని ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ తెలిపారు. రాజస్థాన్‌లో రెండు రోజులుగా పర్యటిస్తున్న ఆయన శుక్రవారం బరన్‌లో వాలంటీర్లతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అడిగిన ప్రశ్నలకు భాగవత్ సమాధానాలిచ్చారు. సమాజంతో ఆరెస్సెస్ అనుసంధానం గురించి మాట్లాడుతూ కొత్త వారితో పరిచయాలను పెంచుకుని వారిని సన్నిహితులుగా, సహచరులుగా మార్చుకోవాలని, ఆ తర్వాత స్వచ్ఛంద కార్యకర్తలుగా మలచుకోవాలని సూచించారు. అనంతరం వాలంటీర్లతో కలిసి భాగవత్ స్థానిక శివాలయంలో మొక్కలు నాటారు.

పుణెలో యువతిపై సామూహిక అత్యాచారం

పుణె: మహారాష్ట్రలోని పుణెలో దారుణం చోటుచేసుకుంది. ఓ యువతిపై ముగ్గురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పుణెకు చెందిన 21ఏళ్ల యువతి గురువారం అర్ధరాత్రి తన స్నేహితుడితో బోప్‌దేవ్ ఘాట్ ప్రాంతానికి వెళ్లింది. వీరిని గమనించిన ముగ్గురు దుండగులు యువకుడిపై దాడిచేసి.. ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అనంతరం వారు అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో ఆ జంట పోలీసులను ఆశ్రయించింది. ఈ ఘాతుకానికి పాల్పడిన వారి ఆచూకీ కోసం 10 బృందాలను ఏర్పాటు చేశామని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పోలీసులు శుక్రవారం ఉదయం పేర్కొన్నారు.

చంద్రుడిపై టిక్కుటిక్కుమన్న

రోలెక్స్ వాచికి రూ.3.35 కోట్లు!



ఇంటర్నెట్ డెస్క్: చంద్రుడిపైకి వెళ్లొచ్చిన వ్యోమగామి ధరించిన రోలెక్స్ చేతి గడియారం వేలానికి సిద్ధమైంది. టెక్సాస్‌కు చెందిన వ్యోమగామి ఎడ్గార్ మిచెల్ ధరించిన వాచీని ఈ నెల 24న వేలం వేయనున్నారు. ఇది రూ.3.35 కోట్లకు పైగా ధర పలుకుతుందని అంచనా. 1970లో నాసా మిషన్ అపోలో-13లో సాంకేతిక సమస్య తలెత్తి అందులోని సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1971లో మిచెల్ అపోలో-14 మిషన్‌లో చంద్రునిపైకి వెళ్లి వారిని రక్షించారు. ఇందుకుగాను 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడం' అవార్డును ఆయన అందుకున్నారు. చంద్రునిపై నడిచిన ఆరోవ్యక్తిగా మిచెల్ నిలిచారు. ఆ మిషనులో ఈ గడియారాన్ని మిచెల్ ధరించినట్లు పలు ఫొటోల ద్వారా వెల్లడైంది. నాటి గడియారాన్ని 'ఆర్ఆర్ ఆక్షన్ హౌస్' తాజాగా వేలం వేయనుంది. ఇందులో ఎరుపు, నీలం రంగులు కలిసి ఉండటంతో 'ది -జీఎంటీ మాస్టర్ పెప్సీ' అనే పేరు పెట్టారు. వ్యోమగాములు స్థానిక, గ్రీన్‌విచ్ మీన్ సమయాలను తెలుసుకునేందుకు ఉపయోగపడేలా అమెరికా దీన్ని రూపొందించింది.

బొగ్గు కన్నా ఎల్ఎన్‌జీతోనే పర్యావరణానికి నష్టం!

దిల్లీ: ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ)ను పర్యావరణ అనుకూల ఇంధనంగా భావిస్తుంటారు. వంట, విద్యుత్ కర్మాగారాలు, పరిశ్రమల్లో దీన్ని ఉపయోగిస్తుంటారు. అయితే 20 ఏళ్లలో బొగ్గు కన్నా 33 శాతం ఎక్కువగా గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలకు ఇది కారణమైనట్లు తాజా అధ్యయనం పేర్కొంది. 100 ఏళ్ల కాలంలో మాత్రం ఎల్ఎన్‌జీతో కలిగిన గ్రీన్‌హౌస్ ప్రభావం.. ఇంచుమించుగా బొగ్గు స్థాయిలో లేదా కొంచెం ఎక్కువగా ఉందని తెలిపింది. సహజ వాయువు.. మిథేన్‌తో తయారవుతుంది. ఎల్ఎన్‌జీగా మార్చడానికి దీన్ని మైనస్ 105 డిగ్రీల సెల్సియస్‌కు చల్లబర్చాల్సి ఉంటుంది. ఫలితంగా దాని పరిమాణం 600 రెట్లు తగ్గుతుంది. ద్రవ రూపంలో ఉండటం వల్ల దాన్ని సురక్షితంగా, సమర్థంగా రవాణా చేయవచ్చు. అయితే ప్రాసెసింగ్, రవాణాను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఇది బొగ్గు కన్నా ఎక్కువగా పర్యావరణంపై ప్రభావం చూపుతోందని అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.

ఎయిర్ ఇండియా విమానంలో పొగలు

తిరువనంతపురం: కేరళలోని తిరువనంతపురం నుంచి మస్కట్‌కు బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానంలో పొగలు రావడం కలకలం సృష్టించింది. శుక్రవారం 142 మంది ప్రయాణికులతో తిరువనంతపురం విమానాశ్రయం నుంచి ఉదయం 10.30 గంటల సమయంలో టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే ఎయిర్ ఇండియా విమానంలో అధికారులు పొగను గుర్తించారు. వెంటనే విమానాన్ని తిరిగి సురక్షితంగా కిందకు దించారు.

ఉగ్ర జాబితా నుంచి తాలిబన్లను తొలగించిన రష్యా

మాస్కో: అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ల పాలనను ఇప్పటికీ పలు ప్రపంచ దేశాలు అధికారికంగా గుర్తించడం లేదు. ఈ క్రమంలో తాలిబన్లకు ఊరట కలిగించే నిర్ణయం రష్యా నుంచి వెలువడింది. ఉగ్రవాద సంస్థల జాబితా నుంచి తాలిబన్లను తొలగించాలని అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకొన్నట్లు రష్యా విదేశాంగ శాఖ ప్రకటించింది.

2021 ఆగస్టులో అఫ్గానిస్థాన్ నుంచి అమెరికా బలగాల ఉపసంహరణ తర్వాత.. అక్కడి పాలన తాలిబన్ల చేతుల్లోకి వెళ్లింది. ఆ తర్వాత చైనా, యూఏఈ మాత్రమే తాలిబన్ రాయబారులను అంగీకరించాయి. 2003లో 'తాలిబన్'ను ఉగ్రవాద సంస్థల జాబితాలో చేర్చిన రష్యా.. ఇటీవలి కాలంలో తన వైఖరి మార్చుకొంది. ఈ అంశంపై గత జులైలో మాట్లాడిన రష్యా అధ్యక్షుడు పుతిన్.. తాలిబన్ ఉద్యమాన్ని ఉగ్రవాదంపై పోరులో భాగంగానే చూస్తామని చెప్పారు. తాజా పరిణామాలపై రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ మాట్లాడుతూ.. అఫ్గాన్ ప్రభుత్వంతో రాజకీయ, వాణిజ్య, ఆర్థిక సంబంధాలను కొనసాగించేందుకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు.



మాస్కోలో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్‌తో అఫ్గానిస్థాన్ తాత్కాలిక విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖి



ఇజ్రాయెల్ దాడుల్లో ఇటీవల మరణించిన హెజ్‌బొల్లా నాయకుడు నస్రల్లా సంస్మరణార్థం శుక్రవారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో నిర్వహించిన ప్రార్థనకు పెద్దఎత్తున హాజరైన ప్రజలు. కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇరాన్ సుప్రీం నాయకుడు ఖమేనీ చేతిలో తుపాకీ (వృత్తంలో).

ఈనాడు సినిమా

విజయ్ 69వ చిత్రం ప్రారంభం


కేవీఎన్, విజయ్, హెచ్.వినోద్

రాజకీయ రంగ ప్రవేశం చేసిన తమిళ కథానాయకుడు విజయ్ 'గోట్' సినిమాతోనే కెరీర్‌కి ముగింపు పలుకుతారని భావించారంతా! కానీ ఆయన తన 69వ చిత్రాన్ని పట్టాలెక్కించారు. ఇదే విజయ్ ఆఖరి సినిమా అని తమిళ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. హెచ్.వినోద్ దర్శకత్వంలో, కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ చిత్రం రూపొందుతోంది. వెంకట్ కె.నారాయణ నిర్మాత. విజయ్‌కి జోడీగా పూజా హెగ్డే నటిస్తోంది. బాబీ దేవోల్ ముఖ్యభూమిక పోషిస్తున్నారు. ప్రియమణి, మమితా బైజు, ప్రకాశ్‌రాజ్, గౌతమ్ మేనన్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైందీ చిత్రం. శనివారం నుంచి రెగ్యులర్ చిత్రీకరణని మొదలు పెడతారు. ''మూడు దశాబ్దాలుగా వెండితెరపై విలక్షణ నటనతో బాక్సాఫీస్‌ని ప్రభావితం చేస్తున్న విజయ్ కెరీర్‌లో అత్యంత ప్రధానమైన, చరిత్రాత్మకమైన చిత్రమిది. అందుకు తగ్గట్టుగానే అత్యంత భారీగా, తరాలు గుర్తుపెట్టుకునేలా సినిమాని తెరకెక్కిస్తాం. పాన్ ఇండియా స్థాయిలో 2025 అక్టోబరులో మా చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తుంద''ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: సత్యన్ సూర్యన్, సంగీతం: అనిరుధ్.


పూజా హెగ్డే, విజయ్

షారుక్ సాహసయాత్ర..?


షారుక్

యాక్షన్, ప్రేమకథలు, కామెడీ ఎంటర్‌టైనర్లతో మెప్పించిన బాలీవుడ్ కథానాయకుడు షారుక్ ఖాన్.. ఇప్పుడు తన రాబోయే చిత్రం కోసం సాహసికుడుగా అవతారమెత్తనున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే 'స్త్రీ 2'తో బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకున్న దర్శకుడు అమర్ కౌశిక్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ''ఏడాది పూర్తి కావొస్తున్నా ఇప్పటి వరకూ తెరపైకి రాని షారుక్.. వచ్చే ఏడాది వరుసగా మూడు చిత్రాలని ప్రకటించడానికి సన్నాహాలు చేస్తున్నారు. అందులో ఒకటే ఈ ప్రాజెక్టు. కొంత కాలంగా అమర్ కౌశిక్, షారుక్‌ల మధ్య రాబోయే ఈ చిత్రం గురించి చర్చలు జరుగుతున్నాయి. భారీ బడ్జెట్‌తో అడ్వెంచర్ చిత్రంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో అడవుల్లో సాహసయాత్ర చేసే వ్యక్తిగా మునుపెన్నడూ పోషించని పాత్రలో కనిపించనున్నారు షారుక్. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నార''ని షారుక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

ప్రముఖ గాయని పి.సుశీలకు తమిళనాడు ప్రభుత్వ పురస్కారం


పి.సుశీలతో ముఖ్యమంత్రి స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: ప్రముఖ సినీ నేపథ్య గాయని పి.సుశీలకు తమిళనాడు ప్రభుత్వం 2023 సంవత్సరానికి గానూ 'కలైజ్ఞర్ నినైవు కలైతురై విత్తగర్' (కరుణానిధి స్మారక కళారంగ మాంత్రికులు) పురస్కారాన్ని ప్రదానం చేసింది. చెన్నైలోని సచివాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమెకు పురస్కారాన్ని, రూ.10లక్షల బ్యాంకు చెక్, జ్ఞాపికను ముఖ్యమంత్రి స్టాలిన్ అందజేశారు. చిత్రపరిశ్రమలో పలు భాషల్లో 20 వేలకుపైగా పాటలు పాడిన పి.సుశీలను 'కలైజ్ఞర్ నినైవు కలైతురై విత్తగర్' పురస్కారంతో సత్కరించనున్నట్టు సెప్టెంబరు 24న స్టాలిన్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఆట ఓటీటీలోనే?


నయనతార

ఆకర్షించే అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మురిపిస్తుంటుంది అందాల భామ నయనతార. గతేడాది 'జవాన్'తో హిట్ కొట్టిన ఆమె.. ఈ ఏడాది వరుస సినిమాలతో తెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతోంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'టెస్ట్'. ఎస్.శశికాంత్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆర్.మాధవన్, సిద్ధార్థ్, మీరా జాస్మిన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీవితాన్ని ఆడించే 'టెస్ట్' ఆట ముగిసిందంటూ ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు తెలిపింది చిత్ర బృందం. తాజాగా ఈ సినిమాను ఓటీటీలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు, త్వరలో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. చెన్నైలో జరిగిన ఓ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ మ్యాచ్ ముగ్గురు వ్యక్తుల జీవితాలను ఎలా ప్రభావితం చేసిందనే కథాంశం ఆధారంగా రూపొందుతున్న స్పోర్ట్స్ డ్రామా చిత్రమిది. వైనాట్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో కుముధ అనే పాత్రలో కనిపించనుంది నయన. ప్రస్తుతం ఈమె జాబితాలో 'డియర్ స్టూడెంట్స్', 'అమ్మోరు తల్లి 2' తదితర చిత్రాలు ఉన్నాయి.

ఆల్ఫా అమ్మాయిల రాక వచ్చే ఏడాది


శార్వరీ వాఘ్

దేశ ప్రత్యర్థులతో పోరాడుతున్న 'ఆల్ఫా' అమ్మాయిల రాకకు వేళయ్యిందని అంటోంది బాలీవుడ్ నాయిక అలియా భట్. ఆమె, శార్వరీ వాఘ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. యశ్‌రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న ఈ స్పై యాక్షన్ చిత్రాన్ని శివ్ రావేల్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే బాక్సాఫీసును షేక్ చేసే చిత్రాల్ని రూపొందించిన ఈ నిర్మాణ సంస్థ నుంచి రాబోతున్న ఈ ప్రాజెక్టుపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమా వచ్చే ఏడాది డిసెంబరు 25న విడుదల కాబోతుందని అధికారికంగా ప్రకటిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది అలియా. ఈ స్పై యూనివర్స్‌లో రాబోతున్న మొదటి మహిళా గూఢచారి చిత్రంలో మునుపెన్నడూ చూడని భారీ యాక్షన్ సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. అనిల్ కపూర్, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీంతో పాటు హృతిక్ రోషన్ ఈ చిత్రంలో అలియా గురువుగా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె నటించిన 'జిగ్రా' విడుదలకు సిద్ధంగా ఉంది.



ప్రేక్షకుల ఊహలకు రెట్టింపు.. మార్టిన్

దసరా బరిలో 'మార్టిన్'తో అలరించనున్నారు ధ్రువ సర్జా. ఆయన హీరోగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ఎ.పి.అర్జున్ తెరకెక్కించారు. ఉదయ్ కె.మెహతా, సూరజ్ ఉదయ్ మెహతా సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 11న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం హైదరాబాద్‌లో ముందస్తు విడుదల వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు అర్జున్ సర్జా మాట్లాడుతూ.. ''ప్రేక్షకుడు ఎంత ఊహించుకుని వచ్చినా.. దానికంటే ఎక్కువగానే ఉంటుంది ఈ సినిమా. దీనికోసం చాలా ఖర్చు పెట్టామని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. టీజర్, ట్రైలర్, పాటలు చూస్తుంటే అందరికీ అర్థమవుతుంది. చాలా విరామం తర్వాత ఇలాంటి కమర్షియల్ సినిమా వస్తోంది. దీనికోసం ధ్రువ చాలా కష్టపడ్డాడు. తనిప్పుడు 'కేడీ' కోసం మళ్లీ బరువు తగ్గాడు. నేను పేపర్‌పై రాసిన కథను తెరపైకి తీసుకొచ్చేందుకు దర్శక నిర్మాతలు చాలా కష్టపడ్డారు'' అన్నారు. ''అర్జున్ కథ అందించిన ఈ సినిమా పెద్ద విజయాన్ని అందుకోవాలని కోరుకుంటున్నా'' అన్నారు దర్శకుడు బి.గోపాల్. హీరో ధ్రువ సర్జా మాట్లాడుతూ.. ''మా మామ అర్జున్ లేకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడ్ని కాదు. అందరూ ఈ చిత్రం చూడండి. నాకు ప్రతిభ ఉందనిపిస్తే ఆ తర్వాత సినిమాల్ని ప్రోత్సహించండి'' అన్నారు. ఈ కార్యక్రమంలో వైభవి శాండిల్య, ఉదయ్ కె.మెహతా తదితరులు పాల్గొన్నారు.


అర్జున్, ధ్రువ సర్జా

మిస్టర్... 'కాంతార' గీతం


సిమ్రాన్, మాధవ్

కాంతార కాంతార... అంటూ ఓ అమ్మాయితో కలిసి అల్లరి చేసిన ఓ అబ్బాయి కథేమిటో తెలియాలంటే 'మిస్టర్ ఇడియట్' సినిమా చూడాల్సిందే. రవితేజ కుటుంబం నుంచి పరిచయం అవుతున్న మాధవ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రమిది. సిమ్రాన్ శర్మ కథానాయిక. గౌరి రోణంకి దర్శకత్వం వహిస్తున్నారు. జేజేఆర్ రవిచంద్ నిర్మాత. ఈ చిత్రంలోని 'కాంతార...' పాటని యువ కథానాయకుడు నిఖిల్ విడుదల చేశారు. అనూప్ రూబెన్స్ స్వరపరిచిన ఈ పాటకి కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించగా, రాహుల్ సిప్లిగంజ్ ఆలపించారు. ట్రైలర్‌కి మంచి స్పందన లభిస్తోందని, త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని సినీ వర్గాలు తెలిపాయి.

నటుడు మోహన్‌రాజ్ ఇక లేరు


మోహన్‌రాజ్


'లారీ డ్రైవర్' సినిమాలో గుడివాడ రాయుడుగా... 'రౌడీ ఇన్‌స్పెక్టర్'లో బొబ్బర్లంక రామబ్రహ్మంగా, 'చినరాయుడు'లో పశుపతిగా ఇలా ఎన్నో సినిమాల్లో కథానాయకులకు సవాల్ విసిరి విలనిజాన్ని పండించిన నటుడు మోహన్‌రాజ్ (70) ఇక లేరు. 300కి పైగా సినిమాల్లో నటించి ప్రేక్షకులకు చేరువైన ఆయన కేరళలోని తిరువనంతపురంలో తుదిశ్వాస విడిచారు. ఓ మలయాళ చిత్రంలో పోషించిన కిరిక్కాడన్ జోస్ అనే పాత్ర పేరుతోనే అక్కడి ప్రేక్షకులకు చేరువైన ఆయన తెలుగు, తమిళ, హిందీ భాషల్లోనూ నటించి ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఆయనకి భార్య ఉష, ఇద్దరు కుమార్తెలు. నటుడు కాకముందు ఆయన కేంద్ర ప్రభుత్వంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లో అధికారిగా పనిచేశారు. సినిమాలపై మక్కువతో కెమెరా ముందుకొచ్చారు. 1990 దశకంలో ప్రతినాయక పాత్రలతో దక్షిణాది చిత్ర పరిశ్రమపై విశేష ప్రభావం చూపించారు. తెలుగులో 'స్టూవర్టుపురం పోలీస్‌స్టేషన్', 'అసెంబ్లీ రౌడీ', 'మెకానిక్ అల్లుడు', 'నిప్పు రవ్వ', 'బొబ్బిలి సింహం', 'పోకిరి రాజా', 'సోగ్గాడి పెళ్లాం', 'సరదా బుల్లోడు' తదితర చిత్రాలు చేశారు. తెలుగులో ఆయన చివరిగా మోహన్‌బాబు కథానాయకుడిగా రూపొందిన 'శివ శంకర్' చిత్రంలో నటించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకి గుండెపోటు కూడా రావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గురువారం పరిస్థితి విషమించడంతో తిరువనంతపురంలో కన్నుమూశారు. మోహన్‌లాల్ సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు మోహన్‌రాజ్ మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు.

అందర్నీ మెప్పించే వీక్షణం


రామ్ కార్తీక్, కశ్వి

రామ్ కార్తీక్, కశ్వి జంటగా మనోజ్ పల్లేటి తెరకెక్కించిన చిత్రం 'వీక్షణం'. పి.పద్మనాభ రెడ్డి, అశోక్ రెడ్డి సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఈనెల 18న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ''టీజర్ బాగుంది. కథా బలమున్న చిత్రమని అర్థమవుతోంది. ఈ సినిమా అందరికీ విజయాన్ని అందివ్వాలని కోరుకుంటున్నా'' అన్నారు. ''నేను ఫిల్మ్ స్కూల్ శిక్షణలో ఉన్నప్పుడు హీరో వెంకటేశ్ ఒక మాట చెప్పారు. 'మన పని మనం చూసుకోవడమే ఈ ప్రపంచంలో అత్యంత కష్టమైన పని' అని ఆయన చెప్పిన మాటే ఈ చిత్ర కథా నేపథ్యం. మా సినిమాలో హీరో ఎప్పుడూ పక్కోడి జీవితంలో ఏం జరుగుతుందో చూడాలని ఉత్సాహ పడుతుంటాడు. ఆ ఉత్సాహం వల్ల తన జీవితంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నాడన్నది ఆసక్తికరం'' అన్నారు దర్శకుడు మనోజ్. నిర్మాతలు మాట్లాడుతూ.. ''ప్రేమ, వినోదం, సస్పెన్స్, మిస్టరీ.. అన్నీ ఉన్న చిత్రమిది. తప్పకుండా అందర్నీ అలరిస్తుంది'' అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కార్తీక్, కశ్వి, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

డెవిల్ ఈజ్ బ్యాక్


సల్మాన్ ఖాన్

''జీవితంలో కిక్ లేకపోతే మజా లేదు..'' అంటూ అప్పట్లో 'కిక్' చిత్రంలో అగ్రకథానాయకుడు సల్మాన్ ఖాన్ చేసిన హంగామా ప్రేక్షకులు ఇప్పటికీ మర్చిపోలేరు. సాజిద్ నడియాడ్ వాలా తెరకెక్కించిన ఈ చిత్రం 2014లో విడుదలై విశేష ప్రేక్షకాదరణను సొంత చేసుకుంది. కామెడీ యాక్షన్ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో డెవిల్ పాత్రలో కనిపించి సినీ ప్రియుల్ని ఆకట్టుకున్నారు సల్మాన్. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్‌గా 'కిక్ 2'ను రూపొందిస్తుంది చిత్ర బృందం. తాజాగా 'డెవిల్ ఈజ్ బ్యాక్' అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. మరి ఈసారి డెవిల్‌గా సల్మాన్ తెరపై ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తారో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం 'సికందర్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారాయన.

తల్లి పాత్ర కోసం యాక్షన్ అవతారం

'వో లడ్కీ హై కహా' చిత్రంలో పోలీసు అధికారి పాత్రలో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది అందాల తార తాప్సి. ప్రస్తుతం ఆమె యాక్షన్ థ్రిల్లర్ 'గాంధారి' చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. తల్లీ బిడ్డల సెంటిమెంట్ నేపథ్యంలో రూపొందుతోన్న చిత్రమిది. ఇందులో తల్లి పాత్రలో కనిపించనుంది తాప్సి. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రం కోసం తాప్సి ఇప్పటికే శారీరక శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. ఏరియల్ యోగా, తదితర అంశాలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. 'ఆమె తన పాత్రల కోసం ఎంతటి శ్రమనైనా ఎదుర్కొంటుంది. తాప్సిని ఇక స్క్రీన్‌పై యాక్షన్ మోడ్‌లో చూడటానికి సిద్ధంగా ఉండండి' అని తాప్సి సన్నిహిత వర్గాలు తెలిపాయి. పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ చిత్రానికి దేవాశిశ్ మఖిజా దర్శకత్వం వహిస్తున్నారు. కథా పిక్చర్స్ పతాకంపై కనికా ధిల్లాన్ నిర్మిస్తున్నారు.


తాప్సి

నిస్సాన్ మాగ్నైట్ 2024 వెర్షన్

పరిచయ ధర రూ.5.99 లక్షలు



దిల్లీ: జపాన్ వాహన సంస్థ నిస్సాన్, తమ కాంపాక్ట్ ఎస్‌యూవీ మోడల్ 'మాగ్నైట్'లో 2024 ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ను దేశీయ విపణిలోకి తీసుకొచ్చింది. దీని పరిచయ ధర రూ.5.99 లక్షలు (ఎక్స్‌-షోరూమ్)గా నిర్ణయించారు. మునుపటి మోడల్‌కు, కొత్త వెర్షన్‌కు ధరలో మార్పులు లేవు. కొత్త మోడల్ విసియా, విసియా+, ఎసెంటా, ఎన్‌కనెక్టా, టెక్నా, టెక్నా+ వేరియంట్లలో లభించనుంది. ఇందులో అమర్చిన 1.0 లీటర్ టర్బోచార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్ 98 బీహెచ్‌పీ, 160 ఎన్‌ఎం టార్క్‌ను అందిస్తుంది. 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ లేదా సీవీటీ గేర్‌బాక్స్‌లో ఈ కారు లభిస్తుంది. 6 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, హిల్‌స్టార్ట్ అసిస్ట్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ వ్యవస్థ, ఈబీడీతో కూడిన ఏబీఎస్, ట్రాక్షన్ కంట్రోల్ వంటి భద్రతా ఫీచర్లు ఇందులో ఉన్నాయి. మాగ్నైట్‌ను భారత్‌లో తయారు చేసి, ఎగుమతి చేసేందుకు 100 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.830 కోట్లు) పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇప్పటికే ప్రకటించిన 600 మి.డాలర్లకు ఇవి అదనమని వెల్లడించింది.

బీఎండబ్ల్యూ ఎం4 సీఎస్ @ రూ.1.89 కోట్లు



దిల్లీ: భారత విపణిలోకి విలాసవంత స్పోర్ట్స్ కారు ఎం4 సీఎస్‌ను విడుదల చేసినట్లు జర్మనీ వాహన దిగ్గజం బీఎండబ్ల్యూ తెలిపింది. ఈ కారు ధర రూ.1.89 కోట్లు. పూర్తిగా తయారైన (కంప్లీట్లీ బిల్ట్ అప్) మోడల్‌గా దేశంలోకి తీసుకొచ్చిన ఈ కారు కోసం తమ డీలర్ల వద్ద బుక్ చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. 3.0 లీటర్ ట్విన్ టర్బోచార్జ్‌డ్ ఆరు సిలిండర్ల ఇంజిన్‌తో ఈ కారు లభ్యం కానుంది. ఈ ఏడాది జనవరి- సెప్టెంబరులో బీఎండబ్ల్యూ, మినీ బ్రాండ్ల కార్లు 10,556 విక్రయమయ్యాయని బీఎండబ్ల్యూ గ్రూపు తెలిపింది. గత 17 ఏళ్లలోనే ఈ విక్రయాలు అత్యధికమని పేర్కొంది. 2023 జనవరి- సెప్టెంబరులో విక్రయించిన 9,580 వాహనాలతో పోలిస్తే ఈ సంఖ్య 10% అధికం.

ఈనాడు బిజినెస్

సెబీతో 'ట్యాప్' సిస్టమ్ కేసును పరిష్కరించుకున్న లిమాయే

దిల్లీ: కొందరు బ్రోకర్ల ద్వారా ట్రేడింగ్ యాక్సెస్ పాయింట్ సిస్టమ్ (ట్యాప్)ను బైపాస్ చేశారనే ఆరోపణలకు సంబంధించిన కేసును నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్‌ఎస్‌ఈ), ఆ సంస్థ మాజీ సీఈఓ విక్రమ్ లిమాయే, మరో ఎనిమిది మంది, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద పరిష్కరించుకున్నారు. ఇందుకోసం రూ.643 కోట్లు చెల్లించారు. ఒక కేసు పరిష్కారం కోసం సెబీకి చెల్లించిన అత్యధిక మొత్తాల్లో ఇది కూడా ఒకటి. ఎన్‌ఎస్‌ఈ, లిమాయేతో పాటు ఈ కేసును పరిష్కరించుకున్న వారిలో ఉమేష్ జైన్, జి.ఎం. షెనాయ్, నారాయణ్ నీలకంఠన్, వి.ఆర్.నరసింహన్, కమల కె, నీలేశ్ టింకర్, ఆర్ నందకుమార్, మయూర్ సింధ్వాడ్ ఉన్నారు. ఈ కేసు పరిష్కారంతో ఎన్‌ఎస్‌ఈ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ప్రక్రియ ముందుకు కదిలేందుకు మార్గం ఏర్పడుతుంది. కో-లొకేషన్ కేసు కారణంగా ఎన్‌ఎస్‌ఈ ఐపీఓ ప్రక్రియ ఆలస్యమవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ట్యాప్ అనేది ఒక సాఫ్ట్‌వేర్ అప్లికేషన్. ఆర్డర్లు/ ట్రేడింగ్ సంబంధిత సందేశాలను పంపే నిమిత్తం ట్రేడింగ్ సభ్యుల సర్వర్లలో 2008లో దీనిని ఎన్‌ఎస్‌ఈ అమర్చింది. ఎన్‌ఎస్‌ఈ వద్ద నమోదైన ట్రేడింగ్ సభ్యులు, ఎన్‌ఎస్‌ఈ ట్రేడింగ్ సిస్టమ్‌తో కమ్యూనికేట్ అయ్యేందుకు ట్యాప్‌కు అనుసంధానం అయ్యేవారు. 2019 వరకు ఈక్విటీలకు, ఇతర సెగ్మెంట్లకు 2020 వరకు ఇది అమలైంది. దీన్ని లిమాయే ఇతరులు బైపాస్ చేశారనేది ఆరోపణ. ఎన్‌ఎస్‌ఈ తన తరఫున, ఇతరుల తరఫున కేసు సెటిల్‌మెంట్ కింద 2024 సెప్టెంబరు 25న రూ.643 కోట్లు చెల్లించిందని సెబీ వెల్లడించింది. దీంతో వీళ్లకు 2023 ఫిబ్రవరి 28న జారీ చేసిన షోకాజ్ నోటీసు ఆధారంగా చేపడుతున్న విచారణ ప్రక్రియను ఇక్కడితో ఆపేస్తున్నట్లు తెలిపింది.

దేశీయంగా ఐఫోన్ 16ప్రో తయారీ

దిల్లీ: భారత్‌లో తయారుచేసిన ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ మోడళ్ల విక్రయాలను ఈ నెలలో ప్రారంభిస్తామని అమెరికా దిగ్గజ సంస్థ యాపిల్ తెలిపింది. దేశంలో మరో 4 విక్రయ కేంద్రాలను పుణె, బెంగళూరు, దిల్లీ- ఎన్‌సీఆర్, ముంబయిలలో వచ్చే ఏడాది సంస్థ ప్రారంభించనుందని సమాచారం. 'భారత్‌లో మరిన్ని విక్రయ కేంద్రాలను తెరిచే యోచనలో ఉన్నందున. . మా సిబ్బంది సంఖ్యను పెంచుకోనున్నాం. భారత వినియోగదార్లకు మరిన్ని అద్భుత ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చేందుకు మేం ఎంతో ఉత్సుకతతో ఉన్నాం' అని యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (రిటైల్) డీర్డ్రే ఒబ్రెయిన్ తెలిపారు. భారత్‌లో తయారు చేస్తున్న ఐఫోన్ 16, ఐఫోన్ 16 ప్రో, ఐఫోన్ 16 ప్రో మ్యాక్స్ ఫోన్లను త్వరలోనే ఇక్కడి వినియోగదార్లకు అందుబాటులోకి తేవడమే కాకుండా, కొన్ని దేశాలకు ఎగుమతి చేయనున్నామని పేర్కొంది.

అన్‌లిమిటెడ్ పండగ కలెక్షన్

హైదరాబాద్: దసరా పండగ సందర్భంగా ప్రత్యేక దుస్తుల కలెక్షన్‌ను ప్రముఖ రిటైల్ స్టోర్ 'అన్‌లిమిటెడ్' తీసుకొచ్చింది. ఫెస్టివ్‌ఫ్యాషన్‌ఫ్లెక్స్ పేరిట తీసుకొచ్చిన ఈ దుస్తుల కలెక్షన్‌లో మహిళలకు సరికొత్త మోడళ్లలో కుర్తీలు, సల్వార్ సూట్‌లు, ట్రెండీ టాప్‌లు; చిన్నారులకు విస్తృత శ్రేణి దుస్తులు; పురుషుల కోసం పెద్ద సైజు టీ-షర్ట్‌లు, కార్గోలు, రిసార్ట్ కాలర్ షర్ట్‌లూ ఉన్నాయని వి-మార్ట్ రిటైల్ సీఓఓ వినీత్ జైన్ అన్నారు. రూ.2999 విలువైన కొనుగోళ్లపై సౌండ్ బార్ లేదా డఫుల్ బ్యాగ్‌ను రూ.199కే పొందొచ్చని సంస్థ తెలిపింది. రూ.5999 షాపింగ్ చేస్తే పీజియన్ మిక్సర్ గ్రైండర్‌ను రూ.399కే పొందొచ్చని వివరించింది.

కోడి గుడ్లు

5న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

హైదరాబాద్	510
వరంగల్	512
విజయవాడ	535
గోదావరి	535
విశాఖపట్నం	535
చిత్తూరు	523

బీ న్యూలో దసరా ఆఫర్లు

హైదరాబాద్: దసరా పండగ నేపథ్యంలో మొబైల్ ఫోన్లు, గృహోపకరణాలపై ఆఫర్లు ఇస్తున్నట్లు బీ న్యూ మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ సీఎండీ వైడీ బాలాజీ చౌదరి, సీఈఓ వై. సాయి నిఖిలేశ్ తెలిపారు. ఫోన్‌పై కచ్చిత బహుమతితో పాటు, లక్కీ డ్రాలో కారు, బైక్, రూ.10లక్షలు గెలుచుకునే అవకాశం ఉంది. ఎంపిక చేసిన మొబైల్స్‌పై 50% వరకు తగ్గింపు, ఐఫోన్‌పై భారీ రాయితీతో పాటు రూ.5,000 వరకు నగదు వెనక్కి, రోజుకు రూ.59 వాయిదా రూపేణ చెల్లించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. హెచ్‌డీబీ కార్డు, ఎస్‌బీఐ కార్డుపై జరిపే కొనుగోళ్లకూ నగదు వెనక్కి సౌకర్యం ఉందన్నారు. సిబిల్ స్కోరు లేని వారికీ వడ్డీ లేకుండా మొబైల్, టీవీ, ల్యాప్‌టాప్ లాంటివి కొనుగోలు చేసేందుకు బజాజ్ ఫిన్‌సర్వ్ నుంచి రుణం అందించనున్నారు.

ముందు-వెనుక డిస్‌ప్లేతో లావా ఫోన్

9 నుంచి అమ్మకాలు



దిల్లీ: ముందువైపు 6.78 అంగుళాలు, వెనుకవైపు 1.74 అంగుళాల డిస్‌ప్లేతో అగ్ని3 స్మార్ట్‌ఫోన్‌ను లావా ఇంటర్నేషనల్ ఆవిష్కరించింది. హీథర్ గ్లాస్, 5000 ఎంఏహెచ్ బ్యాటరీ, 66 వాట్ ఫాస్ట్ ఛార్జర్‌తో, 8జీబీ/128జీబీ ఫోన్ ధర రూ.22,999; 8జీబీ/256జీబీ ఫోన్ ధర రూ.24,999గా అమెజాన్ పోర్టల్ చూపుతోంది. ఈనెల 9 నుంచి కొనుగోలు చేసుకోవచ్చని సంస్థ ప్రకటించింది. ఆండ్రాయిడ్ 14 ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచేసే ఈ స్మార్ట్‌ఫోన్‌కు మీడియాటెక్ డిమెన్సిటీ 7300ఎక్స్ ఆక్టాకోర్ ప్రాసెసర్ వినియోగించారు. వెనుకవైపు డిస్‌ప్లేతో సెల్ఫీ, కాల్స్, మెసేజ్‌లు, మ్యూజిక్‌యాప్స్, వాయిస్ రికార్డింగ్ వంటివి వినియోగించుకోవచ్చని సంస్థ తెలిపింది.

సైయెంట్ డీఎల్‌ఎం చేతికి అమెరికా కంపెనీ

ఈనాడు, హైదరాబాద్: ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను అందించే సైయెంట్ డీఎల్‌ఎం, అమెరికాకు చెందిన ఆల్టెక్ ఎలక్ట్రానిక్స్ అనే కంపెనీని కొనుగోలు చేసింది. ఈ సంస్థ ఈఎంఎస్ (ఎలక్ట్రానిక్ తయారీ సేవల) విభాగంలో కార్యకలాపాలు సాగిస్తోంది. ఇందువల్ల ఉత్తర అమెరికా మార్కెట్లో విస్తరించే అవకాశం తమకు లభిస్తుందని సైయెంట్ డీఎల్‌ఎం ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ కృష్ణ బొదనపు పేర్కొన్నారు. ఆల్టెక్ ఎలక్ట్రానిక్స్ ప్రధానంగా మెడికల్, హెల్త్‌కేర్, ఇండస్ట్రియల్ విభాగాల్లో క్రియాశీలకంగా ఉంది. దీనికి ఫార్చ్యూన్ 500 కంపెనీలు కస్టమర్లుగా ఉన్నాయి. సైయెంట్ డీఎల్‌ఎంతో కలవడం ద్వారా కొత్త అధ్యాయం మొదలైనట్లు ఆల్టెక్ ఎలక్ట్రానిక్స్ సీఈఓ డేవిగ్ ఆల్ట్‌షూలర్ అన్నారు.

విదేశీ ప్రయాణానికి డిజియాత్ర

2025లో ఇ-పాస్‌పోర్టులు, ముఖ గుర్తింపు సాంకేతికతకు సిద్ధం



విమానాల్లో విదేశాలకు వెళ్లే వారు కూడా, విమానాశ్రయాల్లోకి సౌకర్యవంతంగా, సత్వరం ప్రవేశించేందుకు వీలుగా ముఖ గుర్తింపు సాంకేతికత (ఎఫ్‌ఆర్‌టీ)ని వినియోగించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీనికి సంబంధించి ప్రయోగాత్మక ప్రాజెక్టు 2025 జూన్‌లో ఆరంభించనుందని డిజియాత్ర సీఈఓ కె.సురేశ్ తెలిపారు. 'అంతర్జాతీయ ప్రయాణానికి ఎఫ్‌ఆర్‌టీ వినియోగించాలంటే, ఇక్కడి నుంచి విమానం గమ్యం చేరే దేశం కూడా అంగీకరించాలి. అందుకే 2025 జూన్‌లో రెండు దేశాల మధ్య ప్రయాణానికి ఈ సదుపాయాన్ని వినియోగించాలన్నది తమ ప్రణాళికగా' సురేశ్ తెలిపినట్లు హిందుస్థాన్ టైమ్స్ వెల్లడించింది.

ఎఫ్‌ఆర్‌టీతో డిజియాత్ర సేవలు

దేశీయ మార్గాల్లో ఎఫ్‌ఆర్‌టీని వినియోగించుకునేందుకు డిజియాత్ర యాప్‌ను అభివృద్ధి చేశారు. ఆధార్ ఆధారంగా పెద్దలతో పాటు మైనర్ల వివరాలను కూడా ఇందులో నిక్షిప్తం చేయొచ్చు. ఇందుకోసం ప్రతి ఒక్కరి ముఖాన్ని సెల్ఫీ ద్వారా చిత్రీకరించాలి. తదుపరి ప్రయాణానికి ముందు బోర్డింగ్ పాస్ వివరాలను సంబంధిత ఫీచర్‌లో జత చేస్తే సరిపోతుంది.

ఈ విమానాశ్రయాల్లో



హైదరాబాద్, విశాఖపట్నం, దిల్లీ, బెంగళూరు, వారణాసి, కోల్‌కతా, ముంబయి, పుణె, కోచి.. తదితర విమానాశ్రయాల్లో డిజియాత్ర కోసం ప్రత్యేక ప్రవేశ మార్గాలను కేటాయించారు. అక్కడ ఉండే స్కానర్ వద్ద మొబైల్‌లోని డిజియాత్ర యాప్‌లో ఉన్న బోర్డింగ్ పాస్‌ను స్కాన్ చేసి, అక్కడే ఉన్న కెమేరా ఎదుట మన ముఖాన్ని ఉంచితే, సెకన్ల వ్యవధిలోనే అనుమతి వచ్చి, గేట్లు ఆటోమేటిక్‌గా తెరచుకుంటాయి. ఎవరూ కూడా డాక్యుమెంట్లను ఫిజికల్‌గా తనిఖీ చేసే పరిస్థితి ఉండదు. అత్యంత వేగంగా విమానాశ్రయంలోకి ప్రవేశించొచ్చు. ప్రస్తుతం దేశీయ గమ్యస్థానాలకే ఈ సదుపాయాన్ని అనుమతిస్తున్నారు.

అంతర్జాతీయ ప్రయాణాలకు అనుమతించాలంటే

అంతర్జాతీయ ప్రయాణాలకు పాస్‌పోర్ట్, వీసా, ఇమిగ్రేషన్ వ్యవహారాలుంటాయి. అందువల్ల బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, వీసా జారీ వ్యవస్థలతోనూ సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని డిజియాత్ర సీఈఓ పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రయాణాల కోసం వచ్చే ఏడాది భారతీయులకు ఇ-పాస్‌పోర్ట్ జారీ చేసేందుకూ సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే సింగపూర్‌తో పాటు కొన్ని ఐరోపా దేశాలు ఇ-పాస్‌పోర్ట్‌లను జారీ చేస్తున్నాయి కూడా.

పునరుత్పాదక ఇంధన ఉత్పత్తికి గెయిల్‌తో ఏఎం గ్రీన్ ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్: దాదాపు 2.5 గిగా వాట్ల పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి, హరిత రసాయనాల ఉత్పత్తి కోసం గ్రీన్‌కో గ్రూపునకు చెందిన ఏఎం గ్రీన్ సంస్థ, ప్రభుత్వ రంగంలోని గెయిల్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. గెయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమిత్ కిషోర్, ఏఎం గ్రీన్ గ్రూపు ప్రెసిడెంట్ మహేష్ కొల్లి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దీని ప్రకారం ఇరు పక్షాలు పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు అమలు చేసేందుకు తగిన అవకాశాలను అన్వేషిస్తాయి. ఇందులో సౌర, పవన విద్యుత్తు ప్రాజెక్టులు ఉంటాయి. దీంతో పాటు గ్రీన్‌కో గ్రూపునకు చెందిన ఇమెథనాల్‌తో కూడిన పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్స్‌లోనూ ఇరుపక్షాలు పాలుపంచుకునే అవకాశం ఉంది. ఇమెథనాల్ ప్రాజెక్టు కోసం గెయిల్ ఉత్పత్తి చేసే సీఓ2ను వినియోగించుకునే ఆలోచన కూడా చేస్తారు. క్లీన్ ఎనర్జీ విభాగంలో ప్రపంచంలో అగ్రగామి సంస్థగా ఎదగాలనేది తమ లక్ష్యమని, గెయిల్‌తో భాగస్వామ్యం ఇందుకు ఉపకరిస్తుందని ఏఎం గ్రీన్ గ్రూపు ప్రెసిడెంట్ మహేష్ కొల్లి తెలిపారు. గ్రీన్ మెథనాల్ ఉత్పత్తి వల్ల కర్బన ఉద్గారాలు తగ్గించే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఇమెథనాల్ ఉత్పత్తి కోసం సీఓ2 అందించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేసినట్లు అవుతుందని గెయిల్ డైరెక్టర్ రాజీవ్ సింఘాల్ అన్నారు. 2030 నాటికి 5 ఎంటీపీఏ గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని ఏఎం గ్రీన్ నిర్దేశించుకుంది. దీని కోసం వివిధ ప్రాంతాల్లో అతి పెద్ద రిఫైనరీలను ఈ సంస్థ నెలకొల్పుతోంది.

పన్ను రీఅసెస్‌మెంట్ నోటీసులు చెల్లుతాయి: సుప్రీంకోర్టు



దిల్లీ: ఆదాయపు పన్ను శాఖకు ఉపశమనం కలిగిస్తూ, పాత నిబంధనల ప్రకారం 2021 ఏప్రిల్ 1 తరవాత జారీ చేసిన దాదాపు 90,000 రీఅసెస్‌మెంట్ నోటీసులు చెల్లుతాయని సుప్రీంకోర్టు తెలిపింది. ట్యాక్సేషన్ అండ్ అదర్ లాస్ యాక్ట్ (టోలా)-2021 చట్టం కింద ఆదాయపు పన్ను రీఅసెస్‌మెంట్ నోటీసులు జారీ చేసేందుకు కాలపరిమితిని పొడిగించలేదంటూ పలు హైకోర్టులు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు పక్కన పెట్టింది. కొవిడ్ సమయంలో ఆదాయపు పన్ను నిబంధనలను పాటించేందుకు కాలపరిమితిని పొడిగించేందుకే టోలాను ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై దాఖలైన పలు కేసులను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. మూడు పార్లమెంట్ చట్టాలు, ఆదాయపు పన్ను చట్టం టోలా, ఫైనాన్స్ చట్టం తదితరాలకు సంబంధించిన రెండు చట్టపరమైన ప్రశ్నలను పరిష్కరించింది. టోలా, నోటిఫికేషన్ల కింద 2021 ఏప్రిల్ 1 తరవాత జారీ చేసిన రీఅసెస్‌మెంట్ నోటీసులకూ అవే నిబంధనలు వర్తిస్తాయి. 2022 జులై-సెప్టెంబరు మధ్య కొత్త పన్ను విధానంలోని సెక్షన్ 148 కింద జారీ చేసిన రీ అసెస్‌మెంట్ నోటీసులకూ వర్తిస్తాయని, అవి చెల్లుతాయని ధర్మాసనం వెల్లడించింది.

సెప్టెంబరులో భోజనం ప్రియం

ఉల్లి, బంగాళాదుంపల ధరలు పెరగడం వల్లే: క్రిసిల్



ముంబయి: ఏడాదిక్రితం ఇదే నెలతో పోలిస్తే, సెప్టెంబరులో ఇంటి భోజనం తయారీ ఖర్చులు అధికమయ్యాయి. ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, టమాటా ధరలు పెరగడం ఇందుకు నేపథ్యం. క్రిసిల్ విడుదల చేసిన 'రోటీ రైస్ రేట్' నివేదిక ప్రకారం..

✦ సెప్టెంబరులో శాకాహార భోజనం తయారీ ఖర్చు 2023 సెప్టెంబరులోని రూ.28.10 నుంచి 11% పెరిగి రూ.31.30కు చేరింది. శాకాహార భోజనం ఖర్చులో 37% వాటా ఉన్న కూరగాయల ధరలు పెరగడం ఇందుకు కారణం. ఈ ఏడాది శాకాహార భోజనం ఖర్చు ఆగస్టులో రూ.31.20గా ఉంది.

✦ ఏడాదిక్రితంతో పోలిస్తే ఉల్లిపాయల ధర 53%, బంగాళాదుంపలు 50%, టమాటా ధర 18% పెరిగాయి. ఉల్లి, బంగాళాదుంపల సరఫరా తగ్గడం వల్ల వీటి ధరలు పెరిగాయి. టమాటా అధికంగా పండే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రల్లో అధిక వర్షాల వల్ల, దిగుబడి దెబ్బతిని వాటి ధరలు పెరిగాయి. ✦ ఉత్పత్తి తగ్గడంతో పప్పుల ధరలు కూడా 14% పెరిగాయి. అయితే ఇంధనం (వంట గ్యాస్) ఖర్చులు 11% తగ్గాయి.

✦ మాంసాహార భోజనం తయారీ ఖర్చు 2% తగ్గి రూ.59.30కు పరిమితమైంది. మాంసాహార భోజనం ఖర్చులో 50% వాటా ఉండే బ్రాయిలర్ చికెన్ ధర 14% తగ్గడం ఇందుకు దోహదం చేసింది. అయితే ఆగస్టుతో పోలిస్తే మాంసాహార భోజనం ధరలో మార్పులేదు.

10 నెలల కనిష్ఠానికి సేవల రంగం

దిల్లీ: భారత సేవల రంగ కార్యకలాపాలు సెప్టెంబరులో 10 నెలల కనిష్ఠమైన 57.7 పాయింట్లకు పరిమితమయ్యాయి. కొత్త వ్యాపారాలు, అంతర్జాతీయ విక్రయాలు, ఉత్పత్తి వృద్ధి నెమ్మదించడం ఇందుకు కారణం. హెచ్‌ఎస్‌బీసీ ఇండియా సర్వీసెస్ బిజినెస్ యాక్టివిటీ సూచీ ఆగస్టులో 60.9 పాయింట్లుగా ఉండగా.. సెప్టెంబరులో 57.7కు పడిపోయింది. 2023 నవంబరు తర్వాత ఇదే అత్యంత నెమ్మదైన వృద్ధి. పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ (పీఎంఐ) 50 పాయింట్ల పైన నమోదైతే దాన్ని వృద్ధిగా, దిగువన నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు.

తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తాం

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



దిల్లీ: వచ్చే కొన్నేళ్లలో తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారత్‌లో జీవన ప్రమాణాలు భారీ స్థాయిలో పెరగనున్నాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. 'కౌటిల్య ఎకనమిక్ కాంక్లేవ్' మూడో ఎడిషన్‌నుద్దేశించి ఆమె పలు అంశాలపై ఏమన్నారంటే..

అసమానతలు తగ్గుతున్నాయ్..

పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అసమానతలు తగ్గుతున్నాయి. అసమానతలకు ప్రామాణికంగా భావించే 'జిని కోషియెంట్' తగ్గుతూ వస్తోంది. గత 10 ఏళ్లలో చేపట్టిన ఆర్థిక, నిర్మాణాత్మక సంస్కరణల ప్రభావం కొనసాగుతుందనే భావిస్తున్నా. రాబోయే కొన్నేళ్లలో అది మరింత స్పష్టంగా కనిపిస్తుంది. 2,730 డాలర్ల తలసరి ఆదాయాన్ని చేరడానికి మనకు 75 ఏళ్లు పట్టింది. కానీ మరో అయిదేళ్లలోనే దీనికి మరో 2,000 డాలర్లను జతచేయగలం. రాబోయే దశాబ్దాల్లో అయితే సామాన్యుడి జీవన ప్రమాణాలు అత్యున్నత స్థాయికి చేరతాయి. 140 కోట్ల మంది జనాభా గల భారత్‌లో తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేయడానికే ప్రభుత్వం కృషి చేస్తోంది.

2047 నుంచి కొత్త యుగం..

మనకు స్వాతంత్ర్యం వచ్చి 2047కు 100 ఏళ్లు అవుతుంది. ఆ సమయానికి ఒక కొత్త భారత యుగం మొదలవుతుంది. అభివృద్ధి చెందిన దేశాలకు సమాన లక్షణాలు ఇక్కడా కనిపిస్తాయి. 'వికసిత్ భారత్' వల్ల కేవలం భారతీయులకే కాక.. యావత్ ప్రపంచానికి ఆలోచనలు, సాంకేతికత, సంప్రదాయాల మార్పిడికి భారత్ ఒక కేంద్రంగా మారుతుంది.

బ్యాంకింగ్ రంగం బలంగా..

భారత బ్యాంకింగ్ రంగం బలంగా ఉంది. ఆస్తుల నాణ్యత మెరుగైంది. మొండి బకాయిలకు కేటాయింపులు పెంచగలిగారు. కనీస మూలధన నిల్వలు, లాభదాయకత రాణించాయి. దీంతో మొండి బకాయిల నిష్పత్తి పలు సంవత్సరాల కనిష్ఠానికి చేరింది. బ్యాంకుల వద్ద ఇపుడు సమర్థమైన రుణ రికవరీ వ్యవస్థలూ ఉన్నాయి. భారత్‌లో ఉన్న యువ జనాభా వల్ల ఉత్పాదకత పెరుగుతోంది. వచ్చే రెండు దశాబ్దాల పాటు భారత యువ వాటా వృద్ధి చెందనుంది. ప్రస్తుతం 43% భారతీయులు 24 ఏళ్ల కంటే తక్కువ వయసున్నవారే.

సబ్సిడీల ఖర్చు తగ్గింది..

ద్రవ్యలోటును తగ్గించడానికి కేంద్రం కట్టుబడి ఉంది. కిందటేడాది జీడీపీలో 5.6 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 2024-25లో 4.9 శాతానికి పరిమితం చేసే లక్ష్యంతో ఉన్నాం. మౌలిక పెట్టుబడులను 17.1% పెంచి రూ.11.1 లక్షల కోట్లకు చేర్చాం. కమొడిటీ ధరలు తగ్గడం వల్ల ఎరువులు, ఇంధన సబ్సిడీలకు చేయాల్సిన ఖర్చులు తగ్గాయి. మౌలిక, బ్యాంకింగ్, వాణిజ్య విధానం, పెట్టుబడులు, సులభతర వాణిజ్యం.. ఇలా అన్ని రంగాల్లో సంస్కరణలకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

డిపాజిట్లలో 15.4%.. రుణాల్లో 7% వృద్ధి

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు

దిల్లీ: డిపాజిట్లలో వృద్ధి కంటే రుణాల్లో వృద్ధి అధికంగా ఉంటోందని ఆందోళనలు పెరుగుతున్న వేళ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అందుకు భిన్నమైన గణాంకాలను విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఇచ్చిన రుణాల్లో 7% వృద్ధి కనిపించింది. మొత్తం రుణాలు రూ.25.19 లక్షల కోట్లకు చేరాయని బ్యాంక్ పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు 30 నాటికి మొత్తం రుణాలు రూ.23.54 లక్షల కోట్లుగా ఉన్నాయి. అదే డిపాజిట్లు తీసుకుంటే, గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఉన్న రూ.20.38 లక్షల కోట్లతో పోలిస్తే, ఈసారి ఇదే సమయంలో 15.4 శాతం వృద్ధితో రూ.23.53 లక్షల కోట్లకు చేరాయని బ్యాంక్ వెల్లడించింది.

బహుళ బ్రాండ్ల రిటైలింగ్‌పై మా విధానంలో మార్పు లేదు

పీయూష్ గోయల్

దిల్లీ: భారత్‌లోకి విదేశీ బహుళ బ్రాండ్ల వర్తక (రిటైలింగ్) సంస్థలు అడుగుపెట్టడంపై తమ విధానంలో ఎటువంటి మార్పు లేదని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఒకవేళ వీటికి అనుమతినిస్తే అమెరికాలో మాదిరే తమ దేశంలోనూ చిన్న దుకాణాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. ఇదొక్కటి మినహా వృద్ధికి ఊతమిచ్చేందుకు అవసరమైన అన్ని రకాల సంస్కరణల అమలుకు భారత్ సిద్ధంగానే ఉందని చెప్పారు. ఇ-కామర్స్ రంగంలో నిబంధనలు మార్చాలని తాము అనుకోవడం లేదని వివరించారు.

5 రోజులు.. రూ.16 లక్షల కోట్లు ఫట్

ఎఫ్‌ఐఐల అమ్మకాలు: రూ.9897 కోట్లు

డీఐఐల కొనుగోళ్లు: రూ.8905 కోట్లు

తీవ్ర ఒడుదొడుకుల్లో సూచీలకు నష్టాలే

సెన్సెక్స్ ▼809 81688 | **నిఫ్టీ ▼235 25015**

సమీక్ష



తీవ్ర ఒడుదొడుకుల్లో కదలాడిన సూచీలు, వరుసగా అయిదో రోజైన శుక్రవారమూ నష్టపోయాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలు పెరగడం, విదేశీ మదుపర్ల అమ్మకాలు స్థిరంగా కొనసాగడం వల్ల మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతింది. ఎఫ్‌ఎమ్‌సీజీ, వాహన, ఇంధన షేర్లు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ముడిచమురు ధరలు పెరగడమూ ప్రతికూల ప్రభావం చూపింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 3 పైసలు తగ్గి 83.99 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.99% పెరిగి 78.39 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, హాంకాంగ్ లాభాల్లో ముగిశాయి.

✦ మదుపర్ల సంపదగా పరిగణించే బీఎస్‌ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ గత 5 ట్రేడింగ్ రోజుల్లో రూ.16.26 లక్షల కోట్లు తగ్గి రూ.460.89 లక్షల కోట్ల (5.49 లక్షల కోట్ల డాలర్ల)కు దిగివచ్చింది. వారం ప్రాతిపదికన చూస్తే.. సెన్సెక్స్ 3,883 పాయింట్లు, నిఫ్టీ 1,164.35 పాయింట్ల చొప్పున నష్టపోయాయి.

✦ సెన్సెక్స్ ఉదయం 253 పాయింట్ల (క్రితం ముగింపు 82,497.10) నష్టంతో 82,244.25 వద్ద ప్రారంభమైంది. అనంతరం కోలుకుని లాభాల్లోకి వచ్చిన సూచీ.. ఇంట్రాడేలో 871 పాయింట్లు పెరిగి 83,368.32 వద్ద గరిష్ఠాన్ని తాకింది. మధ్యాహ్నం తర్వాత మళ్లీ అమ్మకాలు వెల్లువెత్తడంతో 81,532.68 పాయింట్ల వద్ద కనిష్ఠానికి పడింది. చివరకు 808.65 పాయింట్ల నష్టంతో 81,688.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 235.50 పాయింట్లు తగ్గి 25,014.60 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 24,966.80-25,485.05 పాయింట్ల మధ్య కదలాడింది.

✦ సెన్సెక్స్ 30 షేర్లలో 22 నష్టాలు నమోదుచేశాయి. ఎంఅండ్ ఎం 3.58%, బజాజ్ ఫైనాన్స్ 3.01%, నెస్లే 2.85%, ఏషియన్ పెయింట్స్ 2.49%, భారతీ ఎయిర్‌టెల్ 2.09%, అల్ట్రాటెక్ 1.99%, ఐటీసీ 1.86%, హెచ్‌యూఎల్ 1.60%, పవర్‌గ్రిడ్ 1.57%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 1.51%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.47%, రిలయన్స్ 1.47% డీలాపడ్డాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ 1.33% వరకు లాభపడ్డాయి. రంగాల వారీ సూచీల్లో.. స్థిరాస్తి 1.60%, వాహన 1.50%, టెలికాం 1.25%, యుటిలిటీస్ 1.20%, వినియోగ 1.18%, కమొడిటీస్ 1.14% తగ్గాయి. ఐటీ ఒక్కటే రాణించింది. బీఎస్‌ఈలో 2387 షేర్లు నష్టపోగా, 1563 స్క్రిప్‌లు లాభపడ్డాయి. 104 షేర్లలో ఎటువంటి మార్పులేదు

✦ **రాణించిన డిఫ్యూజన్ ఇంజినీర్స్ షేర్లు:** డిఫ్యూజన్ ఇంజినీర్స్ షేర్లు అరంగేట్రంలో రాణించాయి. ఇష్యూ ధర రూ.168తో పోలిస్తే బీఎస్‌ఈలో షేరు 11.90% లాభంతో రూ.188 వద్ద ప్రారంభమైంది. అనంతరం 17.47% దూసుకెళ్లి రూ.197.35 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకిన షేరు, అక్కడే ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.738.61 కోట్లుగా నమోదైంది.

సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్‌లో వాటా పెంచుకున్న గంగ్వాల్

అమెరికా విమానయాన సంస్థ సౌత్‌వెస్ట్ ఎయిర్‌లైన్స్‌లో 36 లక్షల షేర్లను (ఒక్కోటి 29-30 డాలర్ల చొప్పున), దేశీయ అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సహవ్యవస్థాపకుడు రాకేశ్ గంగ్వాల్ కొనుగోలు చేశారు. ఇందుకోసం 108 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.900 కోట్లు) వెచ్చించారు. ఈ ఏడాది జులైలో ఆ కంపెనీలో మొదటిసారిగా గంగ్వాల్ వాటా కొనుగోలు చేశారు. కొంతకాలంగా ఇండిగోలో గంగ్వాల్ తన వాటా తగ్గించుకుంటున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం గంగ్వాల్, ఆయన కుటుంబట్రస్టులకు కలిపి ఇండిగోలో 13.55% వాటా మాత్రమే ఉంది.

700 బి.డాలర్లకు ఫారెక్స్ నిల్వలు

సెప్టెంబరు 27తో ముగిసిన వారానికి మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు 12.588 బి.డాలర్లు (దాదాపు రూ.లక్ష కోట్లు) పెరిగి జీవనకాల గరిష్ఠమైన 704.885 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.58.50 లక్షల కోట్ల)కు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పేర్కొంది. అంతక్రితం వారం ఫారెక్స్ నిల్వలు 692.296 బి.డాలర్లుగా ఉన్నాయి. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 10.468 బి.డాలర్లు పెరిగి 616.154 బి.డాలర్లుగా నమోదయ్యాయి. పసిడి నిల్వలు 2.184 బి.డాలర్లు పెరిగి 65.796 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశ ప్రత్యేక ఉపసంహరణ హక్కులు (ఎస్‌డీఆర్‌లు) 8 మిలియన్ డాలర్ల వృద్ధితో 18.547 బిలియన్ డాలర్లకు చేరగా, ఐఎంఎఫ్ వద్ద దేశ నిల్వల స్థానం 71 మిలియన్ డాలర్లు తగ్గి 4.387 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి.

కిచెన్‌లో ప్రేమించుకుందాం



పెళ్లికాని ప్రేమికులకు బోలెడన్ని చోట్లు.. పార్కులు, సినిమాహాళ్లు, షాపింగ్‌మాళ్లు, బస్టాపులు వగైరా..!

మరి పెళ్లయిన ప్రేమికులకు..?

ఓసారి సరదాగా కిచెన్‌లోకి పదండి.. అక్కడ కొత్తగా ప్రేమించుకోవచ్చు!

తనకు కాఫీ కాస్త స్ట్రాంగ్‌గా ఉంటే ఇష్టం.. కొంచెం పొడి తక్కువ వేసినా 'అబ్బా.. ఏమిటిది మరీ ఉండీలేనట్టు..' అంటూ విసుక్కుంటాడు.

ఆమెకు పెరుగన్నంలో దానిమ్మ గింజలు నంజుకుంటే ఎంత రుచో.. ఎవరైనా కాస్త ఒలిచిపెడితే చాలు, భలే సరదా పడిపోతుంది!

'భార్యాభర్తలు ఇద్దరికీ ఒకే బ్రాండ్ కాఫీ నచ్చడం కాదు, ఇద్దరూ కలిసి ఓ మంచి కాఫీ తయారు చేసుకోవడం.. పెళ్లంటే!' - ఓ సినిమాలో ప్రకాష్ రాజ్ డైలాగ్ ఇది.

పొద్దున్నే అలారం మోగితే చాలు.. మంత్రం వేసినట్టు కళ్లు తెరుచుకుంటాయి, కాళ్లు ఉరుకులు పరుగులు తీస్తాయి. పొయ్యిమీద పొంగి పోయే పాలు ఒకపక్క.. బాత్రూమ్‌లో వేస్టు కనబడక కేకలు మరోపక్క. అప్పుడే కాఫీ-టీలు, అప్పుడే టిఫిన్లు, అప్పుడే మధ్యాహ్నానికి లంచ్ ప్యాకింగ్‌లు.. వేసుకోవాల్సిన దుస్తులు మంచం మీద, విడిచినవేమో ఎక్కడ పడితే అక్కడ! బహుశా ప్రతి ఇంట్లో పొద్దున ఓ మినీ యుద్ధమే జరుగుతూ ఉంటుంది! అలాంటి సమరాలు రోజూ చేసీ చేసీ బతుకుజీవుడా అంటూ అలసిపోయినపుడు.. అస్త్రశస్త్రాలు సహకరించక మొరాయిస్తున్నపుడు.. అభయహస్తమిస్తూ ఆదుకునేందుకు వచ్చిన ఆపద్బాంధవుడిలా అనిపిస్తుంది.. **వీక్లీ ఆఫ్!!**

ఆఫ్ రోజు ఆఫీసుకు ఆఫ్ ఏమోగానీ.. కిచెన్‌కి మాత్రం ఆనే! 'అబ్బా ఎప్పుడూ చికెనేనా', 'నాకు శాండ్‌విచ్ తినాలనుంది', 'ఇవాళ ఏంటి స్పెషల్?'.. ఇలాంటి మాటలు అవలీలగా వినిపిస్తుంటాయి. ఆపైన.. 'ఇవాళ కూడా వంట చేయాలా!', 'అదేదో నీటి మధ్యలో రెస్టరంట్ అట!', 'ఈ ఐటెమ్ ఎప్పుడైనా తిన్నావా?' ఇలాంటి వాటికీ కొదవుండదు. రొటీన్‌ను బ్రేక్ చేయాలనే తాపత్రయం, చేయలేక చతికిలపడే బద్ధకం.. ఒకదానితో ఒకటి డిష్యూం డిష్యూం చేస్తుంటాయి. వెనుక ఎనభైల్లో వచ్చిన సినిమా పోరాట సన్నివేశాల బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ వినిపిస్తుంటుంది.

ఈసారి వీక్లీఆఫ్‌ను ప్రేమ ప్రకటనకు ఫుల్లుగా వాడేసుకుంటే ఎలా ఉంటుంది? 'నా ప్రేమను చాపలా పరిస్తే ఈ భూమి మొత్తం సరిపోదు' అని అప్పట్లో డైలాగులు కొట్టే ఉంటాంగా.. ఇప్పుడు భూమి మొత్తం కాకపోయినా కనీసం కిచెన్ వరకూ పరిచే ప్రయత్నం చేయొచ్చుగా.

తనకు నచ్చిన ఇడ్లీ టిఫిన్‌గా చేసుకుని.. మీకు నచ్చిన మటన్ బిర్యానీ మధ్యాహ్నం ట్రై చేసి.. ఇద్దరికీ నచ్చే ఫ్రూట్ సలాడ్‌తో రాత్రికి ప్యాక్ చేస్తే సెలవు ఆనందాల నెలవు కాదా? ఎదుటి వారి కష్టం, ప్రయాస పక్కనుండి చూసేటప్పుడు కాదు, వారిలా బాధ్యతగా చేసినప్పుడే తెలుస్తుంది. కనీసం అప్పుడప్పుడు అయినా ఒకరి పాత్రలో మరొకరు ఒదిగిపోతే.. ఒకరిలో మరొకరు మరింత కరిగిపోవచ్చు! అప్పుడు ఆమె చేసిన ఆలుగడ్డ(ఫ్రై)లో కాస్త ఉప్పు తక్కువైనా అతనికి బానే ఉంటుంది.. అతను నీళ్లుపట్టిన వాటర్ బాటిల్ మూత సరిగా పెట్టకపోయినా, ఆమె నవ్వి ఊరుకుంటుంది!

ఆఫ్‌రోడ్డుకి సిద్ధమా?



మామూలు మోటార్‌సైకిళ్లపై రయ్‌మంటూ దూసుకెళ్లడమే కాదు.. చాలామంది యువతకు మోటోస్పోర్ట్, బైక్ రేసింగ్‌లు అన్నా భలే ఇష్టం. అలాంటి ఔత్సాహిక రైడర్ల కోసం టైర్ల తయారీ కంపెనీ సియట్.. 'సియట్ ఎండ్యూరో పార్క్' అనే ట్రాక్ నిర్మించింది. ఇది లద్దాఖ్‌లోని లేహ్‌లో సముద్ర ఉపరితలానికి 3,500 మీటర్ల ఎత్తులో ఉంది. సహజసిద్ధమైన టెరైన్‌తోపాటు, కృత్రిమంగా అత్యంత కఠిన సవాళ్లు ఉండేలా దీన్ని తీర్చిదిద్దారు. మోటోస్పోర్ట్ విజేత శార్దూల్ శర్మ ఈ ఆఫ్‌రోడ్ స్పోర్ట్స్ ట్రాక్‌ని తయారు చేయడంలో కీలకంగా వ్యవహరించాడు. అంతర్జాతీయ పోటీల్లో బరిలోకి దిగే రైడర్లు ఇక్కడ మంచి శిక్షణ పొందవచ్చు అంటోంది సియట్. ఆసక్తి ఉంటే మీరూ ప్రయత్నించండి.

ఆఫీసు.. రోజుకో చోటు!

పని సంస్కృతిని కరోనా సమూలంగా మార్చేసింది. వర్క్ ఫ్రం హోం అనీ, హైబ్రిడ్ అనీ రకరకాల పద్ధతులు మోసుకొచ్చింది. తాజాగా 'హాట్ డెస్కింగ్' అంటూ కొత్త ట్రెండ్ ఊపందుకుంటోంది. సాధారణంగా ఆఫీసుల్లో ఎవరి డెస్క్ లేదా ఎవరి క్యూబ్ వారికి ఉంటుంది. కానీ, ఈ నయా విధానంలో అలా కాదు. ఉద్యోగులకు ప్రత్యేకంగా ఒక స్థలమంటూ ఉండదు. కార్యాలయానికి వెళ్లే ముందు రోజే ఎక్కడ కూర్చుంటారో ఉద్యోగులు చెప్పాలన్నమాట. ఎందుకిలా అంటే తక్కువ స్థలంలోనే కార్యకలాపాలు నిర్వహించే అవకాశం పెరిగి, అద్దె భారం తగ్గుతాయంటున్నాయి సంస్థలు. రోజుకోచోట కూర్చొని పని చేస్తుంటే కొత్త సహచరులు పరిచయం అవుతారనీ, బృందంలో మంచి వాతావరణానికి అది పునాది వేస్తుందని యాజమాన్యాలు భావిస్తున్నాయి. ఉత్పాదకత కూడా గణనీయంగా పెరుగుతోందట. కానీ, ఇందులో ప్రైవసీ ఉండదనీ, రోజుకో దగ్గర కూర్చోవడం ఇబ్బందిగా ఉంటుందనీ, డెస్కులను అందరూ శుభ్రంగా ఉంచుకోరనీ కొందరు ఉద్యోగులు పెదవి విరుస్తున్నారు.



సృజనరేషన్

వాళ్లేం ఐఐటీల్లో టెక్నాలజీ పాఠాలు చదవలేదు. ఐఐఎంలలో వ్యాపార సూత్రాలు నేర్చుకోలేదు. అయినా ఆకట్టుకునే ఆవిష్కరణలు చేశారు. అంతా మెచ్చేలా ప్రతిభ చూపించారు. చేసే పనిలో సృజనాత్మకత ఉంటే, దాన్ని మనసు పెట్టి చేస్తే.. అద్భుతాలు చేయొచ్చు అని నిరూపించారు. 'ఎవడబ్బ సొత్తు కాదురా టాలెంటూ..' అన్న మాటని అక్షరాలా నిజం చేస్తున్న ఆ యువ తరంగాలతో మాట కలిపింది 'ఈతరం'.

చేనేత ఇంజినీర్



బీటెక్ పట్టా ఉంది. ప్రయత్నిస్తే ఏసీ గదుల్లో కొలువు దక్కే అవకాశమూ ఉండేది. అయినా చేనేతకు కొత్త రూపు తెచ్చే బాట పట్టాడు **కర్నాటి ముఖేష్.** పర్యావరణహిత రంగులు వాడుతూ, యాభైకి పైగా కొత్త డిజైన్లు సృష్టించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందాడు. చేనేత వృత్తినే నమ్ముకున్న తండ్రి, తన కళాశాల ఫీజులు కూడా చెల్లించలేని దీనస్థితిని చూశాడు ముఖేష్. వందలాది చేనేత కుటుంబాలు రేయింబవళ్లు శ్రమించి, అద్భుతమైన వస్త్రాలు నేస్తున్నా వాటి అమ్మకాలు ఎందుకు జరగడం లేదని ఆలోచించాడు. ఇంజినీరింగ్ పూర్తయ్యాక ఉద్యోగం చేసే అవకాశం వచ్చినా.. చేనేత వృత్తిలోనే కొనసాగాలనుకున్నాడు. సృజనాత్మక పనితీరుతో తనకు ఆదాయం, పది మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యం పెట్టుకున్నాడు. ముఖేష్‌ది యాదాద్రి భువనగిరి జిల్లా కొయ్యలగూడెం. కాలేజీకి వెళ్తూనే నాన్నకు సాయం చేసేవాడు. గతంలో కొయ్యలగూడెం వస్త్రాలు విదేశాలకు ఎగుమతి అయ్యేవి. అధిక రసాయనాల వాడకంతో ఇప్పుడవి ఆగిపోయాయని తెలిసింది. గత వైభవాన్ని మళ్లీ తీసుకురావాలనుకున్నాడు. ప్రకృతి రంగుల అద్దకంలో శిక్షణ పొందిన నాన్న సాయం తీసుకున్నాడు. 100 రకాల పూలు, ప్రకృతి నుంచి సేకరించిన ఇండిగో, పసుపు, దానిమ్మ తొక్కలు, మంజిష్ఠ, తుమ్మ చెక్క, కాచు తదితర పదార్థాలతో పది వర్ణాలు సృష్టించాడు. ఆధునిక మహిళలు సైతం మెచ్చేలా గత పదిహేనేళ్లలో 50రకాల కొత్త డిజైన్లు తయారు చేశాడు. పర్యావరణానికి నష్టం కలగకుండా, వస్త్రాన్ని ధరించేవారికి ఆరోగ్యం కలిగే విధంగా ఆయుర్వేద గుణాలున్న రంగులు అద్దుతున్నాడు. అలా 21 రకాల పూలు, ప్రకృతి రంగులతో నేసిన డబుల్ ఇక్కత్ చీరకు 'ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం' అందుకున్నాడు. ఈ కళా నైపుణ్యానికే 2023 సంవత్సరానికి జాతీయ చేనేత పురస్కారానికి ఎంపికయ్యాడు. రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకున్నాడు.

- సూరపల్లి రఘుపతి, చౌటుప్పల్

కళాశాల ఇన్నోవేటర్

తిరుపతిలోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం గురించి తెలిసేదాకా **షేక్ అఫ్జల్** సాదాసీదా కుర్రాడే. అక్కడ అడుగు పెట్టగానే అతడి దృక్పథమే మారిపోయింది. ఆర్నెల్లపాటు నేర్చుకున్న పరిజ్ఞానంతో అడిగిన ప్రతి ప్రశ్నకూ సమాధానం చెప్పే 'షైన్ రోబోట్' తయారు చేశాడు. ఐఐటీ ముంబయిలో నిర్వహించిన సాంకేతికోత్సవంలో నాలుగోస్థానంలో నిలిచిందా ఆవిష్కరణ. తర్వాత రైతుల కోసం 'మల్టీపర్పస్ వెహికిల్' తయారు చేశాడు. దుక్కి దున్నడం, మందులు చల్లడం, విత్తనాలు వేయడం, కలుపు తీయడం.. ఇవన్నీ చేస్తుందది. ఎంతో ఉపయుక్తంగా ఉన్నా.. ఆ పరికరాన్ని పెద్దఎత్తున ఉత్పత్తి చేయడానికి నిధులు సమీకరించలేకపోయాడు. ఈ విషయంలో చాలా అసంతృప్తికి గురయ్యానంటాడు. కొన్నాళ్లకు ఆ బాధలోంచి తేరుకొని 'ఈ బైక్' తయారీ ప్రారంభించాడు. ఆరు నెలలు అహోరాత్రులు కష్టపడితే రోడ్డుపైకి వచ్చిందా ఆవిష్కరణ. మధ్యలో ఎన్నో వైఫల్యాలు. పాత సైకిల్ తీసుకొని దానికి బ్యాటరీ, మోటారు బిగించాడు. ఒక్కో దశ దాటుకుంటూ ముందుకెళ్లాడు. రాత్రుళ్లు పడక గదిలోనే పెట్టుకుంటుంటే.. అది చూసి కొందరు బంధువులు, ఇరుగుపొరుగు.. 'బీటెక్ చేసింది సైకిల్ రిపేర్ చేయడానికా?' అని ఎగతాళి చేసేవారు. మొత్తానికి కష్టపడి తయారు చేసిన ఈ బైక్‌ను కేరళకు చెందిన ఒక వ్యక్తి రూ.30వేలకు కొన్నాడు. ఆపై గిరాకీ పోటెత్తడంతో 'వోల్ట్ ఈ బైక్' పేరుతో నాలుగేళ్ల కిందట తిరుపతిలో కంపెనీ ప్రారంభించాడు. ఒడిశా, అస్సాంలలో సైతం శాఖలు తెరిచాడు. వేరే రాష్ట్రాల నుంచీ ఆర్డర్లు వస్తున్నాయి. ఈ-బైక్‌లను పెద్దఎత్తున తయారు చేసేందుకు జీకే సంస్థ సహకరిస్తోంది. ప్రస్తుతం ఈ బైక్ మూడుగంటలు ఛార్జింగ్ చేస్తే వెరైటీని బట్టి 30 నుంచి 70 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయొచ్చు. అందుబాటులో ధర, పర్యావరణహితమైన ఇలాంటి బైక్‌లను యువత మరింతగా ఆదరించాల్సిన అవసరం ఉందంటున్నాడు అఫ్జల్.



- పిల్లనగోయిన రాజు, తిరుపతి

అవసరంతో ఆవిష్కరణ



అవసరం.. మస్తిష్కంలో కొత్త ఆలోచనలు రేకెత్తిస్తుంది. సరికొత్త ఆవిష్కరణలు చేయిస్తుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగికి చెందిన **సామన సురేశ్** అదే తరహా. తను బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ చదివాడు. ఉద్యోగ ప్రయత్నాలు చేస్తూనే ఎలక్ట్రీషియన్‌గా పని చేసేవాడు. అతడి మావయ్య.. చాలా దూరంలో ఉన్న దుకాణానికి రోజూ సైకిల్‌పై వెళ్లొచ్చేవారు. ఆయన శ్రమ తప్పించేలా.. సైకిల్‌నే మోటారు సైకిల్‌గా మార్చాలనుకున్నాడు సురేశ్. కొత్తగా ఆలోచించి దానికి 250 వాట్ల మోటారు, 24వోల్టుల బ్యాటరీ, లైటు, కంట్రోల్ ప్యానెల్, యాక్సిలేటర్ అమర్చాడు. అనేక వైఫల్యాల అనంతరం 30 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసే సైకిల్ మోటార్ సిద్ధమైంది. దీన్ని నాలుగు గంటలు ఛార్జింగ్ పెడితే చాలు. ఈ ప్రయోగం విజయవంతం అయ్యాక సోదరి ద్విచక్రవాహనంపై దృష్టి పెట్టాడు. ఉద్యోగరీత్యా ఆమె రోజూ చాలాదూరం విధులకు వెళ్లొచ్చేవారు. పెట్రోల్‌కి విపరీతమైన ఖర్చు అయ్యేది. 30యాంప్స్ బ్యాటరీ, 1,500 వాట్ల మోటారు, ఇతర విడిభాగాలు అమర్చి దాన్ని పెట్రోలే కాకుండా బ్యాటరీతో కూడా నడిచేలా మలిచాడు. మధ్యలో ఎక్కడైనా ఛార్జింగ్ అయిపోతే ప్రత్యేకంగా అమర్చిన బటన్‌ని నొక్కి, మళ్లీ పెట్రోల్‌తో నడుపుకోవచ్చు. ఈ ప్రయోగం విజయవంతం కావడానికి ఎనిమిది రోజులు శ్రమించాడు సురేశ్. **- కె.కృష్ణ, రాజవొమ్మంగి**

'విద్యార్థులు, ఉద్యోగులు, కొత్తగా పెళ్లయిన అమ్మాయిలు.. ఇప్పుడు చాలా మంది విదేశాలకు వస్తున్నారు. అక్కడ ఎదురుకాబోయే ఇబ్బందుల గురించి ముందుగానే తెలుసుకుంటే వాటిని అధిగమించడం కాస్త సులభం అవుతుంది.

అమెరికాలో..

సరకులు నెత్తిమీద!

ట్రిప్ టిప్

మీకో సరదా సంఘటన చెబుతా.. మూడేళ్లక్రితం పెళ్లయి, అమెరికాలో ఉంటున్న మావారి వద్దకు వచ్చాను. మొదటిరోజు తనే వచ్చి తీసుకెళ్లారు కానీ.. తర్వాత తర్వాత స్థానికంగా ఎలా బయటకు వెళ్లాలో, ఇంటికి కావాల్సిన వస్తువులు ఎలా తెచ్చుకోవాలో నాకు అర్థమయ్యేది కాదు. ఆయనేమో ఎప్పుడూ పనిలో బిజీ! ఇక ఇలా కాదని ఒకరోజు నేనే సొంతంగా సరకులు తెచ్చుకుందామని బయటకు వెళ్లా. మంచి చలి కాలం అది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడటం తెలీక అలా అలా నడుచుకుంటూ ఒక మాల్‌కు చేరుకున్నా. మాల్‌ను కనిపెట్టాననే ఆనందంలో నచ్చినవన్నీ చక్కగా కొనుక్కుని బయటకొచ్చా. అప్పుడర్థమైంది ఏంటంటే.. వాటికి తీసుకెళ్లడానికి నా దగ్గర కారు లేదని! మనదేశంలో అయితే ఎంచక్కా ఏ ఆటోనో పట్టుకుని వెళ్లిపోతాం. ఇక్కడ అలా కాదు! ఇక చూడండి, ఆరేసి లీటర్ల పాలడబ్బాలు, కేజీల కొద్దీ ఉల్లిపాయల బ్యాగ్‌లు, మిగతా సామాన్లు.. అన్నింటినీ మోసుకుంటూ ఇంటికి వచ్చేసరికి చుక్కలు కనిపించాయి. మధ్యలో చేతులు మార్చుకుంటూ, కాసేపు నెత్తిమీద కూడా పెట్టుకొచ్చా! ఆఫీసు నుంచి వచ్చాక విషయం తెలుసుకుని మావారు ఒకటే నవ్వు. అదే సమయంలో ఎందుకింత కష్టం, పూర్తిగా తెలుసుకుని వెళ్లొచ్చుగా అంటూ మందలించారు.. నాకూ నిజమే అనిపించింది. అందుకే విదేశాలకు వచ్చే ఎవ్వరైనా సరే, మీరు నివసించబోయే చోట చుట్టుపక్కల ముఖ్యమైన కూడళ్లు, దుకాణాలు, ఆసుపత్రులు, ఎమర్జెన్సీ విభాగాలు, రక్షణ సంబంధిత అంశాలు.. ఇలా అన్నింటినీ గూగుల్‌లో తెలుసుకుని రావడం ఉత్తమం!'


- మాధురి, న్యూజెర్సీ, అమెరికా

కడగండ్ల ప్రేమను దాటి.. కడకు విజేతనయ్యా!

మనసులో మాట

'సర్.. మన కాలేజీ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు ఘనంగా చేయాలనుకుంటున్నాం. మీరు తప్పకుండా రావాలి..' పొద్దున్నే ఫోన్. మా కాలేజీ పేరు వినగానే మనసులో తుళ్లింత. అక్కడికెళ్తే ఆ రోజులు మరోసారి కళ్లముందు మెదులుతాయి అనిపించింది. ముఖ్యంగా రమ కనిపిస్తుందనే ఆరాటం ఎక్కువైంది.

ఆరోజు క్యాంపస్‌లో ఉండగా 'రమా.. ఆగు' అని ఎవరో కేకేశారు. నా ముందు వెళ్తున్న అమ్మాయి వెనక్కి తిరిగి చూసింది. బాపూ బొమ్మ అంటారే.. అచ్చం అలాగే ఉంది. కోటేరు ముక్కు.. కళ్లకి కాటుక.. గుండ్రని బొట్టు.. పొడవాటి జడ.. ఓణీలో సంప్రదాయ సింగారంలా ఉంది. ఆ క్షణమే తన రూపం నా మదిలో అచ్చైంది. అప్పుడప్పుడు కాలేజీలో ఎదురుపడేది. అప్పుడు నా గొంతు పెగలకపోయినా.. కళ్లు పలకరించేవి.



'తను బీఎస్సీ ఫైనలియర్.. చిన్నాన్న వాళ్లింట్లో ఉంటోందట' వివరాలందించాడు ఫ్రెండ్. మరుసటి రోజు నుంచే ఫాలో అవడం మొదలుపెట్టా. చుట్టుపక్కల ఎవరూ లేకపోతే మెల్లిగా తల వెనక్కి తిప్పి చూసేది. తన పెదాలపై నవ్వు విచ్చుకునేది. అది నాలో ధైర్యం నింపేది. 'బాగున్నారా?' అనేవాడిని. నవ్వే తన సమాధానం. ఆ మాత్రానికే ప్రపంచాన్ని గెలిచినంత సంబరం. నేను తనని అనుసరించడం నా స్నేహితులు గమనించారు. 'తనకి నువ్వంటే ఇష్టంరా.. అందుకే చూస్తోంది, నవ్వుతోంది' అనేవాళ్లు. నా మనసు మబ్బుల్లో తేలిపోయేది. తనతో ప్రేమలో పడిపోయినట్టు, డ్యూయెట్లు పాడుకుంటున్నట్టు ఊహించుకునేవాడిని.

కాలేజీ సెలవుల తర్వాత ఎందుకనో సీన్ మొత్తం మారిపోయింది. ఆప్యాయంగా చూసిన ఆ కళ్లే కరకుదనం కురిపించేవి. ఎప్పుడైనా ఎదురైతే నవ్వుకి బదులు కోపం. 'అసలు నేనేం తప్పు చేశా?' అంటూ ఓసారి అడగడానికి ప్రయత్నించా. మొహం తిప్పుకొని విసవిసా వెళ్లిపోయింది. కొన్నాళ్లకి పరీక్షలొచ్చాయి. తన ప్రవర్తన ఎందుకలా మారిందో తెలుసుకోవడమే నాకు పెద్ద పరీక్ష అయ్యింది. ఫలితం.. ఫలితాల్లో నేను తప్పాను. తను పాసైంది. డిగ్రీ అయ్యాక ఓ ప్రైవేటు స్కూల్లో టీచరుగా చేరింది. కనిపించడం లేదనే బెంగతో, కొన్నాళ్లయ్యాక నేరుగా వాళ్లింటికెళ్లా. 'ఇక్కడికీ దాపురించావా? ఉండు.. మావాళ్లని పిలుచుకొచ్చి నీ సంగతి తేలుస్తా' అంది. అప్పుడర్థమైంది.. తన దృష్టిలో నేను అమ్మాయిల వెంటపడి వేధించే ఆకతాయినని. క్షణం అక్కడ ఉండలేకపోయా. కానీ క్యాంపస్‌లో ఉంటే తన రూపమే గుర్తొచ్చేది. ఆమె మాటలు ఈటెల్లా గుచ్చేవి. దాంతో కొన్నాళ్లు అమ్మ దగ్గర ఉండి, మళ్లీ అదే కాలేజీలో అడ్మిషన్ తీసుకున్నా. అయినా మనసు మాత్రం ఆమె చుట్టే తిరిగేది. మరోవైపు నేను దేవదాసు అయిపోవడం కన్నవాళ్లలో ఆందోళన పెంచింది. ఇలా కాదనుకొని ఏదైనా కొలువులో చేరితేనైనా తనని మరచిపోతానని హైదరాబాద్ వెళ్లా. రోజంతా ఉద్యోగం కోసం తిరగడం.. రైల్వే స్టేషన్‌లో పడుకోవడం. ఇదీ దినచర్య. చాలాసార్లు పోలీసులు లేపి ఇబ్బంది పెట్టేవారు. చివరికి ఏవో చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకుంటూ పొట్ట నింపుకొనేవాడిని.

మా నాన్న ఎస్ఐ, అమ్మ టీచరు.. కానీ నా జీవితం మాత్రం తాడూబొంగరం లేకుండా తయారైంది. ఆ సమయంలో ఎడారిలో ఒయాసిస్సులా చేరువైంది అనిత.. మా మేనత్త కూతురు. నా పరిస్థితి చూసి చలించిపోయింది. నామీద ప్రేమ, అనురాగం కురిపించింది. తన అండతో నా మనసు కుదుట పడింది. ఏదైనా సాధించగలననే నమ్మకం ఏర్పడింది. దాంతో తనని నా జీవితంలోకి ఆహ్వానించాలనుకున్నా. పెళ్లి చేసుకుంటానని మావాళ్లతో చెప్పించా. 'పెద్ద కూతురు ఉండగా.. చిన్నమ్మాయికి పెళ్లెలా చేస్తాం?' అంటూ తిరస్కరించారు. అదీగాక 'మాయమాటలు చెప్పి మా కూతురిని వలలో వేసుకున్నాడు' అని నానా యాగీ చేశారు. రెండోసారి నాలో అంధకారం. ఈ బాధలో నేనుంటే నాన్న పంతానికి పోయారు. నన్ను ఒక్క మాటైనా అడగకుండానే వాళ్ల కొలీగ్ కూతురితో సంబంధం కుదిర్చారు. శుభలేఖలూ పంచారు. నాకంతా అయోమయం. ఆ సమయంలో దేవుడే ఆదుకున్నాడు. రెండ్రోజుల ముందు.. నా గురించి తెలుసుకొని, ఆ అమ్మాయి తాత పెళ్లి ఆపించారు. అదే సమయానికి వేరొక అబ్బాయితో వివాహం జరిపించారు. పెళ్లి ఆగిపోయినందుకు సంతోషించాలా.. నన్ను పనికిరానివాడిలా జమ కట్టినందుకు ఏడవాలో తెలియలేదు.

నేను ఇష్టపడ్డ అమ్మాయి నన్ను ఇష్టపడలేదు. నన్ను ఇష్టపడ్డ అమ్మాయితో పెళ్లికి ఆమె తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. ఈ రెండింటికీ కారణం.. నేను జీవితంలో స్థిరపడకపోవడం. పైగా పరువు పోయిందని కన్నవాళ్ల బాధ. ఈ దుస్థితి, నన్ను హీనంగా చూసే పరిస్థితి మారాలనుకున్నా. కసిగా పుస్తకం అందుకున్నా. మొదటి రోజు నుంచి చదువుల యాగమే చేసి, డిగ్రీ పూర్తి చేశా. ర్యాంకర్‌గా ఎమ్మెస్సీలో అడుగు పెట్టాను. పీహెచ్‌డీ చేస్తుండగానే సింగరేణిలో జియాలజిస్ట్‌గా ఎంపికయ్యా. ఒకప్పుడు నన్ను చిన్నచూపు చూసిన సమాజమే 'శెభాష్' అంది. కానీ కట్టుబట్టలతో, కాలే కడుపుతో రైల్వేస్టేషన్‌లో పడుకున్నప్పుడే అనిత నన్ను నమ్మింది. 'నువ్వు గెలుస్తావ్' అని భరోసా ఇచ్చింది. మా స్వప్నం నెరవేరాక, కన్నవాళ్లను ఎదిరించి మరీ నా జీవితంలోకి వచ్చింది.

నాదిప్పుడు పెద్ద హోదా. డబ్బు, గౌరవానికి కొదవ లేదు. కానీ నా భవిష్యత్తు గురించి ఎంతో బెంగ పెట్టుకున్న కన్నవాళ్లు ఈ భూమ్మీద లేకపోవడం ఒక్కటే లోటు. చివరగా చెప్పేదేమిటంటే.. ఒక అమ్మాయి ద్వేషంతో మోడువారిన నా జీవితం.. మరొక అమ్మాయి ప్రేమతో బంగారంలా మారింది. కానీ కొందరైతే ప్రేమ దక్కలేదని చావును ఆశ్రయిస్తున్నారు. అది తప్పు. ప్రేమే జీవితం కాదు. ఒకరు కాదంటే.. మీ బతుకును బాగు చేయడానికి.. మీతో జీవితం పంచుకోవడానికి, జీవితాంతం ప్రేమను పంచడానికి మరొకరు తప్పకుండా దొరుకుతారు. పిచ్చిపనులు చేసి మీపైనే ప్రాణాలు పెట్టుకున్నవాళ్లకి కడుపు కోత మిగల్చొద్దు.

- రమాకాంత్

స్టైలా.. కళ్లా?

జర సోచో



పడుచు పిల్లైనా, సొగసరి కుర్రాడైనా గాగుల్స్ కనిపించగానే ఠక్కున తీసి పెట్టేసుకుంటారు. స్టైల్ కొట్టేస్తుంటారు. తమ అందాన్ని ఓ మెట్టు ఎక్కించే సాధనాలుగా వాటిని చాలామంది చూస్తారు. కళ్లకు చలువ చేసి కాపాడతాయనీ భావిస్తారు. దాంట్లో ఏమాత్రం అనుమానం లేదు! కాకపోతే అవి ఎలాంటివి వాడుతున్నాం? అనేదే అసలు సమస్య. ధర తక్కువని ఏది పడితే అది కొనేస్తే కళ్లు బేజారు అయిపోవడం ఖాయం. నాసిరకం సన్‌గ్లాసెస్.. సూర్యుడి నుంచి వచ్చే హానికర యూవీఏ, యూవీబీ కిరణాలను ఏమాత్రం అడ్డుకోలేవంటున్నారు నిపుణులు. ఆ కిరణాల నుంచి రక్షించలేని కళ్లద్దాలు వాడటం వల్ల నష్టాలే ఎక్కువట. ఆ కిరణాలు నేరుగా రెటీనాతోపాటు కంట్లోని తెలుపు భాగంపై పడతాయని హెచ్చరిస్తున్నారు. ఫలితంగా చూపు సన్నగిల్లడం, దీర్ఘకాలంలో ఇతర ఇబ్బందులూ తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. అందుకే స్టైల్ కన్నా ముందు ఏవి కొనాలో, ఏవి వద్దో తెలుసుకోండి మరి!

అదీ.. ఐష్ ఉంగరం కథ



వయసు పెరిగినకొద్దీ చూపు తిప్పుకోనివ్వని అందంతో కుర్రకారును ఆకట్టుకుంటోంది ఐశ్వర్యారాయ్ బచ్చన్. సినిమాతో కాకుండా ఈసారి తను ధరించిన ఉంగరంతో మీడియాని గింగిరాలు కొట్టిస్తోంది బాలీవుడ్ ప్రౌఢ.. ఈమధ్య బయట ఎక్కడ కనిపించినా చేతి వేలికి 'వి' ఆకారంలో ఉన్న రింగ్‌తో కనిపిస్తుండటంతో కెమెరాలన్నీ అటువైపు చూస్తున్నాయి. అభిమానులు, నెటిజన్లు ఊరుకుంటారా? దాని వెనక ఉన్న కథేంటని కూపీ లాగారు. ఆఖరికి తేలిందేమంటే.. వజ్రాలతో చేసిన సన్నటి ఆ ఆభరణం.. ఫ్యాషన్ సింబల్ మాత్రమే కాదు సంప్రదాయానికీ ప్రతీకగా నిలుస్తుందట. మంగళూరుకు చెందిన ఐశ్వర్య సామాజికవర్గంలో పెళ్లైన అతివలు 'వంకీ'గా పిలిచే ఈ ఉంగరాన్ని పెట్టుకుంటారు. ఇది మన తెలుగు రాష్ట్రాల్లోని మహిళలు ధరించే కల్యాణ ఉంగరంలాంటిదన్నమాట. ఈ డిజైన్‌లో తెల్లటి బంగారు లేదా ప్లాటినంతో చేసిన తీగలో వజ్రాలను ఒక క్రమపద్ధతిలో పొదిగారు. ఏ వైపు నుంచి కాంతి పడినా తళుక్కున మెరిసేలా ఆ వజ్రాల అమరిక ఉంటుంది. అంతేకాదు ఆరోగ్యం, అదృష్టం, విజయానికి చిహ్నాంగానూ దీన్ని భావిస్తారు. అదండీ.. ఐష్ ఉంగరం కథ.


ప్రిపరేషన్ టెక్నిక్

పాఠం చదివేసిన కొన్ని రోజులకు తప్పకుండా మళ్లీ రివిజన్ చేయాలి. ఇంకొన్ని రోజులకు మరోసారి పునశ్చరణ చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం ద్వారా చదివిన అంశాలు బాగా గుర్తుంటాయి. జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుంది.

డీఎస్సీ-2024

సైకాలజీ

కరెంట్ అఫైర్స్



■ 'పవర్ విథిన్: ద లీడర్‌షిప్ లెగసీ ఆఫ్ నరేంద్ర మోదీ' పుస్తకాన్ని ఇటీవల ఎవరు రచించారు? (ప్రధాని మోదీ నాయకత్వ శైలికి సంబంధించిన సమగ్ర వివరాలను ఈ పుస్తకం వెల్లడిస్తుంది. పాశ్చాత్య, భారతీయ దృక్కోణాల నుంచి ఆయన నాయకత్వ ప్రయాణాన్ని ఈ పుస్తకంలో వివరించారు.) జ: డాక్టర్ ఆర్.బాలసుబ్రహ్మణ్యం

■ మాంసాహారాల్లో కృత్రిమ రంగుల వాడకాన్ని

మాదిరి ప్రశ్నలు

తాజాగా ఏ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది? (వినియోగదారులను ఆకర్షించడానికి ఆహార పదార్థాలకు కృత్రిమ రంగులు కలపడం ఇటీవల అధికమైంది. వాటి వల్ల క్యాన్సర్, మధుమేహం, బీపీ లాంటి జబ్బులు చుట్టుముట్టే ప్రమాదం ఉందని పరిశీలనలు వెల్లడిస్తున్నాయి. 2023లో ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ ఆహార రంగుల విపణి విలువ దాదాపు రూ.38 వేల కోట్లు ఉంటుందని అంచనా. అందులో అధిక వాటా భారత్, చైనా లాంటి ఆసియా దేశాలదే.) జ: కర్ణాటక

■ ప్రపంచంలోనే మొదటి కార్బన్ ఫైబర్ హైస్పీడ్ ప్యాసింజర్ రైలును ఇటీవల ఏ దేశం తయారు చేసింది? (ఈ రైలు సంప్రదాయ రైళ్ల కంటే 11 శాతం తేలికగా ఉంటుందని, ఇంధన వినియోగం 7 శాతం తగ్గుతుందని శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ రైలుకు సెట్రోవో 1.0 అని పేరు పెట్టారు. దీన్నే 'కార్బన్ స్టార్ ర్యాపిడ్ ట్రాన్సిట్' అని కూడా పిలుస్తారు.) జ: చైనా

మరింత సమాచారం

ధర్మపాలకులు.. ప్రగతి సాధకులు!

ప్రాచీన భారతీయ పాలకుల్లో గుప్తులు అత్యుత్తమంగా నిలిచారు. దేశాన్ని ఏకం చేసి శాంతిని నెలకొల్పారు. హైందవ సంస్కృతిని భారతీయతకు పునాదిగా మార్చారు. ధర్మబద్ధ పాలనతో ప్రజల్లో నైతిక విలువలు పెంచి ఆదర్శప్రాయులుగా మిగిలారు. పాలనా వికేంద్రీకరణ, ఆర్థిక ప్రగతితో దేశాన్ని సుభిక్షం చేశారు. మత సామరస్యం పాటిస్తూ సామాజిక నిర్మాణంలో సమతూకం నెలకొల్పడమే కాకుండా సాహిత్యం, శాస్త్రవిజ్ఞానాల పరంగా ఉన్నత ప్రగతిని సాధ్యం చేశారు. పరిపాలనలో ఉత్తమ విధానాలతో పలు రంగాల్లో సరికొత్త ఆవిష్కరణలకు కారకులైన గుప్త వంశ పాలకులు, వారి పాలనా విశేషాలను పరీక్షార్థులు తెలుసుకోవాలి. నాటి స్వర్ణయుగంలో ఆలయ నిర్మాణం, వాస్తు, శిల్పకళ, చిత్రలేఖనం, అభివృద్ధితోపాటు సంభవించిన సాంస్కృతిక విప్లవంపై కూడా అవగాహన పెంచుకోవాలి.



అజంతా గుహలు

ప్రాచీన భారతదేశ చరిత్ర

గుప్తుల పాలన, సాంస్కృతిక చరిత్ర విశేషాలు

ప్రాచీన భారతదేశ చరిత్రలో గుప్తుల యుగం ఒక మహోజ్వల ఘట్టం. వారి పాలనాకాలాన్ని గ్రీకు దేశంలోని పెరిప్లస్ యుగంతో, రోమ్‌లోని అగస్టిన్ కాలంతోనూ, ఇంగ్లండ్‌లోని ఎలిజబెత్ యుగంతోనూ చరిత్రకారులు పోలుస్తారు. రాజకీయంగా దేశంలో ఐక్యత సాధించి, సమర్థపాలనా వ్యవస్థ ఏర్పాటుచేసి, ఆర్థిక ప్రగతి సాధించి, సారస్వత కళాపోషణ ద్వారా సాంస్కృతిక సువర్ణాధ్యాయాన్ని గుప్తులయుగం సృష్టించింది.

పరిపాలన: గుప్తులు రాచరిక ప్రభుత్వాన్ని నడిపారు. ఆ రాచరికం అనువంశికం. రాజులు ప్రాజ్ఞయుత నిరంకుశ చక్రవర్తులు. రాజు దైవాంశ సంభూతుడు అని వారి నమ్మకం. మహారాజాధిరాజా, పరమ భాగవత లాంటి అనేక బిరుదులను రాజు ధరించేవాడు. రాజు అన్ని పాలనా విభాగాలకు సర్వోన్నతుడు. అయినప్పటికీ అతడి అధికారాల మీద ధర్మశాస్త్రాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లు మొదలైనవి పరిమితులు విధించేవి. రాజు ధర్మశాస్త్ర బద్ధుడు. కామాంధకుడి (మంత్రి) 'నీతిసార గ్రంథం' గుప్తుల పాలనకు ముఖ్య ఆధారం. గుప్తులు విశాల సామ్రాజ్యాన్ని స్థాపించినప్పటికీ పరిపాలనా వికేంద్రీకరణ నెలకొల్పారు. పరిపాలన ఎక్కువగా సామంతుల ఆధీనంలో ఉండటం వల్ల, కేంద్ర ప్రభుత్వం పెద్ద అధికార బృందాన్ని నిర్వహించ లేదు. గుప్తుల కేంద్ర ప్రభుత్వంలో మంత్రి, మహాబలాధీకృత (సైనికాధికారి), రణభండారీకుడు (యుద్ధ కోశాధికారి), సంధి విగ్రహక (యుద్ధం, శాంతి ఒడంబడికలు), మహా దండనాయక, మహా అశ్వపతి లాంటి అధికారుల గురించి శాసనాల్లో, సాహిత్యంలో ఉంది. పరిపాలనా సౌలభ్యం కోసం గుప్త సామ్రాజ్యాన్ని భుక్తి, విషయం, గ్రామం అనే విభాగాలుగా విభజించారు. ఆ ప్రాంతాలకు రాజకుమారులు లేదా రాచ బంధువులను పాలకులుగా ఉంచేవారు. వీరిని 'కుమారమాత్య' లేదా 'ఉపారిక' అనే పేర్లతో పిలిచేవారు. విషయానికి అధిపతి విషయపతి లేదా అయుక్త. పట్టణాలకు 'అధిష్టానాధికారణ' అనే నలుగురు సభ్యుల పాలనా సంఘం ఉండేది. పరిపాలనకు గ్రామం ప్రాతిపదిక. గ్రామానికి పెద్ద గ్రామికుడు. సమాజంలో కులవ్యవస్థ సంక్లిష్టంగా మారి ఉపకులాలు ఏర్పడ్డాయి. చాతుర్వర్ణ వ్యవస్థను పరిరక్షించడం రాజుల బాధ్యతగా మారింది. మరో ముఖ్య పరిణామం అంటరానితనం వ్యవస్థీకృతం కావడం. ఈ కాలంలో పురాణాలు పునర్లిఖితమై శూద్రులకు పురాణాలు, ఇతిహాసాలు వినే అర్హత లభించింది.

ఆర్థికాభివృద్ధి: కాళిదాసు, శూద్రకుడు మొదలైన వారి దేశీయ రచనలే కాకుండా, విదేశీ రచనలు కూడా గుప్తుల కాలం నాటి ఆర్థికాభ్యుదయాన్ని తెలియజేస్తున్నాయి. పాహియాన్ తన గ్రంథం 'ఫో కో కి'లో నాటి గుప్తుల రాజ్య ఆర్థికాభ్యుదయాన్ని వర్ణించాడు. గుప్తుల కాలంలో అనేక పన్నులు అమలులో ఉండేవి (పట్టిక చూడండి). గుప్తులు అసంఖ్యాకంగా నాణేలు విడుదల చేశారు. ప్రాచీన భారతదేశ చరిత్రలో అందరి కంటే ఎక్కువ బంగారు నాణేలను వారే ముద్రించారు. వీటిని దీనారా లేదా సువర్ణ అని పిలిచేవారు. రెండో చంద్రగుప్తుడి కాలంలో శకులను ఓడించిన తర్వాత గుప్త రాజ్యం పశ్చిమతీరం వరకు వ్యాపించింది. పశ్చిమ తీరంలోని రేవుల నుంచి, ముఖ్యంగా బారుకచ్చ రేవు ద్వారా విదేశీవ్యాపారం, వాణిజ్యం ముమ్మరంగా సాగాయి. తూర్పు తీరంలో తామ్రలిప్తి ముఖ్య రేవుపట్టణం. పట్టు, పట్టు వస్త్రాలు, సుగంధద్రవ్యాలు, ఏనుగు దంతాలు మొదలైనవి ముఖ్య ఎగుమతులు. ఉజ్జయిని, నాసిక్, పాటలీపుత్రం, కాశీ, బారుకచ్చ, మధుర, వైశాలి మొదలైనవి ముఖ్య వ్యాపార కూడళ్లు.

పన్ను	వివరణ
బాలి	మౌర్యుల కాలంలో స్వచ్ఛంద పన్ను, గుప్తుల కాలంలో సాధారణ పన్ను.
భాగ	పంటలో భాగం
శుల్క	బహుశా ఎగుమతి దిగుమతి పన్ను
రజ్జు	భూమి కొలత పన్ను



బాగ్ గుహల్లోని బుద్ధుడి వర్ణచిత్రం

మత పరిస్థితులు: ఈ యుగంలో వైదిక మతం వైష్ణవం, శైవం అనే రెండు శాఖలుగా ఉండేది. గుప్తులు వైష్ణవాన్ని అవలంబించారు. ఆళ్వారులనే తమిళ వైష్ణవ భక్తులు దక్షిణ భారతదేశంలో వైష్ణవ మతాన్ని వ్యాప్తి చేశారు. విష్ణుభక్తితో కూడిన భాగవత మతం ప్రసిద్ధికెక్కింది. విష్ణువు దశావతారాల ఆరాధన ప్రాచుర్యం పొందింది. వైదికమతంలో విగ్రహారాధన, దేవాలయ నిర్మాణం సాధారణ పరిణామంగా మారింది. బౌద్ధం, జైనంవ్యాప్తిలో ఉన్నాయి. గుప్తులు మతసహనం పాటించారు.

కళలు: ప్రాచీన భారతదేశంలో కళ ప్రధానంగా మతం నుంచి ఉత్తేజం పొందింది.

వాస్తుకళ: గుప్తులకాలం నాటి వాస్తుకళ 3 రకాలు. అవి-గుహకుడ్యాలు, దేవాలయ నిర్మాణాలు, స్తూపాలు.

గుహకుడ్యాలు: నాటి గుహకుడ్యాలు ప్రవేశ ద్వారాల వద్ద, స్తంభాలపైనా చక్కటి అలంకరణతో అలరిస్తాయి. మహారాష్ట్రలో అజంతా, ఎల్లోరా గుహ కుడ్యాలు; మధ్యప్రదేశ్‌లో బాగ్ గుహ కుడ్యాలు ముఖ్యమైనవి.

దేవాలయ నిర్మాణాలు: గుప్తుల కాలంలోనే మొదటిసారిగా వైదిక దేవతలకు ఆలయ నిర్మాణం జరిగింది. బహుశా ఇవే ఆలయ వాస్తుకు చెందిన తొలి ప్రాథమిక నిర్మాణాలు. సాంచిలోని పదిహేడో నంబరు ఆలయం, మధ్యప్రదేశ్‌లోని నాచన కుఠారలోని పార్వతి దేవాలయం, భూమారాలోని శివాలయం, దేవగఢ్‌లోని దశావతార ఆలయం ఆనాటి దేవాలయ వాస్తుకు మచ్చుతునకలు. ఈ దేవాలయాలు అనంతర కాలంలో నిర్మితమైన నగరశైలి, ద్రావిడ శైలి, వాసర శైలి ఆలయాలకు మాతృకలు అని చరిత్రకారుల అభిప్రాయం. బౌద్ధ వాస్తులో స్తూప, చైత్య, విహారాల నిర్మాణం ఈ యుగంలో కూడా కొనసాగింది. బౌద్ధ వాస్తులో స్తూప నిర్మాణం ప్రసిద్ధమైంది. ఒడిశాలోని రత్నగిరిలో, సారనాథ్ వద్ద లభించిన ధమేక్ స్తూపం ఆనాటి స్తూప నిర్మాణ కౌశలానికి ఉదాహరణలు. నలందలో బౌద్ధ విశ్వవిద్యాలయం, అక్కడ లభించిన ఇటుకల కట్టడం గుప్తుల కాలం నాటిదే.

శిల్పం: నాటి శిల్పులు తమ కళా నైపుణ్యంతో కళాఖండాలను సృష్టించారు. ఉదయగిరిలో లభించిన వరాహ శిల్పం, మధురలో మహావిష్ణు విగ్రహం, పద్మాసన స్థితిలో కూర్చున్న బుద్ధ విగ్రహం, సుల్తాన్‌గంజ్‌లో లభించిన బుద్ధుడి కాంస్య విగ్రహం ఆనాటి శిల్ప కళాకౌశలానికి మచ్చుతునకలు.

చిత్రలేఖనం: గుప్తుల కాలానికే చెందిన అజంతా గుహల్లో, గ్వాలియర్‌లోని బాగ్ గుహల్లో వర్ణ చిత్రాలు నాటి చిత్రకారుల కళానైపుణ్యానికి ఉదాహరణలు.

సాహిత్యం: ఈ కాలం సంస్కృత సాహిత్యానికి స్వర్ణయుగం. అమరసింహుడి అమరకోశం; అసంగుడు-యోగకార భూమిశాస్త్రం; కాళిదాసు-అభిజ్ఞానశాకుంతలం, విక్రమోర్వశీయం, మాళవికాగ్నిమిత్రం, రఘువంశం, కుమారసంభవం, మేఘదూతం; కామాంధకుడు -నీతిసారం; శూద్రకుడు-మృచ్ఛకటికం; విష్ణుశర్మ - పంచతంత్రం, విశాఖదత్తుడి దేవీ చంద్రగుప్తమ్, ముద్రారాక్షసం మొదలైనవి ఆనాటి సాహిత్య ఆణిముత్యాలు.

శాస్త్ర విజ్ఞానం: ఆనాటి శాస్త్రవేత్తల్లో ఆర్యభట్టు, వరాహమిహిరుడు, బ్రహ్మగుప్తుడు, పాలకప్యుడు, వాగ్భటుడు, సుశ్రుతుడు, ధన్వంతరి ముఖ్యులు. ఈ విధంగా రాజకీయంగా భారతదేశ ఐక్యత సాధించి, సమర్థపాలనా వ్యవస్థను ఏర్పాటు చేసి, ఆర్థిక ప్రగతి సాధించి, శాస్త్ర సారస్వత కళలను పోషించి, సాంస్కృతిక సువర్ణాధ్యాయాన్ని గుప్తుల యుగం సృష్టించింది.



రచయిత: వి.వి.ఎస్.రామావతారం

SENIOR INTER

Mathematics-IIA



Find the values of ..

2 Marks

De Moivre's Theorem

1) Find the value of $(1 + i\sqrt{3})^3$

Sol: Let $(1 + i\sqrt{3}) = r(\cos\theta + i\sin\theta)$

$r\cos\theta = 1,\ r\sin\theta = \sqrt{3} \Rightarrow r^2\cos^2\theta = 1,\ r^2\sin^2\theta = 3$

$r^2\cos^2\theta + r^2\sin^2\theta = 1 + 3 \Rightarrow r^2(1) = 4 \Rightarrow r = 2$

$\therefore \cos\theta = \frac{1}{2}\ \sin\theta = \frac{\sqrt{3}}{2}$

$\therefore (1 + i\sqrt{3}) = 2\left(\cos\frac{\pi}{3} + i\sin\frac{\pi}{3}\right)$

$(1 + i\sqrt{3})^3 = 2^3\left(\cos\frac{\pi}{3} + i\sin\frac{\pi}{3}\right)^3$

$= 8\left(\cos\frac{3\pi}{3} + i\sin\frac{3\pi}{3}\right) \Rightarrow 8(\cos\pi + i\sin\pi) \Rightarrow 8(-1) = -8$

Q&A

2) Find the values of $(-16)^{1/4}$

Sol: $(-16) = 16(-1) \Rightarrow 16(\cos\pi + i\sin\pi)$

$= 2^4[\cos(2k + 1)\pi + i\sin(2k + 1)\pi]$

$(-16)^{1/4} = 2^4)^{1/4}\left(\text{cis}\frac{(2R + 1)\pi}{4}\right),\ k = 0, 1, 2, 3$

$= 2\ \text{cis}\frac{(2k + 1)\pi}{4},\ k = 0, 1, 2, 3$

The values of $(-16)^{1/4}$ are $2\ \text{cis}\frac{(2k + 1)\pi}{4},\ k = 0, 1, 2, 3$

3) If A, B, C are the angles of a triangle such that x = cis A, y = cisB, z = cis C, then find the value of xyz.

Sol: ∴ A, B, C are the angles of a triangle.

$\Rightarrow A + B + C = 180^\circ$ ...1

x = cis A, y = cis B, z = cis C.

$\Rightarrow xyz = \text{cis}(A + B + C)$

$= \cos(A + B + C) + i\sin(A + B + C)$

$= \cos(180^\circ) + i\sin(180^\circ)$

$= -1 + i(0) = -1$

xyz = −1

K. Kumar

Some More Important Questions

2 Marks

1) If x = cis θ then find the value of $\left(x^6 + \frac{1}{x^6}\right)$.

2) Find the cube roots of 8.

3) If 1, ω, ω^2 are the cube roots of unity, then prove that $(2-\omega)(2-\omega^2)(2-\omega^{10})(2-\omega^{11}) = 49$.

For Answers

SUBSCRIBE CHANNEL

మందారంలో ఏకాంతర నిశ్చిత పుష్ప విన్యాసం!

భూమిపై ఉన్న మొక్కల సమూహంలో అత్యంత వైవిధ్యమైన పుష్పించే మొక్కల స్వరూపంలో సహజంగా ఉండేవి వేర్లు, కాండం, ఆకులు, పూలు, పండ్లు. కానీ ఇతర మొక్కల నుంచి వాటిని వేరు చేసే ప్రధాన లక్షణం పునరుత్పత్తి. పరాగ సంపర్క ప్రక్రియ ద్వారా అవి పునరుత్పత్తి జరుపుతూ మానవాళితోపాటు ఇతర జంతుజాలాల ఆహార అవసరాలను తీరుస్తున్నాయి. ఈ పుష్పించే మొక్కల గురించి పోటీ పరీక్షార్థులకు శాస్త్రీయ అవగాహన ఉండాలి. వాటిలోని వివిధ భాగాలు, లక్షణాలు, రూపాలు, విధులు, సంభవించే రూపాంతరాలతో పాటు వేరు వ్యవస్థ, పత్రవిన్యాసంలో ప్రదర్శించే భిన్నత్వం గురించి తెలుసుకోవాలి.



డీఎస్సీ/టెట్ - 2024

బయాలజీ

పుష్పించే మొక్కల స్వరూప శాస్త్రం

1. కిందివారిలో వృక్షశాస్త్ర పితామహుడు?
   1) అరిస్టాటిల్ 2) థియోఫ్రాస్టస్ 3) లిన్నేయస్ 4) విలియం హార్వే
2. విత్తనం అంకురించినప్పుడు గురుత్వానువర్తనానికి అనుకూలంగా పెరిగే మొక్కలోని ఏకైక భాగం?
   1) ప్రథమ మూలం 2) ప్రకాండం 3) శాఖలు 4) పత్రాలు
3. మొక్క శాఖీయ భాగాల నుంచి ఏర్పడే వేరుకు ఉదాహరణ?
   1) మోన్‌స్టెరా 2) మర్రి 3) టర్నిప్ 4) 1, 2
4. కిందివాటిలో అసత్య వాక్యాన్ని గుర్తించండి.
   1) వేరు కొనభాగాన్ని కప్పుతూ ఉండే తొడుగును వేరు తొడుగు అంటారు.
   2) వేరులో విభజన జరిగే ప్రాంతం, పొడవు పెరిగే ప్రాంతం, ముదిరిన ప్రాంతం అనే భాగాలుంటాయి.
   3) పొడవు పెరిగే ప్రాంతంలో మూలకేశాలుంటాయి.
   4) మూలకేశాలు నీటిని శోషించడంలో సహాయపడతాయి.
5. కిందివాటిని జతపరచండి.

జాబితా - 1	జాబితా - 2
1) క్యారెట్	ఎ) అబ్బురపు వేరు
2) చిలగడదుంప	బి) కాండం
3) ఆస్పరాగస్	సి) తల్లివేరు
4) బంగాళదుంప	డి) పీచువేరు

   1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   2) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
   3) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
   4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
6. కిందివాటిలో పాక్షిక పరాన్నజీవులుగా ఉండే మొక్కలు?
   1) విస్కమ్ 2) స్ట్రైగా 3) కస్క్యూటా 4) 1, 2
7. కిందివాటిలో కిరణజన్య సంయోగక్రియ జరిపే వేర్లు ఉన్న మొక్క?
   1) టీనియోఫిల్లమ్ 2) రఫ్లేషియా 3) వెలమిన్ 4) విస్కమ్
8. కిందివాటిలో వేరు విధి కానిది..
   1) నీరు, ఖనిజ లవణాల శోషణ, రవాణా.
   2) ఆహార పదార్థాల నిల్వ.
   3) శ్వాసక్రియ జరపడం.
   4) మొక్కకు ఆధారం, ఆకారం ఇవ్వడం.
9. కాంతి అనువర్తనానికి అనుకూలంగా పెరిగే వేరు ఉన్న మొక్కలు?
   1) రైజోఫోరా 2) అవిసీనియా 3) టర్నిప్ 4) 1, 2
10. కిందివాటిలో పీచు వేరు వ్యవస్థ ఉండని మొక్క?
    1) వరి 2) ఆవాలు 3) గోధుమ 4) జొన్న
11. వాదన-ఎ: దుంపవేర్లు మొదటి సంవత్సరంలో ఆహారాన్ని నిల్వ చేసి, రెండో ఏడాది వాటిని వినియోగించుకుంటాయి.
    ప్రతివాదన- బి: దుంపవేర్లు ద్వివార్షికాలే అయినప్పటికీ, మొదటి సంవత్సరంలోనే వాటిని తీసివేస్తారు.
    1) ఎ సరైంది, బి సరికాదు.
    2) ఎ.. బి కి సరైన ప్రతివాదన.
    3) ఎ, బి లు సరైనవే అయినప్పటికీ ఎ కు బి కు సంబంధం లేదు.
    4) ఎ, బి లు సరికావు.
12. ప్రపంచంలో అతిపెద్ద మర్రిచెట్టు పేరు?
    1) పిల్లలమర్రి 2) పేర్లమర్రి 3) తిమ్మమ్మ మర్రిమాను 4) 1, 3
13. వెలమిన్ వేర్లు ఉన్న వానిల్లా నుంచి లభించే వానిల్లిన్ అనే ఐస్‌క్రీమ్ ఫ్లేవర్‌ను మొక్క ఏ భాగం నుంచి తీస్తారు?
    1) పత్రాలు 2) కాండం 3) వేరు 4) బీజదళాలు
14. సంపూర్ణ వేరు పరాన్నజీవికి ఉదాహరణ-
    1) ఒరబాంకీ 2) రఫ్లేషియా 3) పొగాకు మల్లె 4) పైవన్నీ



తిమ్మమ్మ మర్రిమాను


15. ఒక కాండంలో 99,999 కణుపు మధ్యమాలుంటే కణుపుల సంఖ్య?
    1) 10 వేలు 2) ఒక మిలియన్ 3) 99,998 4) 1,000
16. కిందివాటిలో అసత్య వాక్యాన్ని ఎంచుకోండి.
    1) కాండం.. కణుపు, కణుపు మధ్యమాలను కలిగి ఉంటుంది.
    2) కాండంపై మొగ్గలు అగ్రస్థానంలో లేదా గ్రీవస్థంగా ఏర్పడతాయి.
    3) కాండంలో నీరు, ఖనిజ లవణాలు సరఫరా జరుగుతుంది కానీ ఆహార పదార్థాల నిల్వ జరగదు.
    4) కాండం శాఖీయవ్యాప్తితోపాటు రక్షణలో కూడా సహాయపడుతుంది.
17. కిందివాటిలో ఏకాంతర నిశ్చిత పుష్పవిన్యాసానికి ఉదాహరణ..
    1) మందార 2) జాస్మిన్ 3) బోగన్‌విల్లియా 4) నీరుల్లి
18. కిందివాటిలో అసత్య వాక్యాన్ని ఎన్నుకోండి.
    1) పుష్పం కాండ రూపాంతరం.
    2) ప్రకాండ అగ్రవిభాజ్య కణావళి పుష్ప విభాజ్య కణావళిగా మారుతుంది.
    3) స్పాడిక్స్ పుష్ప విన్యాసానికి ఉదాహరణ మ్యూసా, కోకస్
    4) శీర్షవత్ పుష్పవిన్యాసంలో వృంత సహిత ఏకలింగ పుష్పాలుంటాయి.
19. కిందివాటిని జతపరచండి.

జాబితా - 1	జాబితా - 2
1) ఏకాంతర నిశ్చితం	ఎ) యుఫోర్బియేసి
2) సైమ్యూల్	బి) హెమీలియా
3) వర్టిసెల్లాస్టర్	సి) జాస్మిన్
4) సయాథియం	డి) లామియేసి

    1) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
    2) 1-బి, 2-సి, 3-ఎ, 4-డి
    3) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
    4) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
20. కిందివాటిలో పుష్పవిన్యాసం మొత్తం ఫలంగా మారే మొక్క ఏది?
    1) సైకస్ 2) పైనస్ 3) ఫైకస్ 4) 1, 2
21. అతిపెద్ద పుష్పం రంగు?
    1) తెలుపు 2) ముదురు ఎరుపు 3) గులాబి 4) ఊదా
22. కిందివాటిలో పరిపత్రాన్ని కలిగిన మొక్క?
    1) మందార 2) గులాబి 3) గన్నేరు 4) లిల్లీ
23. కిందివాటిలో సౌష్ఠవయుత పుష్పాలుండే మొక్క?
    1) ఆవ 2) దతూర 3) మిరప 4) పైవన్నీ
24. కిందివాటిలో ఏకఫలదళ ఊర్ధ్వ అండాశయం నుంచి అభివృద్ధి చెంది, ఒకే విత్తనం ఉండే ఫలం-
    1) మామిడి 2) కొబ్బరి 3) అరటి 4) 1, 2
25. కిందివాటిలో కవచ బీజక ఫల రకానికి చెందింది?
    1) వరి 2) బఠాణీ 3) మామిడి 4) పనస
26. కిందివాటిలో సంయోగ ఫలానికి ఉదాహరణ..
    1) వరి 2) అనాస 3) పనస 4) 2, 3
27. రోజేసి కుటుంబపు మొక్కల్లో ఏ మొక్క పుష్పాసనం ఫలంగా మారుతుంది?
    1) బఠాణీ 2) జీడిమామిడి 3) యాపిల్ 4) నారింజ
28. కిందివాటిలో.. ఫలం అధ్యయనం
    1) అగ్రస్టాలజీ 2) పోమాలజీ 3) ఆంథాలజీ 4) 2, 3
29. పత్రంలోని పత్రదళానికి పటుత్వాన్ని ఇస్తూ, నీరు, ఖనిజ లవణాలకు సరఫరా మార్గాలుగా ఉపయోగపడేవి?
    1) ఈనెలు 2) పత్రపు అంచు 3) పత్రవృంతం 4) పీఠం
30. కిందివాటిలో పిచ్ఛాకార సంయుక్త పత్రానికి ఉదాహరణ?
    1) బాంబోక్స్ 2) సీబా 3) వేప 4) జిల్లేడు
31. కాండంలో లేదా శాఖలపై ప్రతి కణుపు వద్ద పత్రాలు ఒకదానికి మరొకటి ఎదురెదురుగా ఏర్పడే పత్రవిన్యాసానికి ఏమని పేరు?
    1) సరళ పత్రం 2) ఏకాంతర పత్రం 3) చక్రీయ పత్రం 4) అభిముఖ పత్రం
32. కిందివాటిలో పత్రరూపాంతరం కానిది?
    1) నీరుల్లి 2) వెల్లుల్లి 3) కందులు 4) బఠాణీ
33. ఆస్పరాగస్‌లో కిరణజన్య సంయోగక్రియ కోసం రూపాంతరం చెందిన నిర్ణీత పెరుగుదల శాఖను ఏమంటారు?
    1) క్లాడోఫిల్ 2) లశునాలు 3) రన్నర్ 4) స్టోలన్
34. కిందివాటిలో స్టోలన్లకు ఉదాహరణ..
    1) గన్నేరు 2) జాస్మిన్ 3) స్ట్రాబెర్రీ 4) 1, 2
35. కిందివాటిని జతపరచండి.

జాబితా-1	జాబితా-2
1) లశునం	ఎ) మల్లె
2) రన్నర్లు	బి) పిస్టియా
3) ఆఫ్‌సెట్లు	సి) నీరుల్లి
4) పిలక మొక్కలు	డి) గడ్డి జాతిమొక్కలు
5) స్టోలన్లు	ఇ) పుదీనా

    1) 1-సి, 2-డి, 3-బి, 4-ఇ, 5-ఎ
    2) 1-సి, 2-డి, 3-బి, 4-ఎ, 5-ఇ
    3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి, 5-ఇ
    4) 1-సి, 2-ఎ, 3-ఇ, 4-డి, 5-బి
36. వాదన-ఎ: నెపంథిస్, డ్రాసిరా లాంటి మొక్కలను కీటకాహార మొక్కలు, మాంసాహార మొక్కలు అంటారు.
    వాదన-బి: ఈ మొక్కలు స్వయంపోషకాలు కాదు, కొన్నిరకాల పోషకాల కోసం కీటకాలపై ఆధారపడతాయి.
    1) ఎ, బి లు సత్యం
    2) ఎ సత్యం, బి అసత్యం.
    3) బి సత్యం అయితే ఎ, బి కు సరైన వివరణ కాదు.
    4) ఎ సత్యం, బి అసత్యం కానీ ఎ, బి కు సరైనవివరణ.
37. కిందివాటిలో వాయుగత కాండ రూపాంతరాన్ని గుర్తించండి.
    1) కాజురైనా 2) ఆస్పరాగస్ 3) డయాస్కోరియా 4) పైవన్నీ
38. కిందివాటిలో రెండు పత్రాలు మాత్రమే ఉండే మొక్క?
    1) మోనోఫిల్లియా 2) వెల్‌విట్చియా 3) విక్టోరియా 4) రఫియా
39. జాతీయ బంగాళదుంప పరిశోధనా సంస్థ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) హిమాచల్ ప్రదేశ్ 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) రాజస్థాన్ 4) హరియాణా
40. పసుపు కొమ్ము యొక్క పసుపు రంగుకు కారణం?
    1) కర్క్యుమస్ 2) సల్ఫర్ 3) కర్క్యుమీన్ 4) 1, 3
41. కిందివాటిలో మొక్కల ఊపిరితిత్తులు?
    1) వాయురంధ్రాలు 2) పత్రాలు 3) లెంటిసెల్స్ 4) పైవన్నీ
42. కిందివాటిలో భూమికి సమాంతరంగా పెరిగేది?
    1) కొమ్ము 2) కందం 3) లశునం 4) పైవన్నీ
43. పత్రం నులితీగలుగా రూపాంతరం చెందిన మొక్క?
    1) ఒపన్షియా 2) తుమ్మ 3) బఠాణీ 4) అవిసె



రచయిత: వట్టిగొనళ్ల పద్మనాభం

సమాధానాలు

1-2, 2-1, 3-4, 4-3, 5-3, 6-4, 7-1, 8-3, 9-4, 10-2, 11-2, 12-3, 13-4, 14-4, 15-1, 16-3, 17-1, 18-4, 19-1, 20-3, 21-2, 22-4, 23-4, 24-4, 25-1, 26-4, 27-3, 28-2, 29-1, 30-3, 31-4, 32-3, 33-1, 34-4, 35-1, 36-2, 37-4, 38-2, 39-1, 40-3, 41-2, 42-1, 43-3.

జాతీయ సమైక్యత - సమస్యలు - సవాళ్లు

జాతీయ సమైక్యతకు సవాలుగా మారుతున్న అనేక అంశాల్లో మతతత్వం, కులతత్వం, ప్రాంతీయతత్వం, భాషాతత్వం, అంతర్‌రాష్ట్ర వివాదాలు ముందు వరుసలో ఉంటాయి.

✦ భారతదేశంలో కుల, మత, ప్రాంత, భాషాపరంగా ప్రజలు విభిన్న వర్గాలకు చెందినందువల్ల భారతజాతి ఏకజాతి కాదని, అనేక జాతులతో కూడిన మిశ్రమ జాతి, అన్ని జాతుల సమాఖ్య అని కొంతమంది భావిస్తారు.

✦ 'ఏ జాతి స్వచ్ఛమైంది కాదు, విభిన్న జాతుల మిశ్రమమే జాతీయ సమైక్యత' అని ఆర్నాల్డ్ టాయ్‌న్‌బీ పేర్కొన్నారు.

✦ స్వతంత్ర భారతదేశంలో జాతీయ సమైక్యతను సాధించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దేశ సమైక్యతకు అవరోధమయ్యే విభిన్న శక్తులు ప్రబలంగా ఉన్నందువల్ల మన రాజ్యాంగ నిర్మాతలు సమైక్య లక్షణాలతో పాటు బలమైన ఏకకేంద్ర లక్షణాలున్న ప్రభుత్వ వ్యవస్థను సృష్టించారు.

✦ భారతదేశంలో ఏకపౌరసత్వం ప్రవేశపెట్టారు. భారతీయులకు యూనియన్ పౌరసత్వమే కానీ ప్రత్యేక రాష్ట్ర పౌరసత్వం లేదు.

✦ రాజ్యాంగంలోని IIవ భాగంలో 5వ నిబంధన నుంచి 11వ నిబంధన వరకు పౌరసత్వం గురించి వివరించారు.

✦ ఇతర సమాఖ్య ప్రభుత్వాల మాదిరి కాకుండా కేంద్ర, రాష్ట్రాల్లో ఒకే రాజకీయాంగ విధానాన్ని ప్రవేశపెట్టారు. శాసనశాఖ కార్యనిర్వాహక వర్గం, న్యాయశాఖ, పార్లమెంటరీ తరహా విధానాన్ని కల్పించారు.

✦ భారతదేశంలో ఒక సమగ్ర న్యాయశాఖను ఏర్పాటు చేశారు.

✦ కేంద్ర, రాష్ట్రాలకు సాధారణ పాలనా సేవలను అందించేందుకు అఖిల భారత సర్వీస్ (ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఈఎస్) నియమకాలను యూపీఎస్సీ ద్వారా చేపడుతున్నారు. నియమితులైన అభ్యర్థులను కేంద్రం, పలు రాష్ట్రాల్లో వివిధ శాఖలకు కేటాయిస్తారు.

✦ జాతి సమగ్రతను కాపాడటానికి రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి కొన్ని ప్రత్యేక అధికారాలు కల్పించింది.

✦ అత్యవసర అధికారాల ద్వారా రాష్ట్రపతి జాతి సమైక్యతను రక్షిస్తారు.

✦ పార్లమెంటు శాసనాల ద్వారా రాష్ట్ర విభజన, పునర్ నిర్మాణాలు చేసే అధికారం రాజ్యాంగంలో కల్పించారు.

✦ జాతి సమైక్యత నిర్బంధ పద్ధతుల ద్వారా పొందడం క్లిష్టమైంది.

✦ దేశ పౌరులు మానసికంగా తాము ఒకే జాతికి చెందినవారమని భావించాలి. ఒక కులానికి, మతానికి, భాషా వర్గానికి, ప్రాంతానికి చెందిన వారమనే భావనను విడిచి దేశభక్తి పెంపొందించుకున్నప్పుడే ఒక జాతి, దేశం సుస్థిరంగా, పటిష్ఠంగా ఉంటాయి.

✦ 1961 ఆగస్టులో భారత పార్లమెంటు ఒక చట్టం చేసింది. దీని ప్రకారం కుల, మత, తెగ, భాషా వర్గాల మధ్య వైషమ్యాలు పెంచడాన్ని, ప్రచారం చేయడాన్ని నిషేధించారు. ఎవరైనా ఈ విధంగా చేస్తే ప్రభుత్వం వారిని నేరస్తులుగా పరిగణించి మూడేళ్ల శిక్ష విధించవచ్చు.

✦ 1961 సెప్టెంబరులో చేసిన మరో చట్టం ద్వారా ఎన్నికల ప్రచారంలో కుల, మత, తెగ, భాష విభేదాలు ఉపయోగించుకోవడానికి ప్రయత్నించే వ్యక్తులు ఎన్నికల్లో అర్హులు కారని, ఒకవేళ ఎన్నికైనా వారి సభ్యత్వం రద్దవుతుందని తెలిపింది.

✦ జాతి విచ్ఛిన్నకర శక్తులను అరికట్టే నిమిత్తం ఈ రెండు చట్టాలను రూపొందించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం 1961 సెప్టెంబరు - అక్టోబరు వరకు అఖిల భారత జాతీయ సమైక్యతా సభను ఏర్పాటు చేసింది. ఈ సభలో ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు, రాజకీయపక్షాల నాయకులు, పత్రికా ప్రతినిధులు, విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ దీన్ని ప్రారంభించారు.

జాతీయ సమైక్యత సాధించడానికి సూత్రాలు


☛ రాజకీయ పక్షాలు కుల, మత, భాషా వర్గాల్లోని భిన్నత్వాలను రెచ్చగొట్టే చర్యలకు ఉపక్రమించరాదు.

☛ శాంతిభద్రతలకు హాని కలిగించే ఉద్యమాలు, ఆందోళనలు ప్రారంభించి తమ భాషా, ప్రాంతీయ మత సమస్యల పరిష్కారానికి ప్రయత్నించరాదు.

☛ ఒక రాజకీయ పార్టీకి చెందిన సభలు, సమావేశాలు, ఊరేగింపులకు ఇతర రాజకీయ పార్టీలు భంగం కలిగించరాదు.

☛ దేశంలో శాంతిభద్రతల పేరిట ప్రభుత్వం ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలపై ఆంక్షలు విధించరాదు. రాజకీయ పక్షాలు సాధారణ కార్యక్రమాలకు కూడా అంతరాయం కలిగించరాదు.

☛ పార్టీ ప్రయోజనాలకు రాజకీయాధికారాన్ని వినియోగించరాదు.



నిర్బంధ విధానాలు.. జాతీయ సమైక్యతకు అవరోధాలు

జాతీయ సమగ్రతా మండలి

1961లో జాతీయ సమగ్రతా మండలిని ఏర్పాటు చేశారు. దీనిలో 31 మంది సభ్యులు ఉండేవారు. ప్రధాని అధ్యక్షతన ఇది పనిచేసింది. ఈ మండలి దేశంలోని వివిధ జాతులు, మతాలు, ప్రజల మధ్య సమైక్యతను నెలకొల్పేందుకు కృషి చేస్తుంది.

❖ దీని తొలి సమావేశం 1962 జూన్ 2న జరిగింది. 1968లో కేంద్రప్రభుత్వం జాతీయ సమగ్రతా మండలిని పునర్వ్యవస్థీకరించి సభ్యుల సంఖ్యను 31 నుంచి 55కు పెంచింది. పారిశ్రామిక, వ్యాపార, ట్రేడ్ యూనియన్లకు మండలిలో ప్రాతినిధ్యం కల్పించింది.

❖ 1968లో దేశంలో మతకలహాలు చెలరేగాయి. జాతి విధ్వంసకర చర్యలు నానాటికీ పెరుగుతున్నందు వల్ల దేశపరిస్థితి పరిశీలించడానికి జయప్రకాష్ నారాయణ్ అధ్యక్షతన జాతీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు ప్రజాస్వామ్య శక్తులకు విరోధిగా ప్రవర్తిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.

❖ 1970 అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్), జమాయిత్ ఏ ఇస్లామీ లాంటి సంస్థలు దేశ సమగ్రతకు హాని కల్పిస్తున్నాయని, వీటిపై దృష్టిసారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత కలహాలు, ఆందోళనలు అరికట్టాలని సిఫార్సులు చేసింది. ❖ 1976లో జాతీయ సమైక్యతా సంఘంలోని ఒక కార్యవర్గం దేశంలోని పలు ప్రాంతాల్లో సామరస్యం ఏర్పరిచే నిమిత్తం కొన్ని సూచనలు చేసింది.

ముఖ్యమైనవి...

◆ ప్రధాని 20 సూత్రాల పథకాన్ని అమలు చేయాలని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్‌లు తీర్చాలి. రాజకీయ పక్షాలు విద్యార్థుల విషయాల్లో జోక్యం చేసుకోకుండా చూడాలి.

◆ కార్మిక రంగాల జాయింట్ కౌన్సిళ్ల ఏర్పాటుతో కర్మాగారాల మూత, సమ్మెలు అరికట్టాలి. ఒక కర్మాగారానికి ఒక యూనియన్ ఏర్పర్చి యాజమాన్యం, కార్మికులు ఉత్పత్తి మెరుగుపరిచే ప్రయత్నాలు చేయాలి.

◆ ఆర్థిక, సామాజికంగా వెనుకబడిన ప్రదేశాలు తీవ్ర ఉద్యమాలకు దారితీస్తున్నాయి. కాబట్టి ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి కార్యక్రమాలు చేపట్టాలి.

◆ ప్రాచీన సంప్రదాయ విద్యా విధానం మార్చి ఆధునిక విద్యా విధానం సాంకేతిక, శాస్త్రీయ విద్యా పద్ధతులపై కార్యాచరణ రూపొందించాలి.

◆ అల్ప సంఖ్యాక వర్గాలు, స్వచ్ఛంద సంస్థల నాయకులు ఆయా వర్గాల యువతీ యువకులను ఉద్యోగ నిమిత్తం ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్‌లో పేర్లు నమోదు చేయించుకోవడానికి ప్రోత్సహించాలి.

◆ కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఉద్యోగ ఎంపిక పరీక్షలు రాయడానికి ప్రోత్సాహం కల్పించాలి.

◆ ఒక అష్ట సూత్ర పథకాన్ని సిఫార్సు చేసింది. దీని ప్రకారం మత కలహాల నిరోధక చర్యలు, ప్రత్యేకమైన కేసుల దర్యాప్తు, నేరస్థులపై కఠిన చర్యలు, జరిమానా ద్వారా నేర నిరోధం, కేంద్ర ప్రభుత్వానికి సమాచార సేకరణ, రాష్ట్రంలో చోటుచేసుకునే దౌర్జన్యాలపై దర్యాప్తు జరగాలి. ◆ షెడ్యూల్డ్ తెగల వారి కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, వారికి రుణ సహాయం, మార్కెటింగ్ సహాయం అందించాలి.

◆ జాతీయ సమైక్యతా సమస్యను మూడు విధాలుగా పరిష్కరించాలని సూచించింది.

ఎ. మానసిక, ప్రాంతీయ, భాషాపరమైన సమైక్యతను ఆర్థికంగా పరిష్కరించాలి.

బి. పాలనా వ్యవహారాలు సంపూర్ణంగా మార్చాలి.

సి. ప్రణాళికా సంఘం ద్వారా ప్రణాళికలు రూపొందించి వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసి, జాతి, ప్రాంతీయ అసమానతలు తొలగించాలి.

✺ 1990లో వి.పి సింగ్ ప్రభుత్వం జాతీయ సమగ్రతా మండలి సభ్యుల సంఖ్యను 101కి పెంచింది.

✺ 2010లో మన్మోహన్‌సింగ్ నాయకత్వంలోని ప్రభుత్వం జాతీయ సమగ్రతా మండలిని పునర్వ్యవస్థీకరించి సభ్యుల సంఖ్యను 147కి పెంచింది.

☛ దేశంలో ఒకే విద్యావిధానం ఏర్పర్చి, విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలని నిర్ణయించారు.

పై సూచనలతో పాటు కేంద్ర స్థాయిలో జాతీయ సమైక్యతా కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధానమంత్రి, దేశీయ వ్యవహారాలమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ పేరుపొందిన ఇద్దరు విద్యావేత్తలు, ఎస్సీ, ఎస్టీ కమిషనర్లు, ప్రధాని నామినేట్ చేసిన ఏడుగురు ఇతర సభ్యులుగా ఉంటారు.

ఈ కౌన్సిల్ ప్రజలకు, విద్యార్థులకు, పత్రికలకు ఒక నియమావళిని ఏర్పరుస్తుంది. సమస్యల పరిష్కారాల కోసం కార్యాచరణ రూపొందిస్తుంది.



రచయిత
ఎం. ఈశ్వర వెంకటరావు
విషయ నిపుణులు

అంతర్ రాష్ట్ర వివాదాలు

ప్రాంతీయ భావాలు అనేవి కొంతవరకు అంతర్ రాష్ట్ర వివాదాలకు దారితీసిన సందర్భాలు దేశంలో చాలా ఉన్నాయి. ఈ వివాదాలు ప్రత్యేకంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం తర్వాత ఏర్పడ్డాయి. వాటిలో కొన్ని...

మైసూర్, మహారాష్ట్ర సరిహద్దు వివాదాలు: రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత మైసూరులో చేరిన బీజాపూర్, బెళగామ్, ఉత్తర కెనరా, ధార్వార్ ప్రాంతాల్లో మరాఠీ భాష ఎక్కువగా మాట్లాడతారని అవి తమకే చెందుతాయని మహారాష్ట్ర వాదించింది. దీన్ని మహారాష్ట్ర విధానసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

▮ ఈ సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాన న్యాయమూర్తి ఎం.సి.మహాజన్ సారథ్యంలో ఏకసభ్య సంఘాన్ని నియమించింది. ఈ సంఘం తమ నివేదికను అందజేసింది.

▮ పార్లమెంట్ శాసనరూపకంగా ఎం.సి.మహాజన్ నివేదికను అమలుచేయమని కోరింది. రెండు రాష్ట్రాల్లో ఉద్రిక్తతలు ఏర్పడినా తర్వాత తగ్గుముఖం పట్టాయి.

చండీగఢ్ వివాదం: పంజాబ్ రాష్ట్ర విభజన తర్వాత పంజాబ్, హరియాణా రాష్ట్రాలు ఏర్పడ్డాయి. కానీ చండీగఢ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పర్చి, ఉభయ రాష్ట్రాలకు రాజధానిగా నిర్ణయించారు.

▼ చండీగఢ్ తమకే చెందాలని రెండు రాష్ట్రాలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చాయి.

▼ సంత్‌ఫతేసింగ్ తన ఆరుగురు అనుచరులతో చండీగఢ్ పంజాబ్‌కే చెందాలని, అలా జరగకపోతే ఆత్మాహుతి చేసుకుంటానని కేంద్రాన్ని బెదిరించాడు.

▼ హరియాణా ఆర్యసమాజ్ ప్రతినిధి యోగరాజ్ సూర్యదేవ్ ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు.

▼ చివరకు 1970లో కేంద్ర ప్రభుత్వం చండీగఢ్ పంజాబ్‌కే చెందుతుందని నిర్ణయించి, హరియాణాకు ఫజిల్కా సరిహద్దులో ఉన్న, హిందీ భాష మాట్లాడే 114 గ్రామాలను దత్తం చేసింది.

▼ చండీగఢ్ అయిదేళ్ల కాలానికిగానూ కేంద్రపాలిత ప్రాంతంగా కొనసాగుతుందని నిర్ణయించింది.

▼ ఈ నిర్ణయంపై ఉభయ రాష్ట్రాలు తృప్తిచెందక సమ్మిళితమై తమ నిరసనను కేంద్రానికి తెలియజేశారు. క్రమేణా రెండు రాష్ట్రాల్లో సమస్య తగ్గుముఖం పట్టింది.

431 Word of the Day

Egregious

Telugu meaning: సంచలనాత్మక, అప్రసిద్ధ

English meaning: The word egregious is an adjective that describes something outstandingly bad or shocking.

Synonyms: Outrageous, Shocking

Antonyms: Normal, Trivial

Usage: **1.** The politician's egregious misuse of public funds led to widespread outrage.

2. Her behaviour at the meeting was so egregious that it surprised even her close colleagues.

నోటిఫికేషన్స్

టీచింగ్ పోస్టులు

తెలంగాణ రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గద్వాలలోని ప్రభుత్వ వైద్య కళాశాల/ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కాంట్రాక్ట్ ప్రాతిపదికన టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మొత్తం పోస్టుల సంఖ్య 38. అర్హులైన అభ్యర్థులు 2024 అక్టోబరు 16 నుంచి 18 వరకు ఇంటర్వ్యూకు హాజరుకావొచ్చు.

ముస్కాన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2024

వాల్వోలిన్ కమ్మిన్స్ సంస్థ 'ముస్కాన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్-2024' పేరిట పేద విద్యార్థులకు ఉపకార వేతనాన్ని అందిస్తోంది. కమర్షియల్ వెహికల్ డ్రైవర్లు (ఎల్ఎంవీ/ హెచ్ఎంవీ), మెకానిక్, ఆర్థికంగా బలహీన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కుటుంబాలకు చెందిన 9 నుంచి 12 తరగతులు చదివే విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌నకు అర్హులు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ 10 అక్టోబరు 2024.

స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు

బెంగళూరులోని కెనరా బ్యాంక్, హ్యూమన్ రిసోర్సెస్ విభాగం, ప్రధాన కార్యాలయం రెగ్యులర్ ప్రాతిపదికన దేశవ్యాప్తంగా బ్యాంకు శాఖల్లో ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ ఆఫీసర్ (మిడిల్ మేనేజ్‌మెంట్ గ్రేడ్ - 2, 3) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు ఫీజు రూ.600. ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 20 అక్టోబరు 2024.

దరఖాస్తు చేశారా..?


ఈ ఉద్యోగాలకు నేడే (అక్టోబరు 5) ఆఖరు తేదీ

☛ తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖలో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టులు. ల్యాబొరేటరీ టెక్నీషియన్ సర్టిఫికెట్ కోర్సు/ ఇంటర్మీడియట్/ బీఎస్సీ/ ఎంఎస్సీ/ పీజీడీ ఎంఎల్‌టీ ఉత్తీర్ణులైనవారు అర్హులు.

☛ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లో 81 ఆపరేటర్ ఖాళీలు. పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ఈ-బుక్ (రీజనింగ్)



☛ లాజికల్ రీజనింగ్‌లో భిన్న పరీక్ష (Odd Man Out) ఒక ముఖ్యమైన అంశం. మంచి స్కోర్ సాధించే అవకాశం ఉన్న టాపిక్ కూడా.

☛ ఈ విభాగం నుంచి వచ్చే ప్రశ్నలు జనరల్ నాలెడ్జ్, గణిత ప్రక్రియలకు సంబంధించినవై ఉంటాయి. ఒక సమూహంలోని పదాలు లేదా సంఖ్యల్లో మిగిలిన వాటి లక్షణాలకు సంబంధం లేకుండా ఉన్న పదం/ సంఖ్యను భిన్నపదం లేదా భిన్న సంఖ్య అంటారు.

☛ సాధారణంగా ఇందులో పరీక్షార్థి తార్కిక జ్ఞానాన్ని, అవగాహనా నైపుణ్యాలను అంచనా వేస్తారు. సూత్రాలు, సమీకరణాల ద్వారా ఈ రకమైన ప్రశ్నలను సాధించలేం. కేవలం విషయ పరిజ్ఞానంతో మాత్రమే సమాధానాలు రాబట్టగలం.

చదవడం కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..

కరెంట్ అఫైర్స్



వైస్ అడ్మిరల్ ఆరతీ సరీన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్‌కి తొలి మహిళా డైరెక్టర్ జనరల్ (డీజీఏఎఫ్ఎంఎస్)గా 2024 అక్టోబరు 1న బాధ్యతలు స్వీకరించారు. డీజీగా ఆమె త్రివిధ దళాల మెడికల్ సర్వీసెస్‌కి నాయకత్వం వహిస్తారు. రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలో సాయుధ దళాలకు సంబంధించిన మెడికల్ పాలసీలను పర్యవేక్షిస్తారు. భారత సాయుధ దళాల చరిత్రలోనే అత్యున్నత స్థాయి మహిళా అధికారిణిగా ఆరతి నిలిచారు..

అసోంలో ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలోని నాలుగు కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల నిర్మాణాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024, అక్టోబరు 2న వర్చువల్‌గా ప్రారంభించారు. 'స్వచ్ఛభారత్ దివస్' సందర్భంగా స్థిరమైన, పర్యావరణ అనుకూల శక్తిని ప్రోత్సహించే లక్ష్యంతో వీటిని విస్తరించనున్నారు.

● అసోంలో గువాహటి, జోర్హాట్, శివసాగర్, తిన్‌సుకియా ప్రాంతాల్లో కీలక ఆయిల్ ప్రాజెక్టులు ఉన్నాయి.



అమరరాజా సంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు ప్రతిష్ఠాత్మక మహాత్మా జీవన సాఫల్య పురస్కారాన్ని అందుకున్నారు. అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా దిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద పుదుచ్చేరి మాజీ గవర్నర్ డాక్టర్ కిరణ్‌బేడీ చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు.

ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత క్రీడాకారిణి ఖుషి కాంస్యం నెగ్గింది. 2024, అక్టోబరు 3న లిమా (పెరూ)లో జరిగిన మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్‌లో ఖుషి (447.3) మూడో స్థానంలో నిలిచింది.

● ఎనిమిది మంది బరిలో దిగిన ఫైనల్లో సినోవీ బర్గ్ (458.4 - నార్వే) స్వర్ణం, కరోలిన్ లుండ్ (458.3 - నార్వే) రజతం సాధించారు.

కరెంట్ అఫైర్స్ ఈబుక్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

SSC Exams
Quantitative Aptitude
Geometry

1. A regular polygon has 10 sides and the length of each side is 6 cm, find its area.
A) $45\cot 18^\circ$ B) $45\tan 18^\circ$
C) $90\cot 18^\circ$ D) $90\tan 18^\circ$

2. Ratio of n interior angles to n exterior angles is 8 : 1. Find the number of Exterior angles.
A) 40 B) 24 C) 30 D) 36

3. Number of sides in a regular polygon is 300. Find the measure of each interior angle.
A) 178.8° B) 182.8°
C) 185° D) 179°

4. ABC is a triangle in which $\angle B = 90^\circ$; AB = 12 cm; BC = 35 cm. Find the length of the perpendicular from B on AC.
A) $13\frac{14}{37}$ cm B) $11\frac{13}{37}$ cm
C) $10\frac{11}{37}$ cm D) $12\frac{9}{37}$ cm

5. In triangle ABC; AB = 8 cm; AC = 14 cm; $\angle BAC = 30^\circ$; find the area.
A) 38 cm^2 B) 34 cm^2
C) 32 cm^2 D) 28 cm^2

6. Find the length of the inradius of the triangle, having sides 11, 60, 61 cm respectively.
A) 4 cm B) 6 cm C) 3 cm D) 5 cm

7. Find the length of circumradius of a triangle having sides 24, 70, 74 cms.
A) 70 cm B) 74 cm
C) 37 cm D) 41 cm

8. In ΔABC, in which AB, BC and CA are 8, 9, 12 cm respectively. Find the length of BE.
A) $\sqrt{\frac{87}{2}}$ B) $\sqrt{\frac{83}{2}}$
C) $\sqrt{\frac{73}{2}}$ D) $\sqrt{\frac{77}{2}}$

9. In ΔABC, AB = 7 cm, BC = 24 cm and angle ABC = 90°. D, E and F are the midpoint of AB, BC, and CA. Find the area of triangle formed by DEF.
A) 21 cm^2 B) 20 cm^2
C) 24 cm^2 D) 28 cm^2

10. The length of chord of a circle is 12 cm and the perpendicular distance between the centre and the chord is 8 cm. Find the radius of the circle.
A) 12 cm B) 9 cm C) 8 cm D) 10 cm


11. If PA and PB are two tangents to a circle with centre 'O' such that angle AOB = 106°, the angle APB is:
A) 74° B) 76° C) 72° D) 78°

12. Two circles C_1 and C_2 having radius 49 cm and 100 cm touch each other externally. Another circle whose radius is 'a' cm touches both the circles and also their common tangents, then find the radius of a smaller.
A) $\frac{4780}{289}$ B) $\frac{4800}{289}$
C) $\frac{4900}{289}$ D) $\frac{4784}{289}$

13. The distance between the centre of two equal circles each of radius 4 cm is 12 cm. The length of the transverse common tangent is:
A) $9\sqrt{5}$ B) $7\sqrt{5}$ C) $4\sqrt{5}$ D) $6\sqrt{5}$


14. The radii of two circles are 7 cm and 10 cm. Find the difference between the square of direct common tangent and transverse common Tangent.
A) 300 cm^2 B) 270 cm^2
C) 260 cm^2 D) 280 cm^2

15.



In the given figure, $\angle BAC = 74^\circ$. Find the angle of BIC.
(BI & CI are angle bisectors)
A) 127° B) 124° C) 130° D) 136°


16.



In the given figure, AD is angle bisector. Find the length of BD.
A) 8 cm B) 12 cm C) 15 cm D) 10 cm

17. CF and BE are two medians that intersect each other at 90°. AB = 14 cm; AC = 48 cm. Find the length of BC.
A) $5\sqrt{3}$ B) $5\sqrt{5}$ C) $10\sqrt{3}$ D) $10\sqrt{5}$

18. In the given figure, AD is bisector of angle $\angle CAB$ and BD is the bisector of angle $\angle CBF$. If the angle at C is 52°, the angle $\angle ADB$ is:



A) 38° B) 32°
C) 28° D) 26°

Scan the QR code for Key

*These model questions were prepared by subject experts of **QnA Academy**, Hyderabad*

కిలో నెయ్యి రూ.355కు కొని.. తితిదేకి రూ.320కే సరఫరా!

- కిలోకు రూ.35 చొప్పున నష్టం భరించి ఏకంగా 10 లక్షల కిలోల పంపిణీ
- భారీగా కల్తీ జరిగిందనడానికి ఇంతకంటే నిదర్శనమేంటి?
- ఉత్తరాఖండ్‌లోని భోలేబాబా డెయిరీ నుంచి తెచ్చి ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నట్లు మాయ
- అందులో డైరెక్టర్లే వైష్ణవిలోనూ డైరెక్టర్లుగా రంగప్రవేశం
- లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంలో నిగ్గు తేలుతున్న నిజాలు

ఈనాడు, అమరావతి: ఒక డెయిరీ మరో డెయిరీ నుంచి కిలో రూ.355కు ఆవు నెయ్యి కొని, తితిదేకి కిలో రూ.319.80కి సరఫరా చేయగలదా? కిలోకు రూ.35.20 నష్టం భరించి పది లక్షల కిలోల నెయ్యి సరఫరా చేసేందుకు ముందుకొస్తుందా? అసలు స్వచ్ఛమైన ఆవు నెయ్యి కిలో రూ.355కు రాదు. అలాంటిది కిలో రూ.355కు కొని.. వేల కిలోమీటర్ల రవాణా ఖర్చులు భరించి, తితిదేకి రూ.319.80కి సరఫరా చేసిందంటే దాని అర్థమేంటి? ఆ డెయిరీ యజమాని స్వామికి పరమభక్తుడైనా అయి ఉండాలి.. లేకపోతే ఆ నెయ్యిలో అన్యపదార్థాల్ని కలిపేసి భారీగా కల్తీ అయినా చేసుండాలి! తమిళనాడులోని ఏఆర్ డెయిరీ సంస్థ తితిదేకి సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందని ఎన్‌డీడీబీ ల్యాబ్ ఇప్పటికే నిర్ధారించింది. ఇప్పుడు కిలో రూ.355కు కొన్న నెయ్యి రూ.319.80కి సరఫరా చేశారని బయటపడింది. ఆ నెయ్యిని తీవ్రస్థాయిలో కల్తీ చేశారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? ఇంతకంటే పెద్ద మాఫియా ఎక్కడైనా ఉంటుందా? వైకాపా అధ్యక్షుడు జగన్ మాటల్లో చెప్పాలంటే.. ఇందులో కల్తీ జరిగిందనడానికి సిట్లు, బిట్లు అవసరమా?

తిరుమల తిరుపతి దేవస్థానానికి దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఫుడ్స్ సంస్థ ముమ్మాటికీ కల్తీ నెయ్యే సరఫరా చేసిందనడానికి మరో బలమైన ఆధారం బయటపడింది. ఏఆర్ డెయిరీ సంస్థకు భారీగా నెయ్యి ఉత్పత్తి చేసే సామర్థ్యం లేదు. అది తిరుపతి జిల్లాలోని పునబాక వద్ద ఉన్న శ్రీ వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ లిమిటెడ్ నుంచి నెయ్యి కొని, తితిదేకి సరఫరా చేసింది. అలాగని ఆ నెయ్యి వైష్ణవి డెయిరీలో తయారైందా అంటే అదీ కాదు. తిరుపతికి 2,300 కి.మీ.ల దూరంలో.. నెయ్యి మాఫియాకి పెట్టింది పేరైన ఉత్తరాఖండ్‌లోని రూర్కీ జిల్లాలో ఉన్న భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ నుంచి వైష్ణవి డెయిరీ నెయ్యి కొని, దాన్ని తిరుపతికి 500 కి.మీ.ల దూరంలోని ఏఆర్ డెయిరీకి ట్యాంకర్లలో సరఫరా చేసింది. అవే ట్యాంకర్లను ఏఆర్ డెయిరీ వేరే ఇన్‌వాయిస్ నంబర్లతో తిరుపతికి పంపింది. భోలేబాబా డెయిరీ నుంచి వైష్ణవి డెయిరీ సగటున కిలో నెయ్యి రూ.355కి కొనుగోలు చేసి.. ఏఆర్ డెయిరీకి రూ.318.57కి సరఫరా చేసింది. అదే నెయ్యిని, అవే ట్యాంకర్లలో ఏఆర్ డెయిరీ తితిదేకి కిలో రూ.319.80కి సరఫరా చేసింది. అంటే వైష్ణవి డెయిరీ ప్రతి కిలో నెయ్యికి రూ.36.43 నష్టాన్ని భరిస్తూ ఏఆర్ డెయిరీకి విక్రయిస్తే.. ఏఆర్ డెయిరీ కిలోకి కేవలం రూ.1.23 లాభం వేసుకుని తితిదేకి సరఫరా చేసిందన్నమాట!

రికార్డుల్లో మాత్రమే వైష్ణవి డెయిరీ భోలేబాబా డెయిరీ నుంచి కొన్నట్టు, వైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీ కొన్నట్టు చూపించారు. ఆ రెండు డెయిరీలు కలిసే ఈ దందా నడిపాయని.. జరిగిన పరిణామాల్ని బట్టి చూస్తే అర్థమవుతోంది. భోలేబాబా డెయిరీలో డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్, పొమిల్ జైన్‌లే వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్‌లోనూ డైరెక్టర్లుగా ఉన్నారు. వీరిద్దరూ 2024 జనవరి 18న వైష్ణవి డెయిరీలో డైరెక్టర్లుగా చేరారు. దీన్ని బట్టి ఈ నెయ్యి సరఫరాలో ఎంత కథ నడిచిందో అర్థమవుతోంది.

■ రూ.355కి కొన్న నెయ్యి రూర్కీ నుంచి తిరుపతిలోని వైష్ణవి డెయిరీకి, అక్కడి నుంచి తమిళనాడులోని దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకీ.. అక్కడి నుంచి తిరుపతికి.. అనేక రాష్ట్రాలు దాటుకుంటూ 3,300 కి.మీ.లకు పైగా ప్రయాణించి రూ.319.20కి తితిదేకి చేరిందంటే.. ఎంత పెద్ద మాయాజాలం జరిగిందో అర్థమవుతోంది.

పాలకమండలి పెద్దలు కుమ్మక్కవకపోతే ఇంత జరిగేదా?

ఏఆర్ సంస్థ భారీగా కల్తీ చేసిన నెయ్యినే తితిదేకి సరఫరా చేసిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అప్పటి తితిదే పాలకమండలి పెద్దలు కుమ్మక్కవకపోతే ఇంత భారీ కుంభకోణం ఎలా సాధ్యమవుతుంది? ఏఆర్ డెయిరీ తితిదేకి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు ఎన్‌డీడీబీ ల్యాబ్ రిపోర్టుల్లో బయటపడటంతో.. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆ డెయిరీ కార్యకలాపాలపై కూపీ లాగింది. ఆ డెయిరీ ఎక్కడి నుంచి నెయ్యి కొంటోంది, జూన్, జులై నెలల్లో ఆ డెయిరీకి ఎక్కడి నుంచి ట్యాంకర్లు వెళ్లాయి, వాటి ఇన్‌వాయిస్ నంబర్లు, ఏయే టోల్‌గేట్ల ద్వారా ట్యాంకర్లు ప్రయాణించాయి వంటి వివరాలన్నీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి గురువారం సమగ్ర నివేదిక సమర్పించింది. దానిలో అనేక విస్తుగొలిపే అంశాలు బయటపడ్డాయి. డెయిరీ సంస్థలన్నీ కలసి మాఫియాగా ఏర్పడి.. అప్పటి తితిదే పాలక మండలి పెద్దలతో కుమ్మక్కై శ్రీవారి ప్రసాదాలకు కల్తీ నెయ్యి సరఫరా చేశారనడానికి రుజువులు బయటపడ్డాయి.

అడుగడుగునా మాయాజాలం

తితిదేకి నెయ్యి సరఫరాలో ఏఆర్ డెయిరీ అనేక అవకతవకలకు పాల్పడినట్లు వాణిజ్య పన్నుల శాఖ పరిశీలనలో తేలింది. జూన్, జులై నెలల్లో వైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీకి 5 ట్యాంకర్లు 8 ట్రిప్పుల్లో నెయ్యి సరఫరా చేశాయి. వాటిలో తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబరు కలిగిన నాలుగు ట్యాంకర్లు ఐదు ట్రిప్పుల్లో.. వైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీకి వెళ్లి అక్కడి నుంచి మళ్లీ తిరుపతికి చేరాయి. ఏపీ26 టీసీ 4779 రిజిస్ట్రేషన్ నంబరు గల ట్యాంకర్ మాత్రం నేరుగా వైష్ణవి డెయిరీ నుంచి తిరుపతికి నెయ్యి సరఫరా చేసింది. కానీ ఆ మూడు ట్రిప్పులు కూడా వైష్ణవి డెయిరీ నుంచి ఏఆర్ డెయిరీకి వెళ్లి, అక్కడి నుంచి తిరుపతి చేరినట్టుగా ఇన్‌వాయిస్ నంబర్లు మార్చారు. కానీ ఆ ట్యాంకర్ మూడు ట్రిప్పులు తిరిగినట్టుగా చూపించిన తేదీల్లో.. పునబాక- దిండిగల్ మళ్లీ దిండిగల్- తిరుపతి మధ్యనున్న ఏ టోల్‌గేట్‌నూ దాటినట్టు నమోదవలేదు. దీంతో ఆ నెయ్యి నేరుగా వైష్ణవి డెయిరీ నుంచి తిరుపతి చేరినట్టు నిగ్గు తేలింది. దీన్నిబట్టి ఏఆర్ డెయిరీ తిరుపతికి సరఫరా చేసిన ప్రతి కిలో నెయ్యి బయటి నుంచే కొనుగోలు చేసిందన్న అనుమానాలు బయటపడుతున్నాయి. నెయ్యిని భోలేబాబా డెయిరీలోనే కల్తీ చేశారా లేక వైష్ణవి డెయిరీకి వచ్చాక కల్తీ చేశారా? ఏఆర్ డెయిరీకి వెళ్లాక కల్తీ చేసి పంపించారా అన్నది తేలాల్సి ఉంది.

కిలో రూ.355కి కొని... కిలో రూ.318.57కి విక్రయం..!

■ భోలేబాబా డెయిరీ నుంచి వైష్ణవి డెయిరీ జూన్ నెలలో కిలో రూ.412 చొప్పున 19,500 కిలోలు, కిలో రూ.403 చొప్పున 29 వేల కిలోలు, కిలో రూ.313.60 చొప్పున 1,58,500 కిలోలు కొనుగోలు చేసింది. జులై నెలలో కిలో రూ.403 చొప్పున 64,000 కిలోలు, కిలో రూ.412 చొప్పున 19,500 కిలోలు, కొనుగోలు చేసింది. అంటే సగటు ధర కిలోకి రూ.355.

■ అదే వైష్ణవి డెయిరీ సంస్థ ఏఆర్ డెయిరీకి జూన్ నెలలో కిలో రూ.315 చొప్పున 16,700 కిలోలు, కిలో రూ.316.60 చొప్పున 34,265 కిలోలు సరఫరా చేసింది. జులై నెలలో కిలో రూ.334.39 చొప్పున 16,730 కిలోలు, కిలో రూ.316.60 చొప్పున 69,500 కిలోలు సరఫరా చేసింది. దీనిలో ఎక్కువ శాతం నెయ్యిని కిలో రూ.316 చొప్పున విక్రయించింది. సగటు ధర కిలోకి రూ.318.57.

దాటిన టోల్‌గేట్లు ఇవీ!

పునబాకలోని వైష్ణవి డెయిరీ నుంచి నెయ్యి ట్యాంకర్లు గాదంకి, మహాసముద్రం, దానమయ్యగారిపల్లి, ఎల్‌అండ్‌టీ కృష్ణగిరి తోపూర్, ఒమలూరు, రాసంపాళయం, వేలన్‌చెట్టియార్ టోల్ ప్లాజాల్ని దాటుకుని దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకి చేరాయి. మరికొన్ని ట్యాంకర్లు వేరే మార్గంలో ఎస్.వి.పురం, తల్లికొండ, వణియంబాడి టోల్‌గేట్లను దాటుకుని వెళ్లాయి.

నిబంధనల్ని తుంగలో తొక్కిన తితిదే పాలకమండలి!

ఏఆర్ డెయిరీకి 10 లక్షల కిలోల నెయ్యి కాంట్రాక్టును అడ్డగోలుగా కట్టబెట్టడంలో అప్పటి తితిదే పాలకమండలి నిబంధనల్ని తుంగలో తొక్కిందని ఈ నివేదికను బట్టి అర్థమవుతోంది. తిరుమలకు 800 కి.మీ. పరిధిలో ఉన్న డెయిరీల నుంచి మాత్రమే నెయ్యి కొనుగోలు చేయాలన్న నిబంధనను సడలించిన పాలకమండలి.. దాన్ని 1,500 కిలోమీటర్లకు పెంచింది. తిరుపతికి 500 కి.మీ. దూరంలోని ఏఆర్ డెయిరీకి కాంట్రాక్ట్ కట్టబెట్టినా ఆ నెయ్యి వచ్చింది మాత్రం 2,300 కి.మీ.ల దూరంలోని రూర్కీ నుంచి! దీన్ని బట్టే దీని వెనుక ఎంత పెద్ద కుంభకోణం ఉందో అర్థమవుతోంది.

నెయ్యి మూలాలు ఉత్తరాఖండ్‌లో!

- భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ నుంచి లక్షల కేజీల నెయ్యి కొనుగోలు

ఈనాడు- అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానానికి ఏఆర్ డెయిరీ కల్తీ నెయ్యి సరఫరా చేసింది అని నిరూపించేలా నెయ్యి సరఫరా గొలుసును వాణిజ్య పన్నుల శాఖ ఛేదించింది. దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఎక్కడ నుంచి నెయ్యి సేకరించింది? ఎంత ధరకు సేకరించింది? ఏఆర్ డెయిరీకి నెయ్యి సరఫరా చేసిన వైష్ణవి డెయిరీ ఎక్కడి నుంచి, ఎంత ధరకు నెయ్యి కొనుగోలు చేసింది.. మొత్తం సరఫరా గొలుసును బయట పెట్టింది. అసలు ఈ మూలాలు ఎక్కడో ఉత్తరాఖండ్‌లో భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద తేలాయి. నెయ్యి సరఫరా ఇన్‌వాయిస్‌లు, ఈ- వేబిల్లులు, ట్యాంకర్లు ఏయే టోల్‌ప్లాజాను ఎప్పుడు, ఎలా దాటాయన్న వివరాలన్నింటినీ వాణిజ్యపన్నులశాఖ ఆధారాలతో సహా సమీకరించి ఒక రహస్య నివేదికను తిరుమల తిరుపతి దేవస్థానానికి సమర్పించింది. ఇందులో బయటపడ్డ అంశాలివీ..

■ తిరుమల తిరుపతి దేవస్థానంతో ఒప్పందం కుదుర్చుకున్న ఏఆర్ డెయిరీ తిరుపతి సమీపంలోని పునబాకలోని వైష్ణవి డెయిరీ నుంచి నెయ్యి కొనుగోలు చేసింది.

■ వైష్ణవి డెయిరీ జూన్, జులై నెలల్లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ నుంచి లక్షల కేజీల నెయ్యి కొనుగోలు చేసింది.

■ వాణిజ్య పన్నుల శాఖ తనిఖీలు చేసి ఇందుకు సంబంధించిన మొత్తం బిల్లులు, రవాణా అంశాలు, ఆధారాలు సేకరించి సమగ్ర నివేదికలో పొందుపరిచింది.

■ మొత్తం 5ట్యాంకర్లలో 8 ట్రిప్పులుగా నెయ్యి తిరుమల తిరుపతి దేవస్థానానికి సరఫరా అయింది.

■ అందులో ఒక ట్యాంకరు 3 ట్రిప్పులు నెయ్యి అసలు ఏఆర్ డెయిరీకి వెళ్లకుండానే అక్కడికి పంపినట్లుగా రికార్డుల్లో నమోదు చేశారు. నేరుగా తితిదేకు ఆ నెయ్యి సరఫరా చేశారు.

■ మరో 4 ట్యాంకర్లు ఏకంగా రెండు మార్గాల్లో పునబాక నుంచి వందల కిలోమీటర్లు ప్రయాణించి దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకి వెళ్లాయి. మళ్లీ అక్కడి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి వచ్చి నెయ్యి సరఫరా చేశాయి.

■ ఏ ట్యాంకరు దిండిగల్ ఎలా వెళ్లిందీ, ఎన్ని టోల్‌ప్లాజాలు ఎప్పుడు దాటింది, ఎప్పుడు తిరిగి వచ్చిందీ అన్న కథాక్రమం ఈ నివేదికలో ఉంది.

■ ఏ ట్యాంకరు అసలు దిండిగల్ వెళ్లలేదు, ఏ టోల్‌ప్లాజాలో ఆ వాహనం వెళ్లినట్లు నమోదు కాలేదో కూడా తేల్చారు. ఏఆర్ డెయిరీ మోసం చేసినట్లు ఈ వ్యవహారంలో బయటపడింది.

■ వైష్ణవి డెయిరీ భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ నుంచి ఈ ఏడాది జూన్, జులై నెలల్లో ఎంత మొత్తం నెయ్యి కొనుగోలు చేసిందో ఇన్‌వాయిస్ నంబర్లు, ఈ- వేబిల్లులతో సహా వెల్లడించింది.

■ ఈ ఆధారాలన్నింటితో కల్తీ నెయ్యి వ్యవహారంలో గూడుపుఠాణీ అంతా బయటపడింది.

దిండిగల్ వెళ్లకుండానే నేరుగా తితిదేకు నెయ్యి సరఫరా
(ఒక ట్యాంకరు.. మూడు ట్రిప్పులు)

❖ ఏపీ26టీసీ 4779 నంబరు కలిగిన నెయ్యి ట్యాంకరు ఈ ఏడాది జూన్ 2న సాయంత్రం 6.35 గంటలకు ఈ- వేబిల్లు నంబర్ 101870273115తో పునబాకలోని శ్రీ వైష్ణవి డెయిరీ స్పెషాలిటీస్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బయల్దేరినట్లు రికార్డుల్లో చూపించారు. అదే నంబరు కలిగిన వాహనం జూన్ 4న సాయంత్రం 6.20 గంటలకు ఈ- వేబిల్లు నంబర్ 501660212634తో దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి బయల్దేరి తిరుమల తిరుపతి దేవస్థానానికి చేరినట్లు దస్త్రాల్లో పొందుపరిచారు. కానీ ఈ ట్యాంకరు ఈ మధ్యలో ఏ టోల్‌ప్లాజానూ దాటలేదు.

❖ జూన్ 16న సాయంత్రం 7.05 గంటలకు పునబాకలోని శ్రీ వైష్ణవి డెయిరీ నుంచి ఈ-వే బిల్లు నంబర్ 171878859934తో ఏపీ26 టీసీ 4779 నంబరు కలిగిన నెయ్యి ట్యాంకరు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు బయల్దేరినట్లు రికార్డుల్లో నమోదు చేశారు. ఈ వాహనం జూన్ 19న ఉదయం 10.49 గంటలకు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి తితిదేకు బయల్దేరినట్లు చూపించారు. అయితే ఆయా తేదీల్లో ఈ వాహనం అటు పునబాక నుంచి దిండిగల్‌కు, దిండిగల్ నుంచి తిరుపతికి వచ్చినట్లు ఆ మార్గాల్లోని టోల్‌ప్లాజాల్లో ఎక్కడ కూడా నమోదు కాలేదు. ఆయా మార్గాల్లోని టోల్ ప్లాజాల మీదుగా ఆయా తేదీల్లో అసలు ఆ వాహనమే వెళ్లలేదు. దీన్ని బట్టి దిండిగల్‌లోని శ్రీ వైష్ణవి డెయిరీ నుంచే నేరుగా తితిదేకు నెయ్యి సరఫరా జరిగినట్లు ఆధారాలతో వెల్లడైంది.

❖ పునబాక వైష్ణవి డెయిరీ నుంచి ఏపీ26టీసీ4779 ట్యాంకరు (ఈ- వేబిల్లు నంబరు 151889406707) జులై 2న రాత్రి 18.22కు బయలుదేరింది. అది ఏఆర్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ పేరున డెలివరీ చేస్తున్నట్లు అందులో నమోదయింది. ఈ ట్యాంకరు దిండిగల్ వెళ్లలేదు. జులై 4న ఇదే ట్యాంకరు (ఈ- వేబిల్లు నంబరు 511673446306) ఏఆర్ డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి బయలుదేరినట్లు చూపారు. ఆ రోజు మధ్యాహ్నం 3.22 గంటలకు ఈ- వేబిల్లు ఇచ్చినట్లు నమోదయింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆ ట్యాంకరు నెయ్యిని డెలివరీ చేయాలని అందులో వివరాలు నమోదై ఉన్నాయి. దిండిగల్ ఏఆర్ డెయిరీకి ఆ ట్యాంకరును పంపినట్లు, మళ్లీ దుండిగల్ ఏఆర్ డెయిరీ నుంచి బయలుదేరినట్లు ఈ బిల్లులో నమోదైనా ఆ ట్యాంకరు ఏ టోల్‌ప్లాజానూ దాటలేదు. నేరుగా తిరుమల దేవస్థానంలో నెయ్యి డెలివరీ చేసినట్లు గుర్తించారు.

దిండిగల్ వెళ్లి అక్కడి నుంచి తితిదేకు ఇలా ట్యాంకర్ల సరఫరా
(మొత్తం 4 వాహనాలు- 5 ట్రిప్పులు)

■ టీఎన్02బీఏ9459 నంబరు గల ట్యాంకరు వాహనం 2024 జూన్ 30న (ఈ- వేబిల్లు 10188806516) సాయంత్రం 4.03 గంటలకు పునబాకలోని వైష్ణవి డెయిరీ నుంచి బయలుదేరింది. ఆ వాహనం తిరుమల సమీపంలోని గాదంకి టోల్‌ప్లాజాను అదే రోజు రాత్రి 7.36 గంటలకు దాటింది. జులై 2న సాయంత్రం 5.42 గంటలకు దిండిగల్ సమీపంలోని వెలియన్ చెట్టియార్ టోల్‌ప్లాజాను దాటింది. తిరిగి అదే వాహనం (ఈ- వేబిల్లు నంబరు 551672752826) దిండిగల్ ఏఆర్ డెయిరీ నుంచి జులై 3న ఉదయం 9.18 గంటలకు బయలుదేరింది. తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరా చేయాలని అందులో రాసి ఉంది. ఆ ట్యాంకరు దిండిగల్ సమీపంలోని వెలియన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను జులై 3న ఉదయం 11.30 గంటలకు దాటి తిరుపతి సమీపంలోని గాదంకి టోల్‌ప్లాజాను జులై 4న మధ్యాహ్నం 12.12 గంటలకు దాటింది.

■ టీఎన్02బీబీ2151 నంబరు గల ట్యాంకరు (ఈ- వేబిల్లు నంబరు 121892090824) జులై 6న సాయంత్రం 5.17 గంటలకు వే బిల్లు తీసుకుని పునబాకలోని శ్రీ వైష్ణవి డెయిరీ నుంచి బయలుదేరింది. వాహనంలోని నెయ్యిని దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకి సరఫరా చేయాలని అందులో నమోదై ఉంది. ఆ ట్యాంకరు తిరుపతి సమీపంలోని ఎస్.వి.పురం టోల్‌ప్లాజాను జులై 7న ఉదయం 6.50 గంటలకు, దిండిగల్ సమీపంలోని వెలియన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను జులై 9న ఉదయం 9.51 గంటలకు దాటింది. ఇదే వాహనం జులై 9న (ఈ- వేబిల్లు నంబరు 531675293694) ఏఆర్ డెయిరీలో ఉదయం 11.54 గంటలకు బయలుదేరి వెలాన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను సాయంత్రం 5.10 గంటలకు దాటింది. ఈ ట్యాంకరు తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి డెలివరీ చేయాలని ఆ బిల్లులో రాసి ఉంది. ఆ వాహనం తిరుపతి సమీపంలోని గాదంకి టోల్‌ప్లాజాను జులై 10న రాత్రి 7.06కు దాటింది.

■ ఇలాగే టీఎన్02బిబి2070 నంబరు గల నెయ్యి ట్యాంకరు, టీఎన్02 బీఏ 9459 నంబరు కలిగిన ట్యాంకర్లు ఎప్పుడు ఏయే టోల్ ప్లాజాలను దాటుకుంటూ తిరుపతి చేరుకున్నాయో కూడా నివేదికలో వివరంగా పేర్కొన్నారు.

■ టీఎన్02బిబి2070 నంబరు గల ట్యాంకరు (ఈ- వేబిల్లు నంబరు 101892484117) తిరుపతి సమీపంలోని పునబాక వైష్ణవి డెయిరీలో జులై 7న సాయంత్రం 4.59 గంటలకు బిల్లు తీసుకుని బయలుదేరింది. దుండిగల్‌లోని ఏఆర్ డెయిరీలో ఆ సరకు డెలివరీ చేయాలని బిల్లులో నమోదై ఉంది. ఆ ట్యాంకరు మహాసముద్రం టోల్‌ప్లాజాను జులై 8న ఉదయం 11.05 గంటలకు, వెలియన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను జులై 9న ఉదయం 9.51 గంటలకు దాటింది.

అదే వాహనం (ఈ- వేబిల్లు నంబరు 591675309379) దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ నుంచి జులై 9న మధ్యాహ్నం 12.18 గంటలకు బిల్లు తీసుకుని బయలుదేరింది. తితిదేకు నెయ్యి డెలివరీ చేయాలని బిల్లులో రాసి ఉంది. వెలాన్ చెట్టియార్ టోల్‌ప్లాజాను అదే రోజు సాయంత్రం దాటింది. జులై 10న రాత్రి 7.06 గంటలకు గడంకి టోల్‌ప్లాజాను దాటింది.

■ టీఎన్02 బీఏ 9459 నంబరు కలిగిన నెయ్యి ట్యాంకరు.. ఈ ఏడాది జూన్ 9న సాయంత్రం 4.52 గంటలకు పునబాకలో శ్రీ వైష్ణవ డెయిరీ నుంచి దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకి బయల్దేరింది. ఈ- వేబిల్లు నంబర్ 181874403767 కలిగిన ఈ ట్యాంకరు 10వ తేదీ రాత్రి 8.10 గంటలకు కృష్ణగిరి తోపూరు ఎల్‌అండ్‌టీ టోల్‌ప్లాజాను, 11వ తేదీ అర్ధరాత్రి 12.22 గంటలకు వెలియన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను దాటి వెళ్లింది.

■ ఇదే వాహనం ఈ- వేబిల్లు నంబర్- 521662911920తో 11వ తేదీ ఉదయం 12.17 గంటలకు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి బయల్దేరింది. వెలియన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను సాయంత్రం 5.10 గంటలకు, గడంకి టోల్‌ప్లాజాను 12వ తేదీ ఉదయం 10.13 గంటలకు దాటింది.

■ జూన్ 25న రాత్రి 7.18 గంటలకు పునబాకలోని శ్రీ వైష్ణవి డెయిరీ నుంచి టీఎన్02 బీఏ 9549 నంబరు కలిగిన నెయ్యి ట్యాంకరు... దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీకి బయల్దేరింది. 26న సాయంత్రం 6.47 గంటలకు కృష్ణగిరి తోపూరు ఎల్‌అండ్‌టీ టోల్‌ప్లాజాను, 27న ఉదయం 6.23 గంటలకు వెలియన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను దాటింది.

■ ఇదే వాహనం జూన్ 27న ఉదయం 10.59 గంటలకు దిండిగల్‌లోని ఏఆర్ డెయిరీ నుంచి తితిదేకు బయల్దేరింది. 27వ తేదీ మధ్యాహ్నం 1.25 నిమిషాలకు వెలియన్‌చెట్టియార్ టోల్‌ప్లాజాను, 28వ తేదీ సాయంత్రం 4.05 గంటలకు గడంకి టోల్‌ప్లాజాను దాటింది.


■ దీన్ని బట్టి వైష్ణవి డెయిరీ నుంచి కొనుగోలు చేసిన నెయ్యిని ఏఆర్ డెయిరీ తితిదేకు సరఫరా చేసినట్లు స్పష్టంగా తేలిపోయింది.

ఉత్తరాఖండ్ నుంచి వైష్ణవి డెయిరీకి నెయ్యి ఇలా వచ్చింది!

తితిదేకి నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ తిరుపతి సమీపంలోని పునబాక వైష్ణవి డెయిరీ నుంచి నెయ్యి కొనుగోలు చేసింది. ఆ వైష్ణవి డెయిరీ ఎక్కడో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ నుంచి నెయ్యి కొన్నట్లు వాణిజ్య పన్నుల శాఖ పరిశోధనలో తేలింది. బిల్లులు, ఈ- వే బిల్లులు, ఏ తేదీల్లో ఎంత నెయ్యి ఉత్తరాఖండ్ నుంచి కొన్నారో, ఆ ధర ఎంతో కూడా ఆధారాలతో సహా నివేదికలో పొందుపరిచింది. ఆ వివరాలివీ...

భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ మిల్క్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వైష్ణవి డెయిరీ 2024 జూన్, జులై నెలల్లో నెయ్యి కొనుగోలు వివరాలు

బిల్లు/తేదీ	ఈ-వేబిల్ నంబరు	జారీ చేసిన తేదీ	పరిమాణం (కిలోల్లో)	పన్నుతో కలిపి విలువ	కిలో ధర (రూ.ల్లో)
బీజీపీ24/బీబీఓ/53-12.06.2024	301792583426	12.06.2024	32,000	1,00,35,200.00	313.6
బీజీపీ24/బీబీఓ/48-07.06.2024	331789811438	07.06.2024	250	72,499.88	290.0
బీజీపీ24/బీబీఓ/58-19.06.2024	341796043340	19.06.2024	32,000	1,00,35,200.00	313.6
బీజీపీ24/బీబీఓ/60-20.06.2024	361797050837	20.06.2024	33,000	1,03,48,800.00	313.6
బీజీపీ24/బీబీఓ/66-22.06.2024	371798187629	22.06.2024	32,500	1,01,92,000.00	313.6
బీజీపీ24/బీబీఓ/39-01.06.2024	381786883969	01.06.2024	29,000	1,16,86,953.60	403.00
బీజీపీ24/బీబీఓ/47-07.06.2024	391789795130	07.06.2024	19,500	80,34,004.16	412.00
బీజీపీ24/బీబీఓ/74-27.06.2024	391800964552	27.06.2024	29,000	90,94,400.00	313.6
బీజీపీ24/బీబీఓ/78-13.07.2024	301809846410	13.07.2024	32,000	1,28,95,948.8	403.00
బీజీపీ24/బీబీఓ/110-22.07.2024	341815238041	22.07.2024	32,000	1,28,95,948.8	403.00
బీజీపీ24/బీబీఓ/80-15.07.2024	351810530172	15.07.2024	250	72,499.88	290.00
బీజీపీ24/బీబీఓ/79-15.07.2024	391810483472	15.07.2024	19,500	80,34,004.16	412.00



లడ్డూ నాణ్యత బాలేదని లోగడ ఫిర్యాదులొచ్చాయి

- తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

ఈనాడు, దిల్లీ: తిరుమల లడ్డూ నాణ్యత బాగా లేదని లోగడ కూడా ఫిర్యాదులొచ్చాయని తితిదే మాజీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అలా వచ్చినపుడు మా హయాంలోనూ వేరే ల్యాబ్‌లకు పరీక్షలకు పంపామన్నారు. అలాంటివి వచ్చినపుడు సవరణ చేసుకొని ముందుకెళ్లాం కానీ ఇంత ఘోరంగా జంతు కొవ్వు కలిపారని తాను ఛైర్మన్‌గా ఉన్న నాలుగేళ్లలో కానీ, ఆ తర్వాత కానీ జరిగి ఉంటుందని తాను భావించడం లేదన్నారు. తప్పకుండా దీనిపై న్యాయం జరుగుతుందన్నారు.

శుక్రవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ‘తితిదేకి వచ్చే ప్రతి ట్రక్కూ పరీక్షిస్తారు. అందులో కల్తీ జరిగిందని తేలితే వాడరు. మేం సిట్టింగ్ జడ్జి లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో దర్యాప్తు చేయమని అడిగాం. కానీ ఇప్పుడు కోర్టు ఆదేశాల్ని శిరసా వహించాల్సిందే. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసులో నేను విజయం సాధించానా? మా పార్టీ విజయం సాధించిందా అన్నదాని కన్నా కోట్ల మంది భక్తుల మనోభావాలు దెబ్బతినేలా నిందలు మోపారు కాబట్టి వాటికి సంబంధించిన వాస్తవాలు విచారణలో వెలుగులోకి వస్తే ఆ నింద నిజం కాదని తెలుస్తుందని భావిస్తున్నాం’ అని పేర్కొన్నారు.

సిట్టు లేదు.. బిట్టు లేదు..

- ఆధారాలు చూసి ఎవరైనా అక్కడేమీ జరగలేదనే చెప్పాలి
- వైకాపా అధినేత జగన్ వ్యాఖ్యలు

ఈనాడు, అమరావతి: ‘సుప్రీంకోర్టు పరిశీలన (అబ్జర్వేషన్), ఈఓ మాటలు, అవన్నీ ఆధారాలతో రికార్డయి ఉన్నపుడు.. తితిదేలో నమూనాల పరిశీలనలాంటి ప్రక్రియ ఉన్నపుడు.. అసలు వాస్తవంగా చెప్పాలంటే దీనికి సిట్టు, బిట్టు అవసరం లేదు. ఏమీ జరగలేదని కంటికి స్పష్టంగా కనిపిస్తోంది. అయినా ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఏ అధికారులైనా వచ్చి ఏం చేస్తారు? ఈ ఆధారాలన్నీ చూసి అక్కడ ఏమీ జరగలేదని చెప్పాలి. అలా కాకుండా రాజకీయ స్వార్థం కోసం తప్పుడు రిపోర్టు తయారు చేసి, తప్పుడు ప్రచారం చేస్తే.. వేంకటేశ్వరస్వామికి కోపం వస్తుంది’ అని వైకాపా అధినేత జగన్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన ఎంపికచేసిన విలేకరులను తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేస్తామన్న సిట్ విచారణపై నమ్మకం ఉందా అని విలేకరులు అడగ్గా.. ఆయన పైవిధంగా స్పందించారు.

వేంకటేశ్వరుడితో ఆడుకుంటున్నారు..

‘వేంకటేశ్వర స్వామిని కలియుగ దైవమంటారు. తెలిసి తెలిసీ ఆయనతో ఆడుకుంటే.. జరగబోయే నష్టం మామూలుగా ఉండదు’ అని అన్నారు. ‘ఇవన్నీ వెలుగులోకి వచ్చాయంటే కూడా దేవుడే నడిపించారు. ఇటువంటి అన్యాయాలు చేసే వ్యక్తులకు ఆయన మొట్టికాయలు వేస్తారు’ అని పేర్కొన్నారు. ‘తిరుమల లడ్డూ వ్యవహారంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు చంద్రబాబు నిజస్వరూపాన్ని ఎత్తి చూపింది. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి రాజకీయ దుర్బుద్ధితో మత విశ్వాసాలను ఎలా రెచ్చగొడుతున్నారో అర్థం చేసుకుంది కాబట్టే ‘దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దు’ వంటి బలమైన వ్యాఖ్యలు చేసింది. అంతేగాక చంద్రబాబు ఏర్పాటు చేసుకున్న సిట్‌నూ రద్దు చేసింది’ అని పేర్కొన్నారు. ‘ఇప్పటికైనా చంద్రబాబుకు దేవుడంటే భయం, భక్తి ఉంటే తన తప్పును అంగీకరించి క్షమించాలని దేవుడిని వేడుకోవడంతోపాటు, భక్తులకూ క్షమాపణ చెప్పాలి’ అని జగన్ అన్నారు.

సనాతన ధర్మం అంటే ఈ మనిషికి తెలుసా

సనాతన ధర్మం గురించి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రస్తావించగా.. జగన్ స్పందిస్తూ.. ‘అసలు సనాతన ధర్మం అంటే ఏంటో ఈ మనిషికి తెలుసా? ఆయన కూటమిలో ఉన్నారు. ఆయన కళ్ల ముందే చంద్రబాబు దుష్ప్రచారం చేస్తూ కోట్ల మంది భక్తుల్లో అనుమానాన్ని సృష్టిస్తూ తప్పు చేశారు. అందులో ఆయనా (పవన్) భాగమై మళ్లీ సనాతన ధర్మం అని మాట్లాడడం సరైనదేనా? తప్పు చేస్తే దాన్ని ఎత్తి చూపకుండా, గుడ్డిగా సమర్థించడమా? ఇదేం ధర్మం?’ అని వైకాపా అధినేత ప్రశ్నించారు.

సుప్రీంకోర్టు తీర్పునకూ జగన్ వక్రభాష్యాలు



- ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజం

ఈనాడు- అమరావతి, న్యూస్‌టుడే- హైదరాబాద్: తిరుమలలో కల్తీ నెయ్యి అంశంపై సిట్ దర్యాప్తునకు సంబంధించి సుప్రీంకోర్టు రాతపూర్వకంగా ఇచ్చిన తీర్పును వైకాపా అధ్యక్షుడు జగన్ వక్రీకరించారని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. తీర్పులో ఏముందో పూర్తిగా వెల్లడి కాకముందే వక్రభాష్యాలతో ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. ఆ కేసులో పిటిషనర్ల ఆరోపణలు, ప్రత్యారోపణల లోతుల్లోకి వెళ్లలేదని కోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వాన్నేదో తప్పుబట్టినట్టు, వేలెత్తి చూపినట్టు జగన్ అసత్యాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో తెదేపా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. ‘జగన్ చెబుతున్నట్లుగా కోర్టు ఎక్కడా సీబీఐ దర్యాప్తునకు ఆదేశించలేదు. సిట్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి ఇద్దర్ని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇద్దర్ని, మరో ఆహార నిపుణుడిని సభ్యులుగా నియమించింది. తితిదేలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ దర్యాప్తు జరుగుతోందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దాన్ని సవాల్ చేస్తూ సుబ్బారెడ్డి హైకోర్టుకు వెళ్లారని, సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినప్పుడు ఆ విషయాన్ని దాచిపెట్టారని వివరించారు. అలా దాచడం తీవ్రమైన అంశంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుబ్బారెడ్డి వ్యవహారశైలిపై స్పందిస్తూ... రాజకీయ కోణం స్పష్టంగా కనిపిస్తోందని, కోర్టును రాజకీయ క్రీడలకు వేదిక కానివ్వడానికి సిద్ధంగా లేమంటూ మొట్టికాయలు వేసింది. అయితే చంద్రబాబును ఉద్దేశించి కోర్టు ఆ వ్యాఖ్యలు చేసినట్టుగా జగన్ వక్రభాష్యం చెప్పారు. వేంకటేశ్వరస్వామిని రాజకీయ కారణాలకు వాడుకోవడం అన్న ప్రస్తావనే కోర్టు చేయలేదు’ అని కేశవ్ పేర్కొన్నారు.

తిరుమల ప్రాశస్త్యాన్ని జగన్ నోటి వెంట వినడం దురదృష్టం: ముఖ్యమంత్రిగా డిక్లరేషన్‌పై సంతకం పెట్టకుండా శ్రీవారిని దర్శించుకున్న వ్యక్తి, ఇప్పుడు వెళితే సంతకం పెట్టాల్సి వస్తుందని ఆగిపోయిన వ్యక్తి తిరుమల ప్రాశస్త్యం గురించి మాట్లాడటం ప్రజల దురదృష్టమని కేశవ్ జగన్‌ను ఎద్దేవా చేశారు.

వైకాపా పునాదులు కదిలాయి అందుకే: ‘శ్రీవారి లడ్డూ ప్రసాదాల తయారీలో కల్తీ నెయ్యి వాడారని చంద్రబాబు మొదట విలేకర్ల సమావేశం పెట్టి చెప్పలేదు. 100 రోజుల మా ప్రభుత్వ పాలనపై నిర్వహించిన అంతర్గత సమావేశంలో గంటన్నరపాటు ప్రసంగించిన ఆయన.. అందులో కేవలం 30 సెకన్ల పాటే ఆ విషయాన్ని ప్రస్తావించారు. అది ప్రజల భావోద్వేగాలను తాకడంతో ప్రకంపనలు మొదలయ్యాయి. వైకాపా పునాదులు కదిలాయి కాబట్టే దానిపై ఇప్పుడు అంతగా మాట్లాడుతున్నారు’ అని కేశవ్ మండిపడ్డారు.